



భోజన సమయ ప్రార్థన

కీర్తనలు : ద్వితీయ భాగము:—

ఆహాహా నీదయా, పుట 182; శ్రీలోకేశా, పుట 183.



(1) సాంఘికము

వ. నిఖిలభువనైకజనకా! నీయనుమతిచే సర్వప్రాణులును జీవనాధారమునకయి పలు తెఱఁగుల యాహారంబులను గల్గియున్నవి. నీవు మాకయి ప్రసాదించిన యీ ప్రసాదము మా యొక్క దేహ పోషణంబును మాత్రము సేయునది గాక మా యాత్మలనుఁ గూడ పోషించు నదియుఁగూడ నగుగాక! మా యన్న ప్రదాత నాశీర్వదింపుము. వారి కుటుంబమునుఁ బరిజనంబును నాయురారోగ్య భాగ్యంబులతో నాశీర్వదింపుము మమ్మెల్లర నాశీర్వదింపుము.

నమస్తే - నమస్తే - నమస్తే - నమః. హరిః ఓం.

ఓం.

పరబ్రహ్మణేనమః.

బ్రాహ్మధర్మమూలసూత్రములు.



ఏకమేవా ద్వితీయం

సత్యంజ్ఞాన మనంతం బ్రహ్మ

బ్రహ్మ కృపాహి కేవలం

సత్యమేవ జయతే

ధర్మంచర ధర్మాత్పరన్నాస్తి

యతోధర్మ స్తతోజయః

విషయ సూచిక

ప్రథమ భాగము

బ్రహ్మోపాసన

పుట సంఖ్య.

బ్రహ్మోపాసనా పద్ధతి	3-13
ఉపోద్ఘాతము	3-5
ఉద్బోధనము - స్తోత్రవందనము	5-8
ధ్యానము - గోష్ఠ్యధ్యమ్య ప్రార్థన	8-11
అనుతాపము - ప్రార్థన - శాంతి పాఠము	11-13
ఉపదేశాష్టకము	14-17
బ్రాహ్మధర్మబీజము	18-19
గృహ ప్రార్థనలు	20-87
పీఠిక	20-21
ప్రారంభ సమయ ప్రార్థన	22
ఉషఃకాల ప్రార్థన	24
ప్రాతఃకాల ప్రార్థన	27
ఉదయకాల ప్రార్థన	29
స్నాన సమయ ప్రార్థన	31
భోజన సమయ ప్రార్థన	32

విషయ సూచిక

సాయం సమయ ప్రార్థన
నిద్రాసమయ ప్రార్థన
సర్వసమయ ప్రార్థన
సంతోష సమయ ప్రార్థన
కష్టసమయ ప్రార్థన
రోగసమయ ప్రార్థన
నూతన గృహప్రవేశ సమయ ప్రార్థన
శిశూదయ సమయ ప్రార్థన
నామకరణ సమయప్రార్థన
అన్నప్రాశన సమయ ప్రార్థన
అక్షరాభ్యాస సమయ ప్రార్థన
జన్మ వర్థంతి సమయ ప్రార్థన
మహా స్త్రీ పురుష జన్మవర్థంతి సమయప్రార్థన (సజీవులు)
వివాహవర్థంతి సమయ ప్రార్థన
మృతి సమయప్రార్థన
ఆద్యశ్రాద్ధ సమయ ప్రార్థన
ప్రతి సాంవత్సరిక శ్రాద్ధసమయ ప్రార్థన
కీర్తిశేషులైన వారి పవిత్ర జీవిత వర్థంతి సమయ ప్రార్థన
బ్రహ్మోత్సవ సమయ ప్రార్థన
నూతన సంవత్సరోత్సవ సమయ ప్రార్థన
ఈశ్వరస్తుతి

విషయ సూచిక

ద్వితీయ భాగము

బ్రాహ్మగీతములు

పుట సంఖ్య

పీఠిక 2

ఉద్బోధనము

అతని గన్గొనరే 3

అందముగ నేడందఱము 4

అందఱ మిటుజేరి 5

అందఱుగూడి యానందునిభువిలో 6

ఆనంద మానంద మవ్యయుని భజన 7

ఆనందామృతము నీ యాత్మలో 8

ఇదె మంచి సమయముగా 8

ఈశుని సేవింపరే 9

ఎవ్వఁడీ సూర్యాదులనే వఱక నడపు 10

జయ విశ్వపితా భగవాన్ 11

నమ్మి జగన్నాథు గొల్వరే 12

నేడు మనమందఱము కూడి 12

పాడరే పరమేశు స్తుతినిల 13

ప్రియ సోదరులారా - ఓ ప్రియ సోదరులారా 14

బ్రహ్మ పతాకంబిదె - పురవాసులారా 14

విషయ సూచిక.

ఉద్బోధనము : సశేషము

బ్రహ్మము నెప్పుడు భక్తిని గొలిచిన 15
భజపరబ్రహ్మ భజపరబ్రహ్మ 16
భజరే పరమేశం 16
భజరే భవఖండనే 18
భజియింపరారే బ్రహ్మస్వరూపుని 17
భజింపుడు దత్తనిసదా 18
భజో మధురహరినాం 19
భ్రాతృభగిని వరులగూడి 20
రండు మనహృత్పీఠమున 21
లెములెమ్ము వేగమెయో బ్రహ్మయోధుఁడా 22
వచ్చినాడు మన ప్రభుఁడు 22
శ్రీహరి హరియని చిత్తములో హరి 23
సేవింతము రండు దేవదేవేంద్రుని 24
సేవింపరారే మాస్వామిని 25
హరి ధ్యానమను సరోవర మెందుగలదో 26
హరినామంబే పరమ ధనంబీ 27

స్తోత్రము

ఆదినాధ ప్రణవరూప సంపూరణ 28
ఇఁక నినువిడువను ఏమయినను గాని 29

విషయ సూచిక

స్తోత్రము: సశేషము

పుట సంఖ్య

ఎంతయని వర్ణింతునురా	30
ఎంతవాఁడను నినుఁగీర్తింప ఈశ్వరా	31
ఎంతవాఁడవయ్యా	32
ఏకమే వాద్వితీయం! నిరామయం	32
ఏమని పిలుతును నిన్ను	33
ఏమందునయ్యా ఓ మహాత్మ	33
ఏమిా నీదయా! ఎంతయని పొగ[illegible]ము	34
కరుణా ప్రసార! [illegible]ధీరా!	34
కరుణామృతపూరమా! పరంధామ!	35
కొని యాడఁదరమే నిన్ను	36
గా ఒరే జగపతి జగవందన	36
చింత సేయనే నెంతవాఁడనే	37
జగత పితాతుమి విశ్వవిధాతా	37
జయజ్యోతిర్మయ, జగదాశ్రయ	38
జయాదయా నిధేహేదేవ!	38
జీవన వల్లభతుమి, దీనశరణ	38
ఠాకర జీమై బొలతు మ్హారో	39
తంపరం పరమేశ్వరం	40
తుమి బ్రహ్మ సనాతన విశ్వపతి	40
తుమ్హీబంధు తుమ్హీనాథ	41

విషయ సూచిక

స్తోత్రము : సశేషము

	పుట సంఖ్య.
[illegible]ంహో ప్రభు చంద్ర-మై హో చకోరా	41
ధన్య దేవ పూర్ణ బ్రహ్మ ప్రాణేశ్వర	42
దినమది సుదినము కాదా	42
దేవనీ ప్రభావగరిమ తెలియ శక్యమా	43
దేహాజ్ఞాన దివ్యజ్ఞాన	44
నాథ ! తుమి సర్వస్వ అమార్	44
నినుఁగొని యాడఁగ నేర్చు నెవ్వఁడు భువి	45
నిన్ను బోలు తల్లిమాఱు వేరుగలదే	46
నిను వినా జగదీశమాఱు	46
నిండు చందురుఁడీవు ప్రభువర	47
నీకంటె వే రెవ్వరు	48
నీ నామమే యెంతో రుచిరా	48
నీవే గతియని నమ్మితిమి	49
పటుతర బలుఁడగు నీవిల	50
పరమ పితా తుమి	50
ప్రభు విశ్వపితా	51
పుణ్యపుం జేనయది	51
పూర్వగగన - ముద్యతరణి	52
పొగడ దరమె నిన్ను మాప్రభు	53
భక్త జనులగూడి నేడు	54

విషయ సూచిక

స్తోత్రము : సశేషము

	పుట సంఖ్య.
బ్రహ్మ కృపాహి కేవలం, పాప - నాశ	54
విన్నవించుటకు విదితము	55
శాశ్వత మభయ	57
సత్యం జ్ఞానమనంతం బ్రహ్మానందా మృత	55
సదయుఁడవగు నినుభువిలో	56
సర్వలోక జీవరక్షకా	56
ప్రేం కరుణా కర	58

వందనము

ఆనందా మృతనమః	59
చరాచరాత్మక జగదీశంత్వాం	60
పరమపురుషా నీకు ప్రణతు లొనర్చెదను	62
ప్రణమామి, ఆదినాది	64
రాజాధిరాజా నీకు వందనములు	65
వందనము గొనవే	66
వందనము లివిగో సజ్జన వంద్యా	67
వందిదేవ దయామయ	67
వందేహం పరబ్రహ్మ	68
విశ్వమందిర విధాతా నీకు	69
సత్యస్వరూపాయనమః	70

**

విషయ సూచిక

ధ్యానము

	పుట సంఖ్య.
ఆది మధ్యాంతము లొందనివాడు	71
ఎంతటి కారుణ్యుఁడే	72
ధ్యానము సేయరే మాస్వామి నిలయుని	73
భక్తిసాటి బాటయేది	74
బ్రహ్మ కృపాహి కేవలం ధర్మనివారణం	74
మానస రాముని	75
విశ్వ విభుని ధ్యానము	76

అనుతాపము

ఆపద్బాంధవ	77
ఈమాయ తెలివింపవేమయ్యా	78
ఈశ్వరా! సర్వేశ్వరా!	78
ఎటుల నిలువ నేరుతు	80
ఎన్నాళ్లీ నీయిట్లు	81
ఎన్ని పాపములైన జేసితి, ఎన్ని కష్టములైన బడితిని	80
ఎన్నిరీతుల నిన్ను సన్నితించుకొను	82
ఎంతకాలము వృథఁగ బుచ్చితి	83
ఎంత కోపము నీకు మాపైన ఓదేవ దేవ	84
ఎంతయుఁ దగుదునురా ఈశ్వరా	84

విషయ సూచిక

అనుతాపము : సశేషము

	పుట సంఖ్య
ఎంతయు పిలచిన ఏలమాటాడవు	82
ఏలవిరాళి ఈశ్వరుఁడుండ	85
కనికరము లేక పోయెనా	86
చంచల మేటికె చపల చిత్తమా	87
తామసమేల స్వామి	88
నిన్ను జూపువారలేరి	88
నిను సేవింపని పుట్టువ దేటికి	89
పరమ పురుషయహో బ్రహ్మస్వరూపా	90
ప్రభుని మఱచితి వేల పాపపుమనసా	91
పాతక హరణ దేవా	90
భారము నీదె పరమ పురుష	92
కనుగను నే నెట్లు చూపుదు	92
యాచకుడై త్యాగము కద	93

ప్రార్థన

అను దినము నను	94
అమ్మ నాతో పలుకవమ్మ	95
అలసి వచ్చితిని తల్లీ	96
అంత నీదయరా	97

విషయ సూచిక

ప్రార్థన : సశేషము

	పుట సంఖ్య
అంతరమను వికసితకరో	97
ఆనందదానిధీ ! యఖిల సుగుణ శరధీ	98
ఆలింపవే యయ్యా !	99
ఇది యేమి నెయ్యమేరా మాయయ్యా	100
ఈశా జగదీశా సర్వేశ	101
ఉదారుఁడవు గావె	102
ఎటు లుంటివో నాధా	102
ఎన్నఁటికి నిన్నుఁ గను	103
ఎన్నాళ్లు తాళుదువేఁరా మాసామి	104
ఎప్పుడు దయగల్గునో నాస్వామి	104
ఎపుడు వత్తువోయని యెదురు చూచుచు నుంటి	106
ఎరుగకపోతి నీవరకే	107
ఎంతని వేఁడుదు, ఏమని కొల్చుదు	109
ఎంతవేఁడిన మాపైనేల రాదయరాదు?	108
ఏడనిన్ జూడఁగ నగును	110
ఏమిసేతునయ్యా, భూనాయక	110
కరుణ యుంచరాదా	111
కరుణా నిధానా	112
కరుణారస పరిపూరిత	112
కాపాడు మికనైన కనికరమున జూచి	113

విషయ సూచిక

ప్రార్థన: సశేషము

	పుట సంఖ్య.
కావు మాజగదీశ మమ్ము	114
గతివేఱు కలదో తండ్రీ!	114
చింత నొందింపకు దేవా!	115
చింతామణి వీవనుచు చెప్పగాను	116
జగదీశా, భవవినాశా!	116
తలంపునవె దేవా	117
త్రోవఁజూపుము నాథ	118
దయ జూపుము, కృపనేలుము	119
దరిసెన మియ్యరా, ధన్యులఁ జేయరా	117
దండము గొను దేవ	119
దాసలోకపాలా! దయఁగావవేలా!	120
దీనదయాపరా! దిక్కు నీవేరా!	121
దేవదేవ వేగరా! దీనులమిఁకఁ బ్రోవరా!	121
నన్నుఁ గన్నతండ్రి! నన్ను వీడకే	122
నన్ను బ్రోవవేమి తండ్రి	122
నాకేమి చెప్పాటకున్నది? ప్రభు!	123
నాపాలి భాగ్యమా! నాపుణ్య రాశివో	124
నిన్నే నమ్మినాను రాదేవ - నిరతము నను బ్రోవరా!	125
నిన్నే నమ్మినాము రా మన్నించి మమ్మేలుకోరా!	125
నిర్మల భక్తితో నిన్ను పూజింపక	126

విషయ సూచిక

స్తోత్రము : సశేషము

	పుట సంఖ్య
ఎంతయని వర్ణింతునురా	30
ఎంతవాఁడను నినుఁగీర్తింప ఈశ్వరా	31
ఎంతవాఁడవయ్యా	32
ఏకమే వాద్వితీయం! నిరామయం	32
ఏమని పిలుతును నిన్ను	33
ఏముందునయ్యా ఓ మహాత్మ	33
ఏమీ నీదయా! ఎంతయని పొగడుము	34
కరుణా ప్రసార! [illegible]ధీరా!	34
కరుణామృత పూరమా! పరంధామ!	35
కొనియాడఁదరమే నిన్ను	36
గా ఒరే జగపతి జగవందన	36
చింత సేయనే నెంతవాఁడనే	37
జగత పితా తుమ్హి విశ్వవిధాతా	37
జయజ్యోతిర్మయ, జగదాశ్రయ	38
జ[illegible] నిధే హే దేవ!	38
జీవన వల్లభ తుమ్హి, దీనశరణ	
ఠాకర జీమై బాలక తుమ్హారో	
తత్పరం పరమేశ్వరం	
తుమ్హి బ్రహ్మ సనాతన విశ్వపతి	
తుమ్హీ బంధు తుమ్హీ నాథ	

విషయ సూచిక

స్తోత్రము : సశేషము

	పుట సంఖ్య
[illegible]ంహో ప్రభు చంద్ర-మై హో చకోరా	41
ధన్య దేవ పూర్ణ బ్రహ్మ ప్రాణేశ్వర	42
దినమది సుదినము కాదా	43
దేవనీ ప్రభావగరిమ తెలియ శక్యమా	43
దేహాజ్ఞాన దివ్యజ్ఞాన	44
నాథ ! తుమి సర్వస్వ అమార్	44
నినుఁగని యాడఁగ నేర్చు నెవ్వఁడు భువి	45
నిన్నుబోలు తల్లిమాకు వేరుగలదే	46
నిను వినా జగదీశమాకు	46
నిండు చందురుఁడీవు ప్రభువర	47
నీకంటె వే ఱెవ్వరు	48
నీనామమే యెంతో రుచిరా	48
నీవేగతియని నమ్మితిమి	49
పటుతర బలుఁడగు నీవిల	50
పరమ పితా తుమి	50
ప్రభు విశ్వపితా	51
పుణ్యపుం జేనయది	51
పూర్వగగన - ముద్యతరణి	52
పొగడవశమె నిన్ను మాప్రభు	53
భక్త జనులగూడి నేడు	54

విషయ సూచిక

స్తోత్రము : సశేషము

	పుట సంఖ్య.
బ్రహ్మ కృపాహి కేవలం, పాప - నాశ	54
విన్నవించుటకు విదితము	55
శాశ్వత మభయ	57
సత్యం జ్ఞానమనంతం బ్రహ్మానందా మృత	55
సదయుఁడవగు నినుభువిలో	56
సర్వలోక జీవరక్షకా	56
హేకరుణా కర	58

వందనము

ఆనందా మృతనమః	59
చరాచరాత్మక జగదీశంత్వాం	60
పరమపురుషా నీకు ప్రణతు లొనర్చెదను	62
ప్రణమామి, అదినాది	64
రాజాధిరాజా నీకు వందనములు	65
వందనము గొనవే	66
వందనము లివిగో సజ్జన వంద్యా	67
వందిదేవ దయామయ	67
వందేహం ప్రరబ్రహ్మ	68
విశ్వమందిర విధాతా నీకు	69
సత్యస్వరూపాయనమః	70

**

విషయ సూచిక

ధ్యానము

పుట సంఖ్య.

ఆది మధ్యాంతము లొందనివాడు	71
ఎంతటి కారుణ్యుఁడే	72
ధ్యానము సేయరే మాస్వామి నిలయుని	73
భక్తిసాటి బాటయేది	74
బ్రహ్మ కృపాహి కేవలం ధర్మనివారణం	74
మానస రాముని	75
విశ్వ విభుని ధ్యానము	76

అనుతాపము

ఆపద్బాంధవ	77
ఈమాయ తెలివింపవేమయ్యా	78
ఈశ్వరా! సర్వేశ్వరా!	78
ఎటుల నిలువ నేరుతు	80
ఎన్నాళ్ళీ నీయిట్లు	81
ఎన్ని పాపములైన జేసితి, ఎన్ని కష్టములైన బడితిని	80
ఎన్నిరీతుల నిన్ను సన్నితించుకుము	82
ఎంతకాలము వృథఁగ బుచ్చితి	83
ఎంత కోపము నీకు మాపైన ఓదేవ దేవ	84
ఎంతయుఁ దగుదునురా ఈశ్వరా	84

విషయ సూచిక

అనుతాపము : సశేషము

	పుట సంఖ్య.
ఎంతయు పిలచిన ఏలమాటాడవు	82
ఏలనిరాళ ఈశ్వరుఁడుండ	85
కనికరములేక పోయెనా	86
చంచలమేటికె చపల చిత్తమా	87
తామసమేల స్వామి	88
నిన్ను జూపువారలేరి	88
నిను సేవింపని పుట్టువ దేటికి	89
పరమ పురుష యహో బ్రహ్మస్వరూపా	90
ప్రభుని మరచితివేల పాపపుమనసా	91
పాలక హారణదేవా	90
భారము నీదె పరమ పురుష	92
మునుగను నే నెట్లు చూపుదు	92
మానవుడై న్యాయము కద	93

ప్రార్థన

అను దినము నను	94
అమ్మ నాతో నలుకవమ్మ	95
అలసి వచ్చితిని తల్లీ	96
అంత నీదయరా	97

విషయ సూచిక

ప్రార్థన: సశేషము

	పుట సంఖ్య
ఆంతరమను వికసితకరో	97
ఆనందవారినిధీ ! యఖిల సుగుణ శరధీ	98
ఆలింపవే యయ్యా !	99
ఇది యేమి నెయ్యమేరా మాయయ్యా	100
ఈశా జగదీశా సర్వేశ	101
ఉదారుఁడవు గావె	102
ఎటు లుంటివో నాథా	102
ఎన్నఁటికి నిన్నుఁ గను	103
ఎన్నాళ్లు తాళుదుమేరా మాస్వామి	104
ఎప్పుడు దయగల్గునో నాస్వామి	104
ఎపుడు వత్తువోయని యెదురు చూచుచు నుంటి	106
ఎఱుగకపోతి నీవరకే	107
ఎంతని వేఁడుదు, ఏమని కొల్చుదు	109
ఎంత వేఁడిన మాపై నేల రాదయ రాదు ?	108
ఏడనిన్ జూడఁగ నగును	110
ఏమి సేతునయ్యా, భూనాయక	110
కరుణ యుంచరాదా	111
కరుణా నిధానా	112
కరుణారస పరిపూరిత	112
కాపాడు మికనైన కనికరమున జూచి	113

విషయ సూచిక

ప్రార్థన: సశేషము

	పుట సంఖ్య.
కావు మాజగదీశ మమ్ము	114
గతివేఱు కలదో తండ్రీ!	114
చింత నొందింపకు దేవా!	115
చింతామణి నీవనుచు చెప్పగాను	116
జగదీశా, భవవినాశా!	116
తలంపునను దేవా.	117
త్రోవఁజూపుము నాథ	118
దయ జూడుము, కృపనేలుము	119
దరిసెన మియ్యరా, ధన్యులఁ జేయరా	117
దండము గొను దేవ	119
దాసలోకపాలా! దయఁగావవేలా!	120
దీనదయాపరా! దిక్కు నీవేరా!	121
దేవదేవ వేగరా! దీనులమిఁకఁ బ్రోవరా!	121
నన్నుఁ గన్నతండ్రి! నన్ను వీడకే	122
నన్ను బ్రోవవేమి తండ్రి	122
నాకేమి చెప్పుట కున్నది? ప్రభు!	123
నాపాలి భాగ్యమా! నాపుణ్య రాశివో	124
నిన్నే నమ్మినాను రాదేవ - నిరతము నను బ్రోవరా!	125
నిన్నే నమ్మినాము రా మన్నించి మమ్మేలుకోరా!	125
నిర్మల భక్తితో నిన్ను పూజింపక	126

విషయ సూచిక

ప్రార్థన : సశేషము

	పుట సంఖ్య
నీవుగాక దిక్కెవరిక	126
నీ సమీపమే జేరనుంటిమి	127
నే నినుఁ గోరెదేదీ	128
పతిత పావనుఁడవు నీవు	128
పరమపితా మా ప్రార్థన వినరా	129
పరమాత్మ మమ్మేల పాలింపవు	130
పాలింపవే యన	130
పిలుచుటే తడవుగ	130
పిలువనంపె ప్రియాత్ముఁడు	131
ప్రేమ గీతంబులతో పిలతు నిన్ను	132
బ్రహ్మోపాసన సంఘ నిర్వాహక	132
బుద్ధిపై పొరదీయరా	133
మక్కువతో మ్రొక్కుమాదు	134
మరిమరి నిన్ బ్రతిమాలెద	134
మనవినిచే కొనరా	135
మాటాడ రావే మోయి	136
మా భవము లడంచి	137
రమ్మనా హృదయమ్మును	138
రారా మా మొఱవినరా	138
రావయ్య దేవ ననురక్షింపవేగ	139

విషయ సూచిక

తత్త్వోపదేశము : సశేషము

	పుట సంఖ్య.
నిఖిల జగము లేలు రేడు	151
పోవుచున్నది చూడుడీ బొందియోడ	151
మరి రాదురా యీ మానవజన్మము	152
మోదించి వినరయ్యా	152
వదలి కుమార్గము వరమార్గమ్మున వర్తిలు	153
శాంతము లేక సౌఖ్యము లేదు	155
సత్యంజ్ఞాన మనంతం బ్రహ్మ శాంతం శివమానందం	154

ధర్మోపదేశము

ఎవనికి జగములు వడకును	156
గతియని తలంచితే కల్గునే భయము	156
పరమానందముం గోరు	157
పండితు లెఱిఁగిన పరమార్థము	158
బహ్వావలం బనం	158
భజన సేయఁగరాదే ఘనమనసా	160
భజియింపవే మే ఆనంద నిలయుని	161
భేదం బేమిటికి పృథ్వీతలము	162
బోధింపుడీ జనుల బోధింపుడీ	159
వినుఁడి హితము గొనుఁడి	163

విషయ సూచిక

ధర్మోపదేశము : సశేషము

	పుట సంఖ్య
వలపు వఱప వచ్చునా! మాస్వామి	164
సత్యమును వినరే భగవాదాజ్ఞా కృత్యమును గనరే	165
హితులారా! వినుఁడీ నామాట	166

మేలు కొలుపు

ఇప్పుడైన మేల్కొనవేమే మనసా	171
బ్రహ్మనాం బోదానేతా	172
మనసా మేలుకో	168
మేలుకో నిదురింపక - సమయంబు గాదిది	169
మేలుకో మేలుకో ప్రియసోదరా	170

ప్రాతఃకాల గీతములు

ప్రభాత సమయ ప్రణామ మిదిగో	173
ప్రాతఃకాలంబయ్యె భక్తులారా లెండు	174
ప్రాతఃకాలంబున భక్తుల స్మరియించి	175
మధుర ప్రభాతమున మాతను దర్శించి	178
సమయమిదే స్వామీ! చల్లగా తాకుమి	178
సుజనులారా లెండు - సుషుప్తి విడువుఁడు	179

విషయ సూచిక

ప్రార్థన: సశేషము

	పుట సంఖ్య.
విన్నపంబిదె యాలకింపుమి	140
వెదకి వెదకి నాహృదయము లోపలి	140
శరణాగతులము నీదరిం జేరినాము	141
శంకర భక్తవ - శంకర యేలర	142
సదయుండవగు నిన్నె సతతము నమ్మితి	142
సర్వాంతర్యామి ! సర్వేశ్వర ! మమ్ము సాదరముగ	143
సామి ! కరుణ బ్రోవుమీ	144
స్వామి ! నీదయకై వేచియున్నాము రా	145
స్వామి నీవని నిన్నేసారి వేడితి	144

తత్త్వోపదేశము

ఈశ్వరాజ్ఞయేమొ తెలియదు	146
ఈశ్వరుని మహిమ యెంతో బ్రహ్మానందము	147
ఒకండే నుండి దేవుండు	147
కల్లగాదు వినరయ్యా !	148
జనన మేటికే మరజనన మేటికే	148
తెలియ వలయుం దిరముగా	149
దొరకొను నే ఒరులకు నిది	149
నాన్యః పంథా విద్యతే	150

విషయ సూచిక

తత్త్వోపదేశము : సశేషము

	పుట సంఖ్య.
నిఖిల జగము లేలు రేడు	151
పోవుచున్నది చూడుడీ బొందియోడ	151
మరి రాదుర యీ మానవజన్మము	152
మోదించి వినరయ్యా	152
వదలి కుమార్గము వరమార్గమ్మున వర్తిలు	153
శాంతము లేక సౌఖ్యము లేదు	155
సత్యంజ్ఞాన మనంతం బ్రహ్మ శాంతం శివమానందం	154

ధర్మోపదేశము

ఎవనికి జగములు వడకును	156
గతి యని తలంచితే కల్గునే భయము	156
పరమానందముఁ గోరు	157
పండితు లెఱిఁగిన పరమార్థము	158
బహ్వావలం బనం	158
భజన సేయఁగ రాదే ఓ మనసా	160
భజియింప వేమే ఆనంద నిలయుని	161
భేదం బేమిటికి పృథ్వీతలము	162
బోధింపుడీ జనుల బోధింపుడీ	159
విడువఁడి హితము గొనుఁడి	163

విషయ సూచిక

ధర్మోపదేశము: సశేషము

పుట సంఖ్య

వలపు వఱప వచ్చునా ! మాసామి 164
సత్యమును వినరే భగవాదాజ్ఞా కృత్యమును గనరే 165
హితులారా ! వినుఁడీ నామాట 166

మేలు కొలుపు

ఇప్పుడైన మేల్కొనవేమే మనసా 171
బ్రహ్మనాం బోదా నేతా 172
మనసా మేలుకో 168
మేలుకో నిదురింపక - సమయంబు గాదిది 169
మేలుకో మేలుకో ప్రియసోదరా 170

ప్రాతఃకాల గీతములు

ప్రభాత సమయ ప్రణామ మిదిగో 173
ప్రాతః కాలంబయ్యె భక్తులారా లెండు 174
ప్రాతఃకాలంబున భక్తుల స్మరియించి 175
మధుర ప్రభాతమున మాతను దర్శించి 178
సమయమిదే స్వామీ ! చల్లగా తాకుమి 178
సుజనులారా లెండు - సుషుప్తి విడువుఁడు 179

విషయ సూచిక

ఉదయకాల గీతములు

	పుట సంఖ్య.
ఆరంభమాయె - శోభా రంబమాయె	180
ఉదయకాల వందనమిదె ఓ ప్రభూ !	181

భోజన సమయ కీర్తనలు

ఆహాహా నీదయ - యాశ్చర్యమిశా	182
శ్రీలోకేశా, శ్రితజనపాలా	183

సాయం సమయ గీతములు

సంజ యెంతయు మంచి సమయముకాదా	184
సంధ్యోపాసన మొనరింతుము సాధుజనులార	185
సాయంతన సమయ నమస్కారంబిదె గైకొనవే	186

నూతన గృహప్రవేశ సమయ గీతములు

నీదు కరుణను నూత్నముగను నిర్మితంబిది భవనము	188
శుభగృహ ప్రవేశస్తుతులను గొనవే	187

శిశూదయ సమయ కీర్తనలు

ఆనంద మానందమగు శిశూదయము	189
ఈశ్వర కృపాదివ్యాము	190

విషయ సూచిక

లాలి పాటలు

	పుట సంఖ్య.
ప్రేమించు నిగమములం జెలంగ వసియించి	192
లాలినీకు సుగుణజాల లాలినీకు వినుతశీల	191

నామకరణ సమయ గీతములు

నామ మవశ్యము క్షేమకరమ్మగు	193
నారాయణ రావేయీ నామకరణ మొనరుప	194

అన్నప్రాశన సమయ కీర్తనలు

అన్నప్రాశన విధిని అందఱమును గూడి	196
అన్నప్రాశన శుభసమయే ఆశీర్వాదాన్	195

అక్షరాభ్యాస సమయ గీతము

అక్షరాభ్యాసమే - యాత్మవికాసమౌ	197

గొబ్బిపాట

గొబ్బియళ్ళో గొబ్బా గొబ్బునఁ జెలులందఱు	198

విషయ సూచిక

పెండ్లి పాటలు

	పుట సంఖ్య.
ఆ మహామహిముని సందఱమునుఁ గూడి	201
ఈ నూత్న దంపతుల - ఈశ్వర నీకృప	200
ధన్యులు ధన్యులు కన్యను గుణవతిని	201
పరమ పవిత్రము పాణిగ్రహణము	202
ప్రియమైన దంపతుల బ్రోచి రక్షింపవయ్య	202

సంతోష సమయ గీతములు

నిత్యానందమయా నిన్నే దలతు	205
నిరుపమానందము - నిజముగఁ గల్గును	205
పరమ సంతోష సమయమిదే	204
వందనం సదానంద దేవతా !	203

కష్ట సమయ కీర్తనలు

ఎన్ని కష్టముల - నీశ్వర నేఁబడ్డ	207
ఏల చూడవు రా	208
దీనదయాపరా - దేహి మే	206
దేవనన్ను కావరాదా దీనుఁడైన నన్ను జేరి	207

విషయ సూచిక

రోగసమయ కీర్తనలు

	పుట సంఖ్య.
ఇంక బ్రోవుమురా ! ఓ సకలార్తిహరా !	210
నీవే మాశరణం బవురా	209
మృతిసమయ గీతములు	
ఎందుకో దుఃఖము - బొంది విడెడు వేళ	211
నీదరిఁజేరిన జనులకు	213
విస్తారము నీనామము - ఉత్సాహము నిమ్ము-మాకి	212
మరణ వర్ధంతి సమయ గీతములు	
ఓ నాథ నీగుణ మొకయింత తెలిసిన	215
చావొందినయా సుకృతుల్	214
భక్తజీవనా ! పరమపావనా !	216
జన్మవర్ధంతి సమయ గీతములు	
కనుఁగొంటిని కనుల పండువుగా	219
జనన దినోత్సవా చరణంబు	218
జనన హేతువీవె తండ్రి	218
నా జీవితము గొని సన్నాశీర్వదింపుము	220
పుట్టిన దినమొక పుణ్యదినంబగు	217

విషయ సూచిక

జన్మవర్ధంతి సమయ గీతములు : సశేషము

	పుట సంఖ్య
వారిదె జన్మము వారిదె బ్రతుకిల	221
వారె కృతార్థులు వసుమతిలో స్వామి	221
బ్రహ్మోత్సవ సమయ గీతములు	
పరమ మహోన్నత పావన మతయుత	222
బ్రహ్మోత్సవ దినము నేడు	222
బ్రహ్మోత్సవ శుభ సమయము	223
సంవత్సరాది సమయ గీతములు	
ఒక సంవత్సరమిట్టె చనియె నోయీశ్వర	224
త్రిభువనేశ్వరా - దేవదేవరా	224
మంగళము	
ఆనందలోకే మంగళాలోకే	225
ఆ మహాదేవునకు మంగళం	226
ఇదిగో బ్రహ్మనామ తరణి	226
జనగణ మన అధినాయక జయహే	228
జయజగ జీవన జగత పాతహే	229
జయజయ జగదీశ	232

విషయ సూచిక

మంగళము : సశేషము

	పుట సంఖ్య
జయజయ లోకేశ ! జయజయ ప్రాణేశ	234
జయ దేవ, జయ దేవ, జయ త్రిభువనకర్తా (తెనుగు)	232
జయ దేవ, జయ దేవ, జయ త్రిభువనకర్తా	231
జయ దేవ, జయ దేవ, జయ మంగళ దాతా	230
జయము జ్ఞానప్రభాకరా	235
జయ పరమ శుభసదన	233
జయ సత్యసనాతనా	236
జయ్ జయ్ జయ్ జయ రాజేశ్వరా	236
ధన్య ధన్య ధన్య ఆ దినమానందకారీ	238
నీదివ్య తేజమునకు నిత్యజయ మంగళం	237
ప్రభు మంగళ కాంతి సుహాసుముహే	238
పాదప్రాంతే గాఢో సేవకే	239
మంగళం మహిమాప్రసారా !	240
మంగళం మంగళం మాప్రభునకు	243
రండు మన జీవితముల గోగమున్నది	242
సద్వాంతగాత్రమి నీకు సదాజయ మంగళం	241
వినతులొనర్తు విశ్వనాథ	241

తృతీయ భాగము

బ్రహ్మ పద్యములు

	పుట సంఖ్య
దీనరక్షక శతకము	3-23
శ్రీజగచ్చక్రవర్తి స్తబకము	24-48
బ్రాహ్మపద్య కల్పకము	49-80
బాలబాలికా ప్రార్థనలు	81-87

(ఉపాసకులు కొందఱయినను, అందఱయినను ఒక బ్రాహ్మగీతము పాడిన పిమ్మట ఉపాసన ఆరంభింప వలయును.)

ఉద్బోధనము

బ్రహ్మమునకు నమస్కారము

ఎవ్వఁడు ఈ లోకమును సృజించి యేలుచున్నాఁడో ఎవఁడు ఇందుండెడి యెన్నఁగూడని ప్రాణులను అపారకరుణతో కాచుచున్నాఁడో, ఎవ్వాఁడు పాపులగు మనలను పావనులనుగా చేయుచున్నాఁడో అతఁడొక్కఁడే అప్రమేయ పరబ్రహ్మమ్యుఁడు. అతఁడు ఈ యుపాసనా స్థలమునందును వేంచేసియున్నాఁడు. మనము అతనిని భక్తితో ఉపాసించుటకై యిచ్చటచేరి యున్నారము కాన అతఁడు మనయుల్లములయందు పవిత్రమైన శ్రద్ధయును ప్రీతియును కలుగునట్లు కరుణించి మన ప్రార్థనలను సఫలముగ కావించునుగాక.

(ఇచ్చట ఉద్బోధనారూపమయిన బ్రాహ్మగీతమును పాడవలెను.)

స్తోత్రవందనము

"సత్యంజ్ఞాన మనన్తం బ్రహ్మ అనన్దరూప మమృతం యద్విభాతి శాన్తం శివ మద్వైతం శుద్ధ మపాపవిద్ధమ్."

నిత్యుఁడై సత్యమే స్వరూపముగాఁ గలవాఁడై, ఈ విచిత్రప్రపంచమునకు కారణభూతుఁడై, దీనియందు ఉండెడి సకలాత్మలకును ఆత్మయై, లోపలను వెలుపలను అంతటను నిండియుండెడి లోకనాయకుఁడా! నీరక్షణము లేక ఒక క్షణమైనను నిలిచి ఉండుటకు ఆ?

౬. ౧.

ఉత్సాహకన

గీతపద్య ప్రకాశిక

గొలఁదికాలమైనను ఆనందమును అనుభవించుచున్నవి. దుఃఖసాగరమందు మునిఁగియుండు మా హృదయములు నీయందులయించి సౌఖ్యమును తృప్తినిపొందుచున్నయవి. నిన్ను ఆరాధించువారందఱును నీ దివ్యనామసంస్మృతమును వెగటులేక పానముచేసి ఆత్మశాంతిని పొందుచున్నారు. నీవిషయమునందు తక్క మాకువాస్తవమైన యానందము మఱి దేనియందును లేదు. ఓ యానందమయుఁడా! నీకు వందనము చేయుచున్నారము. కరుణించి గైకొనుము.

ఓ భగవంతుఁడా! నీకృపాసముద్రమునకు పారములేదు. నీవు పితృవాత్సల్యముతో దాసులమగు మమ్ము సాధారణముగా కాచుటయే కాక మాకునైర్మల్యమును ప్రసాదించి ఆపత్తులనుండియు వ్యాధుల నుండియు మమ్ము తొలగించి యేపాపముగాని మమ్ముచేరనీక పలు దెఱఁగుల మమ్ము రక్షించుచున్నావు. గతిలేనివారికి గతియును, పాపము అనెడు సముద్రమును దాఁటుటకు తగిన యోడయును అయి, వెలయుచుండు కరుణాపూరితుఁడైన ప్రేమగల తండ్రీ! నీకు స్తోత్రములను గావించుచున్నారము. మమ్ము రక్షింపుము అవశ్యము.

పాపరహితుఁడవును పరిశుద్ధుఁడవును అయిన యీశ్వరుఁడా! నీ పరిశుద్ధముఖకాంతియను వెలుఁగుచే మాపాపమను చీకటిని పోఁగొట్టుచున్నావు. నీసాన్నిధ్య విశేషముచేత పాపుల యుల్లములు పావనములగుచున్నవి. దయాసహితుఁడవయిన యో నిర్మలుఁడా! నీవు తప్ప దాసులమగు మాకు వేఱుగతి లేదు. గనుక నీవే గతియనియును తల్లి

వనియును తండ్రివనియును రక్షకుండవనియును పాపవిమోచకుండ వని యును తెలిసి నీ యపారప్రేమను మితజ్ఞులమగు మాదుభాష వర్ణింప శక్తికలది కాదుకదా యని నిష్కపటముగా మనస్సునందు ఎంచి అష్టాంగ ప్రణామమును కృతజ్ఞతతో ఆచరించుచున్నారము.

(ఇచ్చట స్తోత్రరూపముగాఁగాని వందనరూపముగాఁగాని ఉండు బ్రాహ్మగీతమును పాడవలయును.)

ధ్యానము

(ఆచార్యుఁడు ఈక్రిందివాక్యములనుచదివి ఉపాసకులను ధ్యాన మునకు పురికొల్పవలయును.)

సర్వసాక్షియును, సర్వకారణుఁడును, మనలోపలను వెలుపలను వ్యాపించి యుండువాఁడును, మనతండ్రియును, స్నేహితుఁడును, తోడునీడయును, అయియుండు భగవంతుని కొఁచెమైనను చాంచల్యము లేని మనసుతో మనము మననము చేయుదము. అతడు కరుణించి మన జ్ఞాననేత్రమునకు ప్రసన్నుఁడై తన పవిత్రసాన్నిధ్యమును మనము అనుభవించునటులు ప్రసాదించును గావుత!

(ఉపాసకులు అందఱును కొంతసేపు మౌనవృత్తితో భగవంతుని లక్షణములను ఆస్తిక్యమును మనస్సునందు నిలిపి ధ్యానింపవలయును. పిదప ఉపాసకులందఱును లేచినిలిచి మౌనవృత్తిని వదలి యీగోష్ఠుపూర్వక ప్రార్థనను ఉచ్చైస్స్వరముతో పఠింపవలయును.)

గోష్ఠ్యుద్ఘుష్య ప్రార్థన

స్తోత్రమ్

1. ఓమ్ నమస్తే సతేతే జగత్కారణాయ, నమస్తే చితే సర్వ లోకాశ్రయాయ, నమోద్వైతతత్త్వాయ, ముక్తిప్రదాయ, నమోబ్రహ్మణే వ్యాపినే శాశ్వతాయ.

(సత్స్వరూపుఁడును, జగత్తునకు కారణుఁడును, జ్ఞానస్వరూపుఁడును, సకలలోకములకును ఆశ్రయుఁడును, అయిన నీకు నమస్కారము. సమానాధికాద్వితీయుఁడును, ముక్తిని ప్రసాదించువాఁడును, సర్వవ్యాపియును, నిత్యుఁడును, బ్రహ్మమును, అగు నీకు నమస్కారము.)

2. త్వమేకం శరణ్యం త్వమేకం వరేణ్యమ్, త్వమేకం జగత్పాలకం స్వప్రకాశమ్, త్వమేకం జగత్కర్తృపాతృప్రహర్తృ, త్వమేకం పరం నిశ్చలం నిర్వికల్పమ్.

(నీవు ఒక్కఁడవే శరణ్యుడవు, నీవు ఒక్కఁడవే వరేణ్యుఁడవు, నీవు ఒక్కఁడవే జగమును కాపాడువాఁడవు, స్వప్రకాశుఁడవు, నీవు ఒక్కఁడవే జగత్తును సృజించి రక్షించుచు ఇచ్చవచ్చినదానిని వినాశముఁ జేయ శక్తిగలవాఁడవు. నీవు ఒక్కఁడవే అన్నిటికంటెను శ్రేష్ఠుఁడవు, నిశ్చలుఁడవు, వికల్పము లేనివాఁడవు.)

3. భయానాం భయం భీషణం భీషణానామ్, గతిః ప్రాణినాం పావనం పావనానామ్, మహోచ్చైః పదానాం నియంతృ త్వమేకమ్, పరేషాం పరం రక్షణం రక్షణానామ్.

(నీవు సకల భయంకరవస్తువులకును భయంకరుడవు, సర్వభయానకములకును భయానకుడవు, జీవులకు గతివి, పావన పావనుడవు, నీవు ఒక్కడవే మిక్కిలి ఉన్నతపదవులయొక్కయు నియంతవు, సర్వశ్రేష్ఠుడవు, మహారక్షకుడవు.)

4. వయం త్వాం స్మరామో, వయం త్వాం భజామో, వయం త్వాం జగత్సాక్షిరూపం నమామః, సదేకం నిధానం నిరాలంబమీశం, భవాంభోధిపోతం శరణ్యం వ్రజామః

(మేము నిన్ను స్మరించెదము. మేము నిన్ను భజించెదము. జగత్తునకు సాక్షిరూపుడవగు నిన్ను నమస్కరించెదము. నీవు సత్యస్వరూపుడవును, ఆదికారణుడవును, అవలంబరహితుడవును, ఈశుడవును, పాపసముద్రమునకు నావయును, అగునిన్ను ఒకనినే శరణు చొచ్చెదము.)

ఓం

5. అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా మమృతం గమయ ; ఆవిరావీర్మఏధి రుద్రయత్తే దక్షిణం ముఖం, తేన మాం పాహి నిత్యమ్.)

(అసన్మార్గమునుండి మమ్ము తొలఁగించి సన్మార్గమును పొందింపుము. మమ్ము అజ్ఞానాంధకారమువలన విడిపించి జ్ఞానజ్యోతిని పొందఁజేయుము. అనిత్యస్థితినుండి మమ్ము శాశ్వతపదవిని పొందింపుము. ఓ స్వప్రకాశుఁడా! మా సమీపమున ప్రకాశింపుము. ఓ దుఃఖనివారకుఁడా! నీ కరుణ యను ముఖముచే మమ్ము సర్వదా కాపాడుము.)

ఓం తత్సత్.

(ఇచ్చట ఉపదేశరూపమయిన యొక బ్రాహ్మగీతమును పాడిన పిమ్మట, ఆచార్యుఁడు బ్రాహ్మధర్మ గ్రంథమునందలి జ్ఞానకాండమునను కర్మకాండమునను కొంతభాగమును చదువవలయును. తరువాత ఆచార్యుఁడు కోరినేని ఉపదేశరూప ప్రసంగము చేయవచ్చును.)

అనుతాపము

అత్యంత కారుణికుఁడవయిన ఓ పరమాత్ముఁడా! పాపాత్ములము అగు మేము నీ మితిమీఱిన కరుణామహిమమును ఇంచుకేనియు ఎఱుఁగనివారమయి, అనిత్యమయిన యీ ప్రపంచమును నిత్యమని భ్రమఁగొని తలఁచి జ్ఞాననేత్రమును పోఁగొట్టుకొనుటచే కన్నుగానని వారమయి, గర్వభూయిష్ఠులమయి, కేవల ప్రాకృతేంద్రియములను తృప్తిపరప పామరకార్యములయందే చరించుచున్నారము. మా హృదయములు పాపములచే కప్పబడియున్నయవి. నీ దివ్యతేజమను జ్ఞానసూర్యుఁడు కామక్రోధాదులను మేఘములచే మాకు మఱుఁగయియున్నాఁడు. మేము అతి దీనదశయందు ఉన్నారము. మాదశ మిగుల

నిర్భాగ్యకరమయినది. మాయైహిక కాలమో క్షణభంగురమయినది. మా పాపములన్ననో అనంతములు. మేమో అల్పజ్ఞులమును అల్పశక్తుల మును. నీవో సర్వజ్ఞుఁడవును సర్వశక్తుఁడవును. కావున నీ కరుణ యొక్కటి తప్ప మాకు వేఱొండెయును గతి గానఁబడదు. ఓ దయామయుఁడగుఁ దండ్రీ! ఇట్టిదశయందు మేము ఏమి చేయఁగలవారము? నీ శరణు జొచ్చితిమి. కాబట్టి దీనశరణ్యా! మమ్ము నావరించియుండెడి భయంకరములగు పాపవ్యాఘ్రములను పాఱఁద్రోలి మా చెఱను దీర్చి రక్షింపుమా.

(ఇచ్చట అనుతాపరూపమయిన బ్రాహ్మగీతము పాడవలెను.)

ప్రార్థన

సర్వవ్యాపి వయిన పరమాత్ముఁడా! పాపులమగు మమ్ము పాపములను కావించి మాకు శాంతియును ఆత్మపారిశుద్ధ్యమును ఒసంగుము. మాయుల్లములందు నెలకొని యుండుదురాశ మిగుల బలిష్ఠము గాను మాచుట్టు ఉండెడి యిచ్ఛాకర్షక విషయములు అత్యంతశోభనములు గాను ఉండుటచేత వానిని నీ కృపచేతఁ గాక మా దుర్బలమైన ప్రయత్నములచే నివారించుటకు అశక్తులముగా నున్నారము. కాఁబట్టి నీ సన్నిధియందు శరణు జొచ్చితిమి. ఓ దేవా! మేము ఎంతయు గతిలేనివారమయి నీ కనికరమునకు పాత్రులమైయున్నారము అనుట నీకు తెలిసినవిషయమే కావున మమ్ము కావవలసినభారము నీమీఁదనే ఉన్నయది.

అసత్యము, హింస, చౌర్యము మొదలైన పాపములు ఒక్కటియైనను మమ్ము చేరకుండునటులు కరుణించి కావుము. ఓ యపార కరుణాంబునిధీ! నీవు ప్రేమగల తండ్రి వనియును అధిపతి వనియును తెలిసి శ్రద్ధతో నిన్ను ఆరాధించునట్లును, ఎల్ల జనులను మాతో నిన్ను ఆరాధించునట్లును, ఎల్లజనులను మాతోఁబుట్టువులని తలఁచి వారిపై ప్రేమ నుంచునట్లును, మా హృదయములను పదిలపఱుపుము. నీప్రేమయును పారిశుద్ధ్యమును ప్రతిహృదయమందును ప్రతికుటుంబమునందును మాత్రమే కాక యీలోకమునందంతటను రాజ్యము చేయునటుల కటాక్షింపుము.

ఓ యనుంగుదాత్రీ ! నీ సత్యమైన పరిశుద్ధ సంప్రదాయము అంతటను వ్యాపించునటులు అనుగ్రహించి, నీదుబిడ్డలు ఎల్లవారును ఆత్మపారిశుద్ధ్యము, ఆత్మశాంతి, మొదలగు సుఖములను పొందునట్లు కృపచేయుము.

(ఇచ్చట ప్రార్థనారూప గీతమునైనను, మంగళమునైనను పాడవలెను.)


శాంతి పాఠము

జగద్రక్షకుఁడగు మన పరమపిత మన ప్రార్థనలను ఫలింపఁజేసి శాంతియును పారిశుద్ధ్యమును గల యుల్లములతో మనము ఎల్లప్పుడును తనదివ్య సాన్నిధ్యమును అనుభవించునటుల కటాక్షించును గాక !

ఓం ! శాన్తి శ్శాన్తి శ్శాన్తిః.


(ఇంతటితో ఉపాసన ముగియును.)





ఉపదేశాష్టకము





1. అప్రమేయుఁడును, పరిపూర్ణుఁడును, సర్వశక్తుఁడును, సర్వజ్ఞుఁడును, సర్వకారుణ్యుఁడును, సర్వపారిశుద్ధ్యుఁడును, అయిన యేకేశ్వరుని ప్రతిదినమును ఉపాసింపవలయును.


(a) మనుజునినైనను, మఱి యేజంతువునైనను, లోకపాలమునైనను, సృష్టికిలోఁబడిన మఱియేవస్తువునైనను, ఆరాధించుట కూడదు.

(b) ప్రతిమారాధనా సంబంధమయిన కార్యములు, ఉత్సవములు మొదలైనవానియందు అన్నివిధములయిన సంబంధములను జాగ్రత్తతో నివృత్తి చేసికొనవలయును.

(c) ప్రతిమారాధనకు ఏ విధమునను అనుకూల్యము చేయఁగూడదు.

(d) ప్రతిమారాధన ఈ భూమినుండి నివృత్తి యగునటులు యావచ్ఛక్తియుక్తులను ప్రయోగింపవలయును.

ఓం బ్రహ్మణే నమః.



ఉపోద్ఘాతము.

బ్రహ్మోపాసన ప్రత్యేకమనియు, సాంఘికమనియు ద్వివిధము. ప్రత్యేకోపాసనయందు "స్తోత్ర, వందన, ధ్యాన, అనుతాప, ప్రార్థనా" సంగ్రహములని నాల్గంగములుండును. సాంఘికోపాసనయందు ఉక్తోదనా ఉపాసనలు రెండు విధములుగా నుండును.

స్తోత్రము - ఈశ్వరునియొక్క పరిపూర్ణ నిత్యలక్షణములను తలంచి మనభక్తి శ్రద్ధలను తెలుపుట. వందనము - మనలను మనము వసించు శరీరములను సంరక్షించువాని యపారకరుణను మనని విన్న మనకుంగల కృతజ్ఞతను బయలు పెట్టుట. ధ్యానము - భగవంతునియొక్క సర్వవ్యాపకత్వము, సర్వజ్ఞత్వము, సర్వకారుణ్యత్వము, సర్వనిర్మలత్వము, మొదలైన నిఖిల హేయ ప్రత్యనీకానంత కల్యాణ గుణములను చింతించి, యాతని యత్యంత సామీప్య సాన్నిధ్యములను జ్ఞాననేత్రముచే దర్శించుటకు ప్రయత్నపడుట. అనుతాపము - తాను చేసిన తప్పులను తన యాపదలను తలంచి మనస్సు నొవ్వ చింతించుట. ప్రార్థన - పాపబంధంబులనుండి తొలంగించుటకును, ఆత్మశాంతియును పారిశుద్ధ్యమును ప్రసాదించుటకును, దేవుని వినయముతో వేడుట - ఈ యాగంబులును తగినరీతిని అమరియుండుటయే బ్రహ్మోపాసన అగును.

బ్రహ్మోపాసనా పద్ధతి.

భగవదు పాసనకు రండని [illegible], [illegible] మొద లగు నాహ్వాన గీతములు కలది "[illegible]" [illegible], [illegible] ధర్మ ములను, తత్వములును, బోధనాగూపములు [illegible] "ఉప దేశము'' అనియు జెప్పబడుచున్నది. [illegible] పాసన యందు వినియోగములు.

మనయుల్లములయందు ఈశ్వ[illegible] విస్తా- పటమైన కృతజ్ఞతయు, పూర్ణముగా వ్యాపించి, ఈశ్వ[illegible] ధ్యాన భవమును పొందవలయుననెడి గాఢ [illegible], [illegible] చ్చపరిపూర్తి జెందదనేని, ఆ యుపాసనోద్దేశము [illegible] వీనియందు కాలానుగుణముగ కొన్ని అధిక[illegible], కొన్ని తగ్గుటయును, సహజము. ఎట్టన్న ఎనుగు[illegible] మొక్కటి తటస్థించినపుడు కృతజ్ఞత హెచ్చి వందన[illegible] ము మును తొందరయును అధికమయినపుడు ప్రార్థన హెచ్చుచున్న యది. ఇట్లు సమయోచితముగా తటస్థించుట సాధారణము. కాని అణచుట చెఱుపు అయినను సామాజికోపాసన[illegible] సంబంధ మగు యాత్మవృత్తులు పలుతెఱఁగుల విజృంభించి తృప్తిని పొందు నబులు ఆపైచెప్పిన అంగంబులును నిండి యుండవలయును.

ఈ గ్రంథము సామాజికోపాసనయొక్క యొక పద్ధతిగా ప్రచు రము చేయఁబడియె.

2 ఈశ్వరుఁ డందఱికిని సాధారణ జనకుఁడు అని యెఱిఁగి ప్రతిమానవుని సహోదరుఁడు అనియును ప్రతి స్త్రీని సహోదరి అనియును తలఁచి ప్రీతి యుంచవలయును.

(a) మానవులు ఏమతస్థులైనను, ఏకులమునందు పుట్టినవారైనను, ఏస్థితియందు ఉండువారైనను, వారలను విరోధించుటయు వారిని విరోధులనుగా తలచుటయు కూడదు.

(b) ఒక జాతిభేద చిహ్నములైనను ధరింపఁగూడదు.

(c) జాతిభేదమునకు అనుకూలము లయిన యేప్రయత్నమునందును, ఏకార్యమునందును చేరఁజనదు.

(d) ఎల్లజాతులవారును సర్వవిధవిరోధములను విడిచి యేక కుటుంబస్థులవలె నగుటకు అనుగుణమైన ప్రయత్నములను చేయవలయును.

3. సత్యముగా నడుచుకోవలయును.

(a) అసత్యమును ఒకప్పుడును చెప్పఁగూడదు. ఇతరులు అసత్యార్థమును గ్రహించి మోసపోయినను తాను సత్యవాది నని మెప్పించునట్లు అనేకార్థములుగల వచనములను తంత్రముగా వచింపను గాదు.

(b) అసత్యమూహించుటకు అపేక్షింపను కూడదు.

(c) అన్నివిధములైన కపటస్వభావములను విడువవలయును.

(d) అసత్యమును నాశముచేయుటకును, సత్యమును ఉద్ధరించుటకును ప్రయత్నించవలయును.

4. అందఱకును మంచిచేయవలయును.

(*a*) ఒకరికిని చెఱుపు చేయఁగూడదు.

(*b*) ఒకరికిని చెఱుపు చేయ గోరను రాదు. ఒకరి మంచిస్థితిని జూచి ఓర్వలేకయు నుండఁగూడదు.

(*c*) పాత్రమెఱిఁగి ఆహారము లేనివారికి ఆహారమును, పానీయము లేనివారికి పానీయమును, ఔషధము లేనివారికి ఔషధమును, ధనము లేనివారికి ధనమును, విద్య లేనివారికి విద్యయును, భక్తి లేనివారికి భక్తియును, లభింపఁజేయవలయును.

(*d*) మానవుల నైహికాముష్మిక సౌఖ్యములను వృద్ధిచేయఁ బూనుకొనవలయును.

5. ఒరులయెడల న్యాయముగా నడుచుకొనవలయును.

(*a*) ఒకరి సొత్తును అపహరింపగూడదు.

(*b*) సొత్తు కలవారి యనుమతి లేక ఒకరిసొత్తును ముట్టుకొనరాదు.

(*c*) ఒకరి ధనమునకును, సంతోషమునకును, గౌరవమునకును హానిచేయఁగూడదు.

(*d*) ఇతరులకు చెడుగు గోరరాదు.

6. నీయందు క్షమ ఉండవలెను.

(*a*) తమకు కీడు చేయువారికేని బదులు కీడు చేయరాదు.

(*b*) బదులు కీడు చేయవలయుననెడి యిచ్ఛయైనను గూడదు.

(*c*) తనకు కీడు కోరువారికిని కీడు చేయువారికిని మంచి కోర వలయును, మంచిచేయ యత్నింపవలయును.

(*d*) అందఱిలోపల పరస్పరప్రీతి వ్యాపించి నెలకొనునట్లును, విరోధమును, ఐకమత్యాభావమును నివృత్తి అగునట్లును ప్రయత్నము చేయవలయును.

7. మనసును స్వాధీనపఱచి యేలవలయును.

(*a*) తాము న్యాయముగా వివాహము చేసికొన్నవారితో తప్ప ఇతరులతో భోగింపఁగూడదు.

(*b*) ఎవ్వరిని మోహపుఁదలఁపుతో చూడను కూడదు.

(*c*) వ్యభిచారచింత స్వప్నములోనైనను కూడదు.

(*d*) అందరియందును మోహములేని పరిశుద్ధచింత ఉంచవల యును

8. కుటుంబ ధర్మములను విశ్వాసముతో సలుపవలయును.

(*a*) తల్లిదండ్రులకు శ్రద్ధతో శుశ్రూష చేయవలయును.


(*b*) తోఁడబుట్టువులయందు ప్రీతికలిగి ఉండవలయును. బిడ్డల యైహికాముష్మిక సుఖములకై ప్రయత్నపడవలయును.

(*c*) దంపతులు పరిశుద్ధమగు ప్రేమపాశముచే బద్ధులై, కుటుంబ ధర్మములను మతధర్మములను పరస్పర సహకారులుగావుండి చేయ వలయును.

(*d*) బ్రాహ్మధర్మోపదేశముల ప్రకారము లౌకికధర్మములు సలుప వలయును.



ఓమ్.



బ్రహ్మ వా ఏకమిదమగ్ర ఆసీన్నాన్యత్ కించ నాసీత్త
దిదం సర్వమసృజత్॥

తదేవ నిత్యం జ్ఞానమనన్తం శివం స్వతన్త్రం నిర
వయవమేక మేవాద్వితీయమ్॥

సర్వవ్యాపి సర్వనియన్తృ సర్వాశ్రయం సర్వవిత్
సర్వశక్తిమత్ ధ్రువం పూర్ణమప్రతిమమ్॥

ఏకస్య తస్యైవోపాసనయా పారత్రిక మైహికఞ్చ
శుభం భవతి॥

తస్మిన్ప్రీతి స్తస్యప్రియకార్య సాధనంచ తదుపాస
నమేవ॥

బ్రహ్మమొక్కటే యాదియందుండెను గాని వేరేమియు లేదు. అదియే యీయున్నదానిని సృజియించెను॥


అది నిత్యము. జ్ఞానస్వరూపము, అంతము లేనిది, మంగళస్వరూపము, స్వతంత్రము (గలది) అవయవము లేనిది, రెండుగాక యొక్కటైనది॥

సర్వవ్యాపి, సర్వనియంత, అన్నిటికాశ్రయమైనది, సర్వజ్ఞతయు, సర్వశక్తియు గలది, ధ్రువమైనది, పూర్ణము, సమానము లేనిది॥

దాని నొకటి నుపాసించుటచేతనే యైహికపారత్రిక శుభములు కలుగుచున్నవి॥

దాని యెడల ప్రీతియు దానికి ప్రియమగు కార్యములు సాధించుటయు దాని ప్రార్థనమని యెరుగుడు!





పీ ఠి క.

ఈ నిత్యగృహ ప్రార్థనలు ప్రతి వ్యక్తియుఁ దన గృహమందు వినియోగించుటకై వివిధ అవసరముల కనువుగ వ్రాయఁబడినవి. యదార్థముచేత ప్రార్థనయను నది వ్యక్తియొక్క మనస్థితి, అవసరములబట్టి స్వంత మాటలలోనే యుండవలయును. ఇతరులు వ్రాసి యిచ్చినవి చదువుట, పఠించుట మంచిది కాదు. కాని భావములు మంచి మంచివి పెద్దలచేఁ జేయఁబడిన ప్రార్థనాదులందు మనకు హెచ్చుగా గోచరించుచుండును. అప్పుడు మనకును అవి రుచించుచు సరిపడుచుండును. కాఁబట్టి కొందఱికీ ప్రార్థనలు యొక విధమున సహాయ్యపడుఁగల్గుననిఁ దలంపవచ్చును. నాటకాదులందు ఉదర పోషణకయి భక్తవేషములను దాల్చి చక్కని పాటలతో, శ్లోకములతో, పద్యములతో, దేవుని స్తోత్రములు జేసిన వారల పేరులు కడను భక్తులైరను వార్తల ననేకములను మన ముదాహరణలుగాఁ గాంచుచున్నారము. ఇప్పుడు మనకట్టి నటనలతోఁ బనిలేకయే, వాస్తవావసరములతో బరవాక్యములతోఁ బ్రార్థించినను, అవి స్వంత వాక్యములై ఫలవంతములగును. హృదయ పూర్వకముగాని ప్రార్థనలు చిలుక పలుకులవంటివి. నిష్ప్రయోజనములు. కావున నిండు మనంబుతో విశ్వాస

ముతో నుపాస నోచిత వైఖరితో, ప్రార్థనలు సర్వదా సలుపఁ బడ వలెను.

గ్రంథ విస్తీరభీతిచే నీ ప్రార్థనలు చిన్నవిగ రచింపఁ బడినవి. వీటి యభిప్రాయముల గొని, సభాసదుఁడు ప్రతి యొకఁడును తన ప్రార్థనను స్వంత భావతో నీశ్వరునితో నివేదించుకొనుటకు నేర్పు నదిగానున్నవి. ఆచార్యుఁడు లేని సమయమున సభాసదులు తమ ప్రార్థ నలను తామే తప్పక చేయుటకు సహాయ భూతముగాను ఉండునట్లు వ్రాయఁబడి యున్నవి.

ప్రార్థనలయందు సంబంధించిన వ్యక్తుల నామములు సరియైన తావులం దుపాసకునిచేతఁ జొనుపఁబడ వలయును. సందర్భాను సారముగా నచ్చటి పూర్వ పరవాక్యములు మార్చబడవలెను.

ఈ పుస్తక ద్వితీయ భాగముననున్న బ్రాహ్మగీతముల నుండి కొన్ని గీతములు యీ ప్రార్థనల ననుకరించు లాగున వ్రాయబడి యున్నవి. ఈ గీతములను, సందర్భాను సారముగా నుపకరించు మరి కొన్ని గీతములను సాంఘికులం పాడుకొన వచ్చును.

నమస్తే - నమస్తే - నమస్తే - నమః.

హరి ఓమ్!



ప్రారంభ సమయ ప్రార్థన

మెళకువరా వేగమే పాన్పునుండి లేవకముందే

పఠింప దగిన వందనములు.

వ్యక్తి పరము.

శ్లో. నిద్రాయాంకాయ మజ్ఞాతం ।
నా పాయం పాల యన్నిశి ।
అస్పర్శయన్ వ్యథాలేశం ।
దేవ ! స్వీకురు వందనమ్॥

గీ. ఒడ లెఱుంగక నిదురించు - చున్న వేళఁ ।
గష్టములు మాకు లేశంబుఁ - గలుగ కుండ ।
భద్రముగ రాత్రి యెల్లఁగా - పాడినట్టి ।
దైవమా ! కయికొనుము వం - దనము లివిగో॥

శ్లో. రక్షణే భ్రూర్యథా నేత్రం ।
శిశుం మాతేవ పోషణే ।
మాం సదా సదయన్ రక్షన్ ।
దేవ! స్వీకురు వందనమ్॥

గీ. కంటి నెల్లప్పుడును ఱెప్ప - కాచురీతి ।
బిడ్డ నేవేళలం దల్లి - పెంచులాగు ।
చేరి యెప్పుడు మమ్ము ర - క్షించునట్టి ।
దైవమా! కయికొనుము వం - దనము లివిగొ॥

శ్లో. రాత్రిర్గతా తే కృపయా ।
సుప్రభాతస్స మాగతః ।
ఆ సాయ మద్యప్రభృతి ।
కర్తవ్యం కారయ ప్రభో॥

గీ. నీదు కృపచేత సుఖముగా - నిశిగతించె ।
సుప్రభాతంబు ప్రాప్తించె - సుజన వంద్య ।
ఇంకఁ గర్తవ్యముల కాజ్ఞ - నీయుమయ్య ।
ప్రస్తుతింతుము నీపాద - పద్మములను॥

ఓమ్ !

నమస్తే - నమస్తే - నమస్తే - నమః

హరిః ఓమ్ !!







ఉషః కాలప్రార్థన




కీర్తనలు: ద్వితీయ భాగము.—

మనసా మేలు కో, పుట 168. మేలుకో నుమతింపవె, పుట 169; మేలుకో ప్రియసోదరా, పుట 170, ఇప్పుడైన మేల్కొ[illegible], పుట 171, బ్రహ్మనాం, పుట 172, ప్రాతఃకాలంబు[illegible], పు 174; [illegible] ప్రభాతము, పుట 178; సుజనులారా, పుట 179.



సీ. అంత మేలేనియూ - గాఢాంధ ఘూ[illegible],
తావకానంత తే - జప్రసరంబునను ।
రవి చంద్ర తారకా - రాజి తేజస్సు,
భవదీయ నిరుపమ - ప్రభము దెలుప ।
భూమ్యాది ఘనపంచ - భూత కృత్యంబులు,
భవదనుజ్ఞారూప - పటిమంబగాదు ।
పుత్ర మిత్రాదిక - భూరి బాంధవములు,
విరివియా నీప్రేమ - పథము జెప్పు ।
గీ. సదయ నీదయ నీశుభా - స్పద మహత్త్వ ।
మనసుషః కాలకీర్తనం - బొనర మాకు ।
పరమ కళ్యాణమూర్తి! ది - వ్యనిధిల కీర్తి ।
వందనము నీదు పాదార - విందములకు॥

శ్లో. అజ్ఞాన దుస్తమో - హరణైక భానుం ।
భక్తాఖిలేప్సిత - ప్రదరత్న సానుం ।
బ్రహ్మాభిధానం శు - భఖనిం విదానం ।
ప్రాభాత సమయే - హృధిస్థాప్యస్తౌష్యే॥

ఉషః కాలవందనాంతర ప్రార్థనము.

సమయోచితముగ నుపాసకులచే గానము చేయంబడుచు ముగిసిన పిదప

వ. జగదేక పితా ! నీయనుంగు బిడ్డలమగు మే మెల్లరము నిప్పుడీ యుషః కాలమున నీ మధుర నామగానమునుఁ జేసికొనఁ గల్గి నారము, ఇది యెల్లను నీదయయే. రాత్రి యెల్లను నిద్రా విశ్రామము లొందిన మా శరీరములు పునః స్వస్థములై లౌకిక వ్యావృత్తులం బ్రవర్తింప సంసిద్ధంబులై యున్నయవి. నీ సేవా ప్రతి ఫలంబుగా మా మానసంబులు నిష్కల్మషములై, మా వ్యాపారంబులు మాన్యంబులై నేఁడెల్ల నీ యానతి మెయి రాజిల్లవరం బొసఁగుము. నీదయచే నెల్ల యెడలఁ గల్యాణంబగుఁ గాత ! ప్రభువులుఁ బ్రజలు, యజమానులు భృత్యులు, భర్తలు భార్యలు, బంధువులు మిత్రులు, గురువులు శిష్యులు, వైద్యులు రోగులు, సమస్త జనులునుఁ బరస్పర గౌరవ విశ్వాసంబు

లతోఁ, బాస్పర సహాకార ఉపకారంబులతో, సుఖ శాంతు లతో, నీ భక్తితో మెలంగుదురు గాక ! హే ! కల్యాణ మూర్తీ ! నీపాదంబుల కనేక ప్రణామములు.

గీ ఖేదములు లేక ప్రజలు - సుఖింత్రు గాత !
క్రాలుదురు గాత ప్రభులు వి - ఖ్యాతిచేత !
సాధు మృగముల బాధలు - సమయుగాత !
నీదుదయచేత సువిధాత ! నిఖిలమాత !!!


ఓం, త్వదీయ కృపాహి సమస్త మిదమ్ !

త్వమేవ శరణమస్మాక మనిశమ్ !

హే ! పరమ కృపానిధే - కల్యాణమూర్తే !

నమస్తే - నమస్తే - నమస్తే. హారిః ఓమ్ !!!





కీర్తనలు : ద్వితీయ భాగము:—

ప్రభాత సమయ, పుట 173; ప్రాతః కాలంబయ్యె, పుట 174;
మధుర ప్రభాతమున, పుట 178.

—:0:—


సీ. నీమంద హాసంబు - నీదు తేజోరాశి,
పవలిదే మరల సం-ప్రాప్తమయ్యె
నీదయా కృత్యంబు - నిగమాను సంగతు
గత రాత్రిమాకు స-త్కాలమయ్యె
రవిరాక పద్మముల్ - రాజిల్లునట్లుమా
డెందంబులలరారుఁ బొంది నిన్ను
పావన ప్రాతఃకాల - పూతానిలము భాతిఁ
గ్రాలు మా మనములు ని-ష్కలుష స్ఫూర్తి

గీ. శ్రీయుతాఖిల సత్క్రియా - శ్రేణిఁదవిలి
భువన సేవాసుఖానంద - పుణ్యభుక్తి
బ్రతుక నేర్తుముగాక నీ - ప్రాపుఁజెంది
సర్వ సౌఖ్యప్రదాయక - సర్వజనక.

ప్రాతఃకాల ప్రార్థన.

వ. సర్వేశ్వరా! నీ కారుణ్యంబు మూలంబున మరల నింక నొక్క ప్రాతఃకాల దర్శన ప్రాప్తిం బడసితిమి. మంద మందంబుగ వీచు నీ ప్రాతస్సమయ పావన పవనంబుల భాతి, మా స్వాంతంబులు శాంతంబులై, మాలిన్య రహితంబులగుచు నుండుగాక. నిరుపమ ప్రభావిభాసియై నింగిగ్రాలు దినమణి చందంబున మా డెందంబులు భవదీయ భక్తిప్రభా ప్రభావంబుల భాసిల్లుచుండుఁగాక! శుభ ప్రాతస్తరుణ సూర్యరశ్మి స్పర్శంబున నదృశ్యంబులగు హిమబిందు సందోహంబుల మాడ్కి మా మనంబులు పరితాపాశ్రుబిందు బృందంబుల నపగతాఘంబులును, పునీతంబులు నగుంగాక! ప్రాతఃకాల ప్రభాదర్శన సంతోషంబునఁ బద్మ షండంబు వింపారునట్లు, భవదీయ ప్రాథమిక ప్రార్థనానందంబున మా డెందంబు లలరుంగాక. పరమ కల్యాణమూర్తీ! సకల బహిరంతరవర్తీ! నీ పాదంబులకివె మా ప్రాతఃకాల కృతజ్ఞతా నమస్కృతులు. దయతో స్వీకరింపుము.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.







ఉదయకాల ప్రార్థన



కీర్తనలు: ద్వితీయ భాగము:—

ఆరంభమాయె, పుట 180; ఉదయకాల వందనం, పుట 181.



శ్లో. లోకేశ! చైతన్యమయాధి దేవ!
మాంగల్య విష్ణో భవ దాజ్ఞయైవ ।
హితాయలోకస్య తవ ప్రియార్థం ।
సంసార యాత్రామను వర్తయిష్యే॥

సీ. నిరపాయముగ రాత్రి - నిద్రాసుఖం బిచ్చి,
కరుణతో మమ్మెల్లఁ గాచినావు ।
చీకటు లడగించి - చింతలమరపించి,
తెలి వొందనమ్ము బోధించినావు,
బడలి యుండిన మేని - బహు విధాంగములకుం,
పుష్టి నొసఁగి కృపను - బ్రోచినావు,
పగల దైనికయాత్ర - మహినేము నుదలిపడన్,
సకలంబు సిద్ధంబు - సలిపినావు,

ఉదయకాల ప్రార్థన.

గీ. వెడలు వారమయ్య - విశ్వేశ ! నీ యాజ్ఞఁ,
దలను దాల్చి జనహితంబు నెంచి,
దేవదేవమమ్ము - దీవింప రావయ్య
ప్రణుతి సేతుమయ్య - భక్తినీకు.

వ. జగదేక జనకా! నీ వెంతయో దయతో మమ్ముఁ గాపాడ బట్టి మేము గతరాత్రమందు సుఖనిద్రం జెంది మరల నీ ప్రార్థనా భాగ్యము నొందితిమి. ఇప్పుడు మొదలు మేము సలుపవలయు సమస్త కార్యములందును నీ యాజ్ఞను మీఱకుండ, సక్రమంబుగఁ బ్రవర్తింప దీవింపుము. ఎంతటి పని తొందరల నున్నను నే ప్రదేశమున నున్నను, మఱియే స్థితియందున్నను నిన్ను మాత్రము మఱపుఁ జెందని భాగ్యము నొసంగుము. పెద్దలయెడ గౌరవమునుఁ, బిన్నలయెడఁ బ్రేమంబును, సమస్త జీవులయెడఁ గారుణ్యంబునుఁ గల్గియుండ మమ్మాశీర్వదింపుము. దయామయా! తండ్రీ! నీ పాదరవిందముల కనేక కృతజ్ఞతాభివందనములు.

ఓమ్ !

నమస్తే - నమస్తే - నమస్తే - నమః.

హరిః ఓం !!





స్నాన సమయ ప్రార్థన



శ్లో. యథా నదీనాం విమలాంబుస్నానాత్ ।
బహిర్విశుద్ధి ర్భవతీహ దేహే ।
సదా తథా తే స్మరణాంబుస్నానాత్ ।
మలాపహారో భవతీహ బుద్ధేః॥

ఆ. వె. నీదుదయను గాలు - నీటస్నానము సేయు ।
బాహ్య మలములెల్లఁ - బాయుకరణి ।
నీదు ధ్యానలహరి - నియతి స్నానము సేయఁ ।
దొలఁగుఁగద మదాత్మ - కశ్మలంబు॥

వ. పరమ కృపాళూ! సమస్త జీవులకు సదా సేవ్యమై, సర్వత్రా లభ్యమై, గాలు నీయుదకంబు పరమ పావనంబు. ఇద్దాని మూలంబున మాదేహ బాహ్య మలినంబులు తొలంగుటలు గాక, లోని తాపంబులునుఁ జల్లారెడును. పరమ పావన స్వరూపా! నేను దీనియందు స్నానంబు లొనర్చి యొడలి మలికిని బాపుకొను లాగుననే, నీధ్యాన జలంబులందు స్నానంబులాడి మానసిక మలంబులం బాపుకొందును గాక. ఇద్దాని ద్రావి యున్న తాపంబులఁ దొలంగు లాగున, నీ చల్లని తీరుని నామామృతమున గ్రోలినంత స్నానంబులనెల్లఁ దొలంగుదుము గాక! నమస్తే సమస్త శ్రేయోనిధి నీకుఁ బ్రణామ శతంబులు ఓం. తత్ సత్.



భోజన సమయ ప్రార్థన.

(వ్యక్తి పరము)

గగన సంచార బహుపక్షి - గణమునకును,
క్షితినిఁ దిరుగాడు మృగనర - జీవులకును,
జలము లందుండు మత్స్యాది - జంతువులకుఁ,
దండ్రివీవె! యాహార ప్ర - దాత వీవె.

నీవు కరుణనుఁ బ్రేమను - నిఖిల జనక,
నా కొసంగుచు నున్నయ - న్నంబుఁ గుడిచి,
పావనంబుగ దేహంబు - భక్తిఁ బెంచి,
నీదు సేవల నిరతంబు - నిలుతుఁగాక.

నీకృపా కలితాన్నంబు - నాకుఁ బోలె,
నఖిల జనులకు సంప్రాప్తి - యగును గాత,
పరమ భక్తిని రక్షణం - బరసివారు,
బ్రతుకుదురుగాత సర్వ సౌ - భాగ్య గరిమ.

నమస్తే - నమస్తే - నమస్తే - నమః.
నమస్తే - నమస్తే - నమస్తే - నమః
హరిః ఓం!







సాయం సమయ ప్రార్థన



కీర్తనలు: ద్వితీయ భాగము:—

సంజమొంతయు, పుట 184, సంధ్యోపాసన.

సాయంతన సమయ నమస్కారం, పు



మ. సుదినం బయ్యెను నేఁడినుండు చదలన్ - శోభిల్లి
ముదమారం బను లెల్లఁదీరెఁ గరుణా - మూర్తీ!
సదనయ్యెన్ బతియింప మాకిపుడు సా-యంకాల
సదయా! దీపసలీవె మాతలపులన్ - సంపూర్తి

వ. జగదేకప్రభూ! నీచేఁ బరిపాలితమగు నీలోకము
తము. నీదయా విశేషంబున నేఁడు మే మెల్ల
లనుఁ జక్కగా నొనర్చుకొన్నారము. నీ
కాలము మా పైఁగలుగనిచో, మా పాదములు
చే తులు పనులొనరింప నేరవు, నేత్రాదీంద్రియ

కార్యంబులఁ బ్రవర్తింప నోపవు, స్వామీ! నీవు సమస్తాధారుండవు, సమస్త నియంతవు, నీ యానతినె సూర్యుడు వెలుఁగు నిచ్చును. వహ్నిజ్వలించును. వాయువు వీచును, వర్షము వర్షించును భూమి ఫలించును. సమస్త కార్యములును, నీ యిచ్ఛవలననే జరుగుచుండును. నీ యమోఘశాసనా పద్ధతుల కనేక ప్రణామంబులు.

నీవు సర్వజ్ఞుఁడవు, సర్వసాక్షివి, ఎచ్చోటు నేక్షణంబుననే దుష్కార్యమును, దుష్టసంభాషణను, మే మొనరించుచుందుమో యాక్షణంబున నయ్యెడ నీవుండి వీక్షించుచున్నాఁడవు అట్టి యప రాధముల దయతో క్షమింపుము, మగల నట్టివి మే మెన్నండును జేయకుండ మాకాజ్ఞ పెట్టుము. మాకు మా సమస్త కావ్యములయందును దోడ్పడుము. దయాపరులైన స్త్రీ పురుషులు, పిన్న పెద్దలు నుటి యెవ్వ రెవ్వరు మాకు నీయాజ్ఞా పాలనంబునఁ దోడయిరో వారినెల్ల నాశీర్వదింపుము. నీ కనేక ప్రణామంబుల మగల సమర్పించు కొను చున్నారము.

నమస్తే - నమస్తే - నమస్తే - నమః.

హరిః ఓం!



నిద్రా సమయ ప్రార్థన

(వ్యక్తి పరము)


శా. చేరెన్ భానుఁడు పశ్చిమాద్రి నరుదెం - చెన్ రేయి వెంజీకటుల్ ।
రేరాజ్యమ్ము నొనర్పఁ జొచ్చెనిఁకని - ద్రింపంగఁ గాంక్షింతు నా
భారం బెల్లను నీయ ధీనముగఁ జన్ - బాధా విహీనాత్మగా ।
నీ రేయిన్ సుఖనిద్రఁ గూర్చి దయతో - నీక్షింపవే యీశ్వరా॥

సీ. కనరాని వెయ్యెవి - కాంచుటల్ సలిపినా
నేత్ర యుగ్మంబెందు - నిందఁ బడెనో,
వినరాని వెయ్యెవి - వినుటలు సలిపినా
కర్ణద్వయం బెందుఁ - గలుష పడెనో,
తగనట్టివే పనుల్ - తవిలి సేయుటను నా
హస్త ద్వయం బెందు - నఘముఁ గనెనో,
చనరాని యే చోట్ల - జనుటలు సలిపినా
పాద ద్వయం బెందు - బాధఁ బడెనో,

గీ. తలఁపులందున వాక్కులఁ దప్పులింక ।
నెన్ని యెన్నియొ కలిగెనో - యెఱుక నీకు ।
సర్వ సాక్షివి గావున - సదయ హృదయ ।
అన్ని దోసఁగులు క్షమియింప - నిన్నుఁ గొలుతు॥

శరణు శరణు మహేశా - సర్వలోక ప్రకాశా ।
శరణు శరణు సుశీలా - సర్వ సౌజన్యలోలా ।
శరణు శరణు విధాతా - సర్వలోకైక మాతా ।
శరణు శరణు పవిత్రా - సజ్జన స్తోత్రపాత్రా
నమస్తే - నమస్తే - నమస్తే - నమః. హరిః ఓమ్!





కీర్తనలు : ద్వితీయ భాగము:—

నేడు మనమందఱము, పుట 12, భజింపుడీశుని సదా, పుట 18, ఎంతవాడను, పుట 31, ఏమని పిలతును, పుట 33, కొనియాడతరమా, పుట 36, నినువిన జగదీశ పుట, 46, పొగడ తరమా, పుట 53, దర్శన మియ్యరా, పుట 117, నీసమీపమే, పుట 127, పరమ పితా, పుట 129, రమ్మనా హృదయమ్మును, పుట 138.

C



వ. సకల జీవ సంతోష ప్రదాతవు నీవు. నీ నుండియే మాకు సమస్త విధ సంతోషంబులును సంభవించుచున్నవి. సంతోషమే నీ యునికికి సాక్ష్యము. గుప్తదానా నందమునందు నీ యునికిఁ గలదు. విజ్ఞాన సంపాద నానందంబున నీ యునికి కలదు. న్యాయ ప్రవర్తనా నందంబున నీయునికి కలదు. ఎచ్చటెచ్చట పవిత్రానంద ముండునో యచ్చటచ్చట నీవుందువు. నీవు శాశ్వతానంద రూపివి. హే! ఆనంద స్వరూపా, నీకనేక వందన శతంబులు. నేఁడు నీదయచే (ఫలనా) కార్య రూపమున నానందము నొసంగినాఁడవు. అందు నీదయా స్వరూపము మాజ్ఞాన నేత్రములకుఁ గోచరించుఁగాక! అందు నీ మధుర వాక్కులు మాయాత్మ కర్ణంబులకుం బండువులు సేయుఁగాక! అందు నీ చల్లని హస్తస్పర్శ మాయంతరాత్మలం దాకి మమ్మెల్లరను హాయిఁ దేల్చుఁగాక! హే! పరమ శుభాస్పదా! నేఁడు మాకీ శుభదినంబునుఁ బ్రసాదించి నందులకు నీకనేక కృతజ్ఞతా ప్రణామంబులు. [మాకు నానంద హేతువైన (ఫలానా) మామిత్రులు - (సోదరులు గురువర్యులు మొదలుగా గలవారలు) నీదయచేఁజిరాయు రారోగ్య భాగ్యాదులఁ గల్గి సుఖింతురు గాక !]

నమస్తే - నమస్తే - నమస్తే నమః

హరిః ఓమ్ !

కష్ట సమయ ప్రార్థన

కీర్తనలు : ద్వితీయభాగము :—

దీనదయాపరా, పుట 206; దేవనన్ను కావరాదా, పుట 2(
ఎన్ని కష్టములు, పుట 207; ఏల చూడవురా, పుట 20

—о—

సీ. మురికిఁ జెందిన వస్త్ర-ముల బండపై బాది
చాకలిఁ పరిశుద్ధి - సలుపునట్లు,
వహ్నిపైఁ గాచి సు-వర్ణంబు ననిశంబు
స్వర్ణకారుఁడు శుద్ధి - సలుపున
ఱాళ్ళఁ గ్రలఁజెక్కి - యం పాలఁగోసియు
శిల్పి సద్వస్తువుల్ - సేయులా
తడిపి త్రొక్కి కలంచి - పుడమి మట్టినిఁ బట్టి
కుమ్మరి కుండలం - గూర్చులా

గీ. చేదుమందులిచ్చి - ఛేదనం బొనరించి ।
వ్యాధి బాధలుడుప - వైద్యులట్లు ।
కష్టపెట్టి నెంకటఁ - గడ నెంతో దయతోడ ।
శుద్ధముఁ గాస్తువయ్య - ప్రభువమాకు॥

వ. పరమ దయామయా ! పాప పంకంబునఁ బడిముఱికిఁ జెందిన మా మనంబులను బరిశుద్ధిసేయ, మహా మోహాంధకారంబునఁ బడి యున్న మా కన్నులకు జ్ఞానతేజంబుఁ జూప నీ వుండినాఁడు వాటికి దవ్వగుచున్న మమ్ము నీదరికిఁదీయ బహుభంగుల నీవు మాయెడ దయతోఁ గృషిసేయు చుందువు. నీ కృత్యంబులు మాయవివేక దృష్టి యందుఁ గష్టంబులు వోలెఁదోఁచుచుండును. ఒకపు డట్టి కష్టవేళలఁ దాలిమిఁదూలి నిన్ను నిందించుటయునుఁ జేయుదుము. మా యవజ్ఞత లకుఁ గినియకుము. శిశువునుఁజెంపంగొట్టి తల్లి, పాలుగ్రుడ్ఁ ద్రావించు చందంబునఁ దాత్కాలి కంబుగ మే మేడ్చినను, నీ యత్నములు మానక మమ్ము సాకుదువు గాక !

ఉఱుములు మెఱుములతో నుర్విని భయపెట్టు లాగున మేఘములు మొదట గోచరించినను, జివరకు శీతల వృష్టి నొసంగురీతిని, మా యీ కష్టమేఘంబులు, నీదయా వృష్టిని గురిసి మా యాత్మ తాపంబులఁ జల్లార్చుఁ గాక ! మమ్మెల్లర నాశీర్వదింపుము.

నమస్తే - నమస్తే - నమస్తే - నమః

హరిః ఓమ్ !




వైద్యుల బోధనల నీ యానతో లాలించి, మేము సక్రమ భోజనపాన విశ్రమ విహారాదులనుఁ గలిగి సుఖింతుము గాక !

నేఁడు మా ప్రియ (సోదరుఁడైన - లేక - సోదరియైన) శ్రీ శ్రీ...... యను నీ బిడ్డను వేగముగా నారోగ్య మొసఁగి రక్షింతువు గాక ! నీక నేక ప్రార్థనా పూర్వక ప్రణామములు. హరిః ఓమ్ !



నూతన గృహప్రవేశ సమయ ప్రార్థన



కీర్తనలు : ద్వితీయ భాగము:—

దినమదినుదినము, పుట 42; విశ్వమందిర విధాతా, పుట 69,
శుభగృహప్రవేశ, పుట 187; నీదుకరుణను, పుట 188.



గృహమును ఈశ్వర ప్రార్థనాదు లొనరించుటకు సంతోషకరమగునట్లు శుభ్రపరిచి, తోరణాదుల నలంకరించి, బంధుమిత్ర పరివారాదులు తమతమ స్థానములఁ గూర్చున్న తరిని ఆచార్యుండా సమయమున కనుగుణ్యమగు శ్లోకములనుఁ గొన్నిఁ జదివి, యీ క్రింది ప్రార్థన పఠింప వచ్చును.

"గీ. నిఖిల భూభాగ మడుగున - నేలఁగాఁగ ।
దిశల నాల్గును గోడల - తీరుగాఁగ ।
గగన తలమెల్ల నెత్తైన - కప్పుగాఁగ ।
విశ్వ మరయంగ నీవుండు - వింత గృహము॥"

"వ. హే! జగదేక కుటుంబీ! విశాల విశ్వమందిరా! నీపాదార విందమ్ముల కనేక ప్రణామమ్ములు. మా యాత్మలకు గృహమ్ములు మా శరీరమ్ములు. మా శరీరమ్ములకు గృహమ్ములీ నిర్మితమ్ములు. ఈ నిర్మితమ్ములు నీ విశ్వమంది రాంతర్గమ్ములు. ఎల్ల యెడల నెల్లవేళల నివసించు మహాగృహస్థుఁడవీవు. మే మెల్లరము నీబిడ్డలము. దయతో రమ్మా గృహప్రవేశమ్మునకు. ఇమ్ముదయతో నిందు స్థిరావాసమ్ము కమ్ముదయతో నిరంతర దర్శన భాగ్యమ్ము.

నీ సమ్ముఖమ్మున, నీ బంధుమిత్ర సమ్ముఖమ్మున, నీ సుదినమ్మున నీశుభముహూర్తమ్మున, నేఁడీ నూతన గృహప్రవేశమ్ము కావింపఁ బడు చున్నయది. హే! సచ్చిదానందమూర్తీ! దయ నొసంగుము. నీ యాశీర్వాదమ్ములచే మమ్ముకృతార్థులనుఁ జేయుము. నీకు మరల ననేక ప్రణామమ్ములు."

"గీ. పరమ కారుణికా! నీదు - కరుణచేత!
బరగుc స్థిరముగనీ భవ్య - భవన మెపుడు।
నాయురారోగ్య భాగ్యాదు - లలరుగాత।
నిందు వసియించు వారల - కెపుడుc దండ్రి॥
నమస్తే - నమస్తే - నమస్తే - నమః.
హరిః ఓమ్!"

ప్రార్థనకుc దరువాతc, ఆచార్యుcడు సభ్యులకు గృహస్థ ధర్మమును ఈశ్వర మహిమా విశేషమును, వినువారి హృదయములు పరమేశ్వరుని లోమగ్నము గునటులనుడివి, పిదప మంగళములోను శాంతి పాఠములోను ఆనాcటి శుభకార్యమును ముగించవచ్చును.






* శిశూదయ సమయ ప్రార్థన




కీర్తనలు : ద్వితీయ భాగము:—

ఆనంద మానంద, పుట, 189, ఈశ్వర కృప, పుట 190.



నూతన జాతక శిశువునకుఁ బరిశుద్ధమగు జలముల స్నానముఁ జేయించి, నూతన వస్త్రములఁ దొడిగించి, ఆచార్యుని చేతులలో నిడి భజనఁ బాడిన తరువాత అతనీ క్రింది ప్రార్థనను జేయవచ్చును.

"గీ. క్షితిని బరమాత్మ బాంధవ్య - చిహ్నమనఁగఁ
బూతరాగ మథనవ - నీతమనఁగఁ
నాలుమగ లింక విడరాని - శీలమనఁగ ।
శిశువు జననంబుఁ జెప్పంగఁ జిత్రమహహ !

మ. జననం బొందుట లోకజాలములు నీ - సంకల్ప సిద్ధంబగున్ ।
ఘన భూతోత్కర జన్మమారయఁగ నీ - కారుణ్య మూలంబగున్
తనరన్ జీవుల మాదృశాదులకు సం - తానంబు నీదే యగున్
చనదే యిమ్మేడ నీశిశూదయమునీ - సంతోష కార్యంబనన్॥"

* శిశువు పుట్టిన ఒక నెలలోగా చేయతగినది.

"వ. విశ్వవిధాతా! నీశుభ సంకల్పంబు ననేకదా సమస్త లోకం బులను సృష్టింగనుట. కారుణ్యమయా! నీదయా మహిమంబు ననేకదా భూమ్యాది మహా భూతంబులు ప్రపంచ ప్రాణిసేవ లొనర్చుట. సర్వాత్మా! మృద్దారు శిలాలోహ కంబులగు బహువిధ పదార్థరచనయు, పాత్రక్షేత్ర జన్యంబగు సస్యరాజియు, పత్ర పుష్ప ఫల శోభితంబులగు లతాతరూత్కరంబులును నీ విచిత్ర సృష్టిలీలా ప్రభావంబు లేకదా? ఖగ మృగాద్యల్పప్రాణి సముద్భవంబును నీ వినోదార్థంబేకదా? సమస్తప్రాణి శ్రేణులం దగ్రస్థానంబును, సర్వో త్తమంబును నైన మా మానవ జన్మమింక నీ ప్రియతమ సురచన యను టను సందియంబె?

నేఁడు మాకీ శిసూదయంబు నీ ప్రేమా సంతోషరూప సత్ఫల ప్రదానంబుకాదె? హే నిత్యానందమయా! నిరత చైతన్యమయా! నీ యనుగ్రహంబున, నీ పుణ్యాగ్రహంబున, నేఁడుశిశూదయ సంప్రాప్తి నొందిన నీప్రియసేవకుల నాశీర్వదింపుము. నీ కనేక వందన శతంబులు. ఇయ్యది యీ సతీపతుల నింకను దృఢతమంబుగ బంధించు నైహిక పారమార్థిక సాధన పాశంబగుఁగాక. ఇయ్యది యీ కుటుంబ పరితోష వనంబునఁ బరమ ప్రేమా సౌరభంబులఁ జల్లు సుందరసుమ రాజం బగుఁగాక. ఇయ్యది దినదిన ప్రవర్ధమానంబయి సమస్తాఘతమో వినా

నామకరణ సమయము ప్రార్థన.


పరమేశ్వరా! అనంతాశ్చర్యకర మహాప్రభావమైన నీ నామమే కదా, బహువిధ నామములుగల [illegible] సంతానము లెల్ల వ్యక్తంబులయ్యె. సమస్త [illegible] నీవు [illegible] దార్థంబె యగునేమో! ప్రథమ [illegible] బొందిం పించిరూ [illegible] నామ [illegible] ప్రయోగింతువు. నీవు మానవుల [illegible] దుము. ఇంత మాత్రమున [illegible] గాము. ఏ పేరున [illegible] జీవాత్మయొక్క [illegible]! సర్వేశ్వ రా! నేడీ నామకరణ విధియందు [illegible] నుచిత నామము బోధింపజేయుము. (అవసరమైన [illegible] నుంచుకొని) ఈ శుభ సమయమున [illegible], ఇక్కడ గుమి గూడియున్న శిశుబంధు మిత్రాదుల [illegible], ఈ శిశువును ...... అను ఈశ్వర నామములతో [illegible] మొదలైన ఈశిశువును గన్నతల్లి దండ్రుల నాశీర్వదింపుము. ఈ శిశువును దీవింపుము.

"గీ. ఏమి పేరిడి పిలచిన - నేమి తండ్రి?
నీదు నామంబె రాజిల్లు - శిశువునందు
దినదినంబును వర్థిల్లి - దేవదేవ!
శిశువు సార్థక నామంబు-జెందుగాక!"


పై ప్రార్థన ముగిసిన తరువాత ఆ శిశువుయొక్క తల్లి దండ్రులలో నొకరుగాని, లేక వారింటి పెద్దలలో నొకరు గాని ఈశ్వరుని

స్తుతిప్రార్థనాదులతోఁ బ్రసన్నునిజేసి, మంగళములఁ బాడుటతో నా నాఁటి శుభకార్యమును దుదికిఁ దేవచ్చును.





అన్నప్రాశనసమయప్రార్థన



కీర్తనలు : ద్వితీయ భాగము:—
అన్న ప్రాశన శుభసమయే, పుట 195;
అన్న ప్రాశన నిధిని, పుట 196.



బ్రాహ్మ గీతమును బాడి, ఈశ్వరుని అపార ప్రేమను బహు విధముల వర్ణించి నుడివియున్న మహాపురుష వాక్యములలోఁ గొన్నిఁటిని, ఆ నాఁటి కనుగుణ్యమైన వానిని జదివి, యీ క్రింది ప్రార్థనను జేయవలయును.

“మ. జననం బాదిగఁ దల్లి స్తన్యమె ప్రశ-స్తాహారసారంబుగా
ఘన మాతృవాక్త్యనుపానయుక్తిఁ గొనుచున్-గాంతిం బ్రవర్ధిల్లగా
మన (పాపాయిదే) పాపండిదె నేఁడు బువ్వఁదినెడిన్-మాన్యల్
[రుచింజూపగాఁ
గొనితేడే పరమాన్న మిప్పు డెకడుఁ-గూర్మిన్మహారిం గొల్చుచున్.”


D

"ఓం. పరమ దయాళో ! ఇంతదాక మాతృస్తన్యపానజీవుఁడైన ఈ బిడ్డఁడు (జీవించిన ఈ బిడ్డ) నీ యనుగ్రహమున నీ భక్తులయిన పెద్దల సమక్షమున నేఁడు అన్నప్రాశనము చేయఁబడుచున్నాఁడు (నున్నది.) అన్నగత ప్రాణుల మైన మేము పదార్థముల నారోగ్యముగా నర్థింతుము. సర్వకాలంబులను మాకీ పదార్థసమృద్ధి ప్రాప్తంబగు నట్లాశీర్వదింపుము. అన్నభుక్తికై నింక కలుగు కార్యసంగతులం బొంది నీయనుంగు భక్తులు బ్రహ్మానందభాగ్యములం బడసి వర్ధిల్లుగాక ! ఆశీర్వదింపుము. శాం. శాం. శాంతిః."

"గీ. ఉరుకృపామూర్తి ! నీదయ - మెల్లగాక
నఖిల జీవుల కాహార - మలరుఁగాక
అజ్ఞులాధ్యాత్మి కాహార - మబ్బ, యౌర !
కూర్మి మోక్షసుఖమ్మున దీర్చ - నొందుదురుగాక !"

ఆవల, నాచార్యుఁడు శ్రీరామ్నమును గొంచెము కలుపునటు దినిపించి మృదుమధుర స్తోత్రములతో నీశ్వరుని ఆరాధించి బహువిధముల వచించి, తదనంతరము ఈశ్వరగుణానుకూలంబైన కీర్తనలతో నానాఁటి శుభకార్యమును బూర్తిఁజేయ వచ్చును.





అక్షరాభ్యాస సమయ ప్రార్థన

కీర్తన: ద్వితీయ భాగము:___

అక్షరాభ్యాసమే, పుట 197.



భగవత్కీర్తనను బాడి, ఈశ్వరుని సర్వజ్ఞత్వమును పెక్కుగతులని వినుతించి వ్రాసియున్న సత్పురుషుల వచనములఁ గొన్నిఁటిని ఆనాఁటికిఁ దగినట్టి వానిని, జదివి, పరమేశ్వరుని దెలియుట యే విద్యయనునది, అట్టి విద్యాదానమే అన్నిదానములలోనా ఉత్తమ మైనదని నొక్కి వక్కాణించి, యీక్రింది విధమునఁ బ్రార్థనను జెల్లింప వచ్చును.

"గీ. అక్షరముఁ దొల్త గురుభక్తి - నభ్యసించి ।
దాని స్వచ్ఛోక్తికిఁ బదయుక్తిఁ - దాల్మిఁబట్టి ।
బహుల మహావాక్య పఠనలా - భంబుఁ జెంది ।
వెలయుదురుగాత విద్యార్థి - వితతి జగతి" ॥



"వ. హే! జగదేకగురూ! అక్షరస్వరూపా! నీకుఁ బ్రణామ శతంబులు. సమస్త మహత్తర విజ్ఞాన మూలంబు విద్యాభ్యాసంబు. విద్యార్జనంబు వివిధకావ్యపఠనాధేయంబు. వివిధకావ్యకలాపంబు మహావాక్య సముదయనిలయంబు. వాక్యాధారంబు శబ్దంబు. శబ్దాధారం బక్షరంబు. ఆ యక్షరంబగూడ. ఎల్ల చదువులకుఁ బునాది. హే! ఆద్యంతరహితా! సుమహిత సత్కళోపేతా! నీపాదంబుల


కనేక వందనములు. నీ సన్నిధిని, బంధుమిత్రుల సన్నిధిని, నేడీ బిడ్డకు విద్యారంభ మొనర్పబడుచున్నది. చిరాయువుగా ఆరోగ్యములతో, గురుభక్తి ప్రపత్తులతో, శుభగుణగణంబులతో, సూక్ష్మ బుద్ధితో నీబిడ్డ విద్యాభివృద్ధి నొందుగాక! విద్యార్జనంబు కేవల ద్రవ్యార్జనంబును, కుటుంబ భరణార్థంబును గానట్లుగా, గురువరు లీవ్యక్తిని విజ్ఞానైక ప్రధానార్థిగా నొనర్తురుగాక! పరమేశ్వరా! ఈ బిడ్డను దయతో నాశీర్వదింపుము.

నమస్తే - నమస్తే - నమస్తే - నమః.

హరిః ఓమ్!"

తరువాత, నాచార్యుడు పిల్లవాని (పిల్ల) చేత అక్షరముల వ్రాయించి, ఈశ్వరునకు ధన్యవాదసమర్పణముతో నాబాలుని దీవించవలయును. తుదపటి, ఈశ్వరగుణముల గానముచేసి, ఆనాటి మంగళకార్యమును అంతరింపఁ జేయవచ్చును.



కీర్తనలు: ద్వితీయ భాగము:—

(దినమది సుదినము) పుట 42; అంత నీదయరా, పుట 97;
మరిరాదుర, పుట, 152; పుట్టిన దినము, పుట 217,
జననదినోత్సవ, పుట, 218; కనుఁగొంటిని పుట 219.



బ్రాహ్మగీతములఁ బాడిన తర్వాత, ఆచార్యుఁడు ప్రామాణిక గ్రంథములలోనుండి కొన్ని వాక్యముల లేక శ్లోకముల నాశుభ సమయమునకుఁ దగినవాని నాధారముగాఁగొని, యీశ్వరుని యనంత మహిమా విశేషమును గొనియాడి నుడివి, పిదప నీదిగువనున్న ప్రార్థనఁ జేయవలయును.

"ఉ. నీదయఁ బుట్టిలోకమున - నీదయఁ గాయము నాత్మవర్ధిలన్ ।
నీదయ మాన్యరీతులను - నేరిచి నీదయ సౌఖ్యమొప్పఁగా ।
మేదిని గొన్ని యేండ్లుచనె - మేలుగ సర్వదయాపరా! హరీ ।
సాదర మారని ప్రేమము - సంతతమున్ క్షితిఁ బ్రోచుచుండవే।"

"వ. సర్వదయాపరా! పరమాత్మా! నీయొక్క యవ్యాజకారుణ్యమూలంబున నుత్తమంబగు మనుజజన్మంబును బడసి, దేహబుద్ధులు వర్ధిల్లఁ బెరిగి, యింతవరకు - వర్ధంతులు పురోహిత బంధు

మిత్ర పరివార సమేతులయి [illegible] నారము. ఏటేట నీ జన్మవర్ధంతి యుత్సవమును జరుపుకొను [illegible] నీవతనికి నానావత్సరంబుల పర్యంతంబును [illegible] బహువిధ లాభంబులను గణించుకొని, నీకుఁ కృతజ్ఞతాపూర్వకముగ సత్కృతులు సమర్పించు కొనుచున్నారము. ఏ సంతోషము [illegible] సత్కృతి మూల లన నితరులకుఁ బ్రాప్తించి యుండునో [illegible] ఏతత్సమ బున నైన మాయాసత్కృతులకై మమ్ము [illegible] యని యును నీదయయే. అందువలన [illegible] లాచ రించుచున్నాము స్వస్తి మస్తకించి [illegible]! [illegible] బిడ్డ డైన (ఫలానా) అమర్త్యుకై [illegible] సుఖ సంతోషంబులతో ముగించెను. ఇంక [illegible] బహువత్సరంబు లాయురారోగ్యములతో, [illegible] ప్రపౌత్రులతో, ననింద్య జీవితంబుతో సుఖముగ వర్ధిల్లి, [illegible] పాత్ర మగుంగాత! పరమదయామూర్తి ఆశీర్వాదంబును అనుగ్రహింపుము. ఓం నమస్తే నమస్తే - నమస్తే. నమః ఓం! శాన్తిః శాన్తిః శాన్తిః.

పై ప్రార్థనకుఁ దరువాత ఆచార్యుఁడు [illegible] దగి నట్లు. ఈశ్వరుని నుడివి, అనంతరము ప్రార్థనలోను, భజనలోను ఆనాఁటి కార్యమును ముగింపునకుఁ దేవచ్చును.



మహాస్త్రీపురుషజన్మవర్ధంతి సమయప్రార్థన.

కీర్తనలు: ద్వితీయ భాగము:—

వారిదె జన్మము, పుట 221, వారె కృతార్థులు, పుట 221.
ఓ నాథ నీగుణ, పుట 215; మరిరాదురా, పుట, 182.



బ్రాహ్మగీతమును పాడిన తరువాత, ఆచార్యుఁడు ప్రేమ మరియు నాత్మత్యాగము వానివలన మానవ జీవతమునకుఁ గల్గు సాఫల్యతను గురించి నొక్క వక్కాణించి, తదనంతర మీ క్రింది ప్రార్థనఁ జేయవలయును.

ఉ. నీదుదయా ప్రభావముల, నీసువివేకమహాత్మ్యతంబులన్
నీదు విశుద్ధతత్త్వముల, నీదుక్షమాముఖ సద్గుణంబులన్
మేదిని స్వీయవర్తనల - మేలుగఁ జాటెడు మానవోత్తముల్
నీదు ననుగ్రహంబు కద! నీదు ప్రియాత్మజకోటియే కదా!

వ. జగదేక జనకా! లోకకల్యాణమును వాంఛించి నీవు సర్వదా, సర్వత్ర మహాపురుషులను, స్త్రీలను, సృజించుచుందువు. వారి ప్రవర్తనలద్వారా నీయొక్క మహద్గుణంబులు లోకంబునకుఁ బ్రకటితంబులగుచుండును. వారి ధన్యజీవితంబులనుగుర్తించి యనువర్తిం


చిన బుద్ధిమంతులు ధన్యులు. ఐహికమాతృప్రేమాసపర్యలంగాంచి, నిఖిలమాతవగు నీయనంతప్రేమాస్వరూపంబు నూహింపఁ జాలుదుము. ఐహికజనకుని క్షేమంకరకార్యంబుల వీక్షించి, యఖిల జనకుఁడవగు నీయపారప్రేమాసంబంధబాంధవముల నూహింపఁ జాలుదుము. ఐహికగురువుల బోధల ననుసరించి, జగదేకగురుఁడ వగునీ విశ్వాపారపరనామామాహాత్మ్య మెఱుంగుచున్నాము.

మాకు సమకాలికులయి, నీప్రశస్తసద్గుణప్రవర్తనంబుల మాకు మార్గదర్శకులై బహుజన పూజితులైన మాసోదరుల (బూజ్యులైన మా సోదరీరత్నము) యొక్క యిన్నవ జన్మదినమిది. వారు చిరాయురారోగ్య భాగ్యంబు లొంది వర్ధిల్లుదురుగాత! వారి నాశీర్వదింపుము.

నమస్తే - నమస్తే - నమస్తే - నమః.

హరిః ఓం!

ఆచార్యుఁడు ఏ మహాత్ముని గురించి, పై ప్రార్థన చెల్లింపఁబడినదో, అట్టివాని వర్ణనీయములగు గుణగణాదుల విపులముగ నుడివి, సభ్యులతో నట్టి మహాపురుషుని జీవితమును ఆదర్శకముగ నుంచుకొని, మనమందఱమును ధన్యులు కావలసినదని చెప్పి, ఈశ్వరునకు ధన్యవాదమును సమర్పించి, భజనలతో ఆనాఁటి యుత్సవమును సంపూర్ణముసవరుఁ దేవచ్చును.



వివాహవర్ధంతిసమయప్రార్థన

కీర్తనలు: ద్వితీయ భాగము:—

విశ్వమందిర, పుట 69; అంత నీదయా, పుట 97; శ్రీహరి, పుట 23;
పరమ పురుషా, పుట 62; రాజాధిరాజ, పుట 65;
నన్ను బ్రోవ, పుట 123; నిన్నే నమ్మినాను, పుట 125,
బుద్ధిపై పారవేయరా, పుట 133; పోవుచున్నది, పుట 151.



బ్రాహ్మగీతమును బాడిన తరువాత, ఆచార్యుడు, ఆ సమయమునకు అనుకూలించునట్లు ఈశ్వరునిమహిమావిశేషమును, ఈశ్వరుని యనుగ్రహమునకుఁ బాత్రమగు సతీపతిలక్షణములనుగురించి కొన్ని వాక్యముల నుడివి, యీ క్రింది రీతిని బ్రార్థించవచ్చును.

“ఓ సర్వ సృష్టికర్త! సర్వపాలకా! నీ జ్ఞానమును, నీయనంతశక్తియు నెందును విరాజిల్లుచున్నది. నీలోనేపుట్టి, పెరిగి, సంచరించు సమస్త ప్రాణికోటు లన్నిటి యందును విదితముగాను అనుభవవేద్యముగాను ఉన్నది. నీ కోమల హృదయము ఎడతెగక రక్షించుచుండ, జీవరాసులన్నియుఁ దమతమ నిత్యకృత్యములఁ బ్రతిదినము నిర్వహింప సమర్థములగు చున్నవి. నీకు మాయెడలనున్న నిరవధిక ప్రేమకు మేము మనఃపూర్వకముగా నీకుఁ గృతజ్ఞతాపూర్వక వందనముల

నర్పించుచున్నారము నేము మా కర్తవ్యములఁ దెలిసి, సత్కార్యా చరణము, పవిత్ర జీవనములఁ గలిగి, నీ దయకుఁ బాత్రులమగునట్లు మమ్మనుగ్రహింపుము.

ఓ దయామయుఁడా! నీవు మమ్ముఁ దర్శించి పోషించుచున్నావు. నీ ప్రేమ నీ బిడ్డలందరియందును విదితమగుచున్నది. ప్రభూ! పరలో వ్యాపించియున్న నీ ప్రేమను సందర్శించుటకో, నీ మహిమను ఏక గ్రీవముగఁ గీర్తించునట్లు బంధించుచున్నది. మాలోనున్న నీ ప్రేమ, కష్టదశలలోఁ బగలరు సహోదరులవలెను మమ్ములను బలపరచుచున్నది. నీ ప్రేమ మాలో స్వార్థపరత్వమును తొలగించుచు సదా సంతోష పూర్వకముగా మా సర్వస్వము నీకర్పించి, పరోపకార కార్యముల మా బుద్ధులు నిలుకొనునటులఁ ప్రేరేపించుచున్నది. నీ దయ దుష్టత్వములో వలఁబడి చెడియున్నవారిని, సుందరమగు పరిశుద్ధ జీవన మార్గమునకుఁ జేర్చి రక్షింపఁజాలినది. నీ కరుణ, నీ నిర్మలమగు నిశ్చయమును నలు దెసలఁ జాటు మమ్ము నిరంతరము పురికొల్పుచున్నది. కావున నీ యుద్దేశమును నెరవేర్చు వారమగునటుల మమ్ము నాశీర్వదింపుము.

మమ్ముఁ బరస్పరము బంధించు నీయును కంప విమలింప నెట్టి వారిని మహదాశ్చర్యమున ముంచివేయును. మనుజుని ఈ నీ సంసారమున దన సోదరవర్గమధ్య నుండ నియమించినావు. అడవులలోను, ఏకాంత ప్రదేశములలోఁగంటె స్వగృహ స్వదేశ మధ్యములఁ దెప్పు మదుఁగులు నీదయ యధికముఁగాఁ గానవచ్చుచున్నది. అన్నింటిలోను, భార్యాభర్తలలోఁ గల నీ ప్రేమానుబంధము అత్యధికమైనది.

ఓ ప్రేమసాగరా! ఈ దాంపత్యమునన్నే, మేము పరస్పరము పరిపూర్ణ మనములతో సమర్పణమగునది. ఎంతటి చిత్రము! ఇరువు రొక్క ప్రేమ ప్రవాహమున నేకీభావమునఁ బోవుచుండుట దీననే నిజముగాఁ గానవచ్చునది.

ఈ దినము శ్రీయుతుల......... గారికిని, శ్రీమతి...... గారికిని వివాహమైన ...వ సంవత్సరోత్సవ సమయము. ఈ పురాణ దంపతుల నెంతయుఁ బ్రీతితో నింతవరకుఁ గాపాడి నందులకు నీకు వందనములు. వారలీ సమయమునఁ దమతమపూర్వవృత్తములలోఁ గలిగిన మంచి గుణముల నన్నిఁటిని దమ వెనుకటి లోపములనుండి దూరమయి ఇఁకముందు సన్మార్గమును బట్టి పోవునట్లు, చక్కగా స్మృతికిఁ దెచ్చుకొందురు గాక. వారి పుణ్యములు దలఁచుచు నీ యిచ్ఛనే చరింతురు గాక. వారు తమమంచి కార్యముల నీకు సంతోషము నొదఁ గూర్తురు గాక. వారు దినములఁ గడుపుచుఁ గుందుచున్నపుడు నీవు వారికిఁ దోడ్పడుము. నీ వెల్లపుడును వారి హృదయములలోనే వర్తిల్లుచు, వారు సదాచరణ సంపత్తితో మెలఁగుచుండునటు లనుగ్రహింపుము. వారు అనుకరించుటయే కాక, దానితోఁ బాటు నీప్రేమను, దమ తోడివారి కందఱికిని వెలిఁబుచ్చెదరు గాక. వారి బిడ్డల మాటలలో ముద్దులు మూటఁ గట్టినట్టు లీవుండి, వారు నీయందుఁ బరిపూర్ణ విశ్వాసమును గలిగి, నిన్నే ప్రేమించి నీ కొఱకుఁ దమ సర్వస్వమర్పించు వారగుదురు గాక. వారిగృహములలో శాంతి సంతోషములు నెలకొని


యుందురు గాక. వారి బిడ్డలు వారి ప్రేమానురాగములకు పాత్రులగా లుర్రె, సుఖసంపత్తి కల్గియుందురు గాక. వారి గృహములు అతిథిసత్కా ముల్తో, చూడువారికి, వినువారికి భక్తిశ్రద్ధలు కలిగించునట్లుగా యుండుగాక. వారి నిర్మల ప్రవర్తనలు మానవజాతికే విమోహితులను గావి గాదు నంబటి ప్రకాశముతో విరాజిల్లును గాక. ప్రపంచమునందలి ఈశ్వరుండే నాలుగు దేశముల యొక్క దేవుడై ఉన్నట్టి కృపను మానవులందరు పొందుదురు గాక. ఈ పరిశుద్ధ దాంపత్యములు వారికి గౌరవము మహోన్నతదశకు వచ్చువారుగుదురు గాక. వారి జీవితములు ధన్యమగుంగాక. ఇదే మా వినయపూర్వక ప్రార్థన. ప్రేమతో సమగ్రహింపుము"

"ఓం! బ్రహ్మ కృపాహి కేవలం!

ఓం! శాంతి శ్శాంతి శ్శాంతిః; హరిః ఓం!"

ప్రార్థనా వందనము, పవిత్రమగు కృపాప్రసాదముతో శిక్షా రాజ్యమును నెలకొల్పు వివిధ సత్కార్యములకు గుర్తించి శాంతి ప్రవర్తించెది, మంగళములతో ముగింప వచ్చును.





మృతిసమయప్రార్థన

కీర్తనలు : ద్వితీయ భాగము:—

ఎందుకో దుఃఖము, పుట 211; విస్మారము నీనామము, పుట 212;
నీదరిఁ జేరిన జనులకు, పుట 213.



శవము నిర్మలజలముతో శుభ్రపరుపఁబడిన తరువాత బంధుమిత్రాదుల సమ్ముఖమున ఆచార్యుఁడు బ్రాహ్మగీతమును బాడి యీ దిగువఁ గనఁబరిచిన విధమున నీశ్వరునిఁ బ్రార్థన చేయవచ్చును.

"మ. జగతీ చక్రమె నాట్యరంగము, ప్రజా - చారిత్రమే నాటకం ।
బగు, నీవేవరసూత్ర ధారివగు, మే-మందాడు పాత్రంబులె ।
న్నగ, నీయానతి నేతుణా ననగునో-నాట్యాంత మందాక, నీ ।
జగతిన్ జీవులమై నటించి పిదపన్-జాటొందమే యీశ్వరా॥"

"వ. పరమాత్మా! నీ యొక్క యీ విశాలభువనమే మహానాటక భవనము. నీవే సూత్రధారివి. మేమే పాత్రులము. స్త్రీపురుషాదివేషములతో, శిశుమాతృపిత్రాదిబాంధవములతో, పాలకపాలితాదిలౌకికవ్యావృత్తులతో, ధనాదికముతో, దరిద్రతాదైన్యము

లతో, వాదములతో, ఖేదములతో, [illegible] లతో మే మీజీవిత నాటకంబును [illegible]. ఇందెవ రెవరి నాట్యములు ముందుగా ముగియునో వారివారి [illegible] నరుఁ బిలుచుచు చుందువు. మా [illegible], మరల దానిని దీసికొనునది నీవే. ఇప్పుడు [illegible] మునకు వచ్చిన మా ప్రియమైన........ [illegible] పుము. మాకు మరణము ధ్రువము. [illegible] క్లేశాదిబంధములనుండి విమోచనమును గాంచి [illegible] మోక్షానందమునకు నీకృపవలన [illegible]. [illegible] డైన మా స్నేహితుని [illegible] అద్వితీయ సత్సంగములో నున్నదని మేము [illegible] గాక! నేఁడు మమ్ము వదలి వెడలిన స్నేహితుని [illegible] మనముల శాంతి నెలకొనుగాక! నివరిఁ [illegible] స్థితి నొసంగుము. ఆశీర్వదింపుము

జయ జయ సచ్చిదానంద [illegible]; [illegible], శాంతి శ్శాంతి శ్శాంతిః; హరిః ఓం!"

శవమును చితిపై నుంచి దహనసంస్కారము [illegible] బూర్వము. ఈశ్వరుని జేలోక ప్రార్థనచే [illegible].



ఆద్యశ్రాద్ధసమయప్రార్థన

మృతిఁ జెందిన ఒక నెలలో ఈశ్వర సన్నిధిఁ జేరినవాని బంధు మిత్రాదులు ఆయాత్మ శాంతికై చేయఁదగినది.

కీర్తనలు : ద్వితీయ భాగము:—

ఎందుకో దుఃఖము, పుట 211, విస్మారము నీనామము, పుట 212; నీదరిఁ జేరిన, పుట 213; చావొందిన మాసుహృతుల్, పుట 214; అంత నీదయరా, పుట 97; నిఖిల జగము లేలు ప్రేఁడు, పుట 151; వదలి కుమార్గము, పుట 153.

—:0:—

బ్రాహ్మ గీతమును బాడిన తర్వాత ఆచార్యుఁడు, ఆ నాఁటి సంస్కారమునకు అనుగుణ్యమగు భూమికారూపమునఁ గొన్ని మాటల నుడివి యీక్రింది ప్రార్థన సలుపవచ్చును.

“ఓ నిత్య సత్యస్వరూపా! నీవు నిత్యులలో నిత్యుఁడవు, చేతనులలోఁ జేతనుఁడవు. ప్రాణమునకు మూలాధారుఁడవు. ప్రళయ కాల కాలుఁడవు. నీయందే సృష్టిస్థితివి గాంచుచున్నది. మేనులు బుద్బుదప్రాయములు. ప్రపంచము ప్రవాహరూపము, దృశ్యప్రపంచ మున నెద్దానిని నిశ్చయమనుటకు వీలులేదు. నీదయాసామ్రాజ్యమున నే వస్తువునకును జలనములేదు. సూర్యుఁడు మాపున నస్తమించుట

ప్రొద్దున మరల దివ్యతేజఃపుంజమై [illegible] మా [illegible] గా శోకచో నిష్ఫలమైన భూమి [illegible] [illegible]. [illegible] మున సార్థకతను గాంచనివారము [illegible] మే మజ్ఞులము. మాకు మార్గదృష్టి లేదు. మా [illegible] పొందినది. మా పూర్వస్థాన [illegible], [illegible] మెఱుఁగము. ముందును [illegible] రించువారము. అయినను [illegible]. [illegible] శము మమ్ము నావరించియున్న అంధ[illegible] [illegible]న్నది మా కార్యము నీ యాధీనములో [illegible]న్నది. [illegible] ప్రపంచ[illegible] [illegible]లుచున్నది. నీ [illegible] నీ యాజ్ఞలేనిది ఒక గడ్డి పోఁచ[illegible] [illegible] ముండనందగు మానవుఁడు మాత్రము [illegible] వలసినవాఁడా ? లేదు. [illegible] ప్రపంచమున నున్నాము. [illegible] బిడ్డలము. అమరత్వము మాపుట్టుకతో [illegible] (హక్కు). నీవు మమ్ము [illegible] నావు. ఓ అనంతస్వరూపా ! [illegible] కణము వెలుఁగుచున్నది. ఈ మాంసపు [illegible] మును నెలకొల్పియున్నావు. ఈ దృశ్య ప్రపంచములో [illegible] ము తుదిముట్టలేదు. మేమింతకంటెను [illegible], [illegible] మునగు ప్రపంచములోఁ జేరినవారము. ప్రతి [illegible]

కృపారసమునే వ్యక్తపరచుచున్నది. నీలవర్ణపుఁ గప్పుతో నొప్పు నుప్పరంబును, మహోన్నత శిఖరముతో వెలయు పర్వతమును, లో తెలియంగని యపార పారావారమును, తరంగిణీరంగత్తరంగమృదంగని స్వనంబును, ఎడతెగక ప్రవాహరూపమునఁ గాలచక్రమునఁ దిరుగు వసంతాది ఋతువులును, అన్నియు నీలో మానిరంతరావాసమును సూచించు చిహ్నములుగా నున్నవి. మా యాత్మలలో నంతకంటె విస్పష్టముగను, గంభీరముగను మోక్షాపేక్షను నెలకొల్పియున్నావు. కాఁబట్టి మనుజుఁడు అస్థిరముతోఁ దృప్తినంద లేఁడు. జీవాత్మ నిరంతరము మోక్షాపేక్షతోనె ఉండువాఁడు. అనంత జ్ఞానములోనె నిర్మలానందముండునది. అజ్ఞానమువలనఁ గాంతి యలవడదు. నీవు మమ్ము నిత్య జీవనముతోనె కలిగించినావు. తమోమయ ప్రపంచమంతయుఁ ప్రకాశమయమై యొప్పును. దుష్టత్వము శిష్టత్వమగును. నిరర్థకమైన జీవనము నీయనంతమహిమావిశేషమునుబట్టి సార్థకమగును. మృత్యువు లేదు. నాశము లేదు. నిరర్థకసంచారములేదు నీ యనంతదయాపరిపూర్ణపోషణలోనే మేమున్నాము. ఈ ప్రపంచమున దుఃఖము, కష్టము, రోగము, మరణము, పాపము ఇవన్నియుఁ గలవుకాని నీ కృపాకటాక్షము వానినన్నిఁటిని అధిగమించి యున్నది. నీవు ప్రపంచమును నిరంతరము నీభానుప్రభతో వెలింగించుచున్నావు. నిరంతరమును నిర్మలముగానే యుంచుచున్నావు. మృత్యువు నుండి తప్పించి మమ్ము మోక్షావలంబులఁ జేయుచున్నావు. మరణము మోక్షద్వారము. నీయందు వెలుతురును చీఁకటియు, జన్మమును మరణమును, జేరి సం

పూర్ణముగా నొక్కటి యగుదుము. నీవు మాకుఁ బ్రాణ[illegible]దవు. నీవు మాకు వాదివి, నీవే మాకు [illegible]. నీవిప్పు[illegible] ఎప్పుడు నుండఁ గలవాఁడవు. నీవు యొక్కఁడవె. నీవే మాకు [illegible]. ఓ [illegible]! శాంతికిని బవిత్రతకును మూలాధారమా! [illegible]! [illegible] కా! నీ కరుణచే మాకు [illegible] [illegible], నీ యనుగ్రహమున [illegible] [illegible] [illegible] పూరితమంతయు నీ[illegible] [illegible] [illegible]. ఇచ్చట బూర్తిపొందని [illegible], [illegible], [illegible] గాంచని [illegible], [illegible] [illegible] [illegible]హమువలన సంతోషముచేత [illegible]. [illegible] [illegible] [illegible]వారము. మా చూపునకు వెలిగాని [illegible], మా [illegible] మార్గము వెలిగాక నీ పాదములఁ జేరిన [illegible] నీ [illegible] [illegible]. మేము జీవముతో నున్నప్పుడును, [illegible] [illegible] నీ [illegible]. మమ్ము శాంతిదాయకమును, [illegible] [illegible] నీ [illegible] మునఁ జేర్చుకొనుము.

ఓ పరమేశ్వరా! సృష్టిలయ [illegible] నీవు. [illegible] [illegible]పించుచున్నాము. శోకనిమగ్నములగు మా [illegible] [illegible] మా మధ్య నుండి నీవు కొనిపోయిన మా సోదరుని [illegible] నీ [illegible] [illegible]న్నాము. సమస్త జీవమునకును నీవు మూలాధారుఁడవు. నీవు మమ్ము ను సృజించినవాఁడవు. మమ్ము నీ ప్రపంచమునకుఁ [illegible]వాఁడవు. మాకు నియమితకాలకార్యముల నిచ్చిన వాఁడవు. [illegible],

మరణమునందును సమానముగా నీ రక్షణలో నున్నాము. విపదంధ కారమునను నీ వెలుతురు ప్రకాశించుచున్నది. నిశ్శంకగా నిష్పటివలెనే మరణానంతరమును నీప్రేమ ప్రవహించుచున్నది. మేము యీ ప్రపంచములోఁ బుట్టినతరి, మాకావిషయ మొక్కటియుఁ దెలిసి యుండలేదు మేము పరిచయము స్థితిలో మునిఁగి యుంటిమి. ఓప్రభూ! నీదయమాకు వలయుసౌకర్యముల నన్నిటిని సమకూర్చినది. మేమీయిహమును వదలి పోవునపుడు మాకదే దయయే సమానసౌకర్యముల నియ్యఁ జాలదా? ఈ సంసార సాగరమును సురక్షితముగా మమ్ముఁ దరిజేర్చు నట్టి నీరక్షకత్వము మమ్ము మృత్యువు గొనిపోవునపుడు సహాయపడ కుండునా? జన్మించినది మొదలు తుదవరకు మాతోనున్న ఆ సర్వ రక్షకత్వమును నమ్మకుండు టెట్లు? నీవు మాకిచ్చినట్టి నీ వరప్రసాదుడు నీ ఇహమున తన జన్మసాఫల్యమును గాంచి నీలోనైక్యమైనాఁడు మేము మాదగ్గర చూపుతోను అజ్ఞతతోను నీ సర్వరక్షకత్వార్థమును సంపూర్ణముగా గ్రహించలేము. నీవు సర్వజ్ఞుడవు. నీ పిలుపురాగానే యిచ్చటఁ దన యుద్యోగమును జాలించుకొని పరలోకమున నిన్ను సేవింప వెడలిపోయెను. ఆయన చరిత్రమున లాభవిభవమును గాంచిన మేము మాకాయన సాంగత్యమును కవకాశమును గలిగించి నందులకు నీకనేక ధన్యవాదముల నర్పించుచున్నాము. ధీరుఁడును, ఉదారుఁడును, ధర్మార్థియు, మోక్షార్థియు నగునట్టి ఆత్మతో మాకు సహవాసము నొసంగి నందునకు మీ కనేక ఆశీర్వాదములు. ఓ ప్రభూ! నీపాదములఁ జేరిన వాని మనస్సునకు శాంతి నాపాదింప నిన్ను వేడుకొనుచున్నాము. ఓ

సర్వవిభూ! మేమాయనను నిరంతరజ్ఞాపకములో నుంచుకొని, యా యన చరిత్రము ననుసరించి నడుచుకొనునట్లు మమ్ము అనుగ్రహింపుము. ఆత్మజ్ఞానమునను, ధర్మాచరణోత్సాహమునను మే మాతని బోలి పాటు పడు వారగుదుముగాక! నిరంతర మాయన జ్ఞాపకము మా డెందము లలో నెలకొని, మేము మామా ధర్మముల నాచరించుటకును, మమ్ము నాలస్యము నుండి మేల్కొల్పుటకును, మోక్షమార్గము ననుగమించు టలో మాకు దార్ఢ్యతను గలుగఁజేయుటకును ప్రేరేపించును గాక! ఆయన ఆత్మ విశ్వాసాదుల మేము ఆదర్శించుటకై నీయందుఁ బూర్ణ విశ్వాస ముంచునట్లి, నీ యాధీనమున నుంచుచున్నాము. జన్మము నం దును తననంతరమునను మాకు శరణ్యుఁడవగునో పరమాత్మా! నీకు విజయము, విజయము విజయమగుఁగాక! భూమిని శాంతి నెలకొను గాక! మరియు సమస్తజనులు సుఖింతురు గాక! ఓం; ఏకమే వాద్వి తీయం; సత్యమేవ జయతే; బ్రహ్మ కృపాహి కేవలం; శాంతి, శ్శాంతి: శ్శాంతిః; హరిః ఓం!''

ప్రార్థనానంతరము ఆచార్యుడు మృతుని గురించియు, అతని బంధు మిత్రాదులకు హితకరమగు వాక్యముల వారలిక మీఁదనే రీతిఁ బ్రవర్తిల్ల వారిదుఃఖ సంతప్తమానసములు సంతసముఁ గాంచునో యీ శ్వరుని యెడల వారికిఁ బ్రేమ జనించునో, ధర్మమార్గావలంబు లగు దురో అట్టి ఉపన్యాసమును జేసి, ప్రార్థనతోను మంగళగీతముతోను ఆనాఁటి కార్యమును ముగింపునకుఁ దేవచ్చును.





ప్రతి సాంవత్సరిక శ్రాద్ధసమయ ప్రార్థన



కీర్తనలు : ద్వితీయ భాగము:—

ఓ నాథ నీ గుణ, పుట 215; భక్తజీవనా, పుట 216;
అంత నీదయరా, పుట 97; మరి రాయర పుట 152;
వదలికుమార్గము, పుట 153.



బ్రాహ్మగీతమును పాడిన పిదప, ఆచార్యుఁడు జన్మ మరణములును, సుఖదుఃఖములును, ఈశ్వర ఉద్దేశమును మానవ ప్రయత్నము అను విషయములఁ బీఠికా రూపముగా సంభాషించి, యీక్రింది ప్రార్థనాను సారము పరమేశ్వరుని సేవించ వచ్చును.

"శా. మాతో భూతలవాస సౌఖ్యములఁ బ్రేమంబొంది బంధుత్వముఁ ।
చేతో మోదములొంది, డిందితనువుఁ - జీవాత్మ యొండింతకే ।
పూతాత్మా! భవదీయ పాదయుగముం - బూజింపఁగావచ్చెగా ।
నీతోఁ గూరిమిఁజేర్చి దానికిడవే - నిత్యాత్మతా సుస్థితుల్" ॥

"వ. పరమాత్మా! అతి విచిత్రము నీ సృష్టి విధానము. ఏదో పనిపైనిట్టివచ్చి యిటునటుఁ దిరిగి, పనితీరి యిట్టె వెడలిపోవు వ్యక్తుల వలె జీవాత్మలు ప్రపంచమునఁ బుట్టుచుఁ గిట్టుచునున్నవి, ఐహిక నివాసములు జీవాత్మలకుఁ దాత్కాలిక నిలయము లేకాని స్థిరావాసములు

కావని యనుమాన మగుచున్నది. జననమరణముల మర్మములు మాకు దురూహ్యములు. నీచే నిచ్చటికిఁ బంపఁబడినది నీచెంతనే కొనిపోఁబడినదని మేమూహించుచున్నాము. నేఁడు మాప్రియ......అయిన... అను పేరుగల వ్యక్తి నీయొద్దకు వెడలి వచ్చిన దినము. ఇప్పటికి...సంవత్సరము లయ్యెను. మానుండి యీజీవాత్మ వెడలి పోయినను మాకెల్లరకుఁ దల్లివియుఁ, దండ్రివియుఁ, బరమాత్మవునగు నీయొక్కయండఁ జేరి యుండెనని విశ్వసించుచున్నారము. ఐహిక సంబంధముల నెల్ల జ్ఞప్తికిఁదెచ్చుకొని బాధఁజెందు నాజీవుని ప్రేమబంధువుల హృదయములకు శాంతి నొసంగుము. ఓం! ఏకమేవా ద్వితీయం; సత్యమేవ జయతే; బ్రహ్మ కృపాహి కేవలం; శాంతి, శ్శాంతి శ్శాంతిః; హరిః ఓం! ”

ప్రార్థనానంతరము, ఆచార్యుఁడు, మృతకమిత్రుని జీవితములోని కొన్ని ముఖ్యాంశములఁ జెప్పి, వానిబంధుమిత్రాదులకుఁ దుఃఖోపశమనములగు మాటలఁ గొన్నిటిఁ నుడివి, వారికి ధైర్యోత్సాహములు పట్టి వారు ఈశ్వరుని రచన లోపము లెట్టివి ఎన్నఁటికిని నుండఁజాలవను నమ్మకముతో నా పరమేశ్వరుని యనంతదయాళుత్వమును గొనియాడుచుఁ దమతమ లోపములఁ దొలఁగించుకొను వారలగుట శ్రేయస్కరమని కొంత ప్రసంగించి, మంగళమును బాడి ఆనాఁటి కార్యమును బూర్తి గావింపవచ్చును.



కీర్తి శేషులైన వారి పవిత్ర జీవిత వర్ధంతి సమయ ప్రార్థన

కీర్తనలు : ద్వితీయ భాగము:—

ఓనాథ నీగుణ, పుట 215; ఇదె మంచి సమయము, పుట 8; ఎంతవాఁడను, పుట 31; నినుఁగొని యాడగ, పుట 45; పోవుచున్నది చూడుఁడీ, పుట 151, వలపుమఱవ వచ్చునా, పుట 164; సత్యమును వినరే, పుట 165; వదలి కుమార్గము పుట 153,



ఆచార్యుడు, బ్రాహ్మ ధర్మగీతమును బాడిన తర్వాత, మానవ ధర్మమును గురించి మహనీయులు నుడివిన కొన్ని వాక్యములఁ జదివి, పిదప ఈ క్రింది ప్రార్థనను జేయువచ్చును.

"గీ. జగతి మాకంటె ముందుగా - జననమెత్తి ।
ధన్య కార్యంబులను జేసి - తరలినట్టి ।
స్త్రీల పురుషుల పావన - జీవితములు ।
దీపికలుగాదె మా మౌఢ్య - తిమిర మడప ।
పడవలగుఁగాదె భవవార్ధిఁ గడవమాకు ।
తావక కృపావిశేషముల్ - తలఁపమాకు ।
దైవమా ! దయఁ గొనుమ వందనము లివిగో॥."

"ప. ఓ సర్వచేతన సర్వవ్యాపక పరమేశ్వరా! నీవు అనాద్యనంతుఁడవు. నీవు సృష్టికర్తవు. నీవు సర్వాతీతుఁడవు. మా దృష్టిగోచరమగు మహత్త్వమంతయు నీదే, మాదే మాత్రమును గాదు. సమస్త చరాచర ప్రపంచమంతయు నీ కృపావీక్షణకై పాత్రమై, మానవరాశి వృద్ధికిని, మా కామ్య సిద్ధికిని సహాయభూతమైనది.

జీవించియున్నంతకాలము, తమ చరిత్రలఁ బవిత్రముగఁ జరిపి నిన్నే నుడువుచు నీకై సమస్తము నర్పించి లోకోపకారకారకులగు సత్పురుషులను, జీవయాత్రఁ దరువాతనుఁ దమ నిశ్శాంత కీర్తిని దిగంతముల వెలిఁగించుచు, నీ మహత్త్వమునుఁ గొనియాడి నాస్తికులను ఆస్తికులఁ జేయు జ్ఞానము ననుగ్రహించిన మహనీయులందఱును నీ దివ్య కైవల్యములోఁ జేరినవారె. అట్టి మహాపురుషుల గుఱించి నేఁడు మేము సద్భావముతో కృతజ్ఞతా పూర్వక వందనముల సమర్పించుచున్నాము, ఓ ప్రభూ!

ప్రపంచమజ్ఞానాంధకారమున మునిఁగి యుండఁగా, అజ్ఞానమునే సుజ్ఞానముగా భావించి, దానియందుఁ దమ చాతుర్యమును జూపి, లోకమును వంచించి, గర్వితులై సంసారమును దుఃఖసాగరని మగ్నము జేయుచున్నప్పుడు, నీ విజ్ఞానార్క ప్రభను వెలిఁబుచ్చి, మౌఢ్యతమముఁ బారఁదోలి యీప్రపంచమున నీ సామ్రాజ్యమును జాటవచ్చిన మహాజనులు నీదయవలనఁ గలిగినవారే. కావున నట్టి నీ మహోపకారమునకు మా భక్తిపూర్వక నమస్కారము లివిగో సర్వస్వామి! చేకొనుము.

ఈశ్వరానుగ్రహము వలన, రాజులై పుట్టిన వారమని విఱ్ఱవీఁగుచుఁ, బ్రభుత్వగర్వపూరితులై, లోకమున బీదల సాదల వేధించి, దుఃఖసాగరమున ముంచుచుండిన తఱి, వారి మనోభావము లభావపూరితములని నొక్కి వక్కాణించి, లోకమున నీగుణజ్ఞానస్వరూపమును ధైర్యముతోఁ జాటి లోకమున శాంతి నెలకొనఁ జేసిన ఘనులును నీసృష్టిప్రపంచములోఁ జేరినవారే. కావున నట్టి సజ్జనులను గలిగించినందులకు నీకు మేము ధన్యవాదముల నర్పించుచున్నాము.

లోకము నీజ్ఞానమున లేక, పిచ్చెత్తి హింసారూపమైన యజ్ఞయాగాదులలోఁ బశువధఁ జేయుచు, దుష్టదేవతారాధనల మునిఁగి, తత్ప్రీత్యర్థము బీదజీవరాసులఁ జంపుచు, ఎచ్చటను దుర్మరణమే యధికమై, జగము భయక్లేశముల భవపాశములఁ జిక్కి తపించుచున్న తఱి, శాంతిని సంతోషమును గూర్చ జీవహత్యా ఖండనముఁ జేయవచ్చిన మానవశ్రేష్ఠుఁడు నీవు పుట్టించినవాఁడే ; కాన అట్టివాని నంపినందులకును నీకు భక్తిశ్రద్ధల నమస్కృతుల నర్పించుచున్నాము.

వివాహితులగు స్త్రీలను, పతివిహీనలైన తోడనే, యొడలి మీఁదినున్న భూషలనెల్ల నపహరించి, సజీవులై యున్న వారిని వేలకొలఁది మానవులు చూచుచుండ, ఘోర రాక్షసకృత్యమని యొకించకయు నెంచక, పతిశవములతోఁ జితినిబెట్టి కాల్చుచుండిన భయంకర సమయమున, నాసహగమను భయానకపాపకృత్యమును రూపుమాప నీదయను జూపవచ్చిన పురుష వర్యులును

నీవలన, దేహధారులైనవారు. అట్టి నీకు మాహాత్మ్యమునకు కోటి సహస్ర వందనములు, ప్రభూ !

బాల్యవివాహవిధికి లోఁబడి, మానవ స్మృతి లేక, పసిపిల్లలకుఁ బెండ్లిండ్లుచేయు, విద్యాబల సంపన్నులకుటుంబ వివేకము లేక, వివాహిత దంపతులలోఁ బతులు గతించుటచే మిక్కిలి, బాలవితంతువులసంఖ్య దినదిన ప్రవర్ధమాన మగుచు లక్షలసంఖ్యలై, వారి యామరణ దుఃఖావాసము లోకమును గష్టసాగరమున ముంచుచుండ, నట్టి సమయమున నీమహిమను వారిద బాలికల సంతాపమూర్చి, లోకమునకు సంతసము గూర్పవచ్చిన యనఘులును నీ ప్రసంగగా వచ్చినవారే. కావున నామహోపకారమునకై నీకు సత్కృతులు జేయుచున్నాము.

సకల బ్రహ్మాండ పతివగు నిన్ను మనుజునిగాను, పశువుగాను, మృగముగాను, వృక్ష నదీనగాదిజడపదార్థములఁగాను ఎంచుచు దినక్రమముగ నీదివ్యనిర్మలమానసికారాధనను మఱచుచువచ్చి, నేటి దినము నిన్నొక మృతునిగాను భావించి, పూజా నామకీర్తనములో మానవులు పూజచేసిర, నీకు పెండ్లిండ్లని, ఆలు బిడ్డలని నిన్నొక సామాన్యునిగాను హీనునిగాను గణించఁ దగినంత హీనకృత్యము లన్నిఁటినిఁ జేయుచున్నారు. ఏదియు నీకు సమర్పణగాఁ జేయఁదలంచుట యెచ్చటను మందునకైనను గానరాదు. నీకు సమస్త నిందలను అంటఁగట్టి నీ నామ మాత్రమును నుడివినఁ గోపాటోపములతోఁ బైఁబడి కొట్టవచ్చు నంతటి యంధకారము ఎచ్చటను గ్రమ్మియుండగా, నట్టి విఘ్నకారియగు విగ్రహపూజాఘోరాంధకారమును రూపుమాపుటకై

పాటుపడు వారును నీదయ వలన మాకు లభించినవారే. దానికిని నీకు మనః పూర్వక వందనములు.


తోడి మానవులలో దీనులై యనాగరికతనున్న వారిని ధన సంపన్నులైన వారు డబ్బును గడింప ననేకులనమ్మి, వారిని కష్టసాగ రని మగ్నులఁ జేయుచుండ నారాక్షస కృత్యమును దూరము చేయఁ బ్రయత్నింపఁ దమ సర్వస్వమర్పించిన వారును, అంత్యజుల దుస్థితిని దూరపరుపఁ దమశక్తి వంచన లేక పాటుపడిన వారును నీ యను గ్రహమునకుఁ బాత్రులే. ఓ పరమేశ్వరా! ఇట్టి నీదయను మే మెంత కొనియాడినను దీరదు. కావున నీకు నమస్కరించుచున్నాము.

ఓ సర్వదయా సాగరా! నీ యనంత మహిమా విశేషమునకును నీవు మా కొసరించుచున్న జగదుపకారకారక కార్యకమునకు నింకను నిదర్శనములు అసంఖ్యాతములు గలవు. మేము నీ వొసర్చు మేళ్లను దలఁచినంతమాకు నిరంతరభక్తి శ్రద్ధలు నీ యెడఁగలిగి, నీ యారాధ నలో మగ్నులమై, యానందాంబుధి నోలలాడ గలుగుదు మనుట నిస్సందేహము. హే ప్రాణపతి! నీకై మేము దేని నర్పించిన మాకుఁ గొదవయగు! సమస్తము నీ వొసఁగినదే, కావున నీవే మాకు సమస్త దాతవు నేతవని దృఢముగ నమ్మి వర్తించు నట్లనుగ్రహింపుము. నేఁడు నీవు అనుగ్రహించిన జగమున బుట్టి, లోకమున నీ యారాధనఁ గృత కృత్యుఁడైన మహాజనులలో నొక్కడయి 1......మాకు జ్ఞానమును దయచేసి మాకృతజ్ఞతకుఁ బాత్రుఁడైన వాని స్మృతికిఁ దెచ్చుచినము. ఈ నాఁడాయన జీవితమునకుఁ గలిగిన నీ విజ్ఞాన భాను స్వరూపమును


గొనియాడి ధన్యులము గాఁదలంచిన వారము. కృతజ్ఞులను గావుము. ఓం ఏకమే వాద్వితీయం; సత్యం శివం సుందరం; బ్రహ్మైక్యానుభవైకఫలం; శాంతి శ్శాంతి శ్శాంతిః; హరిః ఓం! ”

ఆచార్యుఁడు ప్రార్థనాంతరము మృతజీవులకు అనఁగా నీయులలో నానాటికి సంబంధించిన వారి చరిత్రలోని ముఖ్యాంశములను సభికుల హృదయముల నాటునట్లు వివరించి చెప్పి, సభికలెల్లను ధర్మ కార్య తత్పరత్వ నిరతులై, ఎల్లప్పుడు జీవించునట్లు, వారికి వైరాగ్యజ్ఞానముల ననుగ్రహింప నీశ్వరుని వేడి, సంకీర్తనముతోను శాంతి పాఠముతోను ఆనాటి కార్యక్రమమును ముగింపఁజేయవచ్చును.






బ్రహ్మోత్సవసమయప్రార్థన




మాఘోత్సవ, భద్రోత్సవ లేక ఆయాచోట్ల
సమాజవార్షికోత్సవసమయమునఁ జేయఁదగినది.

కీర్తనలు : ద్వితీయ భాగము.—

బ్రహ్మోత్సవ దినము, పుట 222; పరమ మహోత్సవ, పుట 222
బ్రహ్మోత్సవ శుభ సమయం, పుట 223; బ్రహ్మపతాకంబిదె, పుట 14;
ఇదిగో బ్రహ్మనామ తరణి, పుట 226; రెండుమ జీవితములు పుట242;
జనగణమన, పుట 228; దినమది, పుట 42; భ్రాతృ భగిని, పుట 20;
కాపాడు మిక, పుట 113; రండు మన హృత్పీఠము, పుట 21;
భేధం బేమిటికి, పుట 162 ?

—o—

ఆచార్యుఁడు ఈశ్వరుని మహిమను గానము జేసిన తర్వాత, జ్ఞానోదయమునుగురించియు, నిరంతర జ్ఞానాభి వృద్ధినిగురించియు, బహువిధముల నీశ్వరుని దయావిశేషమునుగురించియుఁ గొన్ని వాక్యముల నుడివి, ఈ క్రింది ప్రార్థనను జేయవచ్చును.

"శ్లో. ఏకోవిభోత్వం - జగతస్య గోప్తా ।
ఏకోనరాణాం - సుఖమోక్షదాతా ।
ఏకోభవాబ్ధౌ - తరణిస్త్వమేవ ।
త్వత్పాదపద్మే - ప్రణతోస్మిదేవ॥"

“నీవొక్కండవే సమస్త భువనైక నిర్మాతవు; మాతవు. నీవొక్కండవే సమస్త సుఖప్రదాతవు; త్రాతవు. నీవొక్కండవే సమస్తంబునకుం బునాదివి; యాదివి. నీ వలననే సమస్తంబు నుద్భవిల్లును; వర్థిల్లును. నీయందే సమస్తంబును నస్తమించును; విశ్రమించును. నీవు సర్వజ్ఞుండవు. నీ వెఱుంగని వార్తలుండవు. నీవు సర్వవ్యాపివి. నీ వుండని తావుండదు. నీవు సర్వశక్తివి. నీకుంగాని కార్యంబుండదు. నీవనంత దయానిధివి. నీదయకు మేరలేదు. హా పరమకల్యాణమూర్తీ! హా సకల బహిరంతర్వర్తీ! హా నిరంతరవ్యాప్తశక్తీ! నీ కరుణా విశేషంబున, నీ పాదరక్షణంబున, మా ప్రియతమసమాజవార్షికోత్సవంబైన ఈ మహోత్సవంబునకు మరియొక సంవత్సరప్రాయంబు ప్రాప్తించెను.

ఓ పరిపూర్ణపరమాత్మా! ఈ సమయమున [illegible] పాపకర్మలను, మా లోపములను మేము తలంచి తలంచి, వానికై వగచి వగచి, నీ యనుగ్రహమున దినదిన ప్రవర్థమానులమై పరిశుద్ధతను గాంచువారమగుదుము గాక!

అన్ని విధములలోను సాధ్యమైనంతవఱకు నీ యనుగ్రహమునకుం బాత్రమగు సద్వ్యవహారముల సలుపుచుం దృఢనిష్ఠతో నిన్నుం బూజించువార మగుదుముం గాక!

మమ్ము నాపదలువచ్చి యలమునపుడును, దుర్మతములు దారిం దప్పించునపుడును, మాంద్య మావరించి కన్నులం గానరాక చేయునప్పుడును నీ చింతనామృతమున సన్నాహపూరితుల మగుదుము గాక.

నీవు సర్వశక్తిసంపన్నుఁడ వనియు, నీవే సర్వరక్షకుఁడ వనియు, లోక గురుఁడవనియుఁ బరిపూర్ణముగ నిన్నునమ్మి మా సర్వస్వము నీ కర్పించు వారమగుదుముఁ గాక !

ఓ సర్వజ్ఞ పరమేశ్వరా! నీకంటెను ఘనుఁడు మఱి యొకఁడు లేఁడను జ్ఞానమును దినదినమును మాకుఁ గ్రమేపి వ్యక్తపరుచుచున్నావు మేమును దినదినము బుద్ధిమంతులమై, నిన్నే తెలియుచు నీ కనుగుణ్యమగు ప్రవర్తనలో నిరంతరము మెలఁగువారమగుదుము గాక.

ఈ తరిని మేము నీ సర్వజనకత్వమును, మానవులందఱును సోదరులను భావమును, దమతమ చిరిత్రలఁజూపఁ బాటుపడిన మహానీయులను దలఁతుము గాక!

మేము అద్వితీయుఁడవగు నిన్నొక్కని నారాధించుటయే కాక, తదారాధనను సర్వప్రపంచమునను నెలకొల్పఁబూని, మే మందఱమును నొక పరమపితకు బిడ్డలమనియు, మానవులందఱును అన్నదమ్ములనియు నమ్మి వర్తించు కాలము త్వరలోనె సమీపించును గాక! క్షుద్రదేవతోపాసనలన్నియు నశించి, అందఱమును నీ ఏకచ్ఛత్రాధిపత్యమున నొక్కటియై నీ కీర్తిగానము చేయుచు, నిర్మలగతి భక్తిశ్రద్ధలతో నిన్నుఁ గొలుతుము గాక !

మనస్తాపములకును, వైరమునకును, ఘోరరణమునకును ఆలవాలములగు మతమతాంతరములు అంతరించునుగాక ! నీ కృపవలన ఎచ్చటను ఎప్పుడును శాంతి సంతోషములు నెలకొనుగాక ! ఓ సుఖస్వరూపా ! నిఖిలకార్యంబులు నిరపాయంబుగా, నిర్విఘ్నంబుగా


నిర్వర్తితంబులగుఁ గాక! సమస్తంబు సఫలంబగుఁ గాక! పరమాత్మ కృప కిదే మా కృతజ్ఞతాపూర్వక నమస్కృతులు. దయతో స్వీకరింపుము. మమ్మెల్లర నాశీర్వదింపుము."

"గీ. గతమునం దెల్ల మముఁ గృపం - గాచినట్లె
సఫలతను గాంచి మా పనుల్ - సాగునట్లు
తావక సువార్త దశదిశల్ - దాఁటునట్లు
దీవన లొసంగవే మాకు - దేవదేవ!"

ఓం బ్రహ్మకృపా హి కేవలం; శాంతిః, శాంతిః, శాంతిః; హరిః ఓం!

ఆచార్యుఁడు పై ప్రార్థనకుఁ దరువాత, ఆ నాటి సంస్కారమునకు సంబంధించినవియూ, వ్యక్తిని బురికొల్పు ప్రియములగు నొక కొన్ని మాటల నుడివి, మంగళములో నా నాటి శుభకార్య క్రమమును ముగింపునకుఁ దేవచ్చును.





నూతనసంవత్సరోత్సవ సమయప్రార్థన

కీర్తనలు : ద్వితీయ భాగము:—

త్రిభువనేశ్వరా, పుట 224; ఒక సంవత్సరము, పుట 224;
అందఱ మిటఁ జేరి, పుట 5; ప్రియసోదరులారా, పుట 14;
లెమ్ము లెమ్ము, పుట 22; వచ్చినాఁడు, పుట 22; శ్రీహరి, పుట 23;
దినమది, పుట 42; ఎంతకాలము, పుట 83; త్రోవఁజూపుము, పుట 118,



ఆచార్యుఁడు బ్రాహ్మగీతమును బాడిన యనంతరము, ఉత్సవ కార్యమున కుపోద్ఘాతముగాఁ గాలమును గురించియు, మనుష్యుఁ డవలంబించవలసిన ధర్మమునుగురించియు, నీశ్వరుఁడు సర్వసృష్టి కర్త కావునఁ గాలమును నధిక పరుపక, యాయనకు మనమెంత విధేయులమై, మనమెంత కృతజ్ఞులమై, మనమెంత ఆతని యాధీనములో నున్న నంతసంతోషకర మగునను నంశమును గురించి కొన్ని మాటలుఁ బ్రస్తావించి, ఈక్రింది ప్రార్థన జేయవచ్చును.

“పరమేశ్వరా !

ఉ. నీకిఁ దనర్చు వర్తనము - నిర్మల చిత్తము నాత్మశాంతియున్ ।
బూతగుణోరు శీలమును - భూరి జగద్ధిత కర్మజాలమున్ ।
ఖ్యాతిగ నీదు భక్తిగూఁను - జ్ఞానవివేకవివర్ధనంబులీ ।
‘నూతన వత్సరోత్సవము’-నూనశుభస్థితిమాకుఁ గూర్చుతన్ ॥”

F

" జగదేకప్రభూ! నీ పరిపాలనాధికారం బత్యద్భుతంబు. అదృశ్యుండవయ్యునంత కోటి బ్రహ్మాండంబులం బరిపాలింతువు. అఖండ ప్రతాపివయ్యు నతి [illegible]. ఏ మాత్రము దేవయ్యు నెల్లయెడల బహుధా [illegible]. నీ మహామహిమంబులు వర్ణనీయంబులు. నీ ప్రభావంబులు [illegible]. నీ దయాకలాపంబు లనంతంబులు. జగదేక ప్రభూ! [illegible] నీకటాక్షవీక్షణలబ్ధి చేయుచు [illegible] గతించె. అట్లే ఈ నూతనసంవత్సరంబున [illegible] పవిత్రాలోచనార్తిచే, [illegible] ఫలవంత మగుఁగాక!

ఈ సంవత్సరాది [illegible] గాక! మెలఁకువతో మెలఁగుచు, [illegible] మాకు బుద్ధి వచ్చుటకు సహాయభూతములగుఁ గాక! [illegible] నీయెడ కృతజ్ఞులమై, నీయందే భక్తిశ్రద్ధ [illegible] నిర్వర్తించు వారమగుదుము గాక! [illegible] నపుడు, మమ్ము క్షమింప [illegible] హాని చెందిన వాని క్షమాపణను ముందుగాఁ [illegible] నది యపేక్షణీయమగుచుండు [illegible] గాక! మాకు హాని కలిగినపుడు, మాకు హానిఁ జేసిన వాని [illegible] యౌదార్యదయాభావములతోఁ గూడ [illegible] సహింపఁ గోరిన మా ప్రార్థనలు [illegible]

నెలకొని యుండును గాక! మేము గుణవంతులవలె, భక్తులవలె నటించు వారము గాక, నిజమైన స్రేమ భావాదులతో నొప్పుచుండు వారమగుదుము గాక! మా జన్మము పరోపకారకారకమును, నీకు సమర్పితమునై వెలయును గాత! దినములు గడిచినంత మేము జ్ఞానమునను, సత్యమునను, దయను వృద్ధినొందిన వారమయి, శాశ్వతమగు శాంతి సౌఖ్యముల నొసఁగు సన్మార్గమును వదలకుండువారమగుదుముగాత! ఆశీర్వదింపుము, కటాక్షింపుము, ఓం! ఏకమేవాద్వితీయం; సత్యమేవ జయతే; బ్రహ్మకృపాహి కేవలం, శాంతి శ్శాంతి శ్శాంతిః. హరిః ఓం!''

పై ప్రార్థనానంతరము, ఆచార్యుఁడు, మనము జరుపవలసిన నూత్న జీవితమును గురించియు, ఈశ్వరు నెడ తెగని భక్తిశ్రద్ధలఁ గొలుచుచుఁ దదను గ్రహమున, మనకు లభించు జ్ఞానమే నూతన దినమనియు, నూతనా లంకరణమని, యెంచవలసినదను నంశమును గురించి, కొంత చెప్పి మంగళగీతములతో నానాఁటి సభను ముగింపవచ్చును



శ్లో. నిత్యం నిరంజనం శుద్ధం నిష్కళం శాంతమవ్యయం,
నిర్వికారం నిరాకారం పరబ్రహ్మశ్రి నమామ్యహం.

తా. నిత్యుఁడై, నిరంజనుఁడై, కళంకము లేనివాఁడై, శాంతుఁడై, నాశరహితుఁడై, నిర్వికారియై, నిరాకారుఁడై యుండు పరబ్రహ్మమును నమస్కరించుచున్నాఁడ.

శ్లో. అచింత్య మవ్యక్త మనంత మవ్యయం,
విభుం ప్రభుం భావిత భూతభావనం,
త్రైలోక్య విస్తార విచారకారకం,
హరిం ప్రపన్నోస్మి గతిం మహాత్మనాం.

తా. ఇట్టి దట్టిదంచుఁ దలంపఁ గూడనిదియుఁ దెలియఁ గూడనిదియు, నంతము లేనిదియు, నాశరహితమైనట్టియు నంతటను ప్రకాశించునట్టియు, సర్వశక్తి గలిగినట్టియు, సర్వజ్ఞుఁ డైనట్టియు, లోక సృష్టికిఁ గారణమైనట్టియు మహానుభావుల కాశ్రయ భూతమైనట్టియు పాపహరుని ధ్యానించెద.

శ్లో. త్వమేవ మాతాచ పితాత్వమేవ,
త్వమేవ బంధుశ్చ సఖాత్వమేవ,
త్వమేవ విద్యాద్రవిణంత్వమేవ,
త్వమేవ సర్వం మమ దేవ దేవ.

తా. నాకుఁ దల్లియుఁ దండ్రియు, స్నేహితుఁడును, బంధువును, చదువును, దానమును, దైవమును అన్నియు నీవే. (కావున నిన్నే నమస్కరించెదను.)

శ్లో. నమోనమో వాఙ్మనసాతి భూమయే,
నమోనమో వాఙ్మనసైక భూమయే,
నమోనమో నంత మహావిభూతయే,
నమోనమో నంత దయైక సింధవే.

తా. వాఙ్మనంబులకు గోచరింపని వాఁడైయు (ఇంచుక) గోచరించు వాఁడైయు, నపరిచ్ఛిన్నైశ్వర్య స్వభావముఁ గలవాఁడైయు, నపరిమిత కారుణ్య నిధియైయుఁ (బరిఢవిల్లు) నిన్ను బలుమరులు నమస్కరించెదను.

శ్లో. వశీవదాన్యో గుణవాన్ ఋజుశ్శుచిః,
మృదుర్దయాళుర్మధుర స్థిరస్సమః,
కృతీ కృతజ్ఞస్త్వమసి స్వభావతః,
సమస్త కల్యాణ గుణామృతోదధిః.

తా. (ఓస్వామీ నీవు) జితేంద్రియుఁడవు, ఉదారుఁడవు, గుణవంతుఁడవు, న్యాయమును బరిశుద్ధము నయిన వాఁడవు, మార్దవమును దయయును గలవాఁడవు, మాధుర్యగుణమును స్థైర్యమును వహించిన వాఁడవు, కుశలుఁడవు, కృతజ్ఞుఁడవు, స్వభావముగానే సమస్త కల్యాణ గుణంబుల కునికి పట్టైన వాఁడవు.

శ్లో. ఉద్దీర్ణ సంసారదవాశు శుక్షణిం,
క్షణేన నిర్వాప్య పరాంచ నిర్వృతిం,
ప్రయచ్ఛతి త్వచ్చరణా రుణాంబుజ,
ద్వయానురాగా మృత సింధు శీకరః.

తా. నీచరణ సరోరుహ మందలి యనురాగామృతసాగర బిందువు విజృంభించిన సంసారంబను దావ చిచ్చును క్షణములో వార్చి పరమ సౌఖ్యమును గలుగఁ జేయుచున్నది.

శ్లో. నిరాసకస్యాపి నతావదుత్సహే,
మహేశ హాతుం తవపాద పంకజం,
రుషానిరాస్తో పిశిశు స్తనంధయో,
నజాతుమా తుశ్చర ణౌజిహాసతి.

తా. ఓ మహేశ్వరా! నీవు నిరసించినను నీపాదమూలము నెప్పుడు వదల నిచ్ఛింపను. తల్లి కోపించి నిరసించినను బిడ్డతల్లి పాదముల వదలడుగదా?

శ్లో. తవామృత స్యందిని పాదపంకజే,
నివేశి తాత్మా కథమన్య దిచ్ఛతి,
స్థితేరవిందే మకరంద నిర్భరే,
మధువ్రతో నేక్షురకంహి వీక్షతే.

తా. అమృత స్రావులగు నీపాద పద్మంబులందు బుద్ధి నిలిపినవాఁ డన్యంబు నెట్లు గోరును? మకరంద పరిపూరిత పద్మంబుండఁగాఁ దుమ్మెద గొలిమిడి చెట్టును జూడదుగదా?

శ్లో. అపరాధ సహస్ర భాజనం,
పతితంభీమ భవార్ణవోదరే,
అగతిం శరణాగతంహరే,
కృపయా కేవల మాత్మ సాత్కురు.

శ్లో. అమర్యాదః క్షుద్రశ్చలమతి రసూయా ప్రసవభూః,
కృతఘ్నో దుర్మానీ స్మరపరవ శో వఞ్చన పరః,
నృశంసః పాపిష్ఠః కథమహమితో దుఃఖజలధే,
రపారా దుత్తీర్ణ స్తవ పరిచరేయం చరణయోః.

తా. మర్యాద లేనివాఁడను క్షుద్రుఁడను చంచల చిత్తుఁడను అసూయకుఁ బుట్టిల్లుగా నుండువాఁడను. కాము పరవశుఁడను వంచనా పరుఁడను. పాపిష్ఠుఁడను. ఇట్టి నే నెట్లు ఈ దరి లేని దుఃఖ సముద్రము నుండి గట్టెక్కి నీచరణంబులం బరిచరింప గలను.

శ్లో. పితా త్వం మాతా త్వం దయిత తనయ స్త్వం ప్రియసుహృ
త్త్వమేవ త్వం మిత్రం గురురసి గతిశ్చాసి జగతామ్,
త్వదీయ స్త్వద్భృత్య స్తవపరిజన స్త్వద్గతి రహమ్,
ప్రపన్నశ్చైవం సత్యహ మపి తవై వాస్మి హి భరః.


తా. నీవే తండ్రివి, తల్లివి, అనుంగు కొడుకవు, చెలికాఁడవు, మిత్రుఁడవు, గురుఁడవు, జగంబులకు గతివి; నేనో నీవాఁడను, నీ భృత్యుఁడను. నీ పరిజనుఁడను. త్వదేక గతుఁడను. ఇట్లుండ నేను నీ కెట్లు భారమగుదును.



ద్వితీయ భాగము.



బ్రాహ్మగీతములు.



బ్రాహ్మమతాంతర్గతసారసూచి.

సువిశాల మిదంవిశ్వం పవిత్రం బ్రహ్మమన్దిరం,
చేతస్సు నిర్మలం తీర్థం సత్యంశాస్త్ర మనశ్వరమ్,
విశ్వాసో ధర్మమూలంహి ప్రీతిః పరమసాధనమ్,
స్వార్థనాశస్తు వైరాగ్యం బ్రాహ్మైరేవం ప్రకీర్త్యతే॥



తా. అపరాధ సహస్రములచేఁ బాత్రుఁడనై భయంకరం బగు సంసార సాగరంబున మునింగి గత్యంతరము లేక శరణాగతుఁ డగు నన్ను ఓపాపహారా, నిర్హేతుక కృపచేత నంగీకరింపుమా !

శ్లో. అవివేక ఘనాంధ దిఙ్ముఖే,
బహుధా సంతత దుఃఖవర్షిణి,
భగవ న్భవదుర్దినే పథః,
స్ఖలితం మామవ లోకయాచ్యుత.

తా. ఓస్వామీ! అచ్యుతా! నలుప్రక్కలు నవివేకంబగు గాఢాంధకార మేఘంబుచేఁ గప్పఁబడి యనేక విధముల నిరంతర దుఃఖ వర్షము గురయుచున్నట్టి ఘోరసంసార దుర్దిన మధ్యస్థుఁడనైన నన్నుఁ గరుణింపుమా !

శ్లో. నధర్మ నిష్ఠోస్మి నచాత్మవేదీ,
న భక్తిమాం స్త్వచ్చరణారవిన్దే,
అకిఞ్చనో నన్యగతి శ్శరణ్య,
త్వత్పాద మూలం శరణం ప్రపద్యే.

తా. నేను ధర్మ నిష్ఠుఁడను గాను. ఆత్మ వేదియును గాను. నీ చరణ కమలముల యందు భక్తి యుంచిన వాఁడును గాను. అకించనుండను. గత్యంతరము లేని వాఁడను. (నీవు కరుణింతువని) నీ పాద మూలము శరణముగాఁ జొచ్చితిని.

పీఠిక.

బ్రహ్మోపాసనయొక్క వివిధాంగములకు నుపయోగపడు లాగున గీతములన్నియు, ఉద్బోధన, స్తోత్ర, వందన, ప్రార్థనాది శీర్షికల క్రింద విడదీయ బడినవి. ఉపాసకులు తమ కనుకూలమైన గీతములను నాయా సమయములందు నెన్నుకొన ప్రార్థితులు. సామాన్యముగా సంగీత మందభి రుచిగలవారలుఁ గొందఱు రాగాలాపన కును, మఱిఁ గొందఱు తాళమృదంగములనుఁ బ్రాధాన్య మిచ్చుటయుఁ గలదు. అందువలనఁ బ్రార్థనా సమయమున నట్టివారి భావములు ఉపాసనా ఫలితమును సార్థకముగా నొందఁజాలియుండవు. రాగ తాళ మృదంగాదుల వికృత స్థితులు రసాభాసములుఁ గావించుట నిజమే! కాని ఉపాసనయొక్క ముఖ్యోద్దేశము దైవ సాన్నిధ్యమును దర్శనమును బడయుటయే. కాబట్టి మా సోదర సోదరీ మణులీ విషయమును దయయుంచి, మనసక, శాంతముతో, భక్తితో, తదేక దృష్టితో, భావసంపూర్తితో గీతములను రాగ తాళాదులు చెడ విధముననే పాడుచుందురని మా ప్రార్థన. ఉపాసకుని లేక ఆచార్యు తాత్కాలిక అవసరమునుఁ బట్టి గీతముల సంఖ్యయుండును. ప్రత్యే భజనలయందు జనోత్సాహము ననుసరించి గీతములు పాడఁబడును ప్రథమమున నుద్బోధనము, పిదప తాత్కాలి కావసరములబ స్తోత్ర వందనాదులును, కడపటు మంగళమునుఁ బాడుచుండుట యార సాంప్రదాయము. చక్కనైన స్వర సంపుటివలన శ్రావ్యగాన మేర్పడ నటుల వివిధాంగ సంపుటి వలన యుపాసన మనోహరమై ఫలవంత తనరుఁగాత!

ఓమ్

బ్రహ్మణే నమః.

బ్రాహ్మగీతములు

~~~~~

ఉద్బోధనము

1. కన్నడ - ఝాపు.

అతనిఁ గన్గొనరే
అతులితసుఖరూపు ♦ ననంత గాంభీర్యుని॥ అతని॥

మితిలేనిశుభముల ♦ సతతము వర్షించు
పతిని సర్వోత్తముని ♦ భక్తవత్సలుని॥ అతని॥

పలువిధములనాత్మ ♦ పరమాణువులఁ గూర్చి
బలుసొంపునింపుప్ర ♦ పంచము చేసెడు॥ అతని॥

జగతిలోపలిజంతు ♦ జాలము వర్ధిల్ల
తగినయాహారముల్ ♦ దయతో నొసంగెడు॥ అతని॥

జీవులకోరికల్ ♦ చెల్లింప సమకట్టె
కేవలాద్భుతదేవ ♦ గృహము లొసంగెడు॥ అతని॥

నిర్మలధర్మముల్ ♦ నిరతము కాపాడు
ధర్మాత్ములకెల్ల ♦ ధైర్య మొసంగెడు॥ అతని॥
~~~~~

2. కమాచి - ఝాంపుతాళము.

అందముగ నేడందఱము మన ప్రభునిజూచి నుతింతము
పొందుగను మనమతని భజనము సల్పి యానందింతము॥ అంద॥

పల్లవంబుల పత్రచయముల పుష్పగుచ్ఛము లందున
ఫలములీనెడి తీగెలందున ప్రకటితంబగు స్వామిని॥ అంద॥

చెట్టులందున గుట్టలందున జల విహంగము లందున
అట్టె యుండి యానంద మొసగు ననంతమహిముని గందము॥ అంద॥

అంబరంబున నెగురు పక్షుల నడవి నాడెడు నెమళుల
సంబరముతో జలచరంబులు సల్పు నానందంబున॥ అంద॥

మించిపారెడు స్రోతమందున మీరి పొర్లని వారిధిన్
మంచితనమును జూపు మృగముల మాటలాడెడి పక్షులన్॥ అంద॥

చండకిరణుని జ్యోతియందున శైత్యమొసగెడి వెన్నెలన్
మండిమాడ్చెడి యగ్నిశిఖలను మంచుకురిసెడి వానలన్॥ అంద॥

స్తన్యమొసగెడి తల్లులందును సంతసించెడి బిడ్డలన్
సాకుచుండెడి తండ్రులందున చదువు నేర్పెడి గురువులన్॥ అంద॥

హితము చేసెడి, విహితులందును హతమొనర్చెడి శత్రులన్
అతిథులందును, అర్థులందును ఆర్తనాదము నందునన్॥ అంద॥

హృదయ మందిరమందు నుండెడి హృదయ నాథుని నాదమున్
సాదరంబుగ నాలకింతము సన్నుతింతము సర్వదా॥ అంద॥

3. జంఝూటి రాగము - ఆదితాళము

పల్లవి.

అందఱ మిటఁజేరి - యానందంబునఁ
బొందుగ శ్రీహరి - పూజయొనర్తము॥ అందఱ॥

అనుపల్లవి.

మంద మతులమయి - మహిఁబహు గోడవలఁ
జెంది వృథాకాల - క్షేపము సేయక॥ అందఱ॥

1. పాపపు దలఁపులఁ - బలుకుల క్రియలనుఁ
రూపు మాపఁగోరి - రూఢిగ నమ్మియు॥ అందఱ॥

2. శిరములు వంచియు - చేతులు మోడ్చియుఁ
గరమగు రక్తిని - ఘనమగు భక్తిని॥ అందఱ॥

3. సత్యము శౌచము - సద్వర్తనమును
నిత్యసుమంబుల - నిష్ఠను బూనియు॥ అందఱ॥

4. జీవిత శేషము - చెడిపోకుండఁగ
పావన గుణసం - పాదన మెదఁగోరి॥ అందఱ॥

4. జంఝూటిరాగము - ఆదితాళము.

పల్లవి

అందఱుఁగూడి రారో సందని భువిలో
అందముగాఁ గొని యాడుద మెదలో॥ అం॥

అనుపల్లవి

సందియములఁ నీక డెందంబుల లేక
ఎందునఁజూచిన పొందియుండు ప్రభు॥ అం॥

చరణములు

1. దురభిమానముల నటువై చెదమా దుశ్చింతలపట్టును వదలుదమా
సరగున శరణుని సామినగెదమా సారిసారివాని స దలచెదమా.
[॥ అం ॥
2. లోకమందు స్నేహముగాదా వీఁక వైరములు కల్గుటలేదా
ఏక నాథుఁడై ఏమఱకను బలులోకములకుఁ జెనుప్రాగువానిని
[॥ అం ॥
3. దుష్ట చర్యలను దొలఁగఁగఁబెట్టి కష్టచిత్తముల కడలకుఁదట్టి
నిష్ఠతోడ నీఁక నీశ్వరుఁడిట్టి సృష్టికర్తయని మదిలోఁబెట్టి
[॥ అం ॥
4. బ్రాహ్మసమాజముఁ బ్రోచెడువానిఁ బ్రభునినిత్యనిభక్తితోఁ బూని
స్నేహితుడను సామియౌనా వాని సతముసన్నుతింపమిఁకవీని.
[॥ అం ॥

ఆనంద భైరవి రాగము - త్రిపుట తాళము.

పల్లవి

ఆనంద మానంద మవ్యయుని భజన.

అనుపల్లవి

ఆనంద స్వరూపుని నాత్మందలఁచుచును భజన॥ ఆ॥

చరణములు

నిత్యనిర్మల విభుని నిఖిల లోకేశుని
సత్య స్వరూపుని సంస్తుతించుచు భజన॥ ఆ॥

ఎవ్వఁడీ భూతముల యేలికై యున్న వాఁడు
ఇవ్విశ్వధవుని నీశ్వరుండని పాడ॥ ఆ॥

ఎవనిలో భూత జాల మెల్ల నణఁగి యున్నదో
అవనివాని నుతించి యతిభక్తిఁ దలఁప॥ ఆ॥

సర్వ భూతేశ్వరుని సదా సత్య వ్రతుని
గర్వ శిక్షా పరునిఁ గడుభక్తిఁ గొలువ॥ ఆ॥

6. ఆనందభైరవి - చాపు.

ఆనందామృతము నీ ♦ యాత్మకుం బ్రసరింప
నంచు నీమది ముంపవేల ♦ ముంపవేల ?
మానసేంద్రియముల ♦ మంచి త్రోవకుఁ ద్రిప్పి
ప్రాణేశుదయఁ గాంచవేల ♦ గాంచవేల ?॥ ఆన॥

దానముగా నిన్నే ♦ దైవము దాను సేయ
దీనులకును నియ్యవేల ♦ యియ్యవేల ?
మానవకోటికి ♦ మానుదెచ్చినా
మానవంతులఁ గూడవేల ♦ కూడవేల ?॥ ఆన॥

భావముఁ బాపలఁ ♦ బశ్చాత్తాపాగ్నిని గొల్చి
పాపములను గాల్పవేల ♦ కాల్పవేల ?
పావనమూర్తిని ♦ వరశుభకీర్తిని
భక్తిమీరఁగఁ బాడవేల ♦ పాడవేల ?॥ ఆన॥

నమ్మఁగూడనివారి ♦ నమ్మి ధర్మమ్మునా
వమ్ముచేయుచునుందువేల ♦ యుందువేల ?
నెమ్మదినీవిభు ♦ నమ్మినవారికే
నెమ్మదియని నమ్మవేల ♦ నమ్మవేల ?॥ ఆన॥

7. శంకరాభరణరాగము - రూపకతాళము.

ఇదె మంచి సమయముగా - ఈశ్వరోపాసకులకు॥ ఇదె
సదమలమయి స్వాంతమెంతో - సంతసమున నుప్పొంగఁగ
పదుగురు మిటఁజేరి - భక్తి పరమేశుని వినుతింపఁగ॥ ఇదె॥

1. దినమురేయి చేసెడు మన - ఘనపాతకములను దలచి
మనమునఁ బరితాపమొంది - మరిసేయమి బాససేయ. ॥ఇదె॥

2. మహనీయుల పుణ్యాత్ముల - మంచి మంచి చరితలరసి
ఇహపర సుఖసాధనముల - నెంతయు మది గుర్తింపగ. ॥ఇదె॥

3. పరమేశ్వర కరుణాకర - భక్తజనైకాధారా
దురిత హరణదయ గొనుమని - దోసిలొగ్గి యర్థింపగ. ॥ఇదె॥

8. బేహాగు రాగము - ఆదితాళము.

పల్లవి. ఈశుని సేవింపరే - పర - మేశు నుపాసింపరే॥

అనుపల్లవి. నాశనరహితుడు - నమ్మినదరిచేర్చు॥ ఈశుని॥

చరణములు

నిఖిలపాపములను - నిర్మూలముసేసి ।
సుఖమిచ్చునని యెంతో - సుకరముగాఁ బర॥ మేశుని॥

లోకనాయకుఁడు - లోకారాధ్యుఁడు ।
వీకతోడమనల - వేమరుగాచెడి॥ ఈశుని॥

భవవినాశనుని - భక్తితోఁగొలిచిన ।
భవములనన్నియు - బాపివేయువేగ॥ ఈశుని॥

దాసవరదునికి - దోసిలియొగ్గిన ।
దాసగణములను - దయతోడఁబ్రోచుపర॥ మేశుని॥

ఈతఁడె మనఘన - పాతకములఁ బాపు ।
నేతగానవాని - నిరతము వేఁడిపర। ఈశుని॥

9. శహానరాగము - త్రిపుట తాళము.

పల్లవి

ఎవ్వఁడీ సూర్యాదుల నేర్పఱిచె నడపు
నవని వాని భజింతుమా మదిదలంతుమా॥ ఎ॥

అనుపల్లవి

సవినయముగ వాని సద్భక్తిఁ గొలిచిన
సామ్రాజ్యముల నిచ్చుఁగా ఇల హెచ్చునా॥ ఎ॥

చరణములు

1. సర్వాత్మకుఁ డతఁడు సర్వేశుఁ డాతఁడు సర్వమందుండువాఁడు
ఉర్విజనుల కెల్ల నుద్ధారకుం డతఁడె యూర్ధ్వలోకముల కతఁడే
సర్వము తనదైపరఁగు సచ్చిదానందుని
సదా చేరి కొలుతమా మదిఁదలఁతమా॥ ఎ॥

2. ఈచరాచరముల నెల్ల సృజియించు నతఁడు లోకాధీశుఁడు
భూచక్రము మొదలౌభువనములందెల్ల బూర్ణుడైయుండువాఁడు
అచలేంద్రియములచే నధికుఁడౌనట్టి వాని
ననుదినముంభజింతమా మదిఁ బ్రార్థింతమా॥ ఎ॥

3. ఎవనికిలోఁబడు నీ మహాసముద్రము నెవని హుంకృతికి వెఱచు
నెవనిచేనగ్ని నెలుఁగు నెవనిచే గాలివీఁచు నెవఁడు వానకురియఁజేయు
ప్రవిమలుఁడగునట్టి బ్రహ్మస్వరూపుని
భక్తిఁజేరి కొలుతమా మదిఁ దలఁతమా॥ ఎ॥

10. భైరవి - ఏకతాళము.

జయ విశ్వపితా భగవాన్ దయానిధి
భక్తసఖా జగవందన హే॥ జయ॥

పరమేశ మహేశ అశేష గుణాకర,
సర్వజన ప్రతిపాలక హే॥ జయ॥

జగదీశ్వర జాగ్రత మంగళ-ఆలయ,
సంకట-మోచన ప్రేమధన;

భయతాపనివారణ నామసుధాతవ,
పావకరే ఋషియోగిజన॥ జయ॥

చిరజీవన యాశ్రయ, శాన్తిరసాగర,
దీన అనాధ జనైరగతి,

శివసుందర ఈశ్వర దేవనిరంజన,
విఘ్నవినాశన లోకపతి; జయ॥

అసహాయ అకించన చంచలబాలక,
యాచెవగాభయ ఓచరణే;

సుగభీర కృపాతవ, సంబళ కేవల,
దేహివిభోగతి హీనజనే॥ జయ॥

11. కేదారగౌళరాగము - రూపకతాళము.

నమ్మి జగన్నాథుఁగొల్వరో

ఓ జనులారా! నమ్మి॥

చరణములు

1. నమ్మినఁ జేయుమ్మగలదో నమ్మకయున్న గలదో నెమ్మనమున
నిరూపించి యిమ్మహిఁ జెల్లెడు హితముఁ గాంచి॥ నమ్మి॥

2. ఇమ్మహిఁ శోధింపఁగ నొకస్వామి దొరకదు నంతనొకఁడు నమ్మ
వలదు లేదటంచు నరుఁడొకఁడనగా॥ నమ్మి॥

3. ఈమాటలలో మొదటిది నమ్మినవచుచో నొక పరమ్మునలాభ
మ్ముగలదు గాంచిచూచిన॥ నమ్మి॥

4. నమ్మరినమ్మక చనలేక నమ్మినను గలదె హితము నెమ్మి మీఱు
నటుగావున సన్మతించిపరమార్థము॥ నమ్మి॥

12. హిందూస్థానిభైరవి - చాపు.

నేఁడు మనమందఱము కూడి పాడుదము పరమేశుని
ఈడు జగమున లేక యంతటు హెచ్చి వెలిఁగెడు జ్యోతిని॥ నేఁడు॥

కందరమ్ముల మందిరమ్ముల - గహనపర్వతసీమల
సుందరధ్వనితోడ నోగులు - స్తుతియొనర్చెడు దేవుని॥ నేఁడు॥

చెట్టుచెట్టునఁ గాననంబునఁ - జెలఁగుమధురరుతంబులఁ
బిట్టలెవనిని బాడుచుండునో - ప్రీతిసాగరు నాతని॥ నేఁడు॥

నూతులందున చెలువులందును - లోఁతు తెలియని జలధిలో
జలమును ద్రావికీర్తన - చేయు జలచర మాతని॥ నేఁడు॥

ఉత్సవంబుల నుల్ల మలరఁగ - నువిద లెవ్వనిఁ బాడుచు
నుత్సహింతురో యాదయామయు - నుత్తమోత్తమపురుషుని ॥నేడు॥

శూరులును వీరాతివీరులు — శుద్ధహృదయాంబుజముల
సారసారెకు నెవనిఁ దలఁతురో - సత్స్వరూపుఁబరేశుని ॥నేడు॥

13. ద్విజావంతిరాగము - రూపకతాళము.

పల్లవి

పాడరే పరమేశు స్తుతినిలఁబరమ సంతోష
మునను అనుదినమును

అనుపల్లవి

వీడరే భువిలోను విషయాదులనెల్ల కూడరేమీరిలఁ గోరిక వేడరే

చరణములు

1. నేదం యదిద ముపాసతే యననేమియో కనరే
సాదరముగఁగాచు సర్వేశుఁడుండఁగ.
వ్యర్థ కర్మముల వెతల నొందఁగ నేల॥ పా॥

2. ఎవ్వఁడీ భూతంబుల సృజియించి యెందునలరి యఁడునో
ఎవ్వనిలో సూర్యాదులెల్ల లయింతురో
అవని వానిమీర లతిభక్తిఁ గొలువరే॥ పా॥

3. ప్రాణమునకుఁ బ్రాణమగు వానిఁ బరుని సత్య వ్రతుని
వీణా మృదంగాది వివిధ వాద్యములచే
విభుని సామముల వేఁడుక నుడువరే॥ పా॥

14. జంఝూటిరాగము - ఆదితాళము.

ప్రియ సోదరులారా - ఓ ప్రియ సోదరులారా

ప్రేమమీర బల్కెదను - హితములనే వినుడీ మదిగనుడీ॥ ప్రి

1. ప్రభుని చేరకుండ - ప్రభువాణిని వినకుండ.
పశువులవలె జీవనము గడిపిన - నష్టమగును నిజము॥ ప్రి

2. మూఢమతములందు - గాఢాంధకారమందు,
మునిగి మూర్ఖులై - ముదిసిరి మీరే - పట్టుపట్టెదేలా॥ ప్రి

3. ఘోరమతమ్ములను - అతిక్రూరకర్మములను,
దారిగానక భూరిశోకముల - పొందుట గనలేరు॥ ప్రి

4. భక్తుల శ్రీకరమ్ము - యిలవారల శుభకరమ్ము,
దుర్మార్గతమగు మతములకోపము - బ్రహ్మసమాజము మతము॥ ప్రి

5. ప్రాణమనోహరుడు - అతిప్రేమసుధాకరుడు,
భక్తపోషకుడు - పాపనాశకుడు - పరమపావను మనప్రభుడు॥ ప్రి

15. జంఝూటిరాగము - ఆదితాళము

బ్రహ్మపతాకంబిదె - పురవాసులారా॥ బ్రహ్మ

భీతిల్లు చిత్తముల - శోషిల్లు హృదయముల,
ఉత్సాహ మొనరించును - ఉద్రేకము నిచ్చు॥ బ్రహ్మ

1. భక్తిని బురిగొల్ప - శక్తుల నుత్సహింప,
ఆసక్తి నొనగూర్పగా - శక్తిని జెన్నొందు॥ బ్రహ్మ

2. పాపజ్వాలము నార్ప - తాపహరణము జేయు,
శోభనాడ గూర్పంగను - శౌర్యపదంబగు॥ బ్రహ్మ

3. పటుగాఢ సహాసము - కఠోర జీవనము,
పటుతర భృత్యత్వము - వాంఛించు॥ బ్రహ్మ.
4. జగముల నుద్ధరించు - వెలుగొందు భానువలె,
రాజ రామమోహనరాయు - స్థాపితంబు॥ బ్రహ్మ.
5. దేవేంద్రనాథభక్త - కేశవ చంద్రసేన,
శివనాథశాస్త్రిగాఢ - పోషితంబు॥ బ్రహ్మ.
6. బాపయ్య సీతారాము - సాంబయ్య శివరాయ,
కృష్ణమూర్తి భక్తుల - సేవితంబు॥ బ్రహ్మ.
7. కబీరు నానక - భక్తాగ్రగణ్యుల
అక్బరు పాదుషాహ - సూచితంబు॥ బ్రహ్మ.

6. సౌరాష్ట్రరాగము - ఆదితాళముచాపు.

పల్లవి

బ్రహ్మము నెప్పుడు భక్తిని గొలిచిన బాపపుంజములు పాఱవే

అనుపల్లవి

బ్రాహ్మల గోష్ఠిని బాయక యుండిన బహుశుభములుచేకూఱవే

చరణములు

కల్లలుపలుకుట మదిలో రోసి కామ క్రోధాదులఁ దెగఁగోసి
యుల్లము నెంతయుఁ బదిలముచేసి యూహాపోహలఁగవిడఁదీసి॥ బ్రం.
దుష్టుల నేస్తము చేయుటమాని దూషింపని గుణముండఁదగబూని
కష్టకాలమున నెమ్మదిబూని కలిమి లేములను సమముగనాని॥ బ్రం.
చిఱుసుఖముల నెల్లనువిడనాడి పరసుఖముల దయసేయఁగ వేఁడి
పరిశుద్ధాస్తిక మతమునుగూడి పరమపితను మదిలోఁగొనియాడి॥ బ్రం.

17. బ్యేహాగ్ రాగము - ఆదితాళము.

భజపరబ్రహ్మ భజపరబ్రహ్మ భజపరబ్రహ్మ సర్వగతం॥

1. సంప్రాప్తేసన్నిహితేకాలే రక్షతిరక్షతి నూనమిదం॥
2. ఆశామోహం సర్వంత్యక్త్వా భజబహువర్ణం పరమేశంత్వం.
3. సక్తాః కామిత బ్రహ్మానందం దాస్యతితుభ్యంనూనమిదం.
4. పురుషాధీనంకించి న్నాస్తి బ్రహ్మాదీనం సర్వమిదం.
5. శక్తిఃకారణ పురుష స్యాస్తి జగతివిచింతయ తత్వమిదం.

18. పంతువరాళి రాగము - ఆదితాళము.

ప॥ భజరే పరమేశం! సతతం! భజరే పరమేశం

అ॥ ప॥ సుజనాధారం । అజవిస్తారం ।
సుజనోద్ధారం ॥ నిజగంభీరం॥

చరణములు

1. సుగుణవికాశం అఘగుణనాశం ।
జగసువిలాసం! మిగదయకోశం॥ భ.

2. కారణరూపం! సారసుదీపం ।
ధీరకలాపం! భూరిప్రతాపం॥ భ.

3. మరణవిదూరం! పరమవిచారం ।
నిరుపమసారం! జరితమపారం॥ భ.

4. సురుచిరగమ్యం! పరతరధర్మం ।
గురుతరమర్మం! వరపరబ్రహ్మ॥ భ.

19. సురటిరాగము - ఆదితాళము.

పల్లవి

భజియింపరారే - బ్రహ్మస్వరూపుని॥

అనుపల్లవి

సుజనరక్షణశీలు - నజుని ననంతునసదా॥ భజియింప.

చరణములు

నిత్యము గానియీ - నిఖిలప్రపంచమును ।
నత్యాదరముతో - నాశ్రయింపకను ।
సత్యస్వరూపుని - సన్నుతించినమనకు ।
నిత్యానందపదవి - నిజముగఁ జేకూరు॥ భజియింప.

కామాంధకారమునఁ - గన్నులుగానక ।
పామరకృత్యములఁ - బగిబూనిచేయక ।
వేమఱు స్వామిని - వేడుకఁ గొలిచిన ।
తామసములమాన్పి - తాలిమి నేలఁగదా॥ భజియింప.

అలుసుతులమిక్కి - ఆయువుగడపుట ।
తేలలేనట్టియీ - తెగులుపొందుటేగాని ।
వీలుచాలులేనియీ - వివిధవ్యాధులకెల్ల ।
మేలైనయౌషధము - మేదినిహరిభజన॥ భజియింప.

20. నారాయణి - ఝంప.

భజరే, భవఖండనే, భజరే భక్తజన - రంజనే
జగత్ - రంజన ప్రకృతి - చిత్త - వినోదనే, పావనే,
పాలనే, తారణే, ప్రణతజన - సౌభాగ్య - జననే॥ భజరే॥

శుద్ధసత్త్వ జ్యోతిర్మయ రూపే, ముక్తిదాతా జగత్ప్రాణే,
అంతర్యామి నిత్యపురాణే, విశ్వవిభుత్వవిధానే,
పూర్ణబ్రహ్మ సనాతనే, సమస్తపాతక నాశనే,
సర్వలోకాశ్రయ - ప్రథమే, సత్యాత్మనే, ప్రేమాత్మనే। భజరే॥

2.. బేహాగ్ - ఆదితాళము.

భజింపుఁ డతని సదా ♦ భవాబ్ధి సుఖముఁ దాఁటఁగోరిన
భజింపుఁ డతని సదా

నిజానుచరులను ♦ నిరంతరంబును
త్యజింప కరక్షించు ♦ దయాస్వరూపుని॥ భ.

చరాచరంబుల ♦ జగద్గణంబుల
భరించుచుండెడు ♦ ప్రభూత్తమోత్తము॥ భ.

మునీంద్రనిర్మల ♦ మనోంబరంబున
ఘనంబుగా వెల్గుఁ ♦ దినేంద్రమూర్తిని॥ భ.

అనంతసుఖముల ♦ ననంతజీవుల
కనుగ్రహించెడు ♦ ననంతమహిముని॥ భ.

22. రాగం-అసావరి

పల్లవి

భజో మధుర హరినామ్!

1. భజో మధుర హరినామ్ నిరంతర
భజో మధుర హరినామ్॥ (భ.)

సరళ భావసే హరి భజే జో
పావే సో సుఖధామ్
పావే సో సుఖధామ్ నిరంతర
భజో మధుర హరినామ్. (భ.)

2. హరిహీ సుఖహై హరిహీ శాంతి
హరిహీ ప్రాణారామ్ ।
హరిహీ ప్రాణారామ్ నిరంతర
భజో మధుర హరినామ్॥ (భ.)

3. హరిహీ పాపసే ముక్తకరే జో
భజనకరే అవిరామ్ ।
భజనకరే అవిరామ్ నిరంతర
భజో మధుర హరినామ్॥ (భ.)

23. ధన్యాసి రాగము - ఆట

భ్రాతృ భగిని వరుల గూడి - బ్రహ్మధామ మరుగుడీ
బ్రహ్మధామ మరుగుడీ - బ్రహ్మానందరసము గొనుడీ॥ భ్రా.

బ్రహ్మసదన మదిగో చూడుడీ - భ్రాంతివీడి పాడుడీ
భ్రాంతి వీడి పాడుడీ - బ్రహ్మాండ నాయకు జేరుడీ॥ భ్రా.

ఎల్లవారు చేరి యచట - ఏకనాథు గొల్వుడీ
ఏకనాథు గొల్వుడీ - ఐకమత్య మందుడీ॥ భ్రా.

నిర్వికారుడా ఘనుండు - నిత్యుడా డీశుడు
నిత్యుడాత డీశుడు — సత్యసంకల్పు డతడు॥ భ్రా.

ప్రేమ రసము చిల్కు చుండు - ప్రీతిభాజనుం డతండు
ప్రీతిభాజనుం డతండు - ప్రియము మొసంగుచుండు మనకు॥ భ్రా

భక్తవరుల గూడి యికను - భయము వదలి బ్రతుకుడీ
భయము వదలి బ్రతుకుడీ - భక్తిమార్గ గమ్యుడతడు॥ భ్రా

రామమోహను మది దలంచి - రమ్యముగను పాడుడీ
రమ్యముగను పాడుడీ — * రాజరాజుకు మ్రొక్కుడీ॥ భ్రా

* పరబ్రహ్మము.

24. మధ్యమావతి - ఝాపు

పల్లవి.

రండు మనహృత్పీఠమున బ్ర - హ్మాండనాథుండు

అనుపల్లవి

నిండుకొలువుండంగ వచ్చెను - లెండు లే లెండు॥ రండు.

చరణములు

సుగుణమణిగణతోరణంబుల - సుందరంబుగఁ గట్టుఁడు
నెగడుపరమోత్సాహధ్వజమును - నింగి ముట్టఁగ నిల్పుఁడు॥ రండు.

భవ్యతరముగ నొప్పదయయను - పట్టుగొడుగును బట్టుఁడు
దివ్యవిజ్ఞానప్రదీప్తులఁ - దేజరిల్లఁగఁ జేయుఁడు॥ రండు

శాంతిసత్యము లనెడు తెల్లని - చామరంబుల వేయుఁడు
చెంత దుర్గుణగణము లెవ్వియుఁ - జేరకుండఁగఁ దఱుముఁడు॥ రండు.

వినుతు లనియెడు విరులవానను - విరివిగాఁ గురియింపుఁడు
ఘనతరంబుగఁ గ్రాలుభక్తిని - గాన్కగా నర్పింపుఁడు॥ రండు.

25. [illegible] రాగము - [illegible] తాళము.

లెమ్ము లెమ్ము – [illegible] – [illegible]
రమ్ము రమ్ము [illegible] – [illegible] లెమ్ము॥

1. కరమునందు [illegible] – [illegible]
నిరతము [illegible] – [illegible] లెమ్ము॥

2. [illegible] – [illegible]
పరమపురుషుఁ [illegible] – [illegible] లెమ్ము॥

3. రాజ్యవైభవములకంటె – [illegible]
ఘనతరంబు – [illegible] – [illegible] లెమ్ము॥

4. సాటిలేని [illegible] – [illegible]
యేటి [illegible] – [illegible] లెమ్ము॥

5. ధరణిలోన – సత్యరాజ్యస్థాపనం [illegible]
ధర్మ ప్రచారంబు సేయ – [illegible] లెమ్ము॥

26. [illegible] – రూపకము.

వచ్చినాడు మనప్రభుడు – వందనము లర్పింపుడు
వాంఛితార్థములనెల్ల – వానికే విన్నవింపుడు॥ వచ్చి॥
పాపంబుల బాపువాడు – పాశములను ద్రెంచువాడు
పాతకులను నుద్ధరించి – పావనులను జేయువాడు॥ వచ్చి॥

భక్తులను బ్రోచువాడు - శక్తుల నొసంగువాడు
రక్తిమీర ప్రేమతోడ - ముక్తి మనకు నిచ్చువాడు॥ వచ్చి॥
భాగ్యము లొసంగువాడు - భయముల నడంచువాడు
భ్రాంతిని దొలగంగ జేసి - బంధనముల ద్రెంచువాడు॥ వచ్చి॥

---

27. శంకరా భరణ రాగము - ఆదితాళము.

శ్రీ హరి హరియని చిత్తములో హరి - చేరిచి మననము చేయవలెగా
ఐహికములు స్థిరమంచును బొంగక - ఆహరియాజ్ఞల నరయవలెగా. ॥శ్రీ॥

1. ప్రాలుమాలకను - పాటుబడుచు - సంపాదనపరులై బ్రతుకవలెగా
కాలోచిత సద్వృత్తులఁగైకొని - కాలక్షేపము చేయవలెగా. ॥శ్రీ॥

2. భోగతాల్పతల - పుణ్యశూన్యతల - పుడమిత్యజింపగ బూనవలెగా
త్యాగశీలురై ధర్మపాలురై - ధరనిరుపేదల దనుపవలెగా. ॥శ్రీ॥

3. వెలగల విద్దెల విరివిగ నేరిచి - వివేకమతులై వెలయవలెగా
తెలివి హీనులకుఁ దెలుపుడుచేయగ-తీరికదయి బోధింపవలెగా.॥శ్రీ॥

4. అన్యమతంబుల కసూయపడకను - అందలిసారంబరయవలెగా
మాన్యతగాఁ బరమతస్థులైనను - మహిసోదరునిగ గనగవలెగా.॥శ్రీ॥

5. ధరదృఢ శరీరదార్ఢ్యములనుగని-దార్ఢ్యవిహీనులఁ దనుపవలెగా
సరసస్నృదూక్తుల సత్యవచస్సుల-సంభాషణములు పలుపవలెగా.॥శ్రీ॥

28. శుద్ధసావేరి - రూపక.

పల్లవి

సేవింతము రండు - దేవదేవేశ్వరుని

అనుపల్లవి

కేవలానందనిధిని - కైవల్యప్రదుని॥

చరణములు

ఏవంకఁ జూచిన — పావనత్వ మా స్వామి
పావనచిహ్నములె - భాసిల్లుచుండును

భావించి యాప్రభు - దివ్యగుణమ్ములఁ
సేవించువారికిఁ - జింతలెల్లను దీఱు॥

చండసూర్యుఁడు గూడ — సన్నమిణుఁగురు బోలు
నిండారువిభునిప్ర - చండతేజముఁ గాంచ॥

పూర్ణ చంద్రుఁడు గాఁడు - సుకృతైకప్రదుఁడు
పూర్ణుఁడౌవిభునిసం — పూర్ణకీర్తికి సరిగాను.

ప్రభ దప్పి తుంపరల్ — పగిదిఁ దోఁచును నదుల్
విభునిదయామృత — విమలపూరముముందు॥

29. తోడిరాగము — చాపుతాళము.

పల్లవి

సేవింపరారే మాస్వామిని సేవింపరారే

అనుపల్లవి

భావాతీత పరబ్రహ్మ స్వరూపుని॥

చరణములు

1. భూవిభవములను బూని మోహము మీఱ
కావించు బహుదుష్ట కర్మతతులు దీఱ
పావనులయి మోక్ష పదవియుఁ జేకూఱ
పావన చరితుని భక్తితో నింపాఱ॥ సే॥

2. ఆమహా మహిముని యాశ్రయమును బూని
కామాది బాధల ఖండించి మృతిలేని
ఆముష్మి కానంద మందు కొందురుగాని
తామసములు మాని తఱిలి వేగమె వాని॥ సే॥

3. అపరాధ కోటుల నాచరించెదు వాని
నెపముల నెన్నక నిత్యశుభము లీని
కృపతోడఁ బోషించు కూరిమి తండ్రిని
అపరిమిత ప్రీతి నెపుడు చిత్తమందూని॥ సే॥

* 3

30. ఆనంద భైరవిరాగము - త్రిపుట తాళము.

పల్లవి

హరిధ్యానమనుసరో - వరమెందుగలదో

అనుపల్లవి

అరసిచేర వెమనో - హంసావతంసా॥ హరి॥

చరణములు

1. నిరతిశయానంద - నీరసంయుతమట
పరభక్తజనమనో - వనరుహాశ్రయమట॥ హరి॥

2. సద్విజసముదయ - సంసేవ్యమగునట
తద్విహారోచిత - తటశోభయుతమట॥ హరి॥

3. పాతకజాతదు - ర్వాసన హారమట
పూతజీవనదేహ - పుష్టిదాయకమట॥ హరి॥

4. నీచాశ్రయాదాహ - నీరసహరమట
శౌచాభిధావర - సరసాన్నప్రదమట॥ హరి॥

31. శంకరాభరణ రాగము - ఆదితాళము.

1. హరినామంబే పరమధనంబీ
యైహికమందని చూడుమురా
హరిహరితారా మండలమంటుగ
మధురస్వరమున పాడుమురా॥ హరి॥

2. తళుకుబెళుకు సొమ్ములకై భ్రమపడి
తత్తరపడి చెడిపోకుమురా
పలుకున తలపున కార్యంబున శ్రీ
నిలయునిపదముల తాకుమురా॥ హరి॥

3. ఘనలోభమహా గహనాంతరమున
కంటకపటుటిక చాలునురా
పనవిపనవి నీబాధలు దెలిపిన
పరమాత్ముడే నిన్నేలునురా॥ హరి॥

4. పాపభయద ఘన భవతిమిరంబున
దీపంబిదియని తెలియుమురా
ఆపన్నాశ్రిత మోహారణంబౌ
అమృతజ్యోతిని గలియుమురా॥ హరి॥



స్తోత్రము.

~~~o~~~

32. యమునాకళ్యాని రాగము.

ఆదినాథ ప్రణవరూప సంపూరణ, దాబహేతవ
ప్రసాదశాంతి - సింధుమహేశ, సకలగుణ - నిధాన. ఆది.

అయుతలోక, అకథితవాణీ తోమార్గిహే,
మోహానరవ అనుపమపూరే మహాగగన, భావే మోహిజగజన॥
[ఆది.

అనుపమ, అవినాశీ, అనంత, అగమ్య, అపార,
సుందర, అతి - అపూర్వ - భాతి నిరంజన;
సకల - సుఖ - కారణ, సకల - దుఃఖ - నివారణ,
తారణ, భయ - భంజన, సుర - నర - ముని - వందన॥
[ఆది
~~~

శుద్ధసావేరి - ఆదితాళము.

ఇఁకనిను విడువను - ఏమయిననుగాని
ప్రకటితముఁగ నీవె - ప్రభువని దెలిసెను॥ ఇక॥

చకచకలీనెడు - చంద్రసూర్యాదులు
సకలచరాచర - సహితలోకమ్ములు
ప్రకటములయినీలోఁ - బ్రబలుచునుండును
అకలంక తేజనీ - యందెలయించును॥ ఇక॥

అతులితసుఖముల - నలరగఁ జేసి
మతికిఁజోద్యమ్ముగ - మహిమలఁజూపి
హితముల నెంతయు - నెలమితోఁదెల్పి
సతతముఁబ్రోచెడు - జననివి నీవు॥ ఇక॥

ద్రోహముచేసి నీకు - దూరమై పోయిన
గాసిలి హోయని - కరములు మోడ్చిన
దాసులఁజేరదీసి - తప్పులక్షమియించి
త్రాసముదీర్చెడు - తండ్రివి నీవు॥ ఇక॥

అందఱు విడనాడి - యరిగెడునప్పుడు
కొందలమంది మది - కుందెడునప్పుడు
డెందము నిరాశతో - డిందెడునప్పుడు
కుంపని యుత్సాహము - కూర్చెడు సఖుఁడవు॥ ఇక॥

34. శంకరాభరణము - త్రిశ్రతాళము.

ఎంతయనివర్ణింతునురా - నీమంచి కృపాధారమును॥ ఎంత॥

వింత గొల్పు భాగ్యముల, సంతసముతో సంపాదించి
ఎంత గర్వ పడుల నైన - స్వర్గ మార్గము చే
 విడువ జాలరా - నిన్ను మరువ జాలరా
 విడిచినిన్ను నిమిషమైన - బ్రదుకజాలరా॥ ఎంత॥

కష్టములో సుఖమున్నంచి - కనికరించు ప్రేమించి
కఠిన హృదయుడగు నాడు - గర్వ పడవలె చే
 విడువ జాలరా - నిన్ను మరువజాలరా
 విడిచినిన్ను నిమిషమైన - బ్రదుకజాలరా॥ ఎంత॥

సుఖమనుచు దుఃఖముగోర - దుఃఖమునందు సుఖమునిచ్చు
సుఖ దుఃఖములలోను నుండి - నిశ్చల బలముచే
 విడువ జాలరా నిన్ను - మరువ జాలరా
 విడిచినిన్ను నిమిషమైన - బ్రదుకజాలరా॥ ఎంత॥

నీదుప్రేమ గల్గియుండ - నిర్భయముగ నేనుందు
నిశ్చింత మనస్కుడ నగుచు - నీదు కౌగిట
 విడువజాలరా - నిన్ను మరువజాలరా
 విడిచి నిన్ను నిమిషమైన - బ్రదుకజాలరా॥ ఎంత

35. మధ్యమావతి-ఛాపు

పల్లవి

ఎంతవాఁడను నిన్నుఁ గీర్తింప ఈశ్వర నే

నెంతవాఁడను నిన్నుఁ గీర్తింప

అనుపల్లవి

సుంతయైనను గాన సాహితి - చొప్పెఱుంగని శుద్ధమూర్ఖుఁడ ॥ఎం॥

చరణములు

వింతవింతగ నిన్నుఁ గూరిచి - వేయివిధములఁబాడుటకు నా
కెంతయోమదియున్నదదిఫల - వంతమగు పెట్లో యెఱుంగను ॥ఎం॥

చారుసంగీత ప్రవీణులు నారదాదిమహామునీంద్రులు
సారెకును బాడంగఁగూరిమి - మీఱ నాకర్ణించు విభుఁడవు ॥ఎం॥

రాగతాళము లెల్ల నేరిచి - రక్తితో నినుఁబాడి నీయను
రాగమును నార్జించిమించిన - త్యాగరాజునుగాను బీదను ॥ఎంత॥

భక్తితో నీశుభగుణమ్ముల - భవ్యరీతులఁ బాడుటకుఁ గల
శక్తులెవ్వియు లేనివాఁడను - స్వామినిన్నే నమ్మినాఁడను ॥ఎం॥

హెచ్చుగానినుఁ గొల్చిపాడెడు - నెందఱో మహనీయులుండగ
మెచ్చుకొందువె యీశ్వరా నా - వచ్చిరానీ గీతజాతము ॥ఎం॥

36. శహాన రాగము - రూపక తాళము.

పల్లవి

ఎంతవాఁడవయ్యా నీ వెంతవాఁడవయ్యా. ఎంత.

అనుపల్లవి

వింతయైన నీమాయ [illegible] దగిలించి
యంతరంగములు [illegible]వయ్యా.

చరణములు

1. భూగోళమునమున్న [illegible] భాగమునందు చీమ
లనఁగ బరగియున్నవి! ఎంత.

2. ఈ గోళమొక చీమగా [illegible] గోళములు గ్రహ
ముల నొకవేగమున [illegible]నావు. ఎంత.

37. కేదారగౌళ రాగము - ఆదితాళము.

పల్లవి

ఏకమేవా ద్వితీయం! నిరామయం! [illegible] నిలయం.

అనుపల్లవి

భీకరమఘహర! [illegible]

చరణములు

1. నిరుపమనిశ్చల। నిర్మల పరతర
నిరతిశయవిలాస। నిఖిలావాస॥ ఏక.

2. నిరవధినిర్ణయ। నిష్కారణదయ
నిరుపాధినిచయ। నిఖిల జగన్మయ॥ ఏక.

3. ధరాధిభువన - త్రయపరిపోషణ
చరాచరాత్మక - జగదేక భరణా॥ ఏక

38. మాయామాళవగౌళ - ఆదితాళము

ఏమనిపిలుతును నిన్ను నే - నేమనిపిలుతునునిన్ను
స్వామియందున - సఖుఁడాయందున
ప్రేమకునెలవగు - ప్రియుడాయందున ॥ఏమని॥
తల్లియందున - తండ్రియందున
యెల్లరఁబ్రోచెడు - నీశ్వరయందున ॥ఏమని॥
దివ్యసౌఖ్యమిడు - దేవాయందున
అన్యయుఁడగు పర - మాత్మాయందున ॥ఏమని॥
భవరోగమహా - వైద్యాయందున
వివిధజగద్గణ - వేద్యాయందున ॥ఏమని॥
గురులకునెల్లను - గురువాయందున
వరములనిడుకల్ప - తరువాయందున ॥ఏమని॥
ఎంత యుఁభక్తుల - హృదయరంగముల
వింతగ వెలిగెడు - వెలుఁగాయందున ॥ఏమని॥

39. తోడిరాగము - ఆదితాళము.

ఏమందుమయ్యా ఓమహాత్మనిన్నె

నామరూప పరిణామమునీమెడ లేమిఁజేసి నీనామముగనలేమే ఏ॥

1. సామివైననిను జపరూపుఁడవని లేమవనియును ననలేముసదా ।
కామమోహములు నామొదలగునని లేమినరుఁడవన లేముగదా॥
2. ఎందుననీవఁట నేదియుఁగావఁట కామితార్థములు గలుగు ఘనుఁడవఁట । ఏ.
3. నీమహిమముగన సామర్థ్యము మాకేమియును లేదని యెఱుఁగ లేకమఱిని॥ ఏ.

40. బేహాగ్ - ఖండఛాపు.

ఏమీ ! నీదయ ఎంతయనిపొగడుదు ?
అమితమౌ ప్రేమతోడ - నాదరించు నాడవీవే॥ ఏమీ॥

పతితుడౌ నన్ను జేరి పావనునిగ జేయువాడ
అధముడౌ నా పైనీకు - అంత ప్రేమ యేలనో ? ఏమీ॥

నిన్నువిడచి యొంతయెంతో దూరముగా నుండగోరు
నన్ను యింత మక్కువతో - నాదరించు నాథుడీవే॥ ఏమీ॥

నిత్యవిషపానమున మత్తుగను నేనుయుండ
అత్యంతమాతురతతో - నమృతమిచ్చి గాచితివే॥ ఏమీ॥

పవిత్రసుందరుడవు భక్తమనోహరుడవు
ప్రవిమలభక్తినీయ - పాపికడ నెట్లుంటివో॥ ఏమీ॥

అధముడౌ నన్ను విడు యభిరుతముండ దేవ
అధమతారణమగు - పాదములకట్టికొనుము॥ ఏమీ॥

41. దేశికాపి రాగము - ఆదితాళం.

కరుణాప్రసార ! కారణధీరా॥
మరణవిదూర పరమవిచార. కరు.

1. పావనశీలా దేవవిశాలా ।
భావవిలోలా జీవనపాల॥ కరు

2. తాపసహృదయ పాపౌఘవిలయ ।
రూపరహితమయ తాపహారవిజయ॥ కరు

42. నారాయణి - ఛాపు.

కరుణామృతపూరమా - పరంధామ
కరుణామృతపూరమా
శరణు చొచ్చినవారిపాలికి - నరయ సుందరపారిజాతము
పరమసుగుణసముద్రమా మునివరులకును నినుబొగడ దరమా
కరుణా॥

సర్వేశ్వర శ్రీకర - సర్వాధర - సర్వేశ్వర శ్రీకర
సర్వదుర్గుణములకు లోబడి - గర్వమున గనుగాన కుండెడు
దుర్వినీతులబట్టి దిద్దెడు - సర్వశక్తుడవీవె దేవర॥ సర్వే॥

న్యాయపాలనభూషణ - అన్యాయశోషణ - న్యాయపాలన భూషణ
న్యాయమునవర్తించువారల - కేయమేయసుఖంబు లొసగుచు
న్యాయమును బ్రకటించుసుజన - ధ్యేయనిరుపమ పరమపావన
న్యాయ॥

సత్యవ్రతధారక - శాంతిప్రసారక - సత్యవ్రతధారక
నిత్యసుఖధర్మప్రచారక - నిరుపమానందైక కారక
సత్యదీక్షాచరణపూరక - సాధుతాపత్రయనివారక॥ సత్య॥

43. కమాచ్ - ఛాపు

కొనియాడఁదరమే విన్నుఁ
గువలయవినుత
కొనియాడఁదరమే నిన్ను

దినకరశశితార - గణముల వెలిఁగించు
ఘన తేజమునుజూపు - కాంతివంతుఁడవీవు॥ కొని॥

బొంగరమ్ములమాడ్కి - భూమ్యాదిగ్రహముల
నింగి గిరగిరఁద్రిప్పు - నేర్పుకాఁడవునీవు॥ కొని॥

ఒండొంటి డీకొన - కుండలోకములను
ద్దండరీతిని నడుపు - చండశాసుఁడీవు॥ కొని॥

స్తుత్యమౌనీసృష్టి - సుందరమ్ముగఁజేసి
యత్యద్భుతముఁజూపు - నైంద్రజాలుఁడవీవు॥ కొని॥

పాఠశాలగ జగతి - బహువిధములఁజేసి
పాఠములను నేర్పు - పరమగురుఁడవు నీవు॥ కొని॥

44. జంఝూటీ - నాంరి.

1. గా ఒరే జగపతి జగవందన, బ్రహ్మ సనాతన పాతకనాశన
ఏకదేవత్రిభువన - పరిపాలక, కృపాసింధు సుందర
[భువనాయక॥

2. సేవక - మనోమదమంగళదాతా, విద్యాసంపద బుద్ధివిధాతా
యాచె చరణ, భకతకరజోడే, వితర ప్రేమ - సుదాచిత్తచ
కోరే॥

45. ఖమాజురాగము - రూపకతాళము

పల్లవి

చింతసేయ నేనెంతవాఁడనే !

అంతమందు నరయరాని వింతవింత లైనపనులు
నెంతేసి యొసగఁజేసి యంతటు వర్తిల్లునిన్ను ! చి॥

చరణములు

1. పంతగించి తిరిగిన నోకఁడంతయుఁ గనలేమిచేఁ ననంత
యనెడు పేరుధరణినీకమరెఁ గాదె ! చి॥

2. అంతరిక్షమందుఁ జూడనింతకన్న నెక్కుడైన వెంతలేసి
చుక్కలున్న వెంచిచూడఁగా ! చి॥

3. అంతకుమతి యంతలుగల వంతయని సుమంతులైన బం
తులవలెఁ బరగించు ననంతమైన నీదుమహిమ ! చి॥

46. ఆశా - తూరి.

జగతపితాతుమి విశ్వవిధాతా ।
అమరాతుమారి, కుమారకుమారీ, తుమివారిసబ సుఖదాతా॥ జగ॥

రాజరాజేశ్వర, సర్వభువనపతి, పతితపావన దీనబంధూ;
అనాథగతితుమి, అనాదిఈశ్వర, కరుణాకర కృపాసింధూ॥ జగ॥

సంకటమోచన, అభయచరణ తవవందిఛె సురనరబృందే,
జనమడియాఛోయది శరణదితేహాబె, శీతలచరణారవిందే॥ జగ॥

47. ముల్తా మిశ్ర - ఏకతాళము.

జయజ్యోతిర్మయ, జగదాశ్రయ, జీవగణ - జీవనా॥ జయ॥
తుమి పరమేశ్వర (ప్రభుహే) పూర్ణబ్రహ్మ ఆది అన్తకారణ॥ జయ॥
మహిమారింద్ర, దయారచంద్ర, స్నేహే పరాజిత భువనా,
అమిఅధమ పాతకి, కరజోడేడాకి, దావుమోరెశవ చరణా॥ జయ॥
ప్రేమేరపాథార్, పుణ్యేరఆథార్, క్లేశ-కలుష - నాశనా,
తుమిదీనశరణ, భకతి-జీవన లజ్జాభయ-వినాశన॥ జయ॥

48. భైరవిరాగము - రూపకతాళము.

పల్లవి

జయదయానిధే హే దేవ!

అనుపల్లవి

స్వయమిదం జగదఖిలంనియమయసి నిజబలేన!

చరణములు

త్వయిభక్తిం ధారయతో నయసి నానాశుభానిధియః ప్రభో
దయసినః!

స్వయంజ్యోతి రయిత్వమసి!

49. హిందూస్థాని - తోడి.

జీవన - వల్లభతుమి, దీనశరణ
ప్రాణేర పాణతుమి, ప్రాణ రమణ. జీ॥

1. సదానంద శివతుమి - శంకరశోభన,
సుందరయోగి జనచిత్త - విమోహన॥ జీ॥

2. భవార్ణవపార హోతు, తుమి హో కాండారి
దుర్గమ పాపతాపశోక భయహారి॥ జీ॥
3. తుమినాథ ప్రాణ మోర - తుమి అపుంక్ ప్రాణ
తుమి హో దయాగార తారూర్, కరుణా - నిధాన॥ జీ॥
4. తో మాగ ప్రసాదే ప్రభో, ఏజీవనధరి,
జయజయ కృపామయా - మహిమా తో మారి॥

50. రాగము - ధన్యాసి.

పల్లవి

తాకరజీమై బాలతుమ్హారో - దయాకరో
ప్రభులాజరే।

అనుపల్లవి

పతితనకో తుమ్హా కరుణా సాగర మేరీరఖో లాజరే॥ ర
1. ఖానేపీనే సోనే ఖాతిర - ఖుబ్ మిలాయా సాజరే
ఇస్ గునియాసే పైదా హోకర యే హీ కియాస బకాజరే॥ తా
2. అపనా అపనా కరకర అఖుర జన్మగ మాయాసబహీరే,
భజన పుజనకీ బాతనహీంక భువందనకీ నో నాహిరే॥ తా.
3. చరణ కమల పరసీసర తెకోద గాన దేతే ఫేరారే
బాతబడో కీసు నేదరనరఘూ ఘీరలినూ ప్రభు తేరారే॥ తా.
4. అలఖునిరంజన న[illegible]నిరంజన ప్రభుజీకో చరణారే;
ఆనందాత్మ [illegible]నలగహై - మంగళ విశ్వాధారరే॥ తా.

51. రాగము - బహార్

1. తంపరం పరమేశ్వరం,
అమృతానందరూపం, పరాత్పరం, పరమజ్ఞానం,
వయంస్మరామహే, వయంభజామహే కారణం,
జనగణ - మానస - పరినిహితం పరంపరమేశ్వరం॥

2. అస్యానియమే దినకర ఆభాతి, సుధాంశు - సంచరితఖే,
మహతోస్య భయేపవనశ్చలన్ సంజీవయతి,
వయంస్మరామహే, వయంభజామహే పరమం,
జనగణ - మానస - పరినిహితం పరంపరమేశ్వరం॥

52. లక్నో - ఠూంరి.

తుమిబ్రహ్మ సనాతన విశ్వపతి, తుమి ఆది అనాది అశేషగతి ।
తుమిసత్య సదాత్మక చిన్మయహే, తుమివిశ్వచరాచర ఆశ్రయహే ।
తుమి పూర్ణపరాత్పర కారణహే, తుమిదీనజనాశ్రయ తారణహే ।
తుమిమంగళ చిత్తవినోదనహే, మనోమోహన శోభనలోభనహే॥

తుమిపావన విఘ్న నాశనహే, తుమిపాతకరాశి హుతాశనహే ।
కరుణాకరహే గుణసాగరహే, కతయేకరుణా అధమేకరహే
ప్రభుపాపశతే మృతయేజనహే, పరశేలభయే నవజీవనహే ।
భవసింధుజలే ఆకూలేడరిహే, ప్రభుదేహసబే కరుణాహేంతరి॥

53. మిశ్రజయ జయంతిరాగం - ఏకతాళము.

తుహ్మీ బంధు తుహ్మీనాథ । నిశిదిని తుహ్మీ ఆమార్॥ తు.

తుహ్మీసుఖ తుహ్మీశాంతి । తుహ్మీహో అమృతసాగర॥ తు.

తుహ్మీ అహోం ఆనందలోక । శాంత విప్రాణనాశి శోక॥ తు.

తాప హారణ ఆపులె చరణ । ఆసిచు శరణ దీన జనాగా॥ తు.

54. జంఝూటి రాగం - ఝాపుతాళం.

తుంహో ప్రభు చంద్ర - మైహోచకోరా
తుంహోకమలఫూల - మైరసికబాగా॥ తు॥
జ్యోతితుమారికా - మైహూపతంగ
ఆనంద ఘనఘుంహో - మహింబన్కమోరా॥ తు॥
జయసాహై చుంబకో - లోహిశ్రీతి
ఆకర్షణకరోమోహహో - లగతాగతోరా॥ తు॥
ఏకబుందజలకమై - ప్యాసాహూచాతిక్
అమృతాహీకరోవర్ష - హారుతాపమేరా॥ తు॥
పానీవినా ంయసే - హోమినావ్యాకుల్
అయిసాహై తడపాను - తుమరాబిచోడ॥ తు॥

55. ఖట్ - ఏకతాళము.

ధన్యదేవ పూర్ణబ్రహ్మ ప్రాణేశ్వర ఏనబంగు,
దయాసింధు కరుణానిధి వ్యాకులచిత వారిహో. ధన్య.

భగవజ్జన-హృదిభూషణ, పావన జగజీవన,
(ప్రభు) పరమశరణ, పాపి-గతి ఆశ్రిత-భయ హారిహో,
అచ్యుత ఆనందధామ, సత్యాశ్రయ సత్యకామ,
జాగ్రత జీవంతదేవ, సేవక-కాండారీ.
జ్ఞానానల దీప్యమాన, హృదాధార హృదయేశ్వర,
భవతారణ హారికృపాళు, భక్త-మన-విహారిహో,
అవినశ్వర పూరాణ పురుష, భగవాన్ భక్తవత్సల,
కళ్యాణ అమరవిశ్వ - భువనధారీ,
జీవితేశ హృదయ - రత్న, పరమాత్మన సత్యపురుష,
సదానంద జగద్గురు, జగజ్జన హితకారిహో. ధన్య.

56. కల్యాణి-ఆదితాళము

దినమది సుదినముకాదా

ప్రభు

దినమది సుదినముకాదా

కనుగొని నినుమది - గానము చేసెను ||దిన||

ఘనులగు నీభక్త - జనములఁగూడి
మునినుతనినుఁగూర్చి - ముచ్చటలాడెదు ||దిన||

కనికరమెదలోఁ - గరగిపోఁగా
ననదలకష్టము - లన్నియుఁ దీర్చెదు ||దిన||

ధీరతనీయాజ్ఞఁ - దీరిచిపొల్చెదు
నీరుల చరితము - వినిహర్షించెదను ||దిన||

కళలఁదేరి స - త్కార్యములొనరిచి
విలసిలు బుధులను - వేడ్కనన్నించెదను ||దిన||

నీదయఁ గల్గిన - నిఖిలబంధువుల
నాదరించి ముద - మందుచునుండెదను ||దిన||

57. శంకరాభరణము - రూపకము

దేవనీప్రభావగరిమ - తెలియశక్యమా
కేవలకరుణాప్రపూరమ - కీర్తిధామమా ||దేవ||

పరమభక్తినిన్నుఁగొల్చు - భక్తవరులకు
దురితములను దఱుముశక్తి - నిగళమిత్తువు ||దేవ||

పరులహితముకొఱకె పాటు - పడెడువారికి
నిరుపమానంద పదవి - నెమ్మిగూర్తువు ||దేవ||

నిన్నుఁజూడ నిచ్ఛయించు - నీతిపరులకు
నన్నిచోట్లదర్శనమిడి - యాదరింతువు ||దేవ||

వివిధజగములను వెలుంగు - వింతఁ జూపఁగ
వివిధదేహముల నొసంగు - విశ్వవిభుఁడవు ||దేవ||

మొదటఁగష్టపెట్టిమదిని - పదనుపఱచుచు
సదయహృదయుఁడౌటతుదకు - ముదమునిత్తువు ||దేవ||

58. ఆదితాళము.

1. దేహాజ్ఞాన దివ్యజ్ఞాన దేహాప్రీతి, శుద్ధప్రీతి,
తుమి మంగళా ఆలయ, తుమి మంగళా ఆలయా.

2. ధైర్యదేహ వీర్యదేహా, అతిఉల్లాసం తోమదేహా,
వివేకా వైరాగ్యదేహా, దేహ ఓపదే ఆశ్రయ.

59. ఆలయియా - ఏకతాళము.

నాథ! తుమిసర్వస్వ అమార్ - ప్రాణాధార్, సారాత్ సార్
నాహితోమావినే, కేహాత్రి భువనే, బలిబార్ అపనార్
తుమిసుఖశాంతి సహాయసంబల్, సంపద ఐశ్వర్య జ్ఞానబుద్ధిబర్,
తుమివాస గృహ ఆరామేర్ స్థల్, ఆత్మీయబంధు పరివార్,
తుమి ఇహాకాల్ తుమిపరిత్రాణ్, తుమిపరకాల్ తుమిస్వర్గధామ్
తుమిశాస్త్ర విధి, గురుకల్ప తరు, అనంత సుఖేర ఆధార్
తుమిహే ఉపాయ్, తుమిహే ఉద్దేశ్య, తుమిస్రష్టాపాతా,
తుమిహే ఉపాస్య,
దండదాతాపితా, స్నేహమయిమాతా, భవార్ణవేకర్ణధార్.

60. రాగం - కాఫీశేక బేహాగ్ - ఆదితాళం.

పల్లవి

నినుఁ గొనియాడఁగ - నేర్చునెవ్వఁడుభువి
మనమున కందని - మహిమలు నీవె.

1. మునులు ఋషీంద్రులు - ముదమున హృదయాన
అనుదిన మునునిన్నె - అరయుచునుండియు
దినకరకోటుల - దివి వెలిఁగించిరయు
కనఁబడకున్నావు - కరమువిచిత్రము.

2. వివిధజగమ్ముల - వింతగఁ ద్రిప్పుచు
నవనవరీతుల - నటనము సల్పుచు
ఎవరు నెఱుంగని - యేకాంతమ్మున
ప్రవిమలకాంతితో - భాసిలుచుందువు.

3. నమ్మినభక్తుల - నెమ్మదిలోపల
తుమ్మెదవలె ప్రాలి - జుమ్మనిపాడుచు
కమ్మనిభక్తిర - సమ్మును గ్రోలుచుఁ
గొమ్మని శుభములఁ - గురియుచునుందువు.

4. శమకవచంబను - సత్యశస్త్రముదాల్చి
విమల ధర్మంబను - వీరభూపుని నిల్పి
సమరము సలిపెడు - సజ్జనులకు నెల్ల,
సముజయ మొసగెడు స్వామివి నీవు॥

61. హిందూస్థాని రాగము రూపక తాళం.

నిన్ను బోలు తల్లిమాకు వేరుగలదే ॥నిన్ను॥
అన్ని వేళలందుమమ్ము - నాదరించి బ్రోచుటకు ॥ని॥

ఆడునపుడు - ఆడుమండి పాడునపుడు - పాటపాడి
అడిగినంత నే - యన్ని యిచ్చి యాదరించి - బ్రోచుటకు ॥నిన్ను॥

పాపపంకమున జిక్కి - పైకి లేవలేము నమ్మ
పాపులైన మమ్ముజూడ బాధకలుగునమ్మనీకు ॥నిన్ను॥

సంకటమునయున్న వేళ పొంకముగ లేగదీసి
అంకమున జేర్చిమమ్ము ఆదరింతు వమ్మ మమ్ము ॥నిన్ను॥

దుఃఖమందున్న వేళ దుర్జనులగూడు వేళ
సుఖముదక్కియున్న వేళ ముఖముజూపి బ్రోతువమ్మ ॥నిన్ను॥

నీవేగదా! మాకుదిక్కు - నిన్నే గూర్చి వత్తు మమ్మ
నీవుగాక మమ్ముకను బ్రోవజాలు వారెవరు? ॥నిన్ను॥

62. బేహాగ్ - రూపక తాళము.

నినువినా జగదీశమాకు ♦ నెయ్యుఁడెవ్వఁడు
కనికరమున మమ్ముఁగాచు ♦ కాంతుఁడెవ్వఁడు ॥నిను॥

తల్లి గర్భమందునున్న ♦ తరుణమునందుఁ
బిల్లల మముఁగాచినావు ♦ ప్రేమదాతవు ॥నిను॥

తల్లిఁ దండ్రిగురుఁడవు నన్నఁ ♦ తమ్ముల సఖుల
నెల్ల బంధువులనొసంగి ♦ యొలమిఁగూర్తువు ॥నిను॥

64. శంకరాభరణము - ఆదితాళము.

నీకంటె వేఱెవ్వరు మమ్మలరింపఁగ నీకంటె వేఱెవ్వరు
శోకాపనోదివి - లోకవినోదివి
రాకాసుధాంశుకోటి - రమణీయమూర్తివి ॥నీకంటె॥

బ్రహ్మాండకోటులతో - బంతులాడెదునీవు
బ్రహ్మాది బిరుదుల - భాసిల్లుచున్నావు ॥నీకంటె॥

రవిచంద్రతారల - రాజిల్లు దివియెల్ల
ప్రవిమలరత్నాల - పందిరిగదనీకు ॥నీకంటె॥

రక్తినిన్ గొల్వఁగ - సక్తితోఁజేన్నారు
భక్తులహృదయమ్మె - భద్రపీఠము నీకు ॥నీకంటె॥

65. బేహాగ్ - ఆదితాళము.

నీనామమే యెంతో రుచిరా - నిఖిలసజ్జనగోచరా
మానసమునకింపునింపు - మహితవీణారవము రా ॥నీ॥

మధురమైన నీనామమె - మౌనులకుజపము రా
అధమాధములనుద్ధరింప - నంచితసాధనము రా ॥నీ॥

అఖిలపాపములను బాప - నదియొసిద్ధౌషధము రా
సుఖము నాత్మబలము నిచ్చు - సురుచిరామృతరసము రా ॥నీ॥

భవ్యధర్మరంగస్థిత - భక్తవీరకోటికి
నవ్యయోత్సాహమ్ముఁ గొల్పు - దివ్యభేరీరవము రా ॥నీ॥

66. కమాను రాగము - ఆదితాళము

పల్లవి

నీవే గతియని నమ్మితిమి మది నిఖిల కలుష హార !

అనుపల్లవి

ఈ వసుధను నినునెప్పుడు కొలిచిన
కావరాగదవే కరుణా సాగర !

చరణములు

1. సర్వ సృష్టిమయ సర్వాత్మక మహేశా ! ఈశా !
సర్వ భూతసను సచ్చిదానందా !
సర్వసుఖప్రద ! సర్వాంతక ! పర !
శాశ్వతాఘపరిశమన ! సతతము.

2. కన్ను కాలు మొదలగు నవయవముల కీశా ! మహేశా !
కన్ను కాలు గానుండు మహేశా !
ఎన్న రానినీ యున్నత గుణములు
సన్నుతించుటకు సాధ్యమవునె యిల.

3. ఇన చంద్రాదుల నిలమాకిచ్చిన ఈశా ! మహేశా !
అనయము మముగాంచెడి సర్వేశా !
తనయులమగు మము దయతోఁ బ్రోవుము
దాస పోషకా ! దయారస జలధి!

66. కమాను రాగము - ఆదితాళము

పల్లవి

నీవే గతియని నమ్మితిమి మది నిఖిల కలుష హార !

అనుపల్లవి

ఈ వసుధను నినునెప్పుడు కొలిచిన
కావరాఁగదవే కరుణా సాగర !

చరణములు

1. సర్వ సృష్టిమయ సర్వాత్మక మహేశా ! ఈశా !
సర్వ భూతసమ సచ్చిదానందా !
సర్వసుఖప్రద ! సర్వాంతక ! పర !
శార్వతాఘపరిశమన ! సతతము.

2. కన్ను కాలు మొదలగు నవయవముల కీశా ! మహేశా !
కన్ను కాలు గానుండు మహేశా !
ఎన్న రానినీ యున్నత గుణములు
సన్నుతించుటకు సాధ్యమవునె యిల.

3. ఇన చంద్రాదుల నిలమాకిచ్చిన ఈశా ! మహేశా !
అనయము మముగాఁచెడి సర్వేశా !
తనయులమగు మము దయతోఁ బ్రోవుము
దాస పోషకా ! దయారస జలధి !

67. కంచార్థము - శంకరాభరణరాగము

పటుతర బలుడగు నీవిల । నెటుజూచిన నచటుద్దోచు నెఱుంగక మనుజుల్ । దిటవుగ * గాశికిఁబోదురు । కటకట యెఱుంగమిని గాదె కారుణ్యనిధీ । మమురక్షించు కరుణాంభోధి । ఇటనట నెడ లేనిచటుల సత్యముతోనె । ప్పటికి వెలసియుందువటుయిల నన్నిట । అటుల మెఱసెడు నిన్నెదిక్కని దిటవుగను నమ్మినమనుజాలును । అట మటమ్మని భయముశేదిక కుటిలమతులిగి దెలియుఁబోదిల । కారుణ్యనిధీ । మమురక్షించు కరుణాంభోధి॥

68. ఆశా. గాంధి (ముఖారి.)

పరమపితాతుమి, జగజననమాతా ।
పరమసఖా పరమేశ్వర ప్రభుతుమి, పరమగురుజ్ఞా దాతా॥ పర॥

దీన - అకించన - శరణ - సహాయతుమి, పరమశాన్తి శుభదాతా ।
అనాధనాథప్రభు, పతితపావనా, పాతకనాశన త్రాతా॥ పర॥

భరసాతవ పరసాద - ప్రమాదే, హేభవపాతా, విధాతా,
కరుణాసాగర, దేహకృపాజలదగ్ధ హృదేహృద్ - జ్ఞాతా॥ పర॥

* వ్యాపకోయది భవేత్పరమాత్మా, మామకమ్ నగరమేవహి కాశిఅను ఆదిశంకరుల శ్లోకార్థమును ప్రతిపాదించుచున్నది.

69. హిందూస్థానీ బ్యేహాగ్ ఆవి.

ప్రభు విశ్వపితా, కరివందనహే - జయదీనసఖేభవ ఖండనహే.
భవ భీతి విమోచన భావనహే, జయవిఘ్న వినాశన పావనహే.
జయసంకట వారణ కారణహే - జయదుర్గతినాశ నతారణహే.
జయభక్త మనోరథ పూరణహే - జయవత్సల పాతకి తారణహే.
జయదీన జనాశ్రయపాలహే - జయచిత్తవి నోదన మోదనహే.
జయపుణ్య నిధేనయ నాంజనహే - తుమిదర్ధహ్నాదే ప్రభుచందనహే.
తుమిశాంతిర సాగరశోభనహే, శివసుందర సాధక లోభనహే.
కరిజోడి పదేకరియాచనహే - కరదుర్మతి దుష్కృతి మోచనహే.

70. జంఝూటి - యతో.

పుణ్య - పుంజేనయది ప్రేమధనంకోపినభేత్,
[తస్య తుచ్ఛంసకలం.
యాతిమోహాన్ధతమః ప్రేమరవేర భ్యుదయే,
[భాతితత్వం విమలలం.
ప్రేమ సూర్యోయది భాతిక్షణమేకం హృదయే,
[సకలం హాస్తతలం.

71. ఛాపుతాళం.

పల్లవి

పూర్వగగన - ముద్యతరణ - నూతనకరరంజితం

అనుపల్లవి

జీర్ణతిమిర - జాలరుచిర ముంచుదళవ వర్జితం॥

చరణములు

1. త్యజితకమల కోమలతల - తల్ప శయన సేవనః
జాగ్రతనను - జాగ్రతనయ — సేతునయన ముద్రణం॥

2. శృణుతము రజ మంత్రనినద - మంబురణాయ మిత్రతం
పస్యతపుర ఉద్యమబల - వైభవగుణ మద్భుతం॥

3 వృజిత విహిత - కృద్యనివహ భారము పరి నిర్భరం
గచ్ఛత నిజ కర్మశరణి - మాశ్రయురచ సత్వరం॥

4. గాయత శశిశేఖరజయ - మంగళజయ గీతికం
ప్రాతరహి - మధుస మధుర - మంబులవర పూరితం॥

5. లసతు విమల - శాంతిసవిలశాంతి సకల విప్లవం
భువనవిదిత - భారత శుక వృజమమిత వైభవం॥

2. సురట – ఆదితాళము.

పొగడదరమె నిన్ను మాప్రభు పొగడఁదరమె నిన్ను
ధగధగ మెఱసెడు – తరణికోటులకు
జిగిబిగిఁగూరుచు – చిన్మయరూపా ! ॥ పొగ॥

అగణితమగుబ్ర – హ్మాండకోటులను
ప్రోగముగఁదీరిచి – సూత్రధారివయి
గగనరంగమునఁ – గడుఁజోద్యమ్ముగఁ
దగనాడించెదు – తాండవలోలా ! ॥ పొగ॥

నేత్రపర్వముగ – నిగనిగలాడెడు
చిత్రవిచిత్రపుఁ – జిన్నెలవన్నెల
ధాత్రిని నతిసౌం – దర్యరాశిగా
చిత్రశాలగాఁ – జేసినస్వామీ ! ॥ పొగ॥

వీనుల విందుగ – వివిధస్వరముల
గానముచేసెడు – కలకంఠాదుల
మానితరీతిని – మహినలరించెదు
గానకళాలం – కరణధురీణా ! ॥ పొగ॥

పరిపరివిధముల – పాపరోగములఁ
పరితపించుమా – పరితాపమ్ములఁ
బరమకృపామృత – ఘనితౌషధములఁ
బరిహారము సేయుము – వరవైద్యమణీ ! ॥ పొగ॥

73\. సురటి - రూపకము.

భక్తజనుల గూడినేడు - పరమప్రీతిని బిల్చుచుండ
భక్తజన విహారుడైన - ప్రభుడ జూపుము నీదు ముఖము. భక్త.

నిండు వెన్నెల రాత్రులందు - నీదు కాంతి జూచి నేము
నిండిన హృదయంబుతోడ - నిను ప్రణుతులొనరజేయు. భక్త.

మినుకు మినుకుమనుచు మింటి - మండలములు కాంతిబర్వ
మనసు కందనట్టి మహిమ - తెన్నెమాకు తెలియజేయు. భక్త.

చంద్రుని యాకర్షణమున - సంద్రమందలి యలలులేచి
సతము నీప్రతాపములను — చాటుచుండ మాకొకింత. భక్త.

వేణు వీణా గానములచే - విబుధులెల్లనిను బాడగ
అణుమాత్రము సంశయింపక - ననవరతము నినువీడక. భక్త.

సృష్టి యంతయు సంతసింపగ - నష్టయనుచు నమ్మిసం
తుష్టులగుచు సాధుజనులు - కష్టములను బాపికొనగ. భక్త.

74\. రాగము - బహార్.

బ్రహ్మకృపాహికేవలం.

పాప - నాశ-హేతురేవ నతువిచార వాగ్బలం
దర్శనస్య దర్శనేన నమనోహి నిర్మలం,
వివిధశాస్త్ర జల్పనేన ఫలతితాతకింఫలం

75. శుద్ధసావేరి రాగము - ఆదితాళము

విన్నవించుటకు విదితముగాక యున్న దొక్కటికి నాకున్నదే!
ఎన్నరాని మహిమోన్నతిగల నీకన్నియు
నింతకుమున్నె యందువంటి॥ వి॥

1. కన్నులు మొదలగు కరణంబులు మాకెన్నియున్నవని యిచ్చితినీవే
చెన్నుగ నెపుడును జెడకుండఁగనవి తిన్నదనంబునందేరఁగనీ. వి॥

2. వేమున్న మున్నయామన్నను మిన్నను మిన్నదనంబున వెలయం
జేసితఁట అన్నిటవీవై యున్నవాఁడవఁట కన్నతండ్రినను కరుణఁ
జూడుమని. వి॥

76. జంఝూటి రాగము-చాపుతాళము.

పల్లవి

సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ సానందామృత శివరూపం

అనుపల్లవి

నిత్యంశుద్ధమపాపం నిరామయానిఖిలం నిన్నుసుతించెద॥

చరణములు

1. అచ్యుతపూర్ణాద్వైత జగన్మయ తేజోమయభరితా ।
సచ్చిత్సుఖమయశాంత నిరతిశయ కరుణామయచరితా॥

2. పావనసుగుణ గణాన్వితనిర్గుణ దేవనిరావరణ ।
భావనిరంగ పరాత్పరజీవాధార దయాభరణా॥

3. నిరుపమ పరమేశ్వర పరమాత్మపరోక్ష పరబ్రహ్మ ।
పరమానంద కృపామృతముతో అనవరతం పాలించుమయ్యా॥

77\. కందార్థము-మోహనరాగము.

సదయుఁడవగు నినుభువిలో । నెదఁదలఁచినవారికెల్ల నెంతయు సుఖముల్ పదిలముగ నిత్తుగావున । సదసద్వివేక నిన్నే సంస్తుతించెదము । గతినీవని మదినిదలఁచెదము - సదమలరూప సచ్చిదానంద నిను - వదలక గొలిచెదము వాత్సల్యముతోడ - సంస్తుతించెదము.

78\. హుసేనిరాగము - రూపకతాళము.

పల్లవి

సర్వలోక జీవరక్షకా ! ఓ ఓ పరమ !

సాధుజన గణైక పక్షకా !

అనుపల్లవి.

ఉర్వి క్షేమము లొర్వఁజాలము ఓరి కృపాకర ! చేర్చి మమ్మేలుము

చరణములు

1\. సత్యకామ ! సత్యవర్ధనా ఓ ఓ విశుద్ధ !

సకల సద్గుణ ప్రవర్తనా !

నిత్యానంద ! మోక్షదాయక !

నిఖిల భక్తప్రమోద సంధాయక !

2\. చాల నొచ్చి వచ్చినారము ఓ ఓ కృపాళు !

జాలమైన తాళనేరము ;

పాల ముంచిన నీట ముంచిన

భారము నీదే దయారస వారిధీ !

3. నిన్ను నమ్మి యున్న వారము ఓ ఓ * ముకుంద !
నివారింపుము మాదు నేరము ;
సన్నుత ప్రభావ ! నీవ
సద్దఁ జేసిన నేది త్రోవ.

4. పుత్రవాత్సల్యకుఁడు కావకో ఓ గోరి తండ్రి
బుద్ధి తెలిపి కావ రావకో ;
చిత్రమును పవిత్రమునగు
చేతల నొందను ఖ్యాతి వహించిన.

79. యమునా కళ్యాణి - శ్యామలా.

శాశ్వతమభయ మశోకమదేహం, పూర్ణ మనాది చరాచరగేహం ।
చిన్తయ శాన్తమతే పరమేశం, స్వీకురు తత్త్వవిదా ముపదేశం ।
దినకరశశిర కరావలియాతః యస్యభయాది వాధావతి వాతః॥

భవతియతో జగతోస్యవికాశః
స్థితిరపి పునరిహా తస్యవినాశః॥

యదను భవాదపగచ్ఛతి మోహః భవతిపునర్న శుచామధిరోహః ।
యోనభవతి విషయః కరణానాం జగతిపరం శరణం శరణానాం॥

* ము=ముక్తి, కు = ఐహిక సౌఖ్యము, ద = ఇచ్చువాఁడు.
అనగా ఐహికాముష్మిక సుఖంబు నిచ్చు పరబ్రహ్మంబని యర్థము.


80. రాగం - రామకేలి.


హేకరుణాకర దీనసఖాతుమి - ఆగత ప్రభు
[తవద్వారే॥

తుమి వినాదినే, కేప్రభుతారే, దుస్తరభవ -
[సంసారే॥

సంపద విషమయతో మావిహానే, జీవనమృత్యు
[సమాన్;

విపద సంపద, తవపదలాభే, మృత్యునే అమృ
[తసోపాన్॥





81. హిందూస్థానికాఫి రాగము - రూపకతాళము.

ఆనందామృత నమః । బ్రహ్మానం దామృత నమః॥

మానసమందిర ధ్యానాభిముఖపం । దానమహానుభవత్పదనమః॥

1. భర్గనిరామయనమః ! ముని । వర్గా ; పఘననమః ।
స్వర్గాలయనిరవయ వతిశయసుఖ !
దుర్గసుబోధయనమః॥ ఆ॥

2. సారనిరాంతకనమః ! దుర్ఘోరదోషహారనమః ।
పారమార్థ విశ్వాభిరామశివ ।
భూరిలోక విశ్వంభరనమః॥ ఆ॥

3. దేవనిరంజననమః ! సద్భావసదాశ్రయనమః ।
జీవజగన్మయా నంత దయామయ ।
పావనపరబ్రహ్మాత్మకనమః॥ ఆ॥

82. భైరవిరాగము - ఆదితాళము.

పల్లవి.

చరాచరాత్మక జగధీశంత్వాం ।

పరాత్పరం త్వాంప్రణమామి.

అనుపల్లవి.

పురాణపూరుష ఘుదషూనందం ।

వితరాశుకృపా జలధేత్వం.

చరణములు.

1. సదాస్మరామి త్వాంలోకేశం తదామనోమేసర్వత్ర।

భ్రమత్యహో తన్నే కేబద్ధుం।

సమర్థమా దేహిత్వంమాం॥

2. భ్రమణాన్మనసో నిష్ఠాసామే । నశ్యతితస్మాత్ భువనేవ ।

యథాదృఢం స్యాత్త్వత్పాదాబ్జే।

తథాతను త్వం హృదయంమే॥

3. కరుణాజలధే । సర్వంమామకం దురితందూరీ

కురుభగవన్ । సదాభవత్పదకమలాసక్తం ।

ముదావిధాయత్వంపాహి ॥

4. అనాదినిధనస్త్వం సర్వజ్ఞో ప్యనాథకేనకిం

నావైషి । అజస్రమేవత్వ మ్మేశరణం ।

తదీశమాం మాపరిభూస్త్వం ॥

5. అపాదహస్తో ప్యమేయశర్మా ప్యచక్షు రఖిలద్రష్టాత్వం

అకర్ణజిహ్వో ప్యఖిలశ్రోతా ।

వచోవిదామసి వర్యశ్చ ॥

6 అపరిజ్ఞేయో । ప్యఖిలజ్ఞాతా మనోవచో గోచరమపిదేవ

అవర్ణనీయ స్వరూపతస్త్వం ।

న్నమోనమస్తే సర్వాత్మన్ ॥

83. దేవగాంధారిరాగము - చాపుతాళము

పల్లవి

పరమపురుషా నీకు - ప్రణతులొనర్చెదను
పరిశుద్ధ తత్వమా - నినుగూర్చి వేడుచు॥ పర॥

అనుపల్లవి

పరిపరివిధముల - భజనము సల్పుచు
పరతత్వమును నిన్నే - పలుమారు చేరెదను॥ పర॥

చరణములు

సత్యస్వరూపుడా - స్వామినిన్ గొల్చుటచే
సత్యమేనరయుటకై - సకలగ్రంథములను
సాదరముగ జదివి - సత్యము మది నెంచి
సత్యసేవకుడౌని - నిత్యము నినుదలతు॥ పర॥

ప్రేమాస్వరూపుడా - ప్రాణవిభుని నిన్ను
ప్రేమాగ్ని రగిలింప - ప్రియముతో వేడుచు
ప్రేమసాధనమును - భక్తితో సల్పుచు
ప్రియమైనకార్యముల - పలుమారు చేయుచు॥ పర॥

శక్తిస్వరూపుడా - స్వామి నీవనినమ్మి
శక్తినిమ్మని నిన్ను - సతతము వేడుదు
భక్తిగల్గినవారి - భయములవీడ్పనా
సక్తినొసగిబ్రోవు - శక్తుల సముగూర్పు॥ పర॥

ధీరతగొల్పెడి - వరధర్మతత్వమా
ధైర్యము మదినిల్పి - ధర్మ యుద్ధముసల్ప
వీర్యముతో నిన్ను - వివిధరీతులగొల్వ
శౌర్యమొసంగెడి - సద్ధర్మనిలయమా॥ పర॥

శాంతిని సమకూర్చు - శాశ్వత సదనమా
భ్రాంతిని బోనడచు - ప్రశాంత తత్వమా
వింతతా కోర్కెలను - విచ్ఛిన్నమగునటుల
అంత మొనర్చెడి - యనంతతత్వమా !॥ పర॥

అణువున నణువగుచు - నానందమగుచును,
అన్నిటిలోపల - నమరియుండెదు దేవా !
అన్నియు విడవాడి - అలసిన ననుజేరి
ఆనంద మొసగెడి - యమృతంపు జీవనమా! పర॥

84. భజన.

ప్రణమామి, అనాది, అనంత, సనాతన, పురుష
ప్రణమామి॥

నిఖిల జగత - పతి, పరమగతి, మహాన్, భకత -
జీవన - ధన

భూమా, ప్రభు, పరమ - బ్రహ్మ, పరమాయన, కారణ,

శరణాగతవత్సల, పూర్ణసత్య, సకల దుఃఖ వారణ॥

భవ - జలధి - తారణ, శరణ, అతిపవిత్ర, శుభ - నిధాన,

అజర, అభయ, అవినాశీ;

సుర - నర - వందన, జగ - చిత - రంజన, భవ-భయ-
భంజన, వితరకృపా;

దీననాథ, కరుణామయ, సుందర, ప్రేమసింధు, మధుమ

యనాహి ఉపమా, నామ - రూప-గుణ-అతీత,

చిన్మయ, అంతరతో మార అసన॥

35. బేహాగ్ - ఏకతాళము.

రాజాధి రాజనీకు వందనములు॥ రాజా॥

ప్రజల కష్టముబాపు - ప్రభుడ వీవేగదా!॥ రాజా॥

అఖిల బ్రహ్మాండముల - నందముగ సమకూర్చి
నిఖిల జీవుల నెల్ల - నిరతంబు కాపాడు
సకల జనులకు నీవు - స్వామివై, ప్రభుడవై
సకల విధముల నేలు - సార్వభౌముడ వీవె॥ రాజా॥

సత్యధ్వజము క్రింది - సంతోషముతో మేము
నిత్యమును బోరాడి నిరతంబు నినువేడి,
అత్యంత భక్తితో - నీయాజ్ఞ పాలింప
నిత్య జీవనమిమ్ము - నిర్మలానందుడవు॥ రాజా॥

పాపులకు, భక్తులకు, మూర్ఖులకు, జ్ఞానులకు
ప్రాపు నీవేగదా! పరమ కారుణికుడా!
ఆపదోద్ధారకా! పాపనిర్మూలకా!
శాపముల్ బాపు మాతండ్రి నీవేకదా!॥ రాజా॥

86. హిందుస్థానికాఫిరాగము - ఆదితాళము.

పల్లవి.

వందనముగొనవే - వందనముగొనవే - వాత్సల్యనిధివీవే।
సందేహములఁబాపవే - రావే - నీకందువుల నేలవే॥ వం॥

అనుపల్లవి

సర్వాంతర్యామివై - సర్వమునీవయి।
యుర్విఁబ్రోచుజనకా - నీదుపాద - యుగ్మమునకునిదిగో॥

చరణములు

కపటచిత్తులఁగూడి - కుపితమనస్కులై।
యపరాధములఁజేసి నానీసుతుల పై। నలుగకు మేమిడిన॥ వం॥

ఎందునఁజూడనీ - వుందువనెడుమాట।
ముందెరుఁగక చెడిన - నీబిడ్డల। పొందుగనేలుగొన॥ వం॥

కామక్రోధాదులనె - కఠినమృగంబులు।
వేమరుమమ్ముఁగ్రమింగఁగఁ - జూచెడు। వేగమెనివారింపవే॥ వం॥

భావపురీశ నీ - సేవగోరినమముఁ।
బ్రోవనిదేసమయము - పాపాగ్నిలోఁ। బొగులుచున్నారము॥ వం॥

87. విరాళిరాగము - ఏకతాళము.

వందనము లివిగో సర్వజ్ఞ వంద్యా! వందనము,
నందిత సజ్జన మనోనాథ! మమ్మేలు నీకు

1. దేవాది దేవునకు దివ్యాను భావునకు
స్థావర జంగమాది సంస్థాపకునకును
భావాతీతునకు భక్తాళి సేవ్యునకు
వావిరి యెన్నఁగరాని వందనము లాచరింతుము. వ॥

2. దిక్కు మమ్ముఁ బ్రోవ నీవొక్కరుఁడ వంచును
మక్కువ నెదని న్నమ్మి మ్రొక్కితిఁ దలఁపఁగ
నక్కఱయింతైన లేక యాపదలఁ బాపకను
అక్కటా! యుపేక్షింప నగునే కరుణాంబుధి. వ॥

3. కామితప్రదుండవని కానక హేమన్యగతిని
నేమమున నిన్వేఁడఁగ నీకు దయరాదాయెను
మామనోంబు జాతముల ముడిఁచి కట్టివైచి నీకు
వేమఱు నిత్యావందన విధులఁ గావింతు మెల్లు. వ॥

88. యమునా బేహాగ్ - దాద్ రా.

వన్దిదేవ దయామయ తవచరణే,
తుమిహో భరసామను జీవన్మరణే॥ వంది॥
పితామాతా సఖాతుమి త్రిభువననాథ,
గతిర్ముక్తి భక్తిదాతా కరిప్రణిపాత॥ వంది॥
అమృతనిలయ తుమిప్రేమేర యాధార్,
తవపదే ప్రాణసఖా నమి శతవార॥ వంది॥

91. ఆనందభైరవి రాగము - ఆటతాళము.

పల్లవి

సత్యస్వరూపాయనమః నిజ నిత్యానంద లోకేశ్వరనమః।
సత్యస్వరూపాయనమః॥

అనుపల్లవి

ప్రణవఘోష గుణనమః। విశ్వ అణు మహాత్మపూర్ణ విశ్వేశ్వర నమః॥
గుణనిర్గుణాత్మాయనమః। గణభువనాదివందితపదనమః॥

చరణములు

1. జగదాదిదేవాయనమః! సర్వ। జగత్పరిపూర్ణపరా
నందనమః॥

భగవన్నిరాకార నమః! బహు। నిగమవిలాసవిభూ
తయేనమః॥

2. ఈశ మహేశాయనమః! జగ। దీశపితా మహాపర
మేష్ఠినమః॥

క్లేశవిదూరాయనమః! భవ। నాశ పరేశ పరబ్రహ్మ
నమః॥





ధన్యాసిరాగము - అటతాళము.

1. ఆదిమధ్యాంత లొంటనివాఁడు మ । హాత్ముఁ డేకేశ్వ
రుఁడు మనస! వాదభేదము లడిగి వానిస్మరణఁజేసి ।
మోదము నొందుమిఁక॥

2. ప్రీతిఁదను నమ్మినవారికి మోక్షప్ర । దాతయే కేశ్వరుఁడు ।
మనస । నీతిమార్గము విడక నిజభక్తి నేమఱక । ఖ్యాతి
వాని భజింపవే॥

3. కరుణాసముద్రుఁ డర్ధులకుఁబాపులకుభీ । కరుఁడౌ నేకేశ్వ
రుఁడు । మనస! కరుణనెదఁ బూని వరభూతదయగల్గి ।
పరమాత్ము నుతియింపవే॥

4. బాహ్య మధ్యాంతర వర్తనముల కని । పట్టు నేకేశ్వ
రుఁడు మనసా! యేహ్యగుణములరోసి యెల్లప్పుడాజగ ।
దీశుని స్మరియింపవే॥

5. ధరణిఁ బరబ్రహ్మదాసకోటి కిబెన్ని । ధాన మేకేశ్వ
రుఁడు । స్థిరభక్తినెదఁబూని చిత్తభ్రమలుమాని । పరిశుద్ధు
నెఱనమ్మవే॥

సావేరిరాగము - ఛాపుతాళము.

పల్లవి

ఎంతటి కారుణ్యుఁడే పరమాత్ముఁ డెంతటి కారుణ్యుఁడే

అనుపల్లవి

సంతతము పుత్రవాత్సల్యతను మఱువక
సంప్రీతిని బ్రోచునే మనసా !

చరణములు

1. ఎందునుగలవాఁడే యెల్లబలిమికాఁడే
డెందంబునకైన నందనివాఁడే
పొందినవారలకా నందమిచ్చు సత్తముఁడే
వందనములఁజేకొ నందగునుత్తముఁడే.

2. అరయఁగ చిదచిన్ మందిరమునఁ గలవాఁడే
వర భక్తజన మనో హరుఁడై వెలయువాఁడే
కరమను రక్తిని గాచు తండ్రియౌవాఁడే
తిరముగ నమ్మినఁ దిరుగ రానివ్వఁడే.

3. పరమ పురుషుఁడే వర సత్య భాషుఁడే
శరణాగతిపోషుఁడే చల్లనివాఁడే
సురుచిర కరుణాది శుభగుణ జాలుఁడే
నిరుపమ మహానీయ నిర్మల రూపుఁడే.

94. హిందూస్థాని కాఫి రాగము - అటతాళము.

పల్లవి

ధ్యానము సేయరే - మానస నిలయుని ।

అనుపల్లవి

హీనతలం బులమాపు - దీనరక్షకుని॥ ధ్యానము॥

చరణములు

చింతలు వదలఁగ - స్థిరమతి కూడఁగ ।
అంతరంగుని దలంచి - పొందను సుఖముల॥ ధ్యాన॥

నిత్యమే దేహము - సత్యమే బంధువులు ।
సత్యసంధుని వేఁడి - నిత్యపదవి నొంద॥ ధ్యాన॥

దుష్టుల శిక్షించు - కష్టము లెడఁబాపు ।
శిష్టపాలకుఁ గొలిచి - సేమము పడయుము॥ ధ్యాన॥

మనసున కందక - మాటల కందక ।
మనల నేలునట్టి - మహదానందనిధి॥ ధ్యాన॥

విచ్చలవిడి గాను - విషయలోలురమై ।
చచ్చువఱకుఁ దిరిగి - చెడఁగలమో పరమునకు॥ ధ్యాన॥

పాపతాపహరుని - ప్రాణేశు నీశుని ।
తాపత్రయములణఁచి - తరియింపఁజేయును॥ ధ్యాన॥

బ్రాహ్మసమాజకులఁ - బ్రాపైయున్న వాని ।
నెమ్మనముల నిలిపి - నిత్యానందము నొంద॥ ధ్యాన॥

95. ఖరహరప్రియరాగము - ఏకతాళము.

భక్తిసాటి బాటయేది - బాగుగ యోచింపరా
రక్తిమీర ఁగమునేల - రాజరాజు ప్రాపుదాప॥ భక్తి.

1. ప్రస్తుత సుఖ మెంచిపార - పాటుఁబడకు సోదరా
వాస్తవ సుఖసంపాదన - వరసాధనమదె గానుము॥ భక్తి.

2. దానిదయనేఁ గలుగుఁగదా ధరను సుకృతధనము సదా
దానిసమానౌషధము లేదు - తామస ముఖవ్యాధుల వెల॥ భక్తి.

3. అతుల శాంతికారణమై - అసురిపువులమారణమై
క్షితిస్థిరమగు బాంధవమై - శ్రీకరమై శుభకరమై॥ భక్తి.

4. స్థిరతను మతిఁజేయునదై - చింతలఁబో జిమ్మునదై
నిఃఖిలయానందదమై - నిర్జితభవుఁజేయునదా॥ భక్తి.

96. భైరవి రాగము - ఆదితాళము.

పల్లవి

బ్రహ్మకృపాహి కేవలం । ధర్మవిచారణం.

అనుపల్లవి

బ్రహ్మాండ కోటిసకల । పాపనివారణం॥

చరణములు

1. ధ్యానాభి సుముఖసం ధానానుభవనిజ ।
జ్ఞానస్వరూప హృదయ భాను తేజోమయ॥

2. ధీరాభిధానపరమ సారసనిరుపమ ।
భూరివినోదసము దారశుభోదయ॥

3. జీవాదిజగమ్మయ దేవపరబ్రహ్మ ।
భావప్రసన్న దర్శన పావనము యాఘన॥

97. హిందూస్థాని కాఫి రాగము - అటతాళము ఛాపు.

పల్లవి

మానస * రాముని ధ్యానించి మనుఁడీ

అనుపల్లవి

మదినెప్పుడు నెమ్మదిఁ జేకొనుఁడీ

చరణములు

1. చింతల మాని స్థిరమతిబూని
సంతతమును వాని చరిత నూఁకొనుఁడీ.

2. పాపము చనఁగా భక్తి మేకొనఁగా
పరమ దయాళునిప్రాపుఁ జేకొనుఁడీ.

3. వానిఁ బొందకయున్న వసుధలో నెన్న
రానిబాధలను మీఱఁగలేము వినుఁడీ.

4. నిరవధికప్రేమా నిధియనినమ్మి
శరణముఁగొని నిత్యసౌఖ్యముఁ గనుఁడీ.

5. * నారాయణ! జగన్నాథ! మహేశా!
కారుణ్యమయ! మమ్ముఁగావుమి యనుఁడీ.

---

* రాముఁడు—ఆత్మలకు ఆనందము ఇచ్చువాఁడు.

* నారాయణుడు—సర్వభూతనివాసియై యుండువాఁడు.

98. హిందూస్థానిభైరవి - రూపకము.


విశ్వవిభునిధ్యానము ♦ విమలముక్తిసోపానము
శాశ్వతసుఖ సంధానము ♦ సకలఋషి విధానము ॥విశ్వ॥

కామక్రోధలోభముల్ ♦ కఠినశత్రుజాలముల్
క్షేమముతో వాని నడుప ♦ నిజము చెదరు దురితముల్ ॥విశ్వ॥

చిత్తమం దసూయ పుట్టి ♦ చిచ్చువోలె ముండకుండ
నుత్తమశాంతస్వభావ ♦ మూనియుండుము నిరతము ॥విశ్వ॥

మిత్రదృష్టితోడఁ బ్రాణి ♦ మాత్ర మెపుడు చూడుము
పాత్రవర్తన గల్గిజీవన ♦ యాత్రసలుపఁగడఁగుము ॥విశ్వ॥

జగము నద్భుతంబుగా ♦ సలిపి యేలువానికంటె
జగతి నధికుఁ డెవఁడు లేఁడు - శరణ మతనిఁ బొందుము॥విశ్వ॥



అనుతాపము

99. భైరవి - ఆదితాళము.

ఆపద్బాంధవ - అతులదయార్ణవ
ప్రాపునీవని నీ - పాలఁబడితి దేవ॥ ఆప॥

పాపములెన్నెన్నో - పలుమారు సలిపితిఁ
దాపములను బడి - తల్లడిల్లితిని
గోపము మాపకిఁకఁ - గూర్మితో నేలుము
పాపములను బాపు - పరమపావనరూప॥ ఆప॥

ఘోరదుష్కృతములు - కోటులు చేసితి
వీరభక్తుఁడనని - వేసము వేసితిఁ
గోరఁగూడనియట్టి - కోర్కెలఁ గోరితి
నేరితిఁ జూపెదో - యీశ్వర నీదయ॥ ఆప॥

పంచభూతమ్ములఁ - బ్రాణేంద్రియముల
నంచితబంధువుల - నాహారాదుల
వంచకునకు నాకు - వరముగ నిడితివి
ఎంచగదగవగానె - యీశ్వర నీకృప॥ ఆప॥

ఎన్నిమొకరుణించి - యిచ్చినదానిని
నెన్నకయుంకను - నిత్యలేదనుచు
నిన్ను నిందించిన నీచాతి - నీచుఁడను
నన్ను శిక్షించెదో - నాథ రక్షించెదో॥ ఆప॥

100. భైరవిరాగము - రూపకతాళము.

పల్లవి

ఈమాయ తెమలింపవేమయ్యా !

అనుపల్లవి

కామాదివశమునొంది యీమేనుదిరమటంచునుండు !

చరణములు

1. సారంబులేని బంగారు పిచ్చుక పనినెవ్వారైన వివరింప వశము గాదుగా !

2. పారరహితసర్వలోక కారణంబ వైతివీవు !
ఘోరమైన మోహాంధ కారమందునుంటి మేము.

101. శోకవరాళిరాగము - ఛాపుతాళము.

పల్లవి

ఈశ్వరా ! సర్వేశ్వరా !

అనుపల్లవి

ఈశ్వరా ! రక్షింపనిల నీవొక్కఁడ వీశ్వరా ! సర్వేశ్వరా !

చరణములు

అజ్ఞాన మనియెడి యంధకారముచేత నీశ్వరా !
ప్రజ్ఞాస్వరూపా నిజ ప్రకటింప లేమైతి మీశ్వరా !
లోకమందుమాయ లోనగువానిచే నీశ్వరా !
ఏకమేవాద్వితీయ మనుమాట నెప్పుడో మఱచితి మీశ్వరా !

కామక్రోధాదులన్ గడచు మెకములు దఱుమ ఈశ్వరా!
వేమఱు నేర్పరి వేఁటకాఁడవని వేఁడఁగఁ బ్రోవవే మీశ్వరా!
వెతలను లతలలో వేమాఱుఁ జిక్కిమే మీశ్వరా!
సతతము నినుఁ ఓల్వఁ జయ్యన రాఁగదే ఈశ్వరా!
ఎన్నెన్నో పాపము లెఱిఁగెఱిఁగి చేసితి మీశ్వరా!
అన్నిటి మన్నించి యాదరించుటకీవే ఈశ్వరా!
కామాంధకారముచేఁ గన్నులు దెలియక ఈశ్వరా!
ఏమేమొ చేసితి నెంచరానివెల్ల ఈశ్వరా!
అణువునసైతమీనమరి యెఱుందువను నాలోచనలేకీశ్వరా!
అనయము బహువిధకృత్యములమే మాచరించినార మీశ్వరా!
మనసు చెప్పిన వినక మహాదకృత్యంబుల నీశ్వరా!
తనివి దీఱఁగ మేము తప్పక చేసితి మీశ్వరా!
అనుదినము నిను నాత్మను దలఁపఁగ నీశ్వరా!
ఎన్నలేని పాపము లెల్ల శోషింపవో ఈశ్వరా!
సర్వజ్ఞ! ప్రోవవే శాశ్వత! గావవే ? ఈశ్వరా!
సర్వసమ! మమ్ము సాదరముగఁ జూడు మీశ్వరా!
ఎంతవేడినగాని యేలకరుణింపవో ఈశ్వరా!
పంతమా మాపైని పాలింపవెయుఁక ఈశ్వరా!

102. మోహనరాగం - చాపు తాళం.

ఎటుల నిలువ నేరతు - యెడబాసి యీప్రభుని. ఎటుల.

1. నిలువనీయక విభుడు - నెమ్మనమున నిలచి
పిలువగ రమ్మన - వెంట నరుగక నేను. ఎటుల.

2. హృదయనాళములను - విదళించు నాయన
పాడమును ద్రేకము - భరియింప నేనిక. ఎటుల.

3. ఆశతో హృదయము - అల్లాడు నట్టుల
వేసవియీగాలి - విరహము పురికొల్ప. ఎటుల.

4. నిండు పౌర్ణమినాడు - నెయ్యుడననుగూడి
ఆడుకొందము రమ్ము - ఆలసింపకు మనగ. ఎటుల.

5. దివిని రంగుల దిద్ది - తేజఃస్ఫురణ మెరయ
రావానీ వనిఁ బ్రియుడు - బ్రతిమాలిననుఁ బిలువ. ఎటుల.

6. ఉల్లసమునమించి - జ్వలియించు యీతారా
ఏలా రావని పిలువ - ఏకాకినై యిచట. ఎటుల.

7. అలల వెంబడి నీట - ఆలింగనము నిచ్చి
ఆలసింపగవలదు - ప్రియుడ వచ్చితిననగ. ఎటుల.

103. కావడిచిందు రాగము.

ఎన్ని పాపములైన జేసితి, ఎన్ని కష్టములైన బడితిని,
ఎటుల బోవుటకైన తోచదురా!
ఓ స్వామి! నే నెవరి చెంతను జేరనేర్తునురా. ఎ.

జపతపంబుల నెన్నో జేసితి. జగతినెల్లనుయాత్ర జేసితి,
జాతిధర్మము లాచరించితిరా!
ఓ స్వామి! నేనీ జన్మమున సుఖమెరుగనైతినిరా. ఎ.
యాగయజ్ఞము లెన్నో జేసితి, యోగసాధన లాచరించితి,
పెక్కుగురువుల నాశ్రయించితిరా!
ఓ స్వామి! నే నెట్టి ఫలమును బొందనైతినిరా. ఎ.
దానధర్మము లాచరించితి, ధర్మగ్రంథములెన్నో చదివితి,
దేవళంబుల నెన్నో దిరిగితిరా!
ఓ స్వామి! నే దారిగానక నిన్నె జేరితిరా!. ఎ.
నిన్ను జేరక నెన్ని జేసిన నిష్ఫలంబని నే నెఱింగితి,
నీ వయే నా శరణమంటిరా!
ఓ స్వామి! నేనీ ప్రేమ కొఱకే వేచియుంటినిరా. ఎ.

104. ఆనందభైరవి - చాపు.

ఎన్నాళ్లనీ యిట్లు - యెదురుచూచెద స్వామి
సుంత నదయ - రాదుగా. ఎ.

1. పలుపాపి నేనని - పదిపడి వేడిన
విలపింపవలదనుఁ - బలుకైన లేదాయె. ఎ.
2. ప్రాణవల్లభయని - పలువరించుటె కాని
యెన్నడైనను షానీ - కన్నెత్తిఁజూచెదవే. ఎ.
3. విలచుటే తడవుగ - వాఁడింతు వీవని
పలుకులవలలో నె - పడిమోసపోయితి. ఎ.
4. వేచితి నిరతము - ప్రేమ వృష్టినిఁగోరి
వేచి విసుగుటె కాని - ఫలమేమిలేదాయె. ఎ.

మాళవగౌళరాగము - ఝాంపుతాళము.

105. ఎన్ని రీతుల నిన్ను సన్నుతించుదును
మన్నించి ప్రోవవో ప్రసన్న! ఇకనైన. ఎ.
నీవార మగు మేమిఁ కేవారి నమ్మము
కావరాదఁటరా! దయాకరుణాసాగరా! మేరా

1. అనయము నీపాద వనజములే నమ్మిన
తనయుల రక్షింపఁ దగదో దలంప. ఎ.
2. నీమహిమఁ బొగడ మాతరమా యిల
పామరులను బ్రోవ సామి నీవేకదా. ఎ.
3. ఎప్పుడు నినుగొల్చు భక్తకూటములను
ఇప్పుడవని వృద్ధికి నెక్కనిమ్ముస్వామి. ఎ.

106. తోడి - ఆదితాళము.

ఎంతయు పిలచిన - ఏలమాటాడవు?
కుంతయు దయలేదా - సూరిజనవంద్యా॥ ఎంత॥
ఇంతకాలము నిన్ను - ఎదురు జూచినందుకు
పంతమువిడచి నా - చింతల దీర్పవా?॥ ఎంత॥
యోగిజన మందార, యెచట బోయితివిరా?
సాగిమ్రొక్కితి నేను, చయ్యన బ్రోవరాదా? ఎంత॥
మిగుల పూనికతోను, మదిని నిల్పితిగదరా
అగణిత గుణాభరణా! ఆదరింపరానన్ను॥ ఎంత॥

107. కావడి చిందురాగము - ఆదితాళము.

ఎంతకాలము వృథగఁబుచ్చితి = నెంతప్రాయము వ్యయముఁ
[జేసితి.
ఈశనేనిన్నెరుగకుండగనె - నాతండ్రినీకై
యింతయైననుఁ - బరితపింపక నే॥ ఎంత.

1. కలసుఖోన్నతి శాశ్వతంబని - గర్వపర్వతరాసు లెక్కితి
గానసైతినిఁ గ్రిందుమీదులను - నసుఁ గన్నతండ్రీ
జ్ఞానదృష్టిని గడన చేయక నే॥ ఎంత.

2. దయను నీవిడుతరుణ మెంతయు - ధరణి వ్యర్థపు వ్యయము
[చేసితి.
దానధర్మపుద్రోవఁ బోవక నే - నాప్రేమదాతా
దేశసేవలఁ దెలిసిసేయక నే॥ ఎంత.

3. సర్వలోకములందు వెలుగు - సర్వకాలములందు మెలగు
సర్వవ్యాపిని నిన్నుగాంచక నే - సర్వేశ ఈశ
స్వాంతమందున నిన్ను జూడక నే॥ ఎంత.

4. శక్తిమీరగ స్వల్పవిషయా - సక్తిపాశములందుఁ దగిలి
రక్తితో నీసేవసేయక నే — రాజాధిరాజ
ముక్తి మార్గము లాస్థనరయక నే॥ ఎంత.

108. కావడిచిందు రాగము.

ఎంతకోపము నీకు మాపైన ఓదేవదేవ - ఓప్రేమరూప !
ఇంతకాలము నెచట బోయితివో॥ ఎంత.

సుంతయైనను - కరుణలేకను పంతగించి మాతో నీవు
ఎంతకాలము దాగియుందువో ఓ దీననాథ - ఓ పుణ్యధామ!
శాంతిమాకు - నెపుడు గూర్తువో॥ ఎంత.

వింతవింతగ నిన్ను గూరిచి వేయివిధముల బాడుచుండగ
ఎపుడునీకు కరుణగల్గునో మాచెంత కీవు - కాపాడదలచి
సంతసముతో నెపుడువత్తువో॥ ఎంత.

పాపముల మన్నించి నీవు పరమపదమును జేర్ప మమ్ము
ఎపుడు నీవుపూను కొందువో దేవాధిదేవా - రాజాధిరాజా!
రమ్మువేగమె - మమ్ముపాలింప॥ ఎంత.

109. కమాచ్ - ఛాపు

ఎంతయుఁదగుదునురా! ఈశ్వర! శిక్ష
కెంతయుఁ దగుదునురా
ఇంతైన పుణ్యము - నేఁ జేయుఁగనైతి
సంతతముదుష్ట - చర్యలజరిపితి॥ ఎంత.

అంతమెలేదునా - యపచారకోటికి
నెంతదండించిన - నీశ్వర! నినుదూర॥ ఎంత.

ఎందఱినో నిం - దించినవాఁడను
గందును సుఖమని - కడుస్వార్థపరుఁడనై॥ ఎంత.

మోక్షమునకు శిక్ష - మొట్టమొదటిమెట్టు
శిక్షయొతగుమందు - చిత్తశుద్ధికి ముందు॥ ఎంత.

110. తోడి - ఛాపు.

పల్లవి

ఏలానిరాశ? ఈశ్వరుఁడుండ ఏలా నిరాశ?

అనుపల్లవి

పాలించు నినునతఁడు - భయపడకుము మనస. ఏలా॥

చరణములు

లీలతో జగముల - నేలుచుండియునతఁడు
నీలోనే యున్నవాఁడు - నినువిడువఁడు. ఏలా॥

పతితపావన బిరుదు - పడసినవాఁడతఁడు
అతనికంటెను హితుఁ - డన్యుఁడెవ్వఁడులేఁడు. ఏలా॥

సుఖదుఃఖముల వంకఁ - జూచుచుందువదేల
సఖుని నాతనిఁగొల్వ - సర్వము సుఖమగు. ఏలా॥

అన్ని జాతులవారి - నన్ని మతములవారి
నన్ని స్థితులవారి - నరసిరక్షించును. ఏలా॥

111. ఆనంద భైరవి - రూపకము.

పల్లవి

కనికరములేకపోయెనా - నామీద నీకు

అనుపల్లవి

పరమేశానిను నమ్మిన - వాడను యిసుమంతనీకు॥ కని॥

చరణములు

1. ఘోరతిమిరమందు గానక - గాసిలిపో యెచటనైన
వెరువకుమని వేగమె నా - కరముబట్టి దిటవుబల్కు॥ కని॥

2. నానాసుఖమార్గముల - నామేను నే మరువక
కనుసైగను బిలచినన్నుఁ - గాచుట కొరకైన నీకు॥ కని॥

3. వలదని మొఱడి నీ వాణిని - వారించెను ఖలుడనగుచు
కలుషాగ్ని గ్రాలుచుండు - కాలమ్మునకైనఁ బ్రోవ॥ కని॥

4. నీ ధ్యానము మదినిల్వగ - నవివేకుడనగుట తెలిసి
అతి ప్రేమనుఁ గాంచితే - ధన్యజేయు మింకనైన॥ కని॥

112. మారువరాగము - ఆదితాళము.

1. చంచల మేటికె చపలచిత్తమా - యించుకయోచించుము ! కొం
చెపు గుణములఁ - గూడియుండుగతి ! నెంచక తిరిగెదవా -
యెఱుఁగవా.

2. తనువుతోడ జను - తన సకలములును ! తననుగూడిరావే॥
తన ఈశ్వరభక్తియు సద్వర్తన - మనుదోడగుఁగదవే॥ ఓ
మనసా !

3. త్రికరణశుద్ధిగఁ జేయనిభక్తికి - దేవుఁడెటులమెచ్చు ! అక
ళంక మతినొనర్చెడి భక్తి - నొకనిమిషమె చాలు॥ ఓ
మనసా !

4. అవయవ పుష్టియనో బలమును ! మన కమరియుండఁగానే !
యనిశభక్తి నొనర్పు కృష్ణ మన - కావలగతియొసే॥ ఓ
మనసా !

5. ఆశఁబూని నిజభక్తి నీశ్వరో - పాసనఁజేయుమిఁక ! నీస
ద్భక్తికిమెచ్చి యీశ్వరుఁడు - నిన్నుఁ బ్రోచుఁగనుక॥ ఓ
మనసా !

6. పరబ్రహ్మదాసుల భాగ్యము పర - బ్రహ్మో[illegible]
పెరత్రోవలఁ బోవనేలయొకే ! శ్వరుడే[illegible] ఓ
మనసా !

113. కాఫీ - చాపు.

తామసమేల స్వామి - తనయుని నేలవేమి
నామొఱవినవేమి - నాగతియేమి॥ తామ॥

వేమరువేఁడిన - వెక్కసే నేడ్చిన
నీమదికెక్కదేమి - నేరమదేమి॥ తామ॥

అందఱ నాదరించు - నతికృపామతివని
యందఱుపల్కుట - యన్నృతమయేమి॥ తామ॥

ఎందఱనో యుద్ధ - రించినవాఁడవె
అందఱకంటెను - నధముఁడ నాయేమి॥ తామ॥

దిక్కు నీవేయంటి - దీనుఁడ నేనంటి
నక్కటనన్నువిడ - నాడకుమంటి॥ తామ॥

114. హిందూస్థానీ కాఫీరాగం - ఆదితాళం.

నిన్నుఁజూపువారలేరి - నిఖిలభువనధారిహరీ
తెన్నుగానకడవిపాలై - తిరిగి తిరిగి విసిగినీకై
కన్నులున్న గ్రుడ్డినయి - కష్టమొందుచున్న నాకు. నిన్ను

1. నిజముఁదెలిపి - నీతిగరపి - నిష్ఠగోజ నార్గ ముడిపి
భజనశీలములనుఁదాపి - పరమకృపనుఁ బూని నాకు. నిన్ను.

2. పాపతాపములనుఁగూలి - బయటికెక్కు చు పరలితూలి
రూపు చెడిపోరు వెట్టి - రోజుచుండునట్టి నీకు. నిన్ను

3. వారు వీరు గురువులని - వదలకెంతో సేవచేసి
కోరు కోర్కెగనక లేక - గుందుచుండునట్టి నాకు. నిన్ను

115. మోహనరాగము - ఆదితాళము.

పల్లవి

నిను సేవింపని పుట్టువదేటికి ! నిఖిల జగదధీశా ! ఈశా !

అనుపల్లవి

నీ నిర్మితిఁజూడని కనులేమిటికి ? నిష్ఫలములు ధరలోన

చరణములు

1. నినుఁజింతింపని చింత యేమిటికి ? నీరములేని కొలఁకేమి
టికి ? నినుఁబాడని నా కృతులేమిటికి ? వెనరులేని నా
మగతనమేటికి ?

2. నినుగుతింపని ముచ్చటలేటికి ? నీచులతోడను స్నేహము
లేటికి ? పనిలేకుండెడి బ్రతుకేమిటికి ? భక్తిలేని ధ్యానం
బేమిటికి ?

3. ప్రత్యుపకారము చేయనిదేటికిఁ ? ప్రాణిహింసయు సేయుట
యేటికి ? మెతుకుల కొఱకిచ్చకమేటికి ? మిత్ర నిత్యుని
తెలియమియేటికి ?

4. సర్వకర్తను దెలియమియేటికిఁ ? చంచలమతులను గూడుట
యేటికి ? గర్వము విడువక యుండుటయేటికిఁ ? [illegible]
నిత్యుని గూడమియేటికి ?

116. జంఝూటీరాగము - ఆదితాళము.

1. పరమపురుష యహో బ్రహ్మస్వరూపా । పరుఁడవునీవే నాదొరవును నీవే॥

2. హరిహర బ్రహ్మలు నంతయునీవే । పరభక్తుల కల్పతరువును నీవే॥

3. సుఖమాయనుబడి కానకమార్గము । తెలియక చేసితికలుషములెన్నో॥

4. ఎన్ని నేరములున్న మన్ననసేయుఁగాఁ । గన్నతండ్రి నీవే గాక మరెవ్వరు॥

117. హిందూస్థానిరాగము - అటతాళము.

1. పాతకహరణదేవా బ్రహ్మస్వరూపా । భూతములకు నాది భూతమై వెలసిన॥

2. నారాయణా సదాశివ కారుణ్యసాగర । సారసమైన నీరూపము నేరీతిఁగాంతుమో॥

3. దేహాభిమానములఁ దిరుగుచునిరతము । మోహజలధిఁ బడి మునిఁగి తేలుచుఁటిమి॥

118. శహానా - ఛాపు.

పల్లవి

ప్రభునిమఱచితి వేల - పాపపుమనసా

అనుపల్లవి

శుభదృష్టితో నిన్నుఁ - జూచునుగదవే ॥ప్రభు॥

చరణములు

విభుదయలేకున్న - విశ్వములోన
విభవములెవ్వైన - విలసిల్లగలవె ॥ప్రభు॥

నీవుపుట్టకమున్నె - నీకయిదయతోఁ
గావలసినవెల్లఁ - గల్పించెగదవే ॥ప్రభు॥

శరణని యాప్రభు - మఱుఁగునఁజేర
దరిలేని దుఃఖాబ్ధి - దాఁటించుఁగదవె ॥ప్రభు॥

తలఁపులోపలనుండి - ధర్మమెచూపి
పలు తెఱఁగుల నిన్నుఁ - బాలించుగదవె ॥ప్రభు॥

కరుణాదిసద్గుణ - గణమణిఖనియై
పరిపరివిధముల - భాసిల్లుఁగదవె ॥ప్రభు॥

119. రేగుప్తిరాగము — చతురశ్రజాతిలఘువు.

భారమునీదె పరమపురుష నీవారమైతిమయ్యా!

చారుచరిత వందారుజనావనధౌరేయ జగత్కారణంబ మా.

1. సారెకు విషయ వికారవేగమను మారుతమునఁ దూలి! దారుణతాపత్రయనక్రాదుల బారి కులికి యులికి!

2. తీఱనిపాతక భారముననుసంసారాంబుధి పలుమాఱుమునుం గుచుఁ। దారియెందుఁగన కారసితావక కారుణ్య మెప్లవగతి గనుఁగొంటిమి!

120. బిల్హారి - రూపకతాళము.

మొగము సేసెట్లుచూప్రుదు - పూతచారిత్రనీకు
అగణితపాపౌఘములను - ఆచరించి యాచరించి॥ మొగ॥

సుగుణరాశివైననీదు - సుగుణములను దలఁచిదైన
తగనిచెడ్డపనులనుండి - తలగకుండనుండియుండి॥ మొగ॥

ఎట్టివారికట్టిఫలము - లిత్తువంచుఁ దెలిసి తెలిసి
గుట్టుగుట్టుగాన వెన్నొ - కూళపనులఁజేసిచేసి॥ మొగ॥

పరుల మెప్పుబడయుటకే - పాటుపడుచునుంటిఁగాని
పరమపురుష నీవుమెచ్చు - పనులఁజేయకుంటినే॥ మొగ॥

దేవనీనివాసమయి - తేజరిల్లు డెందమును
కేవలదుశ్చింతలకును - గృహముచేసి చెఱచిచెఱచి॥ మొగ॥

పరమస్వర్గధామమయి - భాసిలు సంసారమును
నరకముగాఁజేసికొంటి - నాథనీదునాజ్ఞదాఁటి॥ మొగ॥

121. నాదనామక్రియ - రూపకము

యాచకుడై ద్వారముకడ
పిలుచుచున్నవాఁడస్వామి॥ యా॥

ఆశతోడ వేడుచుండు - దీనుని మొఱలాలకింపు॥ యా॥

నీకై నే తపియించితి - నీశాంతి నే నేగోరితి,
నీకై నే దప్పిగొంటిని - నీయమృతము వేక్షించితి॥ యా॥


కన్నులకింపగు వస్తువై - కంటిలోని కాంతివయి
మిన్నుమన్ను తెలియనట్టి - మూఢునిరక్షించి బ్రోవు॥ యా॥

ఎవరిని నేనిక జేరుదు - ఏమని నే నాశ్రయింతు
ఎవరునన్ను బ్రోవగలరు? - ఎటుదుఃఖము బాపికొందు॥ యా॥

ఆశగొల్పు వారలెవరు? - అభయ మొసగు వారలెవరు?
పాశములను ద్రెంచినన్ను - పరమపదము జేర్చు లెవరు॥ యా॥

దాహమడచు నీరమవై - ధైర్యమిచ్చు ప్రాపకమై.
అహరహమును గాచుచుండు - అఖిలదయాకర మూర్తి॥ యా॥





122. బేహాగ్ రాగము - ఆది తాళము.

అనుదినము మము అవ్యయ ! కావుమి.

నిను మదిఁగొలుతుము నిఖిల లోకేశ !

1. నిత్యుఁడ వనియు నిర్మలుఁడ వనియు
నిత్యము నీనామ స్మరణఁ జేసెద మిదె.
2. పాపతులను బలు బాపులఁ బడనీక
నిరతము నీదు నామ స్మరణ నేన ఇక
3. పాతకమును నగ్గి పర్వ మముఁ గాల్పఁగ
భూతదయాకరసాం భుధిఁ జల్లార్పవే.
4 సకలలోకములకు సామి నీవే యని
ప్రకటితముగ నినుఁ బ్రస్తుతించెద మిదే.
5. ఇనుఁడు నీ భయమునఁ లోకమునను
అనయముఁ గాయును అఖిలలోకేశ !
6. చేతులు లేక యే చేతనము లాదిగా
భూతంబుల నిలఁ బుట్టింతు వోపర !
7. ఎందునఁ నుండియు నెక్కడఁ గానవు
పొందఁగ మమ్మిటు పోషించుచుందువు.
8. పిల్లవారల యెడ నెంతో సదయుఁడ
పిల్లము నిను వేఁడ నుద్ధరింపుమి పరుఁడ !

123. హిందూస్థానిభైరవి - ఏకతాళము.

అమ్మ నాతో పలుకవమ్మ - ఆదరించి బ్రోవ రమ్మ
అమ్మనాన్నలకంటె నీవు - అధికమైనతల్లివమ్మ. అమ్మ.

ముద్దుముద్దుగ నాతో నీవు — మురిపెములను సలుప రమ్మ
వద్దులేకనునీతోగూడి - సంతసముతో నాడుచుండ. అమ్మ.

బొమ్మలాటలాడు నపుడు - బాగుగా నే నిన్నుదలచి,
నెమ్మదైన నాదు మనసు - నేనునీకునిత్తునమ్మ. అమ్మ.

పాలు పండ్లు పంచదార - పొట్టనిండా నింపి నేను
చాలాచాలా నిన్నుగూరిచి - చక్కగాను పాడుచుండ. అమ్మ.

చదువు నేర్పు మమ్మ తల్లి - చతురమతిని నాదునమ్మ
నీదుముచ్చటలాడ నాకు - నేర్పుతోను నేర్పవమ్మ. అమ్మ.

ఈడు పిల్లల గూడి నేను - ఇంపుగాను నాడుచుండ
కూడనుండుచు కూర్మిమీఱగ - కావరమ్మ కరుణజూచి. అమ్మ.

అమ్మనాన్నల యాజ్ఞలోన - ఆదరముతో మెలగ నిమ్మ
అమ్మ నీవే నాన్న నీవే - అన్ని నీవే నాకునింక. అమ్మ.

124. జంఝూటిరాగం - ఆదితాళము.

పల్లవి

అలసివచ్చితిని తల్లీ - నన్నాదరింపరావే॥ అలసి॥

అనుపల్లవి

నిలువజాలనిక కౌగలించినను - సేదదీర్పయిటు శీఘ్రమె రావే॥
[అలసి॥

చరణములు

1. పాపజాలమునఁజిక్కి - నినుదూరమునుంచితి తల్లీ
నరకతాపమున - తత్తరిల్లెదను - కనికరించినను కానగరావే॥
[అలసి॥

2. పిలచిన పలుకుటకైన నీకింత కరుణలేదా
పిలచి పిలచినే సలసి పోయితిని - పిలువజాలనిక తల్లీ తల్లీ॥
[అలసి॥

3. దీనుల పాలిటితల్లీ - నాకరువుదీర యిటురావె
మందహాసమున మోమునెత్తినను - ముద్దాడగ యిటురావే
[రావే॥ అలసి॥

4. దిక్కులేనినాకు - నీప్రేమయొకటె దిక్కు
జగములన్నిటికన్న తల్లివి - దిక్కుమాలిన దుష్టాత్ముడనే॥
[అలసి॥

125. భైరవి - ఆది.

అంతరమను వికసితకరో అంతర తరహే ।
నిర్మలకరో ఉజ్జ్వలకరో సుందరకరోహే॥

1. జాగ్రతకరో ఉద్యతకరో నిర్భయకరోహే ।
మంగలకరో నిరలసనిః సంశయకరోహే॥

2. యుక్తకరోహే సబారసంగే ముక్తకరోహే బంధ ।
సంచారకరో సకలకర్మే శాంతతోమార్ ఛంద॥

3. చరణ పద్మేమమ చిత్తనిష్పందితకరోహే ।
నందితకరో నందితకరో - నందితకరోహే॥

126. సురటు - ఆదితాళము.

అంత నీదయరా - అఖిలోద్ధార - అంత నీదయరా
చింతలు నీదయ - చిత్తము నీదయ
వింతలు నీదయ - విత్తము నీదయ ॥అంత॥
జనకుఁడు నీదయ - జననియు నీదయ
జననమరణ - సంసారము నీదయ ॥అంత॥
శత్రువు నీదయ - మిత్రుఁడు నీదయ
పుత్రుడు పుత్రిక - క్షేత్రము నీదయ ॥అంత॥
గాలియు నేలయు - గగనజలాగ్నులు
కాలము దేశము - కష్టము నష్టము ॥అంత॥
భావము నీదయ - భావయు నీదయ
పావనతరమగు - ప్రాణము నీదయ ॥అంత॥

127. హుసేని రాగము - రూపక తాళము

పల్లవి

ఆనంద వారనిధీ ! యఖిల సుగుణ నిధీ !
అచ్యుత ! శ్రితవత్సల మమ్మాదరింపుము తండ్రీ !

అనుపల్లవి

దీనచింతామణి వంటి దినములను నిరుగొని గాంచి
గానముల ధ్యానములఁ గావింపఁగ నోపింపు.

1. తల్లిదండ్రులను బాధ్య తల దేవతలకన్న మించి
తప్పక నీయాజ్ఞలనే యొప్పుగ నాదరించి
వల్లభుఁడా ! నీపాద వనజముల సేవను మించి
వసుధఁ గాలముఁ గడప వరమిచ్చి కరుణించి.

2. పామరుల సంగతిని బాయుము నాస్తికుల గతిని
నీమహిం దనరఁగ వ ర్ణింపను నమ్మతిని
ప్రేమ పెనంగొన నిన్ను వేయుఱు ప్రణుతింపఁగను
మామక జీవనము సుధా మాధుర్యమ్మగఁ జేసి

3. పందిరిఁ దీఁగలు గోరు ప్రభువును దీనుఁడు వేఁడు
పతివ్రతయును నిజ భర్తఁ బాయక పొందఁగోరు
సింధువు నది చేరు నా డెందమ్మును నిను గోరు
నందనులకును బ్రహ్మా నందమునుం గూడు స్వామి!

128. శహానరాగము - త్రిపుటతాళ.

పల్లవి

ఆలింపవే యయ్యా! మా మొఱలను ఆదరింప వయ్యా!

అనుపల్లవి

లాలించి ప్రోచుద యాళుఁడీవని దాస
లోల! శీల! నిన్నెంతో కాలమైనది చేరి.

చరణములు

1. లీలగ నీవే సృష్టి స్థిత్యాదులఁ దాలిచి యుండఁగని మేలిమినొం
దిన మృదుహృదయంబును సౌలభ్యమును గన్గొని వాలాయము
గ నెవ్వారును శరణొందుపాలితాశ్రితుఁడౌనని ఏలోకమున నీ కె
క్కుడు లేదంచు మాలోన నెంచుకొని నీపాలఁజేరఁగా

2. మాయలఁజిక్కి కామాంధులమైతి నీయాజ్ఞగడచితిమి వేయేల
యయ్య! గర్వించి పాపంబులే చేయువారలమైతిమి పాయని
ప్రేమోపాయముఁగొనియిప్పు డోయయ్యవచ్చితిమి న్యాయపు
దొరవని నమ్మినదానికి మాయందుఁ గృపయుంచుమా ఆశ్రితకామా!

3. కదిసి నిచ్చలు సౌఖ్యము నొందనగునని మదినీవైనుంతుమురా!
వదలని భువి యాపదలను వెఱచి నీపాదములఁ బడితిమిరా!
సదయుఁడవై మమ్మేలయుంచు దేని నీ పదవికి సరికాదురా!
చెదరిన చిత్తము కుదురుగ నిల్పి నెమ్మదినొందఁజేయుమురా!
ఓమనోహర!

129. హిందూస్థాని రాగము - సురటి తాళము.

పల్లవి

ఇది యేమి నెయ్యమోరా మాయయ్యా !

అనుపల్లవి

ముదమునఁ గరుణాబ్ధి ముంచఁగదరా !

చరణములు

1. వందిత గుణనిధీ ! వాత్సల్యజలధీ.
వందారు నిజభక్త వరద ! మాయయ్యా !

2. అవివేక తమమున ననయము దగిలి
అవగతి శోకాగ్ని నలయుచుండఁగను.

3. కామ క్రోధానలన్ గాలముగానై
వేమారు ముప్పూల వేసట నొంద.

4. అజ్ఞఁదప్పితి మని యలిగి యున్నావో
అజ్ఞత యనిమాపై ననుకంప వలదో.

5. ఎంతని వేఁడుదు మింతటి కఠిన
స్వాంతమేల గల్గె సదయాత్మఁగనుమా.

6. మక్కువగలయట్టి మాతవుగావే
అక్కటు మముఁగృప నరయఁగ రాదే.

7. శరణాగతపాల సద్గుణశీలా
చరణ భక్తుల రక్షణ సేయవేలా

130. కాఫిరాగము - అటతాళము.

పల్లవి

ఈశా జగదీశా సర్వేశ - ననుఁగావవె కావవె కావవె॥

అనుపల్లవి

నాథనిన్నెనని - నమ్మియున్నవాఁడ ।
నాపైనిదయయుంచగ - మదినెంచగ పాలించగ॥ ఈశా॥

చరణములు

దిక్కునీవనుచును - దిక్కుఁదలచక ।
మెక్కితిరిగినజనుఁడగ - పామరుఁడగ దీనుఁడగ॥ ఈశా॥

ఎందుఁజూచిననీ - వుందువనుచువినియు ।
మందుఁడనైయుంటిగ - కనుగొంటిగ మేల్కొంటిగ॥ ఈశా॥

ఉర్వినిమనుజుఁడై - యుద్భవించినఫలము ।
సర్వేశనినుగాంచఁగ - సేవింపఁగా ప్రార్థింపఁగా॥ ఈశా॥

131. ఫరజు రాగము - ఆదితాళము.

పల్లవి

ఈ దాసుఁడవుగావా శ్రీపరమాత్మ దైవతనయ నీవే

అనుపల్లవి

సదయహృదయుని వదనము గనుగొనుచు ముదమున
దీనుల వెదకి ప్రోతువఁట.

చరణములు

1. పశువులు వెయ్యేలా సాఁకను పనిగొంచుటయేగా !
కదలనిధారణ గలదని మనలో సుఖముగలుగనేలా !

2. ఇదిమూలంబని యెఱుఁగరాకని వెదనొక్క క్రీస్తునికి నెలమి దోఁచుచుణ్ణ॥

3. గొదవలేని కోవిదతనొసఁగి సంపాదనమిత సంపదలొ సంగుదువఁట.

132. ముఖారి రాగం - రూపకము.

ఎటులుంటివో నాథా - ఎటులుంటివో॥ ఎటు.

1. ప్రాణధనములేక - భాగ్యహీనతచేత
పలవించుచున్నిక - పలుకరింపక నీ॥ ఎటు.

2. తావకీనామల - శరణ చరణసేవ
దలదాల్చు భక్తున - దరిఁజేరిత జేయక॥ ఎటు.

3. నడువమార్గములేక - నాథునిఁగనలేక
నవయుచున్నొకసారి - నాదవీక్షింపక॥ ఎటు.

4. తులువనై - ఖలుడనై - మలినమానసుడనై
విలపించి విసుగున - విలపింపవలదనక॥ ఎటు.

133. కళ్యాణిరాగము - ఆదితాళము.

పల్లవి

ఎన్నఁటికి నిన్నుఁ గను - గొన్న నలఁగందు మోమా ।
యున్న నీదయను రా - మన్న దివ్యనామా।

అనుపల్లవి

ప్రసన్నమానసముగ - విన్నవించఁగనీ ।
కన్నా మంకెనైన - మన్నా గోపన్ననుత॥ ఎన్న॥

చరణములు

జరామరణాదులచే - నురవస్థలకులోనై ।
నిరతమిద్ధారుణిఁ - జరియింపఁగనోడి ।
నిరాదరులమని - మతిమతి వేఁడిన ।
నిజానన్నేలవో - పరాత్పరా యిఁక॥ ఎన్న॥

పాతకమె అన్నియుడి - పోడిమిఁబ్రోచినట్టి ।
వాఁడనని నాశించి నేఁ - గూడఁగఁగోరియెంతో ।
పాడివేఁడినను - వీడకుఁడని మాతోడ ।
వాడిదగ్గఱనిల్చు - వాడిగాదేర దొర॥ ఎన్న॥

అవయవరహితుఁ - డవిముఁడవాధారుఁ ।
డనంత రాత్మవును - భువనైకనాయకుఁడ ।
నవుని నీశరణని - సవినయముగ వేఁడఁ ।
గవిని ముఁబ్రోవు - కరుణానిధే యిఁక॥ ఎన్న॥

134. తోడిరాగము - ఆదితాళము.

పల్లవి

ఎన్నాళ్లు తాళుదు నేనిఁక మా సామి

అనుపల్లవి

చెన్నారఁగని ధ్యానములఁ జొక్కుచును చింతనేమి?

చరణములు

1. చల్లని వాఁడని యెంతో పసవున నినుఁ జేరి
అల్లన మ్రొక్కుచున్నాఁగ మానకమునఁ బ్రోవుము

2. ఎచ్చటఁ బోయిన నీవు ముచ్చట లేవేళ లేదు
నిచ్చలు నీస్మరణచే నిద్దుర కంటికి రాదు

3. కన్నతండ్రివందుము కాదు వసకొందుము
ఎన్నెన్నో యెన్నియందు మిటుకోప మెఱుఁగవు.

135. ఘరజు - అటతాళము.

ఎప్పుడు దయగల్గునో, నాస్వామి
నీసాంగత్యము మెటులబ్బునో॥ ఎప్పు॥

సొంపుగు లెక్కడునీ = సొగసుందనముజూచి
సొక్కితిపలుమారు - సుజనోద్ధరణశీల॥ ఎప్పు॥

గర్వించిమదిలోన - గజరాజువలె భ్రాంతి
  గలకాలము ఉంటినే
నిర్వచింపగరాని శాంతిభక్తిని గొల్చి
  నీపాలబడనైతినే, ఓస్వామి॥ ఎప్పు॥

భక్తప్రహ్లాదుని - దాస్యభావము లేక
  పరితాపమొందితినే
భక్తవీరుడైన - మహాత్ముడు బోలి నే
  భక్తిసల్పకుంటినే, ఓస్వామి॥ ఎప్పు॥

యశోదానందాది - భక్తగణముబోలి
  ప్రేమతో లేకుంటినే
యేసుదాసునివలె - వాత్సల్యభక్తిని
  యెప్పుడు గననైతినే, ఓస్వామి॥ ఎప్పు॥

స్నేహశీలుడవైన - స్వామినీవనినమ్మి
  చనవునగానైతినే
స్నేహభక్తిని గొల్చి - సానుకుచేలుని
  మార్గము చననైతినే, ఓస్వామి॥ ఎప్పు॥

ఎన్ని చేసినగాని యేమి నేర్చినగాని
  నీదయరాకుండెనే!
అన్ని పనులలోను అమితానందము నిచ్చు
  ఆరాధనమున నుంటినా ఓస్వామి॥ ఎప్పు॥

136\. ముఖారి - ఆదితాళము.

పల్లవి

ఎపుడు వత్తువో యని
యెదురు చూచుచునుంటి॥ ఎపు॥

అనుపల్లవి

ఎపుడైన నీకృప - నాపైజూపుదువనుచు
నిపుణత గాచియుండ - నాకతిసమీపముగ॥ ఎపు॥

చరణములు

నీదుముచ్చటలను - నదులు ఘోషింపగ
నీదుకీర్తి చంద్రికల్ - సంద్రముడు దెల్పుచుండ
నాదుడెందము నీపై - నాశతో నిల్చియుండ
నాధుడీవేయని - నమ్మితి నినుగోరి॥ ఎపు॥

నిదురకంటికి లేక - నిచ్చలునినుదలచి
మదిని నెమ్మదిలేక - మఱిమఱి నినుబాడి
తుదకు నిన్నేజేరి - నాదుకోర్కెలదెలుప
అదను జూచుచునుంటి అన్నియుమఱచితి॥ ఎపు॥

కనికరమున జూచి - కరుణతో నాలించి
చనవున ననుజేరి - స్పర్శసుఖమునిచ్చి
అనవున ననుగూడి - యాలింగనమొనర్చి
అనిశము నాచెంత - నమరియుందువనుచు॥ ఎపు॥

137. ఓంస్లరాగము – అటతాళము.

పల్లవి

ఎరుగకపోతి నిన్నా నే – యింతకాలము కేశ ప్రాణేశనిన్నిట,

అనుపల్లవి

తిరిగితి తిరిగితి దేశ ద్రిమ్మరివలె – తిరిగి నాయాయువంతో
తప్పుదారులందె॥ ఎరుగ॥

చరణములు

1. బ్రతికితి బ్రతుకు నాకొరకె – పాపిష్టిపొట్టకు జేపట్టియొకటొటొ
కీర్తి చేరి యుపకృతి – చేయగ నేరక
మతిమంతులగువారి – మార్గంబులరయక॥ ఎరుగ॥

2. పోయితి పోయితి నాదారికే – బుద్ధిమాలినపనుల్ పొద్దు
మీరగ జేసి
కాయము స్థిరమని – కాసంతైఁ దెలియక
హేయ దంపతుల సౌఖ్యమె ముఖ్యగ నెమ్మున॥ ఎరుగ॥

3. పరతును పరతు నీ – దరికే – పాపినేనని దుఃఖపడుచు నే
ధరపతితావన ధన్యకీర్తివిగాన
కరుణంబుతో నన్నుఁ – గాచెదవనినమ్మి॥ ఎరుగ॥

138. కాంభోది రాగము - త్రిపుట తాళము.

పల్లవి

ఎంత వేఁడిన మాపైనేలరా దయరాదు ! ఏమి నేరము చెపుమా-

అనుపల్లవి

సంతసమున మా స్వామి యనుచు నిన్ను
శరణుఁ జొచ్చిన వెనుక శ్రమ పెట్టఁ దగునె ?

చరణములు

1. చింతలు వదలి మా చిత్తములను నిను
చెంతఁ జేర్చితిమిరా !
పంతము మాను మా ప్రాణము ! నినుఁ దక్క-
నంతరంగ సుహృదుఁ డన్యుఁ డెవ్వఁడు లేఁడు.

2. అపరాధములను నాచరించితిమని
నెపముల నెన్నకురా !
కృపకావలె నంచుఁగోరి చేరినవారి
యపరాధముల మాన్పనధిపుఁ డీవ కదరా.

3. ఆపద్బాంధవ ! మమ్ము నాదరింపు మటన్నఁ
గోపము సేయకురా !
ప్రాపు నీవే యని ప్రార్థించు చుండఁగ
మాపయి నీకిటు మఱపాయె నిది యేగా ?

4. దోసకారు లిట్లు ఘోషించుచుండ వి
శ్వాసము నుంచవేరా!
దోసములను బాపు దొర నీవై యుండఁగ
వాసిగ వానిని వారింపనేరవా?

5. నీవే దిక్కని మేము నెఱనమ్మి యుండఁగ
గావఁ దలంప వేరా!
కావనియెడల నో కారుణ్యమయ! మమ్ము
నేవాఁడు చేకొని యేలమిఁ బ్రోవఁగనేర్చు?

139. ముఖారి - ఏకతాళము.

ఎంతని వేడుదు - ఏమనికొల్చుదు
సుంతయిన దయలేదా - సుజనాళి పోషణా! ఎంత॥

సుందర రూపనీ సొగసు జూచినవాడు
డెందము కొందల మగుచుండునే దరా॥ ఎంత॥

పావన నామనీ పాలబడిన నాకు
ప్రవిమలభక్తి నొసగి పాలింపరా తండ్రీ॥ ఎంత॥

కరుణాలవాలనీ కరముబట్టితి నేను
కరమునురక్తిని కాపాడు మికనైన॥ ఎంత॥

నాకుల దైవమా నాపాలి భాగ్యమా
ప్రాకటముగ నిన్నే ప్రస్తుతింతును స్వామి॥ ఎంత॥

దీనపోషక నీ దరి జేరిన నాదు
దీనతను బాపి ధన్యుని జేయుమి॥ ఎంత॥

140. జంఝూటిరాగము — ఏకతాళము.

పల్లవి

ఏమి సేతునయ్యా - భూనాయక
సేమ మొసఁగవే - యోనాయక॥

అనుపల్లవి

నీమముతో మేము నిన్ను నమ్మితిమి।
కామితార్థదా - కాపాడవేరా॥

చరణములు

నిర్మలాత్మ మేము - నిన్నే నమ్మితిమి।
కర్మములఁబాపి - కడ తేర్చవేరా।
ధర్మశీలవేఁగ - దయయుంచిమాకు।
మర్మము లెంచక - మన్నించిప్రోవు॥

141. శ్రీ రాగము - చాపు.

ఏడనిన్ జాడఁగనగును - నీ
జాడ తెల్పుము నాకు - జడమతి నేను
వేఁడఁగఁజాలను - పాడఁగఁజాలను
కూడి నీతోనుండ - వేడుక గలిగెను॥

ఏమనిపిలువఁగవలెనో - ని
న్నెచ్చట వెదకఁగవలెనో
నామ మెఱుంగను - ధామ మెఱుంగను
ఏమనిపిలుతు ని - న్నెచ్చట వెదకుదు॥

అంతటను నిన్నే వేఁగినాను - నే
నెంతట నడిగిన - నీయఁగలవన్నారు
పొందుగ నినుఁ బొంది - పొంగి ముదమ్మున
నుండఁగాను నాకాశ - యుదయించియున్నది। ఏడ॥

ఒకసారి దర్శనమిమ్ము - నీ
వొకపరిసూటిగాఁడి పోమ్ము
ఇఁక నినుఁ బిలువను - ఇఁక నేమి వేఁడుగను
సకలమర్పించి నే - సుకముగనుండఁగను ఏడ॥

భూపకల్యాణిరాగము - త్రిపుటతాళము.

పల్లవి

142. కరుణఁజూపఁగరాదా పరమపురుష నాథా.

అనుపల్లవి

నిరతిశయానంద ! నినునమ్మిన దాసులపై.

చరణములు

1. ధరలోని చరాచరములు తక్కువస్తుజాలములు
సురుచిర లసదంబరచర సూర్యసుధాకరులు
వరతారకగణములు నీ పరిపూర్ణ కారుణ్య
సరసాలాపములఁ దెలుప సంతసిల్లు వారలపై.

2. పనిఁగొని యఖిలాండములను భరణహరణ దాల్చుచును
ఘన జీవులకును ధర్మము నొనరవిధించుచును
అనుతాపాగ్నిని గ్రుగ్గెడు నఘులను కరుణావృష్టిని
దనిపి తాపముడలించు తండ్రి ! మామీఁదనింక.

143. శ్రీరాగ - ఏక తాళము.

కరుణానిధానా ! కృప[illegible]దాతా !
కరుణతో కాచి - కాపాడరాదా ! కరు||

కష్టముననుండు - కాలములందున
కనికరముతో ప్రేమ - కరుణాసముద్రుడా
ఇష్టముతో నిపుడు - ఆశ్రయించిన నన్ను
ఈకీర్తిపదమటు - ఇచ్చినీవు నాభాగ్యమా|| కరు||

సుందరమగునీవు - సృష్టించినదగు
సౌందర్యమునుగాంచి - కీర్తనసల్ప ప్రేమది
సుందరరూపునా - ప్రార్థనమాలించి
సదసత్ప్రేవుమి - సాష్టాంగంపుమి|| కరు||

ఎవ్విధమునగాంచ - ఎందునవినగాంచ
అవిరళమగుభక్తి - అలవడనీవుత !
ఇవ్వసుధను నేను - నీయాజ్ఞపాలింప
ఎప్పుడు ప్రార్థింతు - పాలింపుము నాథ|| కరు||

నాథనామక్రియా రాగము - ఏక తాళము.

పల్లవి

144. కరుణారస పరిపూరిత ! శరణాగత పోషకా !

అనుపల్లవి

నిరుపమ తేజమ నిష్కళంక ! నిఖిలసుగుణభూషణా !
నేరమా ? నీకు భారమా ? మము మన్నించుము ప్రేమతో

వర్ణనములు

1 తల్లి తండ్రి నీవ కావ్య దాత నీవయంచు మా
యుల్లమొప్పగ పల్లవింపగ నుల్లసిల్లుచుండగ ఓరీ !

2. సర్వలోక పూజ్య ! సుజన సన్నుతా ! యత్యున్నతా !
నిర్వహింపగ నీవు మాపాప నికరములను బాపుపాపు.

3. నిర్మలానంద స్వరూప ! మర్మమా యిది ధర్మమా
పాపబాధలనుండి మమ్ముల కావుమా యభయమివ్వుమా.

145. కనడ - ఆట.

కాపాడుమీశ నిను - కనికరమునజూచి
మా పాపములబాపి - మమ్ముద్ధరింపుమి॥ కా.

దీననాథుడ నీవే - దీనుల మము బ్రోవ
దీనతబోవాడి - ధీరత్వ మొసగుమి॥ కా.

గాఢమోహంపు ధర్మ - రీతిని దెల్పుమి
విమలమౌ ధర్మముల - వికసింపజేయుమి॥ కా.

దేవేంద్రనాథుని - ధ్యానశీలము నొసగి
దేవలోకము మాలో - దిటువుగ నిలుపుమి॥ కా

కేశవచంద్రుని - కీర్తిని మది దలచి
వేదములను మాని - విశ్వేశ బ్రోవుమి॥ కా.

శివనాథశాస్త్రిలో - సొబగున గూర్పుమి
శివ సుందర రూప - శౌర్యము నొసగుమి॥ కా.

బ్రాహ్మసాధకులెల్ల - భక్తితో నుపాసించి
బ్రాహ్మసాధనజేయ - ప్రోత్సాహ మొసగుమి॥ కా.

146. శహాన రాగం - ఆది తాళము.

కావుమా జగత్పిత నన్ను - గాదనకుండ పాటుగను నా
పాపములను పాతకములను - బాపి యను ప్రోవుమా॥ కా.

1. చింతలొందునట్టివారికి - చిత్తశాంతి నొసగ్రాగ
సాదరముగ సాకినీవు - సదయుడవై నను గావుమా॥ కా.

2. పరమ సౌభాగ్యంబె నీవు - పథము మాకుఁ జూపరా
దురితరాసు లెల్ల వేగఁ - ద్రోలి నన్ను గావుమా॥ కా.

3. కరుణామయుఁడా నీవు గల్లని - కోర్కె ప్రసాదించగా
యిలను మమ్ము బ్రోచినీవు - యింతలో క్షమా విరాడు గా॥ కా.

147. పూర్వికల్యాణి రాగము - ఝంపతాళము.

పల్లవి.

గతి వేఱు కలదో తండ్రీ! కరుణింపవలదో నన్ను

అనుపల్లవి

సతతంబును నీదు పాద సరసిజములు గాక మాకు

చరణములు

1. వెతలఁదీర్పఁగలవటంచు వేడుచు నిన్నే తలంచు
పతితులమా మాకు నోరి భక్తవరద! నీవె గాక

2. కల్యాణగుణనిధివై కరుణతోడ జీవకోటి
కల్యాణం బొసఁగఁ బ్రోచు కర్తనీవు గాక మాకు

3. పురుషోత్తమ ! మాదుహృదయ ములను జక్కనైన త్రోవ
బురికొల్పుట కీవగాక పుడమినైన నెచటనైన !

4. పాపకృత్యముల ననంత భంగులాచరించి యెంత
తాపమునఁ గృశించినను ముదంబుతోడఁ గాచుటకును

5. నారాయణ ! సర్వలోక నాథ! యచ్యుతా! ముకుంద
రారాయని పిలుచుమాకు రక్షకుఁడవు నీవుగాక.

148. జంఝూటిరాగము - ఝాపుతాళము.

చింత నొందింపకు దేవా ! నీవు
వంతల ద్రోసినఁ - జేర్చువారెవరు ? ॥ చింత॥

1. పాపినై జగతినిఁ - బరగి - నే
పాపకూపమునను - బడిమునిగినాను
తాపముఁ బాపునీవు - నీ
దాపునఁజేరిచి - దయజూడవేగ॥ చింత.

2. తల్లివై తండ్రివై పరగి - మే
ముల్లసిల్లు నటుల - మోదము గూర్చి
చల్లగ నీపాదసేవ - యీ
పిల్లలమగు మేము - బడయగ జేయ॥ చింత.

3. ఏదియో నినుగనదారి
ఆది మాధ్యాంతముల్ లేవునీమార్గ
మద్దిగనుగొన గనుఁజేసి - మ
ముద్ధరించియిల - మనునట్లు జేయ ॥ చింత.

149. చింతామణి నీ వనుచు - చెప్పగాను నేను విందు
చింతలను దీర్చినీవు - సంతసమున బ్రోవుమింక॥ చిం.
తనువుతోడ నన్ను గూడి నల్లగాను భుజము తట్టి
ఇనుమువంటి వానినన్ను స్వర్ణముగ జేయుమింక॥ చిం.
పాతకుడ నేను తల్లి - పాపముల బాపు మింక
నాతతాయి గుణము మాన్పి - యాదరించి బ్రోవుమమ్మ॥ చిం.
పరిత్రాణ మిత్తు వంచు - పాపులకు వాసవేద
పరితాపాగ్ని గగులనిచ్చి - పాపములను మంటగలుపు॥ చిం.
దయా రస వారి జల్లి - తాపముల బాపు మమ్మ
ఆదరించి కృపను జూపి - ఆనందాబ్ధి ముంపుమమ్మ॥ చిం.

150. సావేరి రాగము - రూపక తాళము.

జగదీశా భవవినాశా - జాలముసేల బ్రోవుమి దాసుల॥

అగణితము ర్వ్యాసబంధంబులు - దగిలినాల బాగులు మన్నారము॥జగ॥
ఎక్కడజూచిన నొక్కడవీవు - ఏమగమా మొలు తెలసిన గావు।
అక్కటనీ వెరు మ్మాదరింపకున్న - నిక్కెవ్వరు న్నారో దేవదేవ
నీకన్న॥ జగ॥

కూళలై నేగము లోకి సల్పితిన - బాలుదండ్రితా బాగగ బ్రోలగ।
జాలు నెనీయుద చాలా ప్రేమతోడ - జాలి కొండిన మ నిమ్మలవి దేలగ॥
జగ॥

ఎంతని వేడుదు నేమని చింతింతు - కొంగనీదయ మాసైనగ్గా నేని
యింతవగకు నిన్నెంచుటేచాలుని - సాంతంబున నెటులెంచితో
గాని॥ జగ॥

51. బిలహరి రాగము - రూపక తాళము.

పల్లవి

తలంపునవె దేవా మమ్ము దయఁ బ్రోవ రావా॥

అనుపల్లవి

తులువతనముతోడి తమముఁ ద్రోలఁగ మృత్యుబలముఁ ద్రోచి
చెలువైన తెలివితోను వెలుఁగు నమృతఫల మొసఁగుము.

1. పలువురు నీ పగిదికి నని పలుపురుషుని తెలిసికొనమి !
పలుకువాఁడు తెలియువాఁడు నిలవగఁదై రిన్నఁక.

2. తెలియాసల మెలఁగి మృత్యుబలక్రియపాశమ్ముల నవి
యక ధీరులు నినుఁ దలఁచి యమృతఫల మందిరి.

152. దేవాగి - ఆదితాళము.

దరిసన మియ్యరా • ధన్యులఁ జేయరా
పరమదయాకరా • పాపనివారా॥ దరి॥

మముఁ గృపఁ జూడరా • మా మొఱ వినరా
సుమనోమనోహరా • శుద్ధవిచారా॥ దరి॥

రార మామదిలోన • రాజ్యము సేయరా
కోరికల్ మితిమీర • కొల్లగఁ బంపరా॥ దరి॥

చింతలఁ దీర్పరా • చిత్తాబ్జభాస్కరా
సంతాప మార్పరా • శాంతిసుధాకరా॥ దరి॥

153. నాథనామక్రియ రాగం - ఆదితాళం.

త్రోవఁ జూపుము నాథ - వెంటనడతుము మేము వెరపించు
కైనలేక। త్రోవ.

1. ప్రచార మొనర్పగ - ఆదేశించిన శ్రాంతి
విశ్రాంతుల నెన్న డెఱుంగక - గ్రుమ్మరి
నీ నామమధుర సుధారస పానమత్తత
నొందఁజేతుము - జగతిని॥ త్రోవ.

2. సర్వము త్యజించి - నిన్నే మదినిల్పి
నమ్రతతలవంచి - పోవ నాజ్ఞాపింప
మాఱుమాటాడక - సందేహింపక - నీపద
తలమందు నిలుతుము తండ్రీ॥ త్రోవ.

3. భీకరసంగ్రామ - నియుక్తుల గావింప
బ్రహ్మధర్మాగ్నిని కరమునఁబూని - శత్రు
భయదమౌ నీ నామస్మరణతోడ - గుమిక
వత్తుము మేము శత్రుమధ్యమున॥ త్రోవ.

4. ఘోరపాపానలతప్త - హృదయులమయి
జీవన వారిధి నీదవలసిన - నేర్పుచు నీ
పాదపంకేరుహమున - వాలి శాశ్వత
శాంతిగాంతుము తండ్రీ॥ త్రోవ.

154. కేదార - రూపకము.

దయ జూడుము కృప నేలుము తండ్రీ మ్రొక్కెదము॥ దయ॥

ఆపదోద్ధారకుడని - యాశ్రయించితిమి గదా॥ దయ॥

దీనజన బాంధవుడా దిక్కు నీవే గద మాకు
పాప సంతాప హరుడా పాపములఁ కాల్పవేల॥ దయ॥

పతితత్రాణ పరాయణుడా పతితులమౌ మము నేలవా
దండవిధాయకుడా దండితులను మము జేయవా॥ దయ॥

దారిద్ర్య భంజనుడా ధనమిచ్చి బ్రోవరాదా
భక్తజన సంతోషా భక్తినిచ్చి కావరాదా॥ దయ॥

అజ్ఞానులమగు మాదు అజ్ఞతను బాపగాదా
వచ్చి రానిమాటలతో విన్నపముల నర్పింతుము॥ దయ॥

155. భైరవిరాగము - రూపకతాళము.

దండముగొను దేవపాప - దండనమున కోర్వలేము.
అండ జేరినారమయ్యా - చండితనము సెంచకిపుడు॥ దం॥

పక్కతోడనుండినీదు - మక్కువ వెదఁజల్లిమాదు।
లెక్కలేనిపాపములను - ఉక్కడంచిమక్కువగను॥ దం॥

కరమునిన్నె నమ్మినాము - పరులను వేడఁగనుబోము।
కర మొసంగిపాపవార్ధిఁ - బోరలెడుమము దరి జేర్చుము॥ దం॥

భావపురనిలయమా — భవములనెడఁబాపుటకును।
నీవుగాకనింకమాకు - నెవరుదిక్కు లేరుసామి॥ దం॥

156. బేహాగు రాగము - అటతాళము.

పల్లవి.

దాసలోకపాలా! దయఁగావవేలా;

అనుపల్లవి

త్రాసముఁదీఱిచి తప్పుల నోరిచి

చరణములు.

1. దోసము లెన్నియో చేసితి మంచును
గాసిలి చిత్తము కందఁగఁ గుందఁగ.

2. ఎక్కడ నీకృప దక్కఁగ నిక్కము
ఒక్కటి లేదని చక్కఁగ మ్రొక్కఁగ.

3. వేమఱు మామది నేమఱి కీచుహీ
నీమధు రామల నామముఁ గ్రోలఁగ

4. మాపయిఁ గోపముఁ జూపిన నోపఁగ
నోపము మాపరి తాపము వాపుము.

5. భక్తసంరక్షకా! పాపౌఘ శిక్షకా!
ముక్తిప్రదాయకా! భువనైక నాయకా.

157. హిందూస్థానీ కాఫీరాగం - ఆదితాళం.

దీనదయాపరా - దిక్కు నీవేరా
జ్ఞానమొసగిననుఁ - గావఁ రావేల॥ దీన.

1. ఎచ్చట నుందువో - ఏరూపునుందువో
హెచ్చగు దయతోడ - మెచ్చఁగఁ బ్రోవర॥ దీన.

2. తల్లియుఁ దండ్రియు - తగునేత నీవని
నుల్లమునందున - నుత్సాహమొడఁ గూర్ప॥ దీన.

3. చింతల దీరిచి - శాంతిని గూరిచి
సంత సమునునిమ్మా - సర్వేశ్వరాయీశ॥ దీన.

158. బేహాగ్ రాగము - ఏకతాళము.

పల్లవి

దేవదేవ వేగరా - దీనులమిఁక బ్రోవరా॥

అనుపల్లవి

సేవసేయువారలమే - సేమముతోఁ గావవే॥

చరణములు

ఇంతపంత మేలర - యిహపరాధీశ్వరా
యెంత ప్రార్థింతుము మా - వంతలడఁపునిరుపమా॥ దేవ॥

లోకమందు మేము ఈ - శోకముపడఁజాలము।
ఓకరుణానిధిమ - మ్మేకరణిని గాచెదో॥ దేవ॥

కామరహితజనక మా - పామరములఁబాపుమా।
స్వామినీవన మేలమా - సరసమా యధికారమా॥ దేవ॥

159. కళావతి - ఆదితాళము.

నన్నుఁగన్నతండ్రి - నన్నువీడకే
నిన్నుగాని గతిగా - నెన్న నెవ్వరిని॥ నన్ను॥

ఎన్నికష్టముల - నన్న నిన్ను నమ్మిని
నెన్నికొల్పుశక్తి - నిచ్చి కావవే॥ నన్ను॥

అలుక లేని కుట్టి - యాధిపుడేం ము నిన్నుఁ
బలుకుమండ భక్త - వరులు పంటికే॥ నన్ను॥

పాపజాలములు - పట్టిలాగువేళ
ప్రాపు నీవైనన్నుఁ - బట్టిప్రోవవే॥ నన్ను॥

సుగుణరాశివా నీ - సుఖుఁదనాట గమిలిఁగి
తెగినరీతి మెలఁగు - దారిఁజూపవే॥ నన్ను॥

160. హిందుస్థాని కాఫిరాగము - త్రిపుటతాళము.

పల్లవి

నన్నుఁ బ్రోవవేమి తండ్రి

అనుపల్లవి

నన్నుఁబ్రోవవేమి - నామీదదయ లేదేమి ।
నిన్నువినాయేరి - సన్నుతిసేయుదు॥ న॥

చరణములు

ఆర్తరక్షణసేయు - కర్తవునీవని పా ।
పార్తిని వేడితి - పాపతాపము దీర్చి॥ న॥

తల్లిదండ్రులును - పిల్లలుభార్యయు
ఎల్లవిభవములును - గల్లలంచును వేఁడ॥ స॥
ఏలయీలీలను - జాలినొందించుట ।
మేలాజాలమేలనీ - బాలుఁడనేఁగాన॥ స॥
కరుణారసపూరిత - శరణాగతత్రాణ ।
సరగున మొఱవిని - దరిజేర్చి సేదదీర్చి॥ స॥

161. మాయామాళవగౌళ - త్రిశ్రఛాపు.

నాకేమి చెప్పటకున్నది ? ప్రభు॥ నాకే॥
నీకృపగల్గిన, నిఖిలసందర్భేకూరగునని నమ్మితి॥ నాకే॥
ఆపదలందున సంపదలందున అన్ని సమయములందున
పాపముల్బాపి, తాపములడచి పోషించువాడని నమ్మితి॥ నాకే॥
రోగములందున శోకములందున భయము జెందియున్న వేళల
భాగ్యములొసగి - భక్తినిపురిగొల్పి పాలించువనుమ వేడితి॥ నాకే॥
అందరు వీడిన హాస్యము సల్పిన అన్యత జీవనము మానితి,
అందరానిపండ్ల - నాశించుటన్మాని అన్నిటికినీ వేయంటిని॥ నాకే॥
ఏకాంతమందున సంఘమునందు ఎరుకలేనివారి మధ్యను
లోకలోకాంతరములను వెదకితి లోకనాథుడని కొలచితి॥ నాకే॥
దుష్టవర్తనుడయ్యు దురాచారుడయ్యు ధూర్తసంఘము నేను బాసితి,
దూష్యజీవితమును-తూలనాడి నేను దాస్యముసల్పనావచ్చితి॥ నాకే॥

162. ఆనందభైరవి - మిశ్రచాపు.

నా పాలి భాగ్యమా - నా పుణ్యరాశివా,
నా ప్రాణపదమగు - నా నిత్య జీవనమా !
నా పాపముల బాపు - నా శుద్ధ తేజము
అపారకరుణతో - నాదరించు దైవమా॥ నా పా॥

నీ చెంత జేరక - నే నెటుల బ్రతుకుదు ?
నీ చేయి బట్టక - నే నెటుల నడతును ?
నా చెంత జేరుచు - నన్నుత్సహించుము
నా చేయి పట్టుచు - నన్ను నడిపింపవే॥ నా పా॥

నీ వాణి వినక నే - నే నెటుల మెలగుదు ?
నీ పనులు చేయక నే - నే నెటుల తరియింతు ?
నీ వాణి వినిపించి - నీ యాజ్ఞలో నుంచి
నీ పనులు చేయుటకై - నన్ను పురిగొల్పవే॥ నా పా॥

భూలోక సౌఖ్యమా - భవిష్యదానందము
పలు విధముల నన్ను - పాలించు దైవమా
అలుక జెందక నీవు - ఆశ్రయించిన నన్ను
పలుకరింతువనుచు - పలుమారు వేడితి॥ నా పా॥

163. శంకరాభరణము - ఏకతాళము.

నిన్నే నమ్మినానురా దేవ — నిరతము నను బ్రోవరా !
అన్యులెవ్వరు లేరురా దేవ - ఆదరమున నను బ్రోవరా. నిన్నే.

ధర్మాధర్మము లెరుగనురా దేవ దయతో మటి నను బ్రోవరా
దరిని జేర్చి నుద్ధరింపుమి దీనను గాని నువేడితి రా. నిన్నే.

సాధనభజనల నెరుగనురా దేవ - సాధుభక్తులను గూడనురా
స్వామి నీ వే గతి యని నమ్మితి—సదయుండవై నను బ్రోవరా. నిన్నే.

పాపపంకమున బడితిని రా దేవ పరిపరివిధముల జెడితిని రా
పావనుడగు నీపదములబట్టితి బాపములను బరిమార్పుము రా. నిన్నే.

శరణాగతరక్షకుడని నిను నే - శరణుజొచ్చితిని విడువకురా
చరణపద్మముల దేనియ చవిగొను-చంచరీకమై చెలగుదు రా. నిన్నే.

164. ఖమాచిరాగము - రూపకతాళము.

నిన్నే నమ్మినాము గా - మన్నించి మమ్మేలుకోరా.
అన్నా నిన్నెంత వేడు । కొన్నా వినవు న్నా మా బన్నము
లెటుఁ బాయునిఁక. నిన్నే.

జనన మొందుటాదిగ మా సల్పుకృత్యములఁ దలఁచిన। నునమున నెంతెంతో
వనటు । పెనఁగొని మననీకున్నది నినుఁ బాసిన నెటులోర్తుము. నిన్నే.

ధర సిడుముల సుఖములనుచు - దరి గానక భ్రమియించి । పరిపరివిధముల
బాధలఁ । బడి వేడిన బ్రోవరాద — పరమపురుషమాతో వాదా. నిన్నే.

నిరామయ నిరంజన నిఖిలనిర్మాత నిరవయవ - నిరుపమాకార నిశ్చల ।
నిత్య నిర్మలానంత సత్యరూప సార్వభౌమ. నిన్నే.

165. కేదారగౌళ - రూపకము.

నిర్మలభక్తితో - నిన్ను పూజింపక
నిర్మలానందమును - నే గోల్పోయితిగద,
కర్మపరతంత్రుడనై - కాలముగడపితి
మర్మము తెలియక - మదినిను గొలువక॥ నిర్మ॥

నిరతము మదినుండి - నీతిమార్గము జూపి
సరళమగు నీప్రేమ - చనువుతో ప్రకటించి
సరసుడౌ నీచెంత - చక్కగ నను జేర్చి
ఆగయుచుందు నిన్ను - ఆనందజలధిని॥ నిర్మ॥

అడవిలోబడి నేను - అలయుచునుండగ
కడుప్రేమతోడను - కాపాడమదినెంచి
అడుగడుగునకు నిన్నె - యాలోచించునటుల
గడియలోన నన్ను - కడతేర్చనట్టినిన్॥ నిర్మ॥

ఒంటరిగా నన్ను - వేళలయందున
ఒడిలో నిడుకొని నీవు - వేగమె కాచితివే
అడిగిన లేదనక - నన్నియునిచ్చితివే
పడిపడి వేడక నే - పాదముల్ పట్టక నే॥ నిర్మ॥

166. తోడిరాగము - ఏకతాళము.

నీవుగాక దిక్కెవరిక - నిఖిలలోకనాయకా॥ నీవు.
కావవేమము సతతముదయ - కలుషహరణదేవరా॥ నీవు.

1. పాపములను కోపములనుఁ - బడిమునిగితి మీశ్వరా
కోపము పడకాదరమునఁ - గొనిమము వెలిదీయరా॥ నీవు.

2. ఏమునల్బు భవరణమున - నెప్పుడు దరినిల్వరా
కామము మున్నగు మారిపు - గణమునుడును మాడురా॥ నీవు.

3. మామతులతి కుటిలగతుల - మసలుట రుచిమరగెరా
నీమహిమలఁ దెలిపివాని - నియతిని మనఁజేయురా॥ నీవు

4. దాపుఁజేర కోరినిన్నె - దండమనుచు కొల్చినాము
ప్రాపునీవె ప్రాణమీవె - పావన స్వరూపదేవ॥ నీవు.

167. కల్యాణి - రూపకము.

నీసమీపమే - జేరనుంటిమి నిఖిలాధార॥ నీసమీ॥

నీసమమిల నెవరులేరు - నిక్కంబుగ దిక్కుమాకు॥ నీ॥

కామితంబు లొసగిమమ్ము - కరుణతోడ బ్రోతువనుచు
స్వామినిన్నె మదిదలంచి - యమితకష్టములనుసైచి॥ నీ॥

నిద్రనున్న వేళలందు - భద్రముగానుంతువంచు
రుద్రమూర్తియైననీదు - రూపమునే కలగంటిమి॥ నీ॥

మేలుకొన్న వేళలందు - మేలుగూర్తు వనుచునమ్మి
మేలుకోరెడిప్రభునిమమ్ము - నేలుకొమ్మనిమేమంటిమి॥ నీ॥

ఆపదలను బాపుదువని - తాపముల నడంతువనుచు
పాపకార్యములనుమాన్పి - పరితృప్తుల జేయువాడ॥ నీ॥

మృత్యువు మము జేరగనే - నిత్యజీవనమివ్వగోరి
సత్యరూపము మాకుజూపి - సంతృప్తినిబరచువాడ॥ నీ॥

168. జంఝూటిరాగము - ఆదితాళము.

నేనినుఁ గోరెదదేవియక ప్రభో
దీనజనావన - దేవదయాపర॥ నేనిను.

1. నిరతము తావక - నిరుపమఘనపద
సరసిజములసం - స్మరణము గాకను॥ నేనిను.

2. పరహిత కార్యోపాయయుతంబయి
సరసత గ్రాలెడు - స్వాంతము గాకను॥ నేనిను.

3. బోధలు సలిపెడు - పుణ్యాశీలురగు
సాధువరేణ్యుల - సఖ్యము గాకను॥ నేనిను.

4. దైన్యరహిత స - ద్ధర్మజీవనము
మాన్య గుణాంచిత - మార్గము గాకను॥ నేనిను.

169. మధ్యమావతి - ఆదితాళము.

పతితపావనుఁడవు నీవు - పతితులము మేము
అతులితకృపనుద్ధరింపు - మంచు వేఁడినాము ॥పతి॥

తల్లివీవు పిల్లలు మేము - దయను జేఁపితనఁపుము
ఉల్లమురంజిల్లఁగ నీ - యొడినిడికొని కాపాడుము ॥పతి॥

గురుఁడవీవు శిష్యులు మేము - కోరితిమి సుజ్ఞానము
పరమజ్ఞానదీపముమా - స్వాంతముల వెలిఁగింపుము ॥పతి॥

కేవలము మాస్వామినీవు - సేవకులము మేము
దేవనీకు నిష్టమైన - సేవలోపము బెట్టుము ॥పతి॥

అనుపమసుఖదాతవీవు - యాచకులము మేము
కనికరించి బిచ్చమిడుము - కరము చాఁపినాము ||పతి||

ప్రభుఁడవీవు ప్రజలము మేము - భాగ్యమే సౌభాగ్యము
శుభములనంతములు మాపై - నూటిగాఁ గురియింపుము ||పతి||

170. బేహాగ్ - ఆదితాళము.

పరమపితా మా - ప్రార్థన వినరా
పాపములోఁ బడ - నీయకురా
శరణాగతర - క్షకుఁడని నిన్నే
శరణు జొచ్చితిమి - విడువకురా ||పరమ||

పరులను మావలె - భావించెడుమదిఁ
బరమాత్మా - యొసఁగుమురా
నిరతము నంతటను - నీమహిమలఁ గను
నిరుపమ విద్యను - నేర్పుమురా ||పరమ||

నీయాజ్ఞల నే - నెఱవేర్పఁగ మది
నిర్మలభక్తిని - గొలుపుమురా
న్యాయసత్యకరు - ణాలయ మాలో
నద్భుతసౌఖ్యము - సల్పుమురా ||పరమ||

శాంతిధామ మా - స్వాంతమునందలి
చింతల నీ వెగఁ - జిమ్ముమురా
అంతరంగ మను - నరవిందము నీ
కెంతయుఁ బ్రీతిన - ర్పింతుమురా ||పరమ||

171. శంకరాభరణరాగము - ఏకతాళము.

పరమాత్మ నమ్మ్మల - పాలింపవు దేవ! పర॥

నిరతము నీ సేవ - నిజముగఁ జేయుచుండ॥ పర॥

కన్నులనినుఁగన - కలవాయెనో నాథ ।
పన్నగమమ్ము ప్రభు - మన్నించి యేలుమన్న॥ పర॥

ఘోరములకెల్లఁ - గారణసుగుసం ।
సారము నుండిని - సన్నిధిఁ జేపుఁ మన్న॥ పర॥

కారుణ్యమూర్తి మా - కష్టములను బాపి ।
చేరఁదీసి మమ్ము ప్రభు - చేపట్టుమని వేఁడ॥ పర॥

172. సురటిరాగము - అటతాళము.

పాలింపవేయనఁ జాలుదుమే !
మేలుమేలు మమ్మేలుచున్న శుభ శీలు నినుఁగనఁ జాలక నేడిఁక

1. మేలొనఁగూడిన మే మెవలంతుల మాలోచన మునననుకొ
నుచున్.

2. కాలవశంబునఁ గష్టముఁగూడిన పాలుమాలి తీ శ్వగాయ
టంచున్ !

3. స్థూలమతులమై ప్రోలనున్న నీలీల లెఱుంగక తూలుచుఁబడుచు
మీలితాక్షులై పాలఁగ్రోలెడి బిడాలము గతిపై కేలు మోడ్చి పరి॥

173. నీలాంబరి - ఆదితాళము.

పిలుచుచే తడవుగ - పలుకరింతువనుచు
పలుమారు పిలచిన - పలుకవదేలా ? స్వామి !
నాతో - పలుకవదేలా ॥పిలు॥

అపరాధములు సైచి - ఆదరింతువనుచు,
నిపుణతగొల్చితిని - నిలువవదేలా ? స్వామీ !
నాతో - నుండవదేలా ? పిలు

కలుషహారుడవని - కరము ప్రార్థించితి,
కలుషములడచి నన్ను - కరుణింపవేలా ? స్వామీ !
నన్ను - కరుణింపవేలా పిలు

మోహమహోదధిని - మునిగి తేలలేక,
మోహవివశుడైతి - మఱితేల్పవేలా ? స్వామీ !
నన్ను - దరిజేర్పవేలా పిలు

174. హిందూస్థానీ కాఫీరాగం - రూపక తాళం.

పిలువనంపె ప్రియతముడు - నిలువగలదు ఎవరు [illegible]
పిలచుచున్నను, వచ్చెనతడే - చలము చేయక వెడలి [illegible]
ప్రిలు.

1. తాపితమగు హృదయమేరిదో - తుడిచివై [illegible]
తరిమివైచు విరహతాపము - తప్పకన్ని వేళలందు [illegible]

2. నేను యీ ఆకసముమధ్య - యెట్టి అద్భుత [illegible]
పులకితమయ్యె - జగతియెంతో - యెట్టి [illegible]
పిలు.

3. నేడీ మధురభవనమున - మధురమిలనమగును [illegible]
ప్రభునియొక్క ప్రేమ సుఖము - ఉదయింపవె [illegible]
పిలు.

175. శంకరాభరణము - త్రిశ్రచాపు.

ప్రేమ గీతంబులతో - పిలతు నిన్ను ప్రాణనాథ
ప్రేమ చూడ్కుల తోడ - నీవు నన్ను బ్రోతువని॥ ప్రేమ॥

విషయ వ్యామోహముల - చిక్కియున్న నన్ను నీవు
విషయాతీతమగు నా - నందము నిచ్చి బ్రోవు॥ ప్రేమ॥

దిక్కులేని వాడనయ్య - దీనతను బాపవయ్య
దిక్కు నీవేనంటినయ్య - దర్శనమిచ్చి బ్రోవుమయ్య॥ ప్రేమ॥

సరసుడవై చేరవయ్య - సర్వము నీకిత్తునయ్య
సరసతనే నిన్ను జేరి - సర్వము నే మరతునయ్య॥ ప్రేమ॥

176. బేహాగ్ రాగము - ఆది తాళము.

1. బ్రహ్మోపాసక - సంఘ నిర్వాహక ।
బ్రహ్మస్వరూపా - పాహిపాహి మాం॥

2. మూడుగుణంబుల - మూడు కార్యముల ।
వేడుకఁ జేసెడి - విమల చరిత్రా ।

3. అండపిండబ్ర - హ్మాండములందున ।
నిండి వెలింగెడి - నిర్మలరూపా॥

4. దేశకాలములఁ - దెలిపెడి భేదము ।
లేశమెఱుంగని - యీశ మహేశా॥

5. పరబ్రహ్మ స - ద్భక్తసదార్చిత ।
చరణయుగళ భా - సురకరుణాకర.

177. అఠాణా - చాపు.

బుద్ధిపై పొరఁదీయరా - భువనేశ్వర - బుద్ధిపై పొరఁదీయరా
శుద్ధమగు నీసత్స్వరూపముఁ - జూచిచూచికృతార్థులగుదుము
శ్రద్ధతో నీసేవ లొనరించి - శాశ్వతానందమ్ముఁ గాంతుము బు॥

భక్తిభిక్షము పెట్టరా - ప్రాణేశ్వర - భక్తిభిక్షము పెట్టరా
సక్తిమీఱఁగఁ బాపదంభములఁ - జక్కఁగాఁ జెండాడి వైతుము
రక్తితో మాహృత్పురంబును - రాజధానిగ నీకునిత్తుము॥ భ.

దయను మాపయిఁ గురియరా - దయాకర దయను మాపయిఁ [గురియరా
దయను మాపయి నీవు గురిసినఁ - దాపములు చల్లారి పోవును
రయముగా హృత్క్షేత్రములస - ద్రమ్యగుణముల పంటపండుదను॥

ఐకమత్యముఁ గూర్పరా - అఖిలాధారా - ఐకమత్యము [గూర్పరా
లోకమంతయు నీకుటుంబము - లోనిదేయని తెలిసి మెలఁగుచు
నీకటాక్షముచేత వర్ధిలి - నిఖిలసుఖములఁ బడయుచుందుము॥ ఐ.

178. భైరవిరాగము - రూపకతాళము.

మక్కువతో మ్రొక్కుమాదు - మ్రొక్కులను నిక్కముగ॥
ఎక్కువైనఁగనికరమున - గ్రక్కునగైకొనుము స్వామి॥

పాపానలమునఁ దగిలిన - తాపమునకునోపలేక ।
పాపరహితవేగమే మా - తాపములను బాపుమనుచు॥ మక్కు.

శోకమోహరూపంబగు — లోకమునుండి మేము ।
ఏకరణిని గడువలేక - నీకరుణఁబడయఁగోరి॥ మక్కు.

దాసగణచకోరములను - ధన్యులఁజేయునీ చంద్రిక ।
కాసఁజెంది నిట్టినీ - దాసులదరిఁ జేర్చుమనుచు॥ మక్కు.

179. జంఝూటిరాగము - ఏకతాళము.

మరిమరి నిన్నే బ్రతిమాలెద మనసా నన్విడవే।
పరిపరివిధములుగా నా పరమేశుని పాడవే. మరి.

తెగడఁగనే వగవకే నిన్బొగడఁగనే పొంగకే।
జగమునఁగల చిత్రములను శాంతితోఁ గనుచుండవే. మరి.

ముద్దుసతియుఁ సుతులఁజూచి మోహాబ్ధిఁ బడి మునఁగకే।
వద్దువద్దు వారలెల్ల వహ్నికాజ్యధారలే. మరి.

(పాసలు) మర్కటంబవీవందు నిప్పుద్రొక్కకే
పసదనమును బాడుచేయు పదార్థంబుల ముట్టకే. మరి.

వంకరత్రోవలఁ జని దుఃఖ-పంకమునన్ బడకే।
శంకరుపాదముల నెపుడు జపియించుచు నుండవే. మరి.

180. శంకరాభరణము - ఝాంపు.

మనవినిచేకొనరా అనయమునన్నుబ్రోవరా
వినయముతోనిమ్ను - కనికరమునబ్రోవ
ఘనముగకీర్తించెదరా ॥ మ॥

దయతలచిరక్షింపరా భయమును బోనడుపరా
మాయనుతొలగించి - మంచిమార్గముజూపి
న్యాయముమది నిల్పరా॥ మ॥

సౌందర్యమును జూపరా చక్కగ నను నడుపరా
సుందరమగునీదు - సృష్టినితిలకింప
నానందమొనగూర్పరా॥ మ॥

ఏకాంతమున నుంటిరా ఎప్పుడు నిను దలతురా
నీకై నేతపియింప నిష్ఠురుడవై నీవు
విడనాడుట తగురా॥ మ॥

ప్రీతినివర్షింపరా శాంతినిసమకూర్పరా
భక్తిభావముతోడ శక్తులనర్పించి
సతతమునినువేడితిరా॥ మ॥

181. కమాసు - మిశ్రఛాపు.

పల్లవి

మాటాడరావేమోయి - ఓ మనోనాథా. మాటా.

అనుపల్లవి

నీటుగ నీవెపుడు, నాతోడనుండువె ?
నిఖిలసుందరరూప నిన్నే వలచివేడితి. మా.

చరణములు

నీవే దైవమని - నిన్నే గొల్చితిగదరా
నిరుపమసుఖదాతా - నీనేగతిరనాథ. మా.

ధనము, సంపదనీవే - ధరణీరాజ్యము నీవే
దయతోడ కాపాడరా దరిజేర్పరా. మా.

తల్లిదండ్రియు నీవే - దాతనేతయు నీవే
దండివాడవు నీవేరా ! దర్శనమీరా. మా.

అభయహస్త మునిచ్చి - ఆదరమున జూచి
అన్నిరీతుల బ్రోవరా ! ఆశ్రితపోషా. మా.

182. బిలహరి రాగము - ఏక తాళము.

పల్లవి

మాభవము లడంచి మముంగావుమా ! ఘనమౌ సుగుణ పురుషా !

అనుపల్లవి

శోభిల్లు సగుణ ధామాభిరామ ! విను,
సాభిమాని వని యాశ్రయింతుము.

చరణములు

1. ధరాతలంబున నిరాదరుల మయి
జరా మరణముల భరింప నలసితి
ఇరా యిఁకను మము పరాకు సేయక
పరామరింపుము దొరా యని కనఁగు

2. దినమును మనమునఁ దనరు కలఁతయగు
దినకరుచే మిగు లను దప్తులమై
వనరు దాసగణ మను చకోరముల
కనయ మమృత మిడు ఘనుఁడవీవగుట

3. లోకమందుఁ బలు శోకమును బడ
నీక రయుష్మదును నీ కరుణ వడసి
శ్రీకర పదములఁ జేకొని సుఖర
త్నాకర మగ్నుల మైకడ తేరఁగ.

* 10

183. కల్యాణి - ఝాపు.

రమ్మి నాహృదయమ్మును - ప్రాణేశ గై
కొమ్ము నీగృహముగను
నెమ్మి నీకయి నేను - నిరతము వేచితి
వమ్ముచేయకు - నా వాంఛితార్థమునిమ్ము. రమ్ము.
శాంతినికేతనమా - సర్వోత్తము
సుంత నీదయకల్గిన
వింతగ సద్గుణ - వితతిచే నొప్పారి
స్వాంతము పరిపూర్ణ - స్వర్గధామంబగు. రమ్ము.
సర్వేశ్వర శ్రీకర సర్వాధార
సర్వసద్గుణసాగరా
సర్వము లోపల - స్వామి నీమహిమనే
సర్వదా చూచెదు - శక్తినియ్యవె చాలు రమ్ము.
ఎన్ని సుఖములఁగూర్చితో - యెలమిని నాకు
నెన్న శక్యమె యీశ్వరా
సన్నుతింపఁగ నేర - స్వామినీకరుణను
మన్నమస్కృతులివె - మన్నించికొనవే. రమ్ము.

184. కమాచిరాగము - ఆదితాళము.

పల్లవి

రారామా మొఱవినర - రక్షక వేగ॥

అనుపల్లవి

తారకమీ వేయను - తనయులనుమ్మఁబ్రోవ॥ రారా.

చరణములు.

కలలోనైనను - నిలనినుమఱవక ।
తలపుననుంచుమముఁ - దగునుదగునుబ్రోవ॥ రా. రా.

ఆపద్బాంధవ - పాపాగ్నిని బడి ।
తాపముఁ బొందియుమ్ముఁ - దరింపఁజేయవే॥ రా. రా.

అనయము నీకథ - వినయముతోనిను ।
తనయుంబ్రోవక - తప్పుఇఁకనోతండ్రీ। రా. రా.

హరిహరియనుచును - పరిపరివిధముల ।
మురియుచునుండుమను - ముదమునఁగావవే॥ రా. రా.

జంఝూటిరాగము - రూపకతాళము

రావయ్య దేవనను - రక్షింపవేగ
నీ వొక్కఁడ కాదిక్కు - నిజముగమాకు॥ రావయ్య.

1. నీవు చంద్రుడవయ్య - నేనుఁజకోరిక
నీవు కమలపూవు - నేఁదేనెటీఁగ॥ రావయ్య.

2. నీవు జ్యోతివి దేవ - నేనుపతంగిని
నీవు మేఘుంబవు - నే నెమిపక్షిని॥ రావయ్య.

3. నాదంటు రాయివు - నాదిని నేను
నాదైన మనసిట్టె - నాథలాగదవు॥ రావయ్య.

4. జలము వీడినచేప - జగతి నెట్లుండు
యిల నిన్ను వీడినే - నేలాగునుందు॥ రావయ్య.

5. వర్షంబు కణముకై - వలచు చాతకము
హర్షామృతంబుకై యాసించియుంటి॥ రావయ్య.

186. తోడి - మిశ్రచాపు.

విన్నపంబిదె యాలకింపుమి - నీనామ లలరగ నింపుతో
సన్నుతింపగ జాలమింకను చనువుతో నను బ్రోవుమి॥ విన్న.
అనాథనాథుడ నీవటంచును - ఆశ్రయించితి మయ్యగో
సనాథులను మము జేయుమింకను సదయుండై తగు నెయ్యుతో॥
[విన్న.
భువనమోహన రూపుడగుచును - భూమ్యాకాశము లంతటన్
వివిధ రీతుల నీదు ప్రేమను వేద్యమౌగ జూపుమి॥ విన్న.
ఎందు జూచిన నిన్నె గంతుము - పొంగగను మముగూడియా
నందమొసగుము నీశమ కిక నిఖిల గానముల వెలయుచున్॥ విన్న.
మధుర మోహన గానము సల్పుచు - మంటలాడవె సొంపుగన్
మృదువులగు నీపాదయుగ్మము ముద్దుగొనుదుము సర్వదా॥ విన్న.
విరహవేదన నైప జాలము - విశ్వసింపుము నాథ యో
విరసవదనము మాని యిప్పుడు సరసుడై మము నేలుమీ॥ విన్న.

187. భైరవి - ఆదితాళము.

వెదకి వెదకినా - హృదయములోపలి
మదాదిరిపులను - వధింపగా తండ్రి! వెదకి॥
త్వదీయశరణమె గ - దా మదాత్మకు
ముదంబు నొసంగును - సదా దయానిధి॥ వెదకి॥

నిరంతరమునకా - దురంతచింతలు
గరంబుఁగాల్చెను - భరింపలేనిఁక॥ వెదకి॥

పరాత్పరానిను - నిరాటంకముగ
స్మరించుటకు నవ - సరంబు దొరకుర॥ వెదకి॥

స్మరించి నిన్నను - సరించినీతిని
జరించి భవములఁ - దరింపనేర్తును॥ వెదకి॥

188. హిందుస్థాని కాఫిరాగము - ఆటతాళము.

1. శరణాగతులము నీ - దరిఁజేరినాము సు
స్థిరకృప నేలుమయ్యా - నమ్మితిమయ్యా॥

2. కాల మెల్లను వృథా - గాఁగడపుచుమాయా।
జాలమునను బడితిమి - వేసరితిమి॥

3. కరుణాస్వరూప నీ - కన్న మాకిఁక వేఱే।
దొరలెవ్వరున్నారయ్యా - కరుణఁజూపు॥

4. ఎన్ని నేరములున్న - మన్ననఁజేసిమా।
సన్నుతులను గొనుము - సద్గతినిమ్ము॥

5. పాపహరణ - బ్రహ్మాదిపావన।
తాపసాశ్రిత చారణా - సుగుణాభరణా॥

189. జంఝూటిరాగము - ఆదితాళము.

శంకరభక్తవ - శంకర యేలర ।
శంకయేల మా - వంకనుజూడర॥ శం॥

సర్వమందుండియు - సతతముజనులను ।
ఉర్విని బ్రోవగ - బిరుదువహించిన॥ శం॥

ఈషణత్రయమను - దోషాంబుధినిల ।
ఘోషిలుమానవ - పోషణశీల॥ శం॥

కామాదులచే - గాసిలినొందిన ।
పామరజనములఁ - బ్రాపగుదేవా॥ శం॥

నిత్యానందా - నిఖిలనిర్మాతా ।
సత్యస్వరూపా - సదమలరూపా॥ శం॥

190. శుద్ధసావేరిరాగం - ఆదితాళము.

సదయుడవగునిన్నె - సతతమునమ్మితి
పదమలశోధన - స్వామివినవె మొఱ. సద.

1. పరమపావనుడవు - పాపపుమతినను
ధరపయిఁ బ్రోవగఁ - దప్పననీకిక. సద.

2. కనవినరానాయె - కనులకుఁ జెవులకు
ఘనులగు మునులెపుడో - కనుగొనిరటగద. సద.

3. తనయులమగు మేము - తత్తరపడుచుండ
కనికరమునవేగ - కానగరాదేలా. సద.

4. స్వామి నీవిదెఁగొను - స్వాగతమనుచును
ప్రేమమీరగ మేము - పిలువగరాదేల. సద.

191. కల్యాణిరాగము - రూపకతాళము.

పల్లవి

సర్వాంతర్యామి ! సర్వేశ్వర ! మమ్ము
సాదరముగఁ గావుమీ

అనుపల్లవి

ఉర్వి మా చేసిన సర్వదోషముల
నిర్వహించుటకు నీవె ను వెవరింక.

చరణములు

1. నిత్య ! నిర్మల ! నిర్గుణ ! నిర్వికల్ప ! మాకు నీవే దిక్కనుచు సత్యస్వరూప! సదయుఁడవగు నిన్నేసారి వేఁడినందుకు నిత్యా! ద్వితీయ ! నిస్సంసార ! నిర్జితేంద్రియ ! నిరహంకార ! సత్స్వరూప ! సుగుణా లోల ! సర్వజనపాల ! యని సతతమునమ్మినందుకు.

2. సర్వ కాలముల సర్వావస్థలయందు సామి ! యేమఱకుండుమా సర్వజన శరణ్య ! సర్వశక్తిమయ ! సర్వాత్మక ! బ్రహ్మమా ! సర్వేశా ! యిల సర్వసుఖప్రద ! సర్వ భూతసమ ! సదానంద ! సర్వమందుఁ బర్వి సర్వమునీవై సర్వజ్ఞుఁడవగు శాశ్వత దేవా !

192. ధన్యాసిరాగము - ఆదితాళము.

స్వామి ! కరుణఁ బ్రోవుమీ నిను సతతము నమ్మితిమి.
వేమఱు నిను మది విడక కొలుచు మముఁ
గామక్రోధలోభాదులఁ దగులక.

1. ఈమహి నీవుదక్క మఱి మా
కేదియు దిక్కుకాన్య మనుచును
స్వామి ! నిన్నే వేఁడి సంఘము సతము
మమ్ము నిల సదయతఁ గావుమీ.

2. సృష్టి భూతంబు లాదిగా నిను
సృష్టియనుచుఁ బల్క నిల నీ
స్పష్టమయి నట్టి మహిత శక్తిని
నిష్ఠతో వేఁడు నట్టి మమ్మేఁక.

193. భైరవిరాగము - ఝాంపుతాళము.

స్వామి నీవని నిన్నేసారి వేఁడితిమి సత్స్వరూప ! కావుమి.
వేమఱు నీమహిమ వర్ణింప మాకిల
సామర్థ్యముగలదా సర్వసుఖదా

1. అనయము నీమహిమ అద్భుతమైపరఁగు
తనివి తీఱదెంత తఱచి చూచినను
మనమునకైన నీమహిమ తెలియ దకటా !
వినయముతో వేఁడఁగా నుపేక్షబాగా ?

2. నీవు చేసినదాని నీకే సమర్పింప
పావన! యదియెట్లుసరిగ శ్రేష్ఠమగును?
ఏవిధమునఁ గాదచేసెదము నీదిగాన
భూనిమతి! స్తోత్రమే మముఁగావవే.

3. మూర్ఖ మతములందు మునిగిన చిత్తముల
గాఢాంధకారంబు కడలను దిగఁద్రోచి
ఏడ నింపియుందు ఎక్కుడయిన నెవ్వు
అండ! కలుషహర! కరుణాకరరూప!

194. బేహాగ్ - త్రిశ్రచాపు.

స్వామి! నీదయను వేడియున్నాముగా॥ స్వామి.
నమ్మి కొలిచియుందుము దీనులను సాధరక్షింపవేలర॥ స్వామి.
అనాథ రక్షకుడవని ఆశ్రయించినట్టి మమ్ము ఆదరింపరా!
దీననాథుడీవే కదా? దీనతను బాపరాదా? స్వామి.
పాపసంతాపహరణా - పాపులగుమాదు మొఱల,
వాలకింపరా.
తాపముల బాపినీవు - దయతోడ బ్రోవరాదా? స్వామి.
మోహాత్మ మోహహరుడా! మోదముతో జేరినాము
ఆమోదింపరా!
మోహముల ద్రెంచి మాకు - ముక్తిపదవీయరాదా? స్వామి.





తత్త్వోపదేశము.

195. తోడిరాగము - రూపకతాళము.

ఈశ్వరాజ్ఞయేమొ తెలియదు - అది రెవరురుంగుదు॥ రీశ్వ.
శాశ్వతైశ్వర్యములనిచ్చి - సదానన్ను బ్రోచునో
సకల బాధలనుబెట్టి - సంకటుపడఁజూచునో॥ పరమేశ్వరాజ్ఞ.

1 వెఱువకుమని యభయమిచ్చి - వేగమెరక్షించునో
వీడధముడు దుష్టుడంచు విడువక శిక్షించునో
నిరతము నన్నాదాయ - పరునిగ నొనరించునో
నిర్దయాపరుడైనన్ను - నిచ్చలును గలంచునో॥ పరమేశ్వరాజ్ఞ.

2. ఎందు కొరతలేని బ్రహ్మ - నందమొసగి గాచునో
ఎప్పటికీ లాగుననె - హింసపఱచి వేచునో
నందనునిగా భావించినన్ను - గారవించునో
నలుగురిలోపలమిక్కిలి నగుబాటు గావించునో॥ పరమేశ్వరాజ్ఞ.

3. ధారుణిలోనన్ను భగవ - ద్దాసకోటిఁ జేర్చునో
దారాపుత్రాదులవలఁ - దగులుకొనగ గూర్చునో
కూరిమితోసు దర్శనమ్ము - గొబ్బునదయ సేయునో
కొరమాలిన మానవులను - గొనియాడగఁజేయునో॥ పరమేశ్వరాజ్ఞ.

196. బిళహరి - రూపకతాళము.

పల్లవి

ఈశ్వరుని మహిమ యెంతో బ్రహ్మానందము

అనుపల్లవి

సంతత మా సుందరేశుని స్వామిని ధ్యానించు వేళ॥ ఎంతో.

చరణములు

తంబూరా తాళ మృదంగములను జతచేసి ।
యంబికారమణేశుని, నాత్మలో ధ్యానించు వేళ॥ ఎంతో.

197. హిందూస్థానీ భైరవిరాగం - రూపకతాళము.

ఒకడే యుండెదేవుడు - ఉర్విమతము లెన్ని యున్న
ప్రకటితోద్భవాదికర్త - భరణహరణ భారభర్త॥ ఒకడే.

1. వారివారి రుచులబట్టి - వలచినా చెలవబట్టి
ధారుణ బహునామరూప - దారియైయున్నేగాని॥ ఒకడే.

2. యుగయుగముల నాటినుండి - జగములెగము లేలుచుండి
పగలు రేయిఁబరగువాడు-పరమశుభాకరుడు హరుడు॥ ఒకడే.

3. కనుగవ కిలగానరాక - క్షణము మనల విడిచిపోక
కనికరమున మనలగాచు - ఘనరూపుడు అరూపుడు॥ ఒకడే.

4 జనులు తనకు దెలుపకున్న - సకల మెరుగ గల్గువాడు
పనుల సుకృతపాపగతుల-పాయుకరయు న్యాయదాత॥ ఒకడే

198. సౌరాష్ట్రరాగము - త్రిపుటతాళము.

కల్లగాదు వినరయ్యా !

ఎల్లవస్తువులకు నిల్లయిన పరవస్తువు నుల్లమునందు
సంధిల్లఁజేయుట మేలు.

1. ఎల్లెడఁగన్నులు నెల్లెడమోములు నెల్లెడభుజములునీశునకుఁ.
2. ఎల్లెడఁగర్ణములెల్లెడఁ జరణములెల్లెడ గన్గొను నెల్లెడనుండుఁ.
3. ఎల్లవారల యుల్లములయం దెల్లపుడు వర్తిల్లుచును జగమె
గుణములనల్లు నాతఁడే వల్లభుండని యుల్లసిల్లుఁడు.

199. ధన్యాసిరాగము - ఆదితాళము.

జనన మేటికే మన జనన మేటికే.

అనుదినమును బురుషోత్తము నాత్మ భజన సేయకున్న.

1. ధన ఘనాది పాశమందుఁ దగులు వడక చిత్తశుద్ధి
దనర నాయనంతు మహిమఁగొనియాడి సుఖింపకున్న.
2. అవనిని చిఱుసుఖముల నమ్మి ఆత్మానందమును దెగడి
అవగుణమునఁ బాపకృత్యమందుఁ గుందు చుంటిమేని.
3. ఈడు జోడు లేక జగము లెల్ల పాలనంబు సేయు
తోడు నీడయైన మేటి తోయగాని డాయలేని.
4. తనదు పుత్రవాత్సల్యము పెనఁగొన భాసిల్లుచుండు
మనతండ్రిని జనవు మీఱఁ గనికౌఁగిటఁ జేర్పకున్న.
5. ఎల్లెడ విలసిల్లి సుధలు చల్లుచుఁ దనచల్లని కృప
నల్లన మన యుల్లములను గొల్లగొను నల్లయ్యఁగనని.

200. అఠాణారాగము - రూపకతాళము.

తెలియవలయుఁ దిరముగా !

తొలుతలేదిల మొదలుగ నలయొకండె కలఁడంచు !

1. తలంపనెసుతపంబుననె చరాచరము జగమెల్ల నలంత
లేకలరించె నఖిలేశుఁడు !

2. కలిగెనతనివలన సకలబలేంద్రియ ప్రాణంబులు నిలయు
నిలానలంబులును జలంబులును జదలునుతియు !

3. దలఁకివానివలననె కరువలియు మిత్త్రి వజ్రియురవిజ్వాల
నుండును స్వకృత్యములు సలుపుదురదెపరవస్తువు !

201. లలితరాగము - ఆదితాళము.

దొరకొనునే ఒరులకునిది !

స్థిరశాంతాంతః కరణుఁడగుచు దుశ్చరితములవలన
విరతిని జెందక !

1. దరహితరుచిరము లరసికొనుటు సుస్థిరమతులకు నాదరణీయంబటు.

2. పరహితకరతత్పరులకు మేలగు సురుచిరార్థులకు దురవాసంబది.

3. ధరణిలోన నెవ్వరి చరితములే కరణినుండు నాకరణివారిదగు.

4. పరమార్థము సచ్చరితులకగుఁగా వరసచరితులగు దురాత్ములకునది.

202. బ్యాగడరాగము - రూపకతాళము.

పల్లవి

నాన్యః పంథావిద్యతే అయనాయ నాన్యః పంథా విద్యతే.

అనుపల్లవి

యాన్యనవద్యాని కర్మాణి తాని
సేవితవ్యాని నో ఇతరాణి

చరణములు

1. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం
తథారసం నిత్య మగంధవచ్చ యత్
అనాద్యనంతం మహతఃపరం ధ్రువం
నిచాయ్య తన్మృత్యుముఖాత్ ప్రముచ్యతే.

2. నసందృశే తిష్ఠతి రూపమస్య
నచక్షుసా పశ్యతి కశ్చనైనం
హృదా మనీషా మనసాభిక్లృప్తః
యఏత ద్విదుర మృతాస్తేభవంతి

3. సఏషోంతర్హృదయ ఆకాశః
తస్మిన్నయం పురుషో మనోమయః
అమృతో హిరణ్మయ ఆకాశ శరీరం బ్రహ్మ
సత్యాత్మ ప్రాణా రామం మన ఆనందం.

203. ముఖారి - ఆదితాళము.

నిఖిలజగములేలువాఁడు - నిన్నునేలకుండునా?
నిఖిలమెఱుఁగుసర్వసాక్షి - నిన్ను నెఱుఁగకుండునా?
[నిఖిల॥

నిఖిలజీవరక్షకుండు - నిన్నుఁగావకుండునా?
నిఖిలభువననాయకుండు - నిన్నునడుపకుండునా? నిఖిల॥

నిఖిలమతనికి నప్పగించ నిన్ను మెచ్చకుండునా?
నిఖిలమతని దయాయేయనిన - నీకు దుఃఖముండునా? నిఖిల॥

నిండియంతట నుండువాఁడు - నీలోనుండకుండునా?
నిండుమదినితనిఁగొల్వ - నీకులోపముండునా? నిఖిల॥

204. ఆనందభైరవిరాగము - అట (చాపు) తాళము.

పోవుచున్నది చూడుఁడీ - బొందియోడ పయనమైవడి॥ పో.

పోవుచున్నది బొందియోడ - పొందుగ భవవార్ధిమీద
జీవుడనియెడు యాత్రికునితో - చిత్రమైన త్వరితగతితో॥ పో.

1. అవనిగాని పనులనాబడు - యలలసుడులనుఁ బడమ గడచుచు
ప్రవిమలాత్మ బోధయనియెడు - బలముగలచుక్కానుగలదై॥ పో.

2. ధరణివిషయ వాంఛలనియెడి - త్రాళ్లకట్లను దరినిఁ బెట్టి
పరమతత్త్వసంభమెత్తి - భక్తియను తెరచాపగట్టి॥ పో.

3. మూర్ఖ విశ్వాసంబులనియెడి - మూలదారుల వడులబడక
దీర్ఘదృష్టి గల్గిజ్ఞాన - దీపదంబుల గాలిబూని॥ పో.

4. చావుపుట్టుక లేమిలేని - జన్మభూమిగమ్య మెంది
జీవయాత్ర ముగియుతోడ - జీవనావలు మాయమాయెను॥ పో.

205. మధ్యమావతి - ఆదితాళము.

మరి రాదుర యీ - మానుషజన్మము
పరమపురుషుకృప - వలననె కలిగెను॥ మరి.

పరమేశుని కా - పరమాద్భుతముల
దరిసెన మొనరింపఁ - దిగుయంత్రం బిది॥ మరి.

పరిపరివిధములఁ బరులకు హితములఁ
దలినిజేయు సా - ధనరాజ మ్మిది॥ మరి.

ఘనసద్గుణమణి - గణము గడింపఁగ
మనకు లభించిన - మహితధన మ్మిది॥ మరి.

దేవుని జేర్పఁగ - జీవుని గొనిచను
దేవదత్తమగు - దివ్యరథం బిది॥ మరి.

కాని దీనిఁ జెడు - కార్యములం దిడు
వానిజన్మమిల - వ్యర్థము వ్యర్థము॥ మరి.

206. ఆరభిరాగము - రూపకతాళము.

మోదించివినరయ్యా—
ఆదరంబుతో బ్రహ్మ వాదులపలుకుల నా !
ఆనందమయుఁడైన వానివలన జగముగలిగె !
స్థానమందితుదనందె లీనంబగు జగ ?
వానిఁజెందలేక వాఙ్మానసములు మరలువాని
జ్ఞానంబుగలుగనెందు నేని భయముగల్గదు ?
వానిదె పరమానందము దానిలవములితరులందుఁ జీవులకును
రాపరవస్తువె ధ్యానమునకు నాస్పదంబు.

207. జంఝూటి - ఆదితాళము.

వదలి కుమార్గము - సన్మార్గమున్గన
వర్తిలుచుండవె - ఓమనసా
సదమలభక్తిని - స్వామిని గొలుచుచు
సౌఖ్యములందవె ఓమనసా॥ వదలి॥

సకలసుఖములు - సాధించుము భువిఁ
బహుళానందింపవె - ఓమనసా
సుకృతిదవాగ్నిని - మూఁడుచు నాపద
సుఖములందవె - ఓమనసా॥ వదలి॥

సత్యము నమ్మ - శ్రీమన్నారాయణుని
సతతమాలింగవె - ఓమనసా
సత్యవ్రతమున - నలిపెదనప్పుడె
భాగ్యముఁ జూపవె - ఓమనసా॥ వదలి॥

న్యాయమార్గ - ప్రాపము జగతిని
నమ్ముము నిశ్చయముగ - ఓమనసా
న్యాయము దప్పిన - నరకంబుగ భువి
నాఁడే మొఱుని - ఓమనసా॥ వదలి॥

సుగుణరత్నముల - సొగసుగఁ దాలిచి
శోభిలుచుండవె - ఓమనసా
అగణితగుణ గ - ణ్యాకరుఁడగు పర
మాత్ముని శరణము - వినుమనసా॥ వదలి॥

208. శంకరాభరణ రాగము - రూపక తాళము.

పల్లవి

సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మశాంతం శివ మానందం.

అనుపల్లవి

నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం
అత్యంత దీనాయ పరమం నిధానం.

చరణములు

1. ఏకో దేవ స్సర్వ భూతేషుగూఢః
సర్వవ్యాపీ సర్వ భూతాన్తరాత్మ
కర్మాధ్యక్షు స్సర్వ భూతాధివాసః
సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ.

2. అపాణి పాదో జవనో గ్రహీతా
పశ్యత్య చక్షు స్సశృణో త్యకర్ణః
సవేత్తి వేద్యన్నచ తస్యాస్తివేత్తా
తమాహురగ్రం పురుషం మహాంతం.

3. తేధ్యాన యోగాను గతా అపశ్యన్
దేవాత్మశక్తిం స్వగుణై ర్నిగూఢాం
యఃకారణాని నిఖిలాని తాని
కాలాత్మ యుక్తాన్యధి తిష్ఠ త్యేకః.

209. శ్యామరాగము - ఆదితాళము.

పల్లవి

శాంతములేక - సౌఖ్యములేదు-సారసదళనయనా॥

అనుపల్లవి

దాంతునికైన వేదాంతునికైన - శాంతములేక సౌఖ్యములేదు॥


చరణములు

1. దారసుతులు-ధనధాన్యములుండిన-సారెకు జపతపసంపదలుండిన॥

2. అగమశాస్త్రములన్నియు జదివిన - భాగవతులనుచు బాగుగ [వేరైన॥

3. యాగాది కర్మలు - అన్నియుజేసిన - బాగుగ సకల [హృద్భావము తెలిసిన॥





ధర్మోపదేశము.

210. కందార్థము - శంకరాభరణ రాగము.

ఎవనికి జగములు వడకును । నెవనికిఁ దపనుండు గాయు నేనికి వెరచుఁ - భువినిట్టి వానిమదిలోఁ । సవినయముగ భక్తిఁగొలిచి సంస్తుతించెదమా - దుశ్చరితలఁగొట్టివైచెదమా - ప్రవిమలుఁడగునట్టి బ్రహ్మస్వరూపుని - నవనిఁగొలిచినం గలుగు నలవడని సుఖము - సంస్తుతించెదమా.

211. దేశీయదర్బారు రాగము - ఆదితాళము.

గతి యని తలఁచితే కల్గునే భయము.

పతులకుఁబతి యాజీవులకు జీవిదేవతలకు పరమ దైవతమైనతఁడె !

1. అతనికిఁబతి యాక్షితి నతిశయుఁడును బ్రతియును బితయును వెదకినలేరు. !

2. శత్రులనీతని శక్తినతి కృతిబలము లద్భుతములు సహజముల తులితములైతగు !

3. నతఁడతనుండతఁ డయుండకరణుండత డింద్రియపతి జగతికినధిపతి కారణమని శ్రుతుఁడగునతని న్నుతియించుటయే హితము మనకతఁడు.

212. కాఫిరాగము - ఆదితాళము.

పల్లవి

పరమానందమునఁగోరు పరబ్రహ్మభజన నింపారు మనసా!

అనుపల్లవి

పరమభక్తుల గోష్ఠినిజేరు పాయని సత్యనిరతుఁడవై వేమారు.

చరణములు

1. స్థిరములుగావీ భోగానుభవములు
దేహముతోడి వైభవములు
నిరతము బాధించు బహుపాప భయములఁ
నీ కేలభ్రమయందు వలదిఁక భయములు

2. రేయుంబగలెడఁ బాయనిమేటి
సేయుము నెలకొల్పి తగువానిఁ
జేయుచు ధర్మానఁ జరియించి ముమ్మాటి
చిత్తము నిశ్చల స్థితినిల్వఁగనాటి.

3. అజ్ఞానాబ్ధి మునిఁగి దరిఁగాన
కలయుచు నున్నావటుగాన
ప్రజ్ఞానిధి కృపయగు నోడను దాన
పట్టుక చని జానతటిని సుఖాన.

213. పున్నాగవరాళి రాగము - త్రిపుటతాళము.

పండితు లెఱిఁగిన పరమార్థము
రెండొక్క గుహలోన నెండనీడలవలె నుండి
శుభము గొనుచునుండు ఖండితముగ

1. మండితమగు నొక్క ప్రమానున నిరతమునుండెడి పక్షులు రెండే గదా.

2. మొండైన రెక్కల దండితో సంగతి నొండొంటి నెడఁబాయకుండుఁగదా.

3. అండఁబాయకయందు ఫలము నొకండు మెసవుచునుండు రుచితో రెండవదిగొనకుండి మెఱయుచునుండునది యుద్దండమై తగు.

214. పంతువరాళిరాగము - అటతాళము.

బహ్వావలంబనం త్యక్త్వా మద్బుద్ధ్యే బ్రహ్మైవై కంజానీథ. పౌ
ఇహచేదవేదీ దథసత్యమస్తి
నచేదిహా వేదీన్మహతీవినష్టిః.

1. ఏకోవశీ, సర్వభూతాన్తరాత్మా,
ఏకంరూపంబహు ధాయఃకరోతి ;
తమాత్మస్థంయేను పశ్యన్తిధీరాః,
తేషాంసుఖంశాశ్వతం, నేతరేషాం.

2. నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం,
ఏకోబహూనాం యోవిదధాతి కామాన్;
తమాత్మస్థం యేనుపశ్యన్తి ధీరాః,
తేషాం శాన్తిశ్శాశ్వతీ, నేతరేషాం.

3. ఏకోవశీ, నిష్క్రియాణాం బహూనాం,
ఏకోబీజం బహుధాయః కరోతి,
తమాత్మస్థం యేనుపశ్యన్తి ధీరాః,
తేషాంసుఖం శాశ్వతం, నేతరేషాం.

2.5. మోహనరాగము — ఝంపతాళము.

పల్లవి.

బోధింపుఁడీ జనుల బోధింపుఁడీ!

అనుపల్లవి

బోధించి వారలఁ బురికొల్పుఁడీ!

చరణములు

1. ధృతినేక మేవాద్వితీయ మ్మనెడుసత్య
మతధర్మ మెఱుఁగని మానవులకు మీరు.

2. పరఁగ నహింసా పరమోధర్మ యను
పరమ వాక్యము మఱచు పర బాధకులను.

3. సత్యంవద యను సద్భాషితము మఱచి
నిత్యమసత్యోక్తి నిరతులైన వారి.

216. అఠాణా రాగము - ఝాపుతాళము.

పల్లవి

భజన సేయఁగ రాదేమో మనసా బ్రహ్మము సర్వాంతర్యామిన్.

అనుపల్లవి

నిజరూపము నెఱింగి నిర్మల చిత్తవై
సుజనోపేక్షయు ధర్మగుణమును వహించి

చరణములు

1. పుడమిభూతముల కెల్లెడ నాహారాదుల
నిడుచుఁ జేరిమి వాని నెడఁబాయఁడఁటనే
కడు వగనైనను గలిమి లేములనైన
విడువక యుండటె వెతల దీర్చునఁటనే.

2. శరణన్న వారిని చనవు మీఱఁగ నెంతో
సరసతఁ బ్రోచెడి సాదరుఁడఁటనే
నిరుపమ శుభకీర్తి నెరయ లోకుల కెల్ల
బరమ కృపాళుఁడై పరఁగు తండ్రియఁటనే.

3. జగదైక పోషణు సత్యసభాషణు
వినయ విహిత జనేతర భీషణు
అగణిత ఘోరపాపాంబుధి శోషణు
సుగుణ విభూషణు సుజనైకపోషణుః.

217. సురటిరాగము - త్రిపుట తాళ.

పల్లవి

భజియింపవే మే ఆనందనిలయుని
భక్తితో నో మానసా !

అనుపల్లవి

అజుఁడునరూపుఁ డనంతుఁడై నను భువి
నందఱ యెడల వెల్గొందు నానందుని.

చరణములు

1. నిఖిల హేయ ప్రత్యనీక స్వరూపుని
నిత్య మంగళ గుణా నీక నిక్షేపుని
అఖిల లోకో దయ పాలన శీలుని
అంచిత నిరతిశ యానంద శీలుని.

2. భూషణ దూషణ ములను బాటించి సం
తోష ద్వేషాదుల గాసి నొందెద వేల
శేషత్వమును దాల్చి స్థిరభక్తి యుక్తమ
నీష నీశ్వర పాద నీరజముల నెంచి.

3. దురభిమానము లను దొరవులలోఁ బడి
పొరలుచు నసువుల బోఁగొట్టుకొనెదేల
పరమార్థ మెదనుంచి పాశములను ద్రెంచి
పరమదయాళు నభయము వేడవదేమె.

218. హిందూస్థానీ కాఫీరాగము - ఆదితాళము.

పల్లవి

భేదంబేమిటికి - పృథ్వీతలము నీ - బహుకుల మతముల
వాదంబును ప్రతివాదంబు సదా-వ్యర్థవివాద నిరర్థకమేయగు॥ భే॥

చరణములు

1. ఎల్ల సృష్టికిని యీశ్వరుడొకడే - హేతుభూతమహామాతయెగాక
కల్లగాదు మనమెల్లరమునొక-తల్లి గనినసంతానమెయగుదుము॥ భే॥

2. దేహకర్మములు దేశధర్మములు - వేషభాషలును వివిధములైనను
ఐహికంబుల నాముష్మికముల-నందరు నొకగతినందెదువారలె॥ భే॥

3. బంగర మొకటియె బహుభూషణముల - పాలునొకటియే [పశుభేదంబులు,
సంగతి తెలిసిన సత్యంబొకటియె-సర్వమతమ్ములమూలాధారము॥ భే॥

4. ఏకవృక్ష సంవాసముచేయుచు - నెన్నోతెరంగుల విహగములుండిన
ఏకదైవ సంరక్షణమునసే - యెల్ల జీవులును జీవించునుగద॥ భే॥

29. ముఖారి రాగము - రూపక తాళము.

పల్లవి

వినుఁడిహితముగానుఁడి - ఘనవిభునినెఱి మార్గమునుగనుఁడి॥   వినుఁడి॥

అనుపల్లవి

ఘనుఁడగుమనజనకునితోఁ - జనువుఁగల్గక మనుటయుఁదగదిఁక॥   వినుఁడి॥

చరణములు

జననకాలమునశిశువులఁ - దనయుఁడని ప్రేమఁగల్గఁ ।
జనఁగఁజనఁగఁదల్లిదండ్రులు - మనసుగలబంధులను ద్వేషింతును ।
పనుపుగనాస్తిలోకము - తనదానిక్కినొక్కట్టిగాఁగను।
మనమున నెఱుఁగకోనక - మనుజుఁడనఁగఁదగదుగనుక॥   వినుఁడి॥

లోకంబునఁ బ్రేమింపని - నేకములిడుములతోడను।
గాకవానిపాటింపక - కరుణమదినిబూనిమోచింపక ।
లోకనాథుఁడేఁడుకొనిన - నేకొఱంతయులేదుగాన।
నీకలుషప్రవృత్తివీడుఁడు - ఆకరుణానిధివేఁడుఁడు॥   వినుఁడి॥

దేహంబేస్థిరమనుచు - దృఢముగమదినెంచుకొనుచు ।
సాహసించిచరియించుచుఁ - జనకనెవరుమనిరిభువిని ।
మోహాదులతోఁగూడక - ముక్తిమార్గమునుజాడక ।
స్నేహభావమునువీడక - చెడుటమనకుఁదగదుగనుక॥   వినుఁడి॥

220. మోహనరాగము - ఆదితాళము.

పల్లవి

వలపు వలన వచ్చునా! మా సామి! నీతలంపు వదల వచ్చునా!

అనుపల్లవి

ఇలలోన మా మనములను దెలిసి లీలఁ
గలిసి చిత్సుఖమును గరుణించు నట్టినీ.

చరణములు

1. మోహనము మీరు నీ
దలఁచిన నీ నేమా
నల నీ గుణగాథ
గలిగిన నాఁటి సు

చేతల నేవేళఁ
పులకరించె నంగాల
వాక్సుధమును గ్రోలఁ
ఖమ్ము చెప్ప నీపాల.

2. తెలిసెడి ధనమునఁ
వలన మామీఁద నీ
వలచి వేఁడితి మిఁక
సులభుఁడ వయి సుమ్ము

జరిపిన నేరమి
వలుకఁ జెందకుసుమి
వచ్చి లాలింపుమి
సాలసిరియే లేదు సామి.

3. నిలుపరాని ప్రేమ
చెలువుఁడ! నమ్మని
బలిమి గౌఁగిటఁ జేర్చి
వెలసిన నాఁటి నే

చెన్నైన సముఁగూడు
చేరి మ్రొక్కినవాఁడు
పాయక తమిఁ దీర్చి
డ్కల చెప్ప నీ మేటి.

221. నారాయణిరాగము - రూపకతాళము.

పల్లవి

సత్యమును వినరే భగవాదాజ్ఞా కృత్యమును గనరే.

అనుపల్లవి

నిత్యనిర్గుణ సత్స్వరూపుఁడు నిఖిల లోక శరణుఁ డంచిత సత్య సంకల్పుండునా నొక సామి యెల్లెడ వెలుగువాఁడను.

చరణములు

1. యుక్తమున వెలసి ఘోషించెను వేదోక్తులను దెలిసి భక్తవరదుఁడు పరమపురుషుఁడు ముక్తిదాయకుఁ డొక్కఁ డద్భుత శక్తుఁడై జీవరాసుల నాసక్తితోడ భరించువాఁడను.

2. మంగళము సెలఁగ మోహకర్మాది సంగములతొలఁగ అంతర హితవినిర్మలాత్ముని అఖిల సద్గుణ నిధిని బ్రీతియొసంగ మనకో రికలు నీడేరంగ మననము చేయఁదగునను.

3. నిక్కము వచింపరే ధర్మ మెఱిఁగి చక్కన చరింపరే మక్కువను సోదరులటంచును మహిజనంబులఁ దఃపరే యిఁక నెక్కడో ధర్మంబు లేదని మొదను దృఢముగ నమ్మరే యను.

222. శంకరాభరణరాగము - ఏక తాళము.

పల్లవి

హితులారా! వినుఁడీ మాటలు.

అనుపల్లవి

స్నేహితులారా! నమ్ముఁడీ సత్యము నెప్పుడు.

చరణములు

1. ఈశుఁడొక్కఁడే యుండు నిజము స
ర్వేశుఁడు లేక యీ సృష్టి సాధ్యము
ఈశుఁ దలఁచుట సహజము గన
నేశుఁడు లేక యేదియు లేదు నిజము.

2. అందఱి నుతిని తనయులము గాన
పొందుగా వానిని సన్నుతిఁ గొలువవలెను
ఎందు నుండు వని యెఱుఁగుదము గాన
మందముగా వాని నాశ్రయించెదము.

3. మనుజు లందఱు సహోదరులు గాన
తనయుల మన్యోన్య ప్రీతి సాగెదము
పనిఁబూని ప్రభుని వేఁడెదము వాని
మన ముప్పతిల్ల మన్నించి సాఁకెదను.


4. శరణన క్షమియించు వినరే యీ
నెరవుఁ దెలియని వారికిని జెప్పి మనరే
పరుఁడు దయాపరుఁడు గనరే వాని నే
మరక కొలుచు సత్పథమునఁ జనరే.

5. పరులకు హితము చేయుచును పర
తరుణులఁ జూడుఁడి తల్లిపోలికను
మఱచి స్వార్థాభిమానమును, నిత్య
పరమ జీవన చింత ప్రభు సేవగనుఁడీ.

6. పామరులఁజేర్చి మీరిలను మన
సామిట్టివాఁడని చాటరే చాల
స్వామి పరతయె బ్రాహ్మమతము దాని
ప్రేమవ్యాప్తము చేయుటయె భక్తహితము.

7. నిక్కమే జన్మమవును గాదా మన
దిక్కు జగన్నాథుఁడై యుండ లేదా
అక్కట యిది తెలియ రాదా ఒక్క
గ్రుక్కప్రాణము దాని గుర్తించరాదా.





223. భూపాళ రాగము - [illegible] తాళము.

పల్లవి.

మనసా! మేలుకో

అనుపల్లవి.

మేలుకో మనసా! [illegible] మేలుకో మనసా! మేలుకో
మేలుకో యజ్ఞానపు [illegible]
నిద్రించకవు మేలుకో.

చరణములు

1. సకలలోకములకు స్వామియొక్క[illegible], [illegible] మేలుకో। అకలంకస్వరూపు [illegible] యిదె మాకుం మేలుకో.
2. ఏకదేవాద్వితీయ [illegible] మేలుకో। లోకేశమమ్మేల రక్షింపని[illegible] మేలుకో.
3. నాన్యఃపంథా విద్యతే అయనాయగాని, [illegible] మే లుకో। [illegible] మేలుకో.

4. మోహనమ్మికలను మంచుబోల్చు నేల, ముందఱ వ్రాలెడి మేలుకో ।
గాఢాంధకారంబగు అజ్ఞానంబిల, కదలకుదిగఁ బ్రాఁకె మేలుకో.

5. నానారీతులను నత్యుత్తములు తెల్ల నయ్యెడు వేళాయె మేలుకో ।
తానె బ్రహ్మమను తలఁపుల దీపముల, తనుకుత నొప్పెడి వేళ మేలుకో.

6. నిజముగా సుబుద్ధి నీ జనము తెలిపెద, నింకనయినఁ జూడ మేలుకో ।
సుజనులకిల నెల్లసంతోషకరమగు, సుజ్ఞానార్కుఁడుదయించె
మేలుకో.

224. బిల్హారిరాగము - త్రిపుటతాళము.

మేలుకో నిదురింపక - సమయంబు గాదిది - మేలుకో నిదురింపక॥ మే

1. మేలుకొనుమీ, బ్రహ్మవీరుడ - మేలుకొను మీ బ్రహ్మయోధుడ
మేలుకో రణరంగమునకును - బోయి పోరఁగ॥ మేలుకో.

2. సత్యమునకై ధర్మమునకై - శాశ్వతంబగు పదవికై
సమరమున ప్రాణంబొసంగిరి - వీరులయ్యిరి వేగమె॥ మేలుకో.

3. పోవువారలఁ జూచి హృదయము - మంచు మరిమరి క్రుంద నేల
పోవ నొక్కఁడవంచు - భీరుని - పోల్కి భీతినిఁ జెంద నేల॥ మే.

4. ప్రణయ భేరీగవమువలె - యీశ్వరుని వాణిని వినుము నీలో
ప్రముదోత్సాహంబు నందుము - ప్రాణముల నర్పింపరమ్ము॥ మే.

225. కల్యాణిరాగము - ఆదితాళము.

మేలుకో మేలుకో ప్రియసోదరా.

శుభముహూర్తము సుదినము వేగరావేమోయి ! మే॥

1. కరుణారుణోదయ కాంతులంతటవ్యాపించె
కనులపండువుగాను కాంచలేవో సోదరా ?
కలుషములగాల్చవేమి కంఠమెత్తిపాడవేమి ?
సర్వదోషహరమోహనుని సంస్తుతింపుమీ ! ॥ మే॥

2. త్రిభువనవాహిని ప్రేమమందాకిని
హృదయాంతరాళముల పొంగిప్రవహించెను
స్నానమొనరింపవేమి సాష్టాంగపడవేమి ?
సర్వమంగళాలయుని సంస్తుతింపుమీ॥ మే॥

3. పక్షులు మధురగతుల పాడుమహామంత్రము
బ్రహ్మకృపాహి కేవలమ్ సోదరీసోదరా !
శరణమంచువేడవేమి చరణములవ్రాలవేమి ?
సర్వశోకనివారకుని సంస్తుతింపుమీ ! ॥ మే॥

4. ప్రభుసందర్శమున పాపములు బ్రద్దలగును
బ్రతుకుసార్థకమగును ఎరుగవేమొసోదరా ?
ప్రాణకాంతుని జేరవేమి ప్రాణములర్పింపవేమి
సర్వశుభదాయకుని సంస్తుతింపుమీ॥ మే॥

౯. దివ్యనామగానామృత ప్రేమరాగభక్తిదయా
నవ్యముక్తిరందధారా గ్రోలర మ్మాసోదరా !
పాపీతాపీరావోయి బ్రహ్మానందమందవోయి ?
స్వాంతమునచింతమాని శాంతినొందుమి॥ కే।

(అజ్ఞాన నిద్రాప్రబోధము)

(ఆత్మ విషయము)

226. భూపాళ రాగము - ఝాంపతాళము.

ఇపుడైన మేల్కొన - వేమే మనసా
కృపబ్రాహ్మ బోధయన్ - కోడికూ యఁగవిని॥ ఇ॥

1. చెడువమ్మ కములను - చీఁకటిలోఁబడి।
ఒడలెఱుఁగనినిద్ర - నుంటివిం కనకట ! ॥ ఇ॥

2. సమభావ ప్రేమాది - సద్వాయువులువీవ।
క్రమభక్తి రవిబుద్ధి - గగనవీధిని వెల్గ॥ ఇ॥

3. పవనాగ్ని జలముఖ - పరిచర నివహుఁడై।
భువనేశుఁడెల్లెడఁ - బొడమాపు చుండెఁగ॥ ఇ॥

4. ప్రజ్ఞానప్రసంగాలు - ప్రాప్తాత తరుణమున
తజ్ఞులందరిఁబోలె - ధన్యజీవిత మొందు॥ ఇ॥

227. ఆది తాళము.

బ్రహ్మనాం, భోనా, నేతా — బోలో సౌభరాం ।
బ్రహ్మనంద మొతేసాబ — గొరానా మొుగాన్॥ బ్రహ్మనాం॥

1. పారసీకి బాత్రకొబ — నిరాపద ఘవ
బహాకొకృపా [illegible] — పునహో నాయానే
మోజిరే — అగతాగ ప్రాణమిాయ — [illegible]
పుష్పంబాలిదిమ్యు — బాగిరు ఆనంద
బోలోబాసి ప్రాణరాం — బాయిబాయ
బాయే ప్రాణరాం॥ బ్రహ్మనాం.

2. దెకదెకొ కిస్మంబాయే — బ్రహ్మనంద
మాటిలో — పశుపక్షి తమాట బ్రహ్మ
నాంగాయలో — నారొనాకి సాం[illegible]
తొభజోన — ప్రాణఘుమొకొబ
బాగియ్యా ఆనంద — బోలోబాయే
ప్రాణరాం — బాయే బాయే బాయే
ప్రాణరాం॥ బ్రహ్మనాం.





228. ధన్యాసిరాగము - ఏకతాళము.

ప్రభాతసమయ - ప్రణామమిదిగో
ప్రభోశుభోదయ - ప్రాణప్రదహో॥ ప్రభాత.

1. ధారుణ్యాశ్రిత - ధర్మకర్మగత
నీరసహారసుఖ - నిద్రాప్రదహో॥ ప్రభాత.

2. అంగాంగినివ - పోవన జీవన
భంగాపాయవి - భంగాహో॥ ప్రభాత.

3. శాసితనానా - జంతువితానా
వాసితభువన - భవనేశాహో॥ ప్రభాత.

4. వంధ్యగుణాఖిల - వరదాజ్ఞానజ
మాంధ్యతి మిరహార - మార్తాండాహో॥ ప్రభాత.

229. పంతువరాళి - చాపు.

1. ప్రాతఃకాలం బయ్యె - భక్తులారా లేరా
స్తుతుల పాడింతము - శ్రీకరుఁదలచి స్తుతులఁ బాడింతము ||ప్రా||

2. రాతిరి గడచెరా - భానుండు గనిపించి
ప్రీతి నెంతయుఁ జూపెను - ప్రాణులకును సుఖప్రదుఁడు
ప్రీతి నెంతయుఁ జూపెను ||ప్రాత||

3. బడలియుండినమన యొడలికి బలమును
గడుఁ దయతోడఁ గూర్చెను - కరుణాసింధు
కడుఁ దయతోడఁ గూర్చెను ||ప్రాత||

4. మందమందమ్ముగ మారుతమ్ము సొల్ప
సందడి తేపంగను - ఆనందజలధి యందలి తేపంగను||

5. ఇంపుగఁ గూయుచు - పాప్పకలు దెల్పఁ
బంపెఁ బిట్టలగుంపుల - ప్రాణేశుఁడు పంపెఁ బిట్టల
గుంపుల||

6. చిమ్మచీఁకటి మున్గి - చెన్ను తప్పినభూమిని
గ్రమ్మఱ వెలిఁగించెను - కమనీయకీర్తి గ్రమ్మఱ వెలిఁగించెను||

7. చేతనాత్మకములై - చెలఁగంగఁ జొచ్చెను
భూతజాలములెల్లను - భువనేశుదయను భూతజాలము
లెల్లను||

8. ఆలసింపకుండ — అస్తమింపగా లెండు
ఆలించి సేవింతము — ఆ ప్రభు నాజ్ఞ ఆలించి సేవింతము
॥ప్రా॥

230. పంతువరాళి — చాపు.

1. ప్రాతఃకాలంబున — క్రీస్తుల స్మరియించి
పగ మేశు నుతియింతము — పాపముల్బాప
(భక్తిని గొల్వ) (సేవలో మెలగ)
పగ మేశు నుతియింతము॥ ప్రాతః॥

2. బుద్ధుని తపమును — భక్తితో మదినెంచి
సద్ధర్మ మగపొందము — శాక్యునిదలచి
సద్ధర్మ మగపొందము ॥ప్రాతః॥

3. తండ్రిని జూపిన దాసుడా యేసుని
తప్పక స్మరియింతము — తప్పులమాపి
తప్పక స్మరియింతము ॥ప్రాతః॥

4. మహాత్మను మదినెంచి — మంచితనమున మనము
మనయాశ కొల్పింతము — మనదేశ జనుల
మనయాశ కొల్పింతము ॥ప్రాతః॥

5. రామమోహను దలచి — గంటిల్లగా నేడు
రాజరాజును గొలుతము — నిరతము మనము
(అందరగూడి) రాజరాజును గొలుతము॥ ప్రాతః॥

6. ధ్యానాసక్తుడైన - దేవేంద్రనాథుని
ధ్యానమార్గము గందము - తద్దయు మనము
(న్యాయమున మెలగి) పరమేశు ధ్యానింతము॥ ప్రా॥

7. బ్రహ్మానందుని మనము - భక్తితో మదినెంచి
భక్తిని చవిగందము - భయమునువీడి
(పరమేశు జేరి) (భ్రాంతినిమాని)
శక్తుల నర్పింతము॥ ప్రాతః॥

8. శివనాథయోధుని - (సాధనమార్గమున) సాహసమును గల్గి
స్థయిర్యముతో వర్తింతము - శీఘ్రమున మనము
స్థయిర్యముతో వర్తింతము॥ ప్రాతః॥

9. వీరుడౌ మనదేశ - వీరేశలింగమును
పరమభక్తితో దలతము - పురుషులరీతి
పరువుతో వర్తింతము॥ ప్రాతః॥

10. ఆచార్యత్రయమును - ఆదరమున మనము
ప్రచురింప బూనుదము - భక్తితోనికను
(ప్రణతులసల్పి) ప్రచురింపబూనుదము॥ ప్రాతః॥

11. చైతన్య దేవుని - సంస్మరణమొనరించి
సాష్టాంగ మొనరింతము - సర్వేశు కడను
(సద్భక్తిగొల్ప) (సంకీర్తనల్ సల్పి)
సాష్టాంగ మొనరింతము॥ ప్రాతః॥

12. నారద ప్రహ్లాద - పరాశరాద్యుల
భక్తితో నుతిజేతము - ప్రభువును జేరి
రక్తితో గీర్తింతము॥ ప్రాత॥

13. బాలధ్రువు దలచి - సామగర్వము మాని
బాగుగా పాడుదము - భక్తితో మనము
బాగుగ పాడుదము॥ ప్రాత॥

14. శత్రుసైన్యమునందు - స్వామిని జూచిన
సాధుభీష్ముని దలతము - చక్కగా మనము
శత్రుదేవుని గొలుతము॥ ప్రాత॥

15. నానక, కబీర, దాదుతుకారాముల
నిత్యము మదిదలతము - నేర్పుతో మనము
నామము పాడుదము॥ ప్రాత॥

16. వేదంగోసానాథ - భక్తిమతల్లుల
ప్రేమతో కీర్తింతము - ప్రభువును దలచి
ప్రణయపు భక్తినిగొల్తము॥ ప్రాత॥

17. మీరాబాయిని నెంచి - మధురముగా మనము
పతిభక్తి ప్రార్థింతము - హృదయేశు దలచి
ప్రణయముల సల్పుదము॥ ప్రాత॥

18. భక్తవత్సలుడగు - భగవంతు మదిదలచి
బాగుగా పాడుదము - భక్తితో మనము
భక్తుల మదిదలతము॥ ప్రాత॥

231. సూ. మాయామాళవగౌళ - ఏక తాళము.

మధుర ప్రభాతమున - మాతను దర్శించి
మది ప్రేమ రంజిల్ల - మేళనసుగుదము॥ మధుర॥

తల్లిని నాశ్రయించి - తప్పులబోనాడి
యుల్లమునందున - సంతోషించుదము॥ మధు॥

అమ్మాయమ్మాయని - యాదరమున మనము
నర్మిలి సల్పుచు - నయముతో బాడుదము॥ మధు॥

ఆయమవాణివిని - ఆశ్రయమును జేరి
పాయని భక్తితో - పొగడుచునుందము॥ మధు॥

పాపము ల్బాగద్రోలి - భక్తిని సాగనొల్పి
తాపము ల్పమయింప - తగు శ్రద్ధబూనుదము॥ మధు॥

ఆమెయే గతిమనకు - ఆశ్రయమామెయే
ఆమెయే మోక్షము - ఆనందమామెయే॥ మధు॥

సంపదయామెయే - సౌభాగ్యమామెయే
ఇంపగునీమహిని - ఐశ్వర్యమామెయే॥ మధు॥

232. కన్నడ - ఏక తాళము.

సమయమిదే స్వామి! చల్లగా కావుమి ॥స॥
సమయము కనిపెట్టి - సంతస మొసగుమి ॥స॥

సుప్రభాతమునందు - సోదరీ సోదరుల్
అప్రమేయుడా నీదు - ఆశీసు వేడగా ॥స॥

శాశ్వతమయినట్టి - సకల సంస్థలకును
విశ్వమందిర ! నీవే - విమలసుప్రసాదివి ॥స॥

భక్తులందరగూడి — భజనలు సల్పగ
రక్తిమీరగ నీవు - రంజిల్లుచుందువు ॥స॥

ప్రేమతో గొల్తుము - ప్రియమున నీకోసము
అమరజీవన మిచ్చి - ఆదరింతువనుచు ॥స॥

ఆనందమిమ్మ గోరి - అందగ జేర్తుము
ఆనందనిధి నీవని - గానాలయమందున ॥స॥

233. భూపాళి - రాగము - చాపుతాళము

ప. సుజనులారా లెండు - సుషుప్తి విడువుండు ।

అ. ప॥ భజియింతము సమయంబు — పరమేశు నిరతంబు

వృజినంబులపోగును - విభుదయ గలుగును॥


1. శుభవేళ సమున్నత - సూర్యోదయంబయి
ప్రవిమలగురుబోధ — ప్రభగల్గు తరిగల్గు॥

2. నింద్యమోహాంబను - నిబిడాంధకారంబు ।
వంద్యజ్ఞానానంద - వరతేజముల రాయ॥

3. నానావమతభేద - నక్షత్రరాసులు ।
మానసాకాశాన - మాయమయ్యెడి నింక॥

4. ఘనపరోపకార - కార్యకృత్యంబుల ।
అనఘమతులమయి - యాచరింపగవలె॥





234. భూపాళ రాగము - అట తాళము.

పల్లవి

ఆరంభమాయె - శోభారంభమాయె

అనుపల్లవి

కారుణ్యమయుని - శుభదినోత్సవలీల॥ ఆ.

చరణములు

1. ఉదయించె హరిమరి యొకసారి శుభకారి
వెదజల్లె నిజతేజో విభవముల్ దశదిశల॥ ఆ.

2. చీకటి తెరచాటు చిత్రశేఖుల రాశి
సాకార ప్రపంచాల జగతిచ్చె కృతిమాత॥ ఆ.

3. పొందిని ద్రుగనీరు పూర్ణాను గ్రహమున
బొందిసుఖంబొంది పోలుపొందు నిలజీవి॥ ఆ.

4. ప్రభవించె క్షితినాద బ్రహ్మైకం బంచేదో
త్రిభువనాం తర్గత దివ్యగాన ముభాతి॥ ఆ.

2[illegible]5. భూపాళరాగము - రూపకతాళము.

పల్లవి

ఉదయకాల వందనమిదె - ఓప్రభూ నీవు గైకొనఁగదే

అనుపల్లవి

సదమలమతి - నీపాద కమలములకుఁ జేతు న॥


చరణములు

1. ఒదలకుఁగక నీవుఁ బ్రోవ - నుండెదను నీవు రాత్రిని
యిహమలఁబడ నీకరుణను - నెంతయుదయుఁ గావవే॥

2. ఇప్పుడునామున దేహమీయుడు - నెల్లపనులున్నను
తప్పులెగలు నడగించి - తండ్రి దయఁ గావవే॥

3. ఏమిపనులు నాకుప్రతుకు - నెందు నేఁటిల నున్నను
స్వామినిన్ను మరువరాని - స్వాంతమునుదయ సేయవే॥





236. జంఝూటి రాగము - ఆదితాళము.

ఆహా హా నీదయ - యాశ్చర్య మేశా॥ ఆ.

ఆహార ప్రదుండివై యఖిలజం - తువుల॥ ఆ.

1. గగనచరంబులౌ - ఖగసంతతులకు

పగలురే యినిడుదు - బహువిధ ఫలముల్॥ ఆ.

2. ధరణిచరంబులౌ - నగమృగాదులకుఁ

సరగున భుక్తుల - సమకూర్చు ప్రభుడా॥ ఆ.

3. అఖిలభూమికిలోన - నంబోధి లోన

సుఖముజీవులకిచ్చు - శుభదాత నీవు॥ ఆ.

4. బహువిధ రుచికర - పదార్థములను

ఆహారమా మనుమాకు - ననుగ్రహింతువు. ఆ.

237. శ్రీరాగము - ఏకతాళము.

పల్లవి

శ్రీగురోః శ్రితజనపాలా - స్వప్రకృతిలక్షణ ప్రతిపాదనమార్గా।

అనుపల్లవి

కాశీభోజన ... - ... పదప్రాప్తం

చరణములు

1. తారక నిశ్చల ... గద్యాలు - ... ఇదం ...దం।
పావనకీర్తి భగవాద్యర్థం - ప్రాణాధారం భవతు సదా మే॥

2. సకలసుగుణగణ సంపద్యుక్తః - ... సమృద్ధ ...తత్।
ప్రకటితపదార్థ ...ముఖార్థం - ప్రాణాధారం భవతు సదా మే॥

3. మయా కృతభక్తి ... గృహీతం - ... పాదం।
భయానువ్యాధేః పరిహారణార్థం - ప్రాణాధారం భవతు సదా మే॥





238. కురంజి - ఆది తాళము.

సంజ యెంతయు మంచి - సమయము కాదా
ప్రాంజలిఁ గూర్చి ప్రభు - ప్రార్థన సలుప ||సంజ||
మంజులఫణితిని - మంగళకీర్తనల
భంజను భక్తజన - రంజనుఁ బాడ ||సంజ||
శాంతుఁడై రవి యస్త - శైలమునకుఁ జేర
శాంతి గొల్పునుగద - స్వాంతములకును ||సంజ||
పంకజాతమ్ములు - భక్తిని దల వంచి
సంకటహరునకు - సలుపు నమస్కృతి ||సంజ||
చుక్కలు నింగిపై - నెక్కి రమ్యంబుగను
చుక్కపతితో విభు - మహిమను జాటు ||సంజ||
మాని రొదలు పక్షుల్ - మౌనముతో నిద్ర
ధ్యాన మొనర్చును - దమతమగూండ్ల ||సంజ||
కామక్రోధాదులు - గర్వ మడిగి మన
స్వామిని సేవింప - సాయంసమయాన ||సంజ||

239. బేహాగ్ - ఝాపు.

పల్లవి.

సంధ్యోపాసన మొనరింతము
సాధు జనులార శ్రద్ధతో

అనుపల్లవి

సంధ్యవేళల సకల ప్రాణులు
సంతసించుచు నుండగా ॥సంధ్యో॥

చరణములు

వెతకి వేసరి గూడు జేరిన
విహగదంపతి చయముతో
మధ్యమధ్యను కీటకావలి
మధుర ఝంకృతి సల్పగా ॥సంధ్యో॥
తళుకు తళుకని మెరయుచుండెడి
తారా గణముల తోడను
మెలకువతో మతి మేలమాడెడి
మింటిగ్రహముల తోడను ॥సంధ్యో॥
సర్వమునుమది శాంతి గోరెడి
సంధ్యా రాగము నందున
సర్వ విధములస్తుతు లొనర్తము
శాంతిరూపునిసర్వదా ॥సంధ్యో॥

240. భైరవిరాగము - రూపకతాళము.


పల్లవి

సాయంతన సమయమున - సాష్టాంగంబిదె గైకొనవే॥

చరణములు

1. పరమకృపాకలితుడవై - పవలెల్లను మముఁ బ్రోచుట
నిరపాయము గనుగడచెను - నేటిదినము. సర్వేశ్వర॥
2. పొట్టపోసికొనుట కొరకుఁ - బిట్టలవలె సంచరించి।
తుట్టతుదను నీ సన్నిధి - దోసిలొగ్గుచుంటిమయ్య॥
3. పాటునకీ వొసగినకర — పదముఖ పరికరములతోడఁ
చేటుఁ జెందకుండ నీదు - చింతనంబుఁ జేతుమయ్య॥
4. నేటిరాత్రి మమ్మునెల్ల - నిద్రపుచ్చి సౌఖ్యమిచ్చి
సాటిలేని నీదయా - సాగరమున దేల్చుమయ్య॥





నూతనగృహ ప్రవేశసమయము గీతములు.

241. బేహాగ్ రాగము - ఆదితాళము.

పల్లవి

శుభగృహ ప్రవేశ స్తుతులను గొనవే

అనుపల్లవి

త్రిభువన గృహశోధి దేవదయానిధి॥ శుభ.

చరణములు

1. భువనాండంబుల భూరిగృహంబుల ।
అవిరళ గతిఁజేయు నతులశిల్పివీవె॥ శుభ.

2. ఆత్మకు గృహమగు అలరు దేహముల
ఆత్మదేహాధార నాలయుండీవే॥ శుభ.

3. నూతనగృహమున ఖ్యాతిగ నుండెదము ।
పూతగృహస్థుల భువిసదా బ్రోవవే॥ శుభ.

4 ఈశుభకృతికిటు నెలకువచ్చువారి ।
వారికిఁగావలె వరములొసంగవె॥ శుభ.

242. నవరోజు రాగము - చాపు తాళము.

పల్లవి


నీకు కరుణను నూత్నముగను నిర్మితించిన భవనము ।


అనుపల్లవి

సాదరంబుగ (దత్స్వ) నిలయము గాఁపవే పరమేశ్వరా॥ నీకు.

చరణములు

1. విశ్వమందిగ స్థిరనివాసా విశ్వపాలక పావనా ।
   శాశ్వతంబుగ నీగృహంబుల జాలఁ గాలగ జేయవే॥ నీకు.
2. ఆలుబిడ్డల తోడఁ గాపుర మింపుగాంచు గృహస్థునిన్ ।
   గాలమెల్లను గరుణఁ బ్రోవవె కష్టలేశము లేకను॥ నీకు.
3. ఆయురారోగ్యములొసఁగుచు నఖిలసౌఖ్యముల నొసఁగుచు ।
   నీయపారకృపారసంబున నిర్భయంబుగఁ బెంచవే॥ నీకు.





శిశూదయ సమయ కీర్తనలు.

243. ఆనందభైరవి రాగము - చాపుతాళము.

పల్లవి

ఆనందమానంద - మగు శిశూదయము

(మర్త్యభణోదయము.)

అనుపల్లవి

ఆనందసమయము - అతులశోభామయము॥ ఆనం.

చరణములు

1. పరమేశా తవప్రేమా పావనా చిహ్నము
సురుచిర వరశిశు సుందర జన్మము॥ ఆనం.

2. మాతా పితాశ్రిత మహితార్య గ్రాహ్యము
జ్ఞాతాద్భుతతవ సంకల్ప బాహ్యము॥ ఆనం.

3. ధన్యరూపాంచిత - తావక-గేహము
మాన్య విమలనవ మానవ దేహము॥ ఆనం.

4. సకలార్ధ చైతన్య జంగమ కావ్యము
ప్రకటితమాతృప్రాహ - భక్తసంసేవ్యము॥ ఆనం.

244. కల్యాణిరాగము - అటతాళము.

పల్లవి

శాశ్వత కృపాదివ్యానుభవము వెల్లడాయె యీ శిశుగర్భ జన్మము,


అనుపల్లవి

శాశ్వతానందుడౌ జగదేక జనకుడు
నిత్యుడు తా క్రీస్తు వివిధ స్పష్టుల జీవము.

చరణములు

1. దంపతుల పుణ్యఫలము పావనము ఇహపరసుఖసాధనము
సాదరానురాగ సంపూర్ణ భాగ్యము
క్షేమాపహారణము పాపసంహరణము॥ శాశ్వ.
2. బోధింపశిశుజన సేవ ఘన కల్లఘన నాయకుండు దేవేంద్రోవ
సాధింప గుణగణము రక్షకుని శిశుసేవ
శోధితామల ప్రేమ శుద్ధశీలములబ్బ॥ శాశ్వ.
3. తెలియంగ నేత్రము నిత్యము ఘన మెల్ల దేవదేవునిమూర్తిసత్యము
లలితకోమల దేహ లావణ్య పృథులాంగ
కలితార్భకాంతిగ ఘన విశ్వరూపము॥ శాశ్వ.





245. హిం. భైరవిరాగము – ఏకతాళము.

పల్లవి

లాలినీకు సుగుణజాల లాలినీకు వినుతశీల ।

అనుపల్లవి

లాలినీకు సకలలోక పాలకైక కారుణికా॥

చరణములు

1. సర్వసుఖము లిత్తువీవె సర్వశుభము లిత్తువీవె ।
పర్వతాఖిల దిగ్విలాస భక్తలోక హృన్నివాస॥
2. ప్రేమదాత వీవెమాకు ప్రియసఖుండ వీవెమాకు
కామితార్థ ప్రదుడవీవె కలుషభార హరుఁడవీవె॥
3. భక్తికర్మ జ్ఞానయోగ పథములందు మమ్ముఁజొన్పి ।
ముక్తినామ పరమపదము ముదముతోడఁగూర్తువీవె॥
4. దక్షిణాంధ్రఁ బ్రాహ్మసంఘ ధర్మరక్షకుండవీవె ।
శతృతన్ నీయాజ్ఞసలుప దగినబుద్ధి శక్తులీవె॥

మధ్యమావతిరాగము.


246. ప్రేమించు నిగమములఁ జెలఁగ వసియించి,
కామించు భక్తులను గడఁకరక్షించి
ప్రేమించి నిన్ను భావించి పూజించి
ధీమంతు లొందుదురు దివ్యతను మించి.

2. లాలి సర్వాధార! లాలి నుతధీర!
లాలి కరుణాసాగ లాలి సముదార!
లాలి శుభవిస్తార! లాలి గంభీర!
లాలి దివ్యాకార! లాలి యాఘుదూర!

3. సరసవ్యాప్తి సుజ్ఞానమును గాంచి
పెరిమఁదమ చిత్తాబ్జాంతరములనుంచి
పొరిదిభక్తియను గొలుసులను దగిలించి
గరిమతో నూఁచెదరు కాంతలు నుతించి.

4. ఉరువాఙ్మనఃక్రియల నొక్కటి సలిపి
నురుపర మార్గముల నూక్తులను గొలిపి
పరతత్త్వ మిదియనుచుఁ బాటించి నిలిపి
గరిత లూఁచెదరు వక్రాజ్ఞతను మలిపి

5. కారుణ్యమతిఁ దమ్ముఁ గాంచి పాలించి
పారవిద్యాశ్రీల చవుల జేలించి
సారెంబ్రోచెదవనెడు దనువు లాలించి
పౌరుగా నూఁచెదరు సతులు లాలించి



నామకర్ణ సమయ కీర్తనలు.

247. బేహాగ రాగము - ఆదితాళము.

“శ్రీజనకబ్రహ్మ” మట్టు

నామము వర్ణ్యము శ్రీకరమగు
భూమిజ నించిన భూతవితతికెల్ల॥

1. ప్రీతిని పిలువఁగా ప్రియమునఁ బలుకఁగా
ఖ్యాతిని బ్రతుకఁగా గాలముఁ బుచ్చఁగా॥ నామ.

2. బహువిధ ముఖముల బహుళవచస్సుల
నిహమున బ్రాణాలనేకము లుండుట॥ నామ.

3. ఏమనిఁ బిలిచిన స్వామినీ నామమె
మామదిఁ దోచును మధురిమఁగూర్పఁగా॥ నామ.

4. జగతిని మెలఁగిన సాధుపుంగవుల
దగమునఁ బిలిచిన ధన్యవిధంబున॥ నామ.

248. శ్రీరాగము - రూపక తాళము.

పల్లవి

నారాయణ రామయా నామకరణ మనమపన్నృప

అనుపల్లవి

పాగోహిత్యముతనరఁగ పావనవిశ్వ జ్ఞానరఁగ శ్రీ

చరణములు

1. నామరూప సంధాయిని నానావిధ వస్తుతతిన ।
నీమాహాత్మ్య మెఱుంగను నిజభోగపగ మారుఁదగ నం॥

2. పిలుపువినిన నేను వెంటనె విష్ణుముఁ జేయలాగు
తలఁపునమాకీనప్పుడే తనకునననగ సదాశ్రీ నం॥

3. ఏపేరున నీశుభము సెవ్యాలు పిలుముగొనిన
నేపాపము స్మృతికిరాక ఎన్నవాతుఁ చింతలలా॥





అన్నప్రాశన సమయ కీర్తనలు.

249. ఆరభి రాగము - ఏకతాళము.

పల్లవి

అన్నప్రాశన శుభసమయే ఆశీర్వాదాన్ ఇహకురు తే
అఖిలాన్నప్రద ప్రభువర హే !

అనుపల్లవి

త్వన్నిరతాన్నప్రదానవిధావే దయయాప్యాయయ
ధన్యాత్మం శిశురత్నం తే॥

చరణములు

1. ఆగత బాంధవమిత్రసమక్షే అఖిలాశ్రిత జనభృత్యసమక్షే
యోగక్షేమ పదార్థశు బిక్షాం దాపయ భగవన్ దయయా తే॥
2. సుఖేన దినదిన ప్రవర్ధమానం శుభాస్పదంకురుసదా శిశుంత్వం
అఘాదికలుషానపహరకృపయా ఆనందంప్రద అనఘాస్మాకం॥
3. ప్రభో సదా త్వాం వయంస్మరామః భయాపహరణం
ప్రమోదకరణం
త్రిభువననాథం దేవాధీశం దివ్యానందం త్వాంనమామః॥

250. హిందూస్థాని కాఫీరాగము - అటతాళము.

పల్లవి

అన్నప్రాశన విధిని - అందరము నాగూడి
సన్నుతిఁ జేసెదము - మా క్రీస్తుప్రభున॥ అన్న.

చరణములు

1. పాలు పండ్లు తెచ్చి - పాయసము వండితి
బాలుని నోట బోసి - పాలించుమి ప్రభువా॥ అన్న.

2. చుట్టపక్కములెల్ల జుట్టునఁ జేరి
గట్టిగ దీవించు - కలకల నవ్వు॥ అన్న.

3 తినునది జీర్ణమై - తెవులేమి లేక
దినదిన వృద్ధిని - దేవుఁ డొసంగు॥ అన్న.

4. శక్తికొలఁదిఁ బీద - సాదలకీయుము
భక్తిశ్రద్ధలతోడ - ప్రార్థనఁ జేసి॥ అన్న.





అక్షరాభ్యాస సమయ గీతము.

251. జంఝూటిరాగము - ఆదితాళము.

పల్లవి

అక్షరాభ్యాసమే - యాత్మవికాసమా ।
దీక్షనొసర్చిన - దివ్యగురునికడ॥ అక్ష.


చరణములు

1. వివిధవిద్యలను - విరివిగ నేర్చిన ।
ప్రవిమలమతులయి - ప్రజలుసుఖింపగా॥ అక్ష.

2. జ్ఞానసముద్భవ - ఘనతేజంబున
దీనజనాజ్ఞతా - తిమిరమడంగఁగ॥ అక్ష.

3 నిత్యానిత్యతా - నిశ్చయమలవడి
సత్యమెఱుంగఁగ - స్వాంతము పొంగఁగ॥ అక్ష.





ప్రశ్నోత్తరపు గొబ్బిపాట

252. మోహనరాగము - ఆదితాళము.

పల్లవి

గొబ్బియళ్లో

అనుపల్లవి


గొబ్బిగొబ్బినఁ జెలులందఱు గొబ్బిపాటలు పాడరే.

చరణములు

ఎల్లెడల నగపడు నీవస్తువు లెక్కించవే.
ఎప్పటు నుండెదు నీవని చెప్పఁగఁ జేసినవాఁడే.
చేసినవాఁ డెవ్వఁడో నాకుఁ జెలియరో ! యెఱిఁగింపవే.
సర్వమునకు సృష్టికర్త సర్వేశుఁడొకఁడున్నాఁడే.
సర్వేశుపేరేమి నాకుఁ జక్కఁగా నెఱిఁగింపవే.
పేరేది యూరేది వానికిఁ బ్రభువని పేరొక్కటే.
నల్లగా నుండునా వాఁడు తెల్లగా నేయుండునా.
నలుపుగాఁడు తెలుపుగాఁడు చెలియ ! యేమియుఁగాఁడే.

ఎక్కడ నుండు నేవాఁ డెవనికి కొమారుఁడే.
జగమంత వ్యాపించువానికి జనకుఁడొకఁడు గలఁడఁటే.
జనకుఁడు మఱిలేక వానికి జననమెట్లు గలిగెనే.
జనన మరణములకు నిల జనకుం డాతఁడే కాఁడఁటే
అతనిభార్య పేరు దెల్పు మతని కెందఱుబిడ్డలే.
సతి యొకతె గలదా యతనికి అతివ! మనమే బిడ్డలమే.
ఎట్టిగుణముగలవాఁ డతఁడు ఎవరికి మంచివాఁడే.
దుష్టుల శిక్షించునతఁడు శిష్టుల పాలించునే.
దుష్టతనము చేయ మనల కష్ట పెట్టునఁటనే.
పాపము చేసెడి వారిని బట్టి శిక్ష చేయునే.
పాపమన నేమో నాకుఁ బడఁతిరో! యిఁకఁ దెల్పవే
సర్వజ్ఞునాజ్ఞ మీఱుటే సఖియ! పాపమందురే.
చెలియరో! యెచ్చట వ్రాసెనే సామి తనశాసనము.
తనయాజ్ఞ తెలియ మనకుఁ దరుణీ! బుద్ధొక టిచ్చెనే.
అతఁడిచ్చిన బుద్ధిమనకిఁక సతియ యేమి ఫల మగునే.
ఈశుఁడిట్టివాఁడని తెలిసి సర్వేశుఁగొలుచుటే.
వానిఁగొలువ మనకు వచ్చువనిత! ప్రయోజన మెద్దే.
శాశ్వత సుఖము మనకు సర్వేశుఁ డొసఁగునే.





253. కమాజ్ రాగము - ఆదితాళము

పల్లవి

ఈనూత్న దంపతుల - ఈశ్వరా నీకృప
మానవమణులుగా - మనుమంచనిమ్ము ॥ ఈ.

చరణములు

1. సీతారాముల - చెలువున వరాలు
నీతిబద్ధమ్మున - నెలకొననిమ్ము ॥ ఈ.

2. సావిత్రిసాధ్వి - సత్యవంతులవలె
పావన చరితులై - వర్తిలనిమ్ము ॥ ఈ.

3. పుత్రపౌత్రులతోడ - ఆరోగ్య భాగ్యములతోడ
పాత్రవర్తనతోడ - ప్రబలగనిమ్ము ॥ ఈ.

3004 18/11/35

254. కురంజి రాగము - ఆదితాళము.

ఆమహామహిమునిఁ - నందఱమునుఁగూడి
ఈమహోత్సవమున - నెలమిఁ బాడుదము॥ ఆమహా.

1. ప్రేమతో భక్తుల - కామితములఁ దీర్చు
స్వామిని నోంకార - నాముని విభుని॥ ఆమహా.

2. భక్తమనసపద్మ - భవ్యపీఠమున్న
రక్తితో పట్టాభి - షిక్తుడైన ప్రభుని॥ ఆమహా.

3. అనురాగ సూత్రాన - అణువుల నాత్మల
పసుపగురీతిగూర్చు - ఆనందమయుని॥ ఆమహా.

4. శుభముల నంతట - సొగసుగఁ జల్లుచు
విభవములనుఁజూపు - విశ్వవినోదుని॥ ఆమహా.

255. కమాజ్ రాగము - ఆదితాళము.

ధన్యులు ధన్యులు - కన్యను గుణవతిని
మాన్యునకిచ్చి పెండ్లి - మహిఁచేయువారలు॥ ధన్యులు.

1. అంతకంటెను ధన్యుఁ - డాకన్యగైకొని
యెంతయు ప్రీతితో - నేలెడు వరుడు॥ ధన్యులు.

2. అంతకంటెను - ధన్యుడా సతిపతులను
వింతగ గూర్చిన - విభుడు సర్వజ్ఞుఁడు॥ ధన్యులు.

256. కమాస్ రాగం - ఆదితాళము.

పరమపవిత్రము - పాణిగ్రహణము
హరిసాక్షికిదీని - కనిమదిగనుడీ॥ పరమ.

1. నిరత మిప్పటినుండి - యిరువు రొక్కటిగా
వరగృహాశ్రమమున - వర్తింపగలరు॥ పరమ.

2. చెదరక బెదరక - చెలిమిని వీడక
ముదమున సత్కార్యం - బొందగలరు॥ పరమ.

3. దేశజననిమిమ్ము - దేనినిం గోరిన
ఈశుని మది నెంచి - యీయగలరు॥ పరమ.

4. కరుణ దీనులపాల - కల్పవృక్షములై
ధరణియందు నిరంతరం - దనరగలరు॥ పరమ.

257. [illegible] - ఆది.

ప్రియమైన దంపతుల - బ్రోచి రక్షింపవయ్యా॥ ప్రి॥
ప్రియమున గూర్పుమి - ప్రేమ సాధకులను॥ ప్రి॥

గృహ జీవన మందుండి - గార్హస్థ్య ధర్మముల
అహరహమును నీవు - నిర్వహింపుమందుమి॥ ప్రి॥

నవజీవన మొసగి - నూతనశోభతో
నవ దంపతుల నీవు - నేర్పుతో గావుమి॥ ప్రి॥

హృదయ మందిరమున - సదయుడవై యుండి
హృదయ నాథుడ వగుచు - హర్షింపు మందుమి॥ ప్రి॥

మధుర రూపుడ వగు - నీదు దర్శనమున
మధురమగు నీ నామ - మాధురి జూపుమి॥ ప్రి॥





సంతోష సమయ గీతములు.

258. జంఝూటి రాగము - రూపక తాళము.

పల్లవి

వందనంసదా నందదేవతా ఆనంద దేవతా ।
బంధమారభగ్గ సర్వలోకవందితా॥

అనుపల్లవి

సగుణనిర్గుణాకార సకలజగన్మయా
నిగమఘోషనిఖిల భూతమయానిరామయం॥

చరణములు

1. విశ్వనాథవిశ్వభరిత విశ్వభువన విరచితా
విశ్వకర్తువిశ్వసాక్షి విశ్వనమితశాశ్వతా॥
సర్వధర్మభూషణ ప్రమాణప్రాణపోషణా
సర్వలోకమాత పితా సర్వసౌఖ్యకారణా॥

259. జంఝూటిరాగము - ఆదితాళము.

పల్లవి

పరమ సంతోష - సమయమిదే - ప్రాప్తమయ్యెను

అనుపల్లవి

సురుచిరంబుగా - నతులశుభయుతంబుగా
పరమకరుణతో జగత్ - ప్రభుండు ప్రోవఁగా॥

చరణములు

1. విమలజ్ఞాన భావముతో - విపులగాన గావముతో
సమద గుణముతో - సువ్రాత్ జనుల గణముతో
సమయ మానిదే - మహాత్ స్వామిఁగొలువఁగా॥

2. సకల దురితహారియై - సకలశుభవిహారియై
ప్రకటితాత్ముఁడై - ననుత్ ప్రాణినిచయుఁడై
సుకములీయఁగా - సదా శాంతిఁగూర్పఁగా॥

3. వందనంబు లిడుదమా - నందమూర్తివానికిన్
డెందమలరగా - మన మందలోకమై
పొందుగా కీతిన్ - శుభ స్ఫూర్తిక్రాలగాన్॥

260. హిందోళిరాగము - ఆదితాళము.

పల్లవి

నిత్యానందమయా నిన్నెదలఁతు!

అనుపల్లవి

సత్యానంద జ్ఞానాకల్ప । సత్యకామ యోసత్యసంకల్ప॥

చరణములు

1. అత్యంతాశ్చర్యామిత వికల్ప సత్యలోకకల్పనశిల్పా!
భృత్యభూత వరుణేంద్రసమీరా!
దిత్యమృత్యుముఖ దేవ యనల్పా॥

2. శ్రుత్యంతశ్రుత సుగాత్మాకారా! జగత్యంతర్గతసకలాధారా।
యత్యంతరంగ నిత్యనికేతన గత్యంతరములులేవు గావుమిఁక॥

261. మోహనరాగము - ఆదితాళము.

నిరుపమానందము - నిజముగఁ గల్గును ।
పరమపురుషుసేవ - భక్తితో సల్పిన॥ నిరుప॥


1. దురితము లెల్లను - దూరమైపోవును ।
కరుణాదిసద్గుణ - గణములభించును॥ నిరుప॥

2. పలుకులఁదేనియ - లొలుకఁ దొడంగును ।
తలఁపులనొకవింత - తెలివి చెలంగును॥ నిరుప॥

3. వదనము తేజో - వంతమై యొప్పును ।
పొదలు దేహమునిండఁ - బులకలు పొడముసు॥ నిరుప॥

4. చూపులనమృతంబు - సోనలు గురియును ।
అపరమేశుఁడే - యంతటఁదోచును॥ నిరుప॥





కష్టకాల కీర్తనలు.

262.

ఖీలు రాగము - ఏక తాళము.

పల్లవి

దీనదయాపరా - దేహిమే తవశుభదర్శనం

అనుపల్లవి

జ్ఞానప్రదాతా ! పితా - కాంక్షే తేఘన పదయుగళం

చరణములు

1. త్వమేవా మేముఖ్యబంధుః - ధాతా మేసుఖదాతా
దేహిమేవరమిదం - దివ్యానంద మయాహే॥ దీన.

2. సృష్టిస్థితివి నాశహేతో - యోగక్షేమానంత సేతో
త్వామేవ యాచేహృది - దైన్యజీవన పరిహారహే॥ దీన.

3. అజ్ఞానంధస్తోమభానో - అనవరతానందస్థానో
విజ్ఞానందేహిమే - వినమిత శిరసాస్తోష్యే త్వాం॥ దీన.

263. హిందూస్థాని భైరవి - ఏకతాళము.

దేవనన్ను కావరాదా - దీనుడైననన్ను జేరి
సేవకునిగా స్వీకరించి - బ్రోవవేలా కరుణతోడ॥ దేవ.

చింతనున్న వేళ నాడు - స్వాంతమందునుండి నీవు
వింతవింతగమాటలాడుచు - సంతసముతో సేవగోరి॥ దేవ.

కష్టకాలమందునీవు - కనికరించి బ్రోవదలచి
ఇష్టమైనరీతినన్ను - యాజ్ఞచేసి యాదరింపు॥ దేవ.

పాపములను జేయువేళ - భయముగొల్పి భక్తినిచ్చి
తాపములను దీర్చినీవు - దయనుజూచి దరిని జేర్పు॥ దేవ.

264. ధన్యాసి - రూపకతాళము.

ఎన్నికష్టమ్ములు - నీశ్వర నేఁబడ్డ
నిన్ను విడువను నే - నీబిడ్డ॥ ఎన్ని॥

కన్నతల్లి నిజేరఁ - గాపివానెడురీతి
నిన్నుఁజేరిన నా - కన్ని బాధలుదీఱు॥ ఎన్ని॥

కన్నవారలనెల్లఁ - గన్నవాఁడవు నీవు
ఎన్న నీకన్నను - నెక్కుడెవ్వరురా॥ ఎన్ని॥

ఎప్పుడు లోపల - నేకాంతముగ వెల్గి
తప్పులొప్పులఁ దెల్పు - తండ్రివిగదరా॥ ఎన్ని॥

నాలోనుందువు నీవు - నీలోనుందును నేను
ఏలీలఁజూడ న - న్నేలువాఁడవు నీవె॥ ఎన్ని॥

ఖేదమె కానిర - మోదమె కానిర
యేదైననేమిర - నీదయకదరా॥ ఎన్ని॥

265. పున్నాగవరాళిరాగము — అటతాళము.

పల్లవి

ఏల చూడవురా ? నను దయ నేలచూడవురా ?

అనుపల్లవి

చాలవిపత్తులసంసారాంబుధిఁ గూలఁగను గలిఁ గనఁజాలనివారల


చరణములు

1. చలచిత్తులమగుచు విషయేచ్ఛలఁ జిక్కి—నలఁగుచుఁ
గలకాలము నీతలఁపింపక నే కలయుచుండు
పుత్రుల మన్ననతో.

2. పరజీవులయందుఁ బ్రేమను బాటింపక యుంగు
దురితంబులనే విరచించుదురాచారులైనను నిను శర
ణముఁ బొందగ.

3. సరస గుణాభరణా ! యగణిత సర్వలోక కారణా !
చరణసేవకుల నరసి యభయమిడి పరమపద మొసఁగు
పరుఁడ వీవగద.





రోగసమయ గీతములు.

266. కురంజి రాగము ఆదితాళము.

పల్లవి

నీవే మాశరణంబవురా॥

అనుపల్లవి

నిఖిలలోకములకు - నిరతజనకుఁడవై
సుఖములిచ్చెడి వాఁడవుగదరా. నీవే.

చరణములు

1. బహువిధాఘములఁజేసి - పాడయి జగతి నకటా
ఇహపరసుఖ దూరులమై చెడిపోతిమిరా. నీవే.

2. పతితపావన బిరుదుఁబడసిన దొరవునీవే
సతతము నిన్నే మది - నమ్మితిమిగదరా. నీవే.

3. మునుపల ప్రహ్లాదాది - ఘనులభక్తులఁజాల
గొనకొని కాచినాఁడవు గదరా. నీవే.

267. ఆనందభైరవి రాగము - రూపక తాళము.

పల్లవి

ఇఁకఁ బ్రోవుము రా ! శ్రీ సకలాధిపా రా !

అనుపల్లవి

అకలంకుఁడ తా వత సేవకులకు

చరణములు

1. పరుఁ డంచును శ్రీ కరుఁ డంచును మ
ద్వరుఁ డంచు నినున్ నెఱ నమ్మితి మే.


2. నిను గొల్చిన వా రని నీవును శ్రే
మను జేకొనుదం మను నమ్మితి మే.

3. అకటా ! నినుఁ గొ ల్వక నీదు విధా
యక కృత్యము సే యక యుండినమమ్మిఁక.

4. ఒరు లెవ్వరు నీ సరి పెద్దలు గా
దర ! మాధార ! రయ ప్పరికింపకు గా !

5. పటు భక్తుల సం కట మెల్లను మా
న్పుట నీపని గా దట రా ! యతు రా ?





మరణ సమయ గీతములు.

268. కన్నడరాగము - అటతాళము.

పల్లవి

ఎందుకో దుఃఖము - బొందివీడెడు వేళ !

అనుపల్లవి

పొందుగ శ్రీహరి - పూర్ణకటాక్షము॥ ఎందు॰

చరణములు

1. భూటకమగు జగ - న్నాటకమును దాటి ।
మేటిముక్తుండని - మేలొందఁగనఁబోఁగ॥ ఎందు॰

2. ఇహపరములు రెండు - నేకేశుభవనమై ।
సహవాస సహభుక్తి - జన్మమృత్యువులుండ॥ ఎందు॰

3. నామరూపాభావ - నారాయణావ్యక్త ।
ధామనివాసోరు - ధన్యజీవులుగాక॥ ఎందు॰

269. హిందూస్థాని తోడిరాగము - రూపకము.

విన్నాణము నీనామము - ఉన్నాణము దివ్యమాలి
కన్నారము నీధ్యానము - కడద్రోయ మాకురిత్తకేల॥ వి.

1. కనులవెంట దొరగునీరు - కడద్రోసి యేసుగూర్చి
ఘనతరముగఁ జెడగందము - కష్టజీవి నాదరింపు॥ వి.

2. ఒకరిద్దఱి జనుని దయించితో - ఉన్నాణము వేలకొలది
వికలులమైవంతగూర్చి - వినుము మము మహిమశ్రీఘుల॥ వి.

3. చింతవెగునట్టిఁ గనులు - వంతనొగునట్టి మనము
చింతింపకనిముఁదకు - ఏగునెవరిన దూ॥ వి.

4. ఏదివాని పరమావధి - యపుడు కామనీధ్యానము
ఏకోయియుష్మ - నీదర్శనము ప్రసాదాని కారుణ్యము॥ వి.

27౦. కాంభోజి - ఛాపు.

నీదరి జేరిన జనులకు మరియా
మరణభాధలు గలవే॥ నీ.
సదమలభక్తిని స్వామివౌనిను గొల్వ
సకలబాధలు దీరవే - ఓస్వామీ॥ నీద.
నీ ధ్యానముననుండి - నిర్మలజ్ఞానముగా
నిలుకడమీదను - నెలకొల్పి మదిలోన
నీధర్మ మనుష్టించి - నీతిని ప్రతిష్టించి
నిశ్చలభక్తితో - నిన్ను పూజించుటకై॥ నీద.
నిన్నాశ్రయించుటచే - నిఖిలపాపములను
నిమిషములోపల - నిర్మూలనముచేసి
నీనామ గానముచే - నీ స్తుతులనుబాడి
నిర్మలానందముతో - నీ యాజ్ఞ మెలగుటకై॥ నీద.
నిన్నారాధించుటచే - నిత్యోత్సాహము బడసి
నీ భక్తులను గూడి - నీ ముచ్చటులవాడి
నిన్నే మదిలో నిల్పి - నీకృపకై వేచి
నీ మన్ననల బడయు - నీ సేవసల్పుటకై॥ నీద.
నీ సన్నిధిని నుండి - నీ పల్కులాలించి
నీపాదములనంటి - నిన్నే గతిగనెంచి
నీశరణమే గోరి - నీ దాస్యము నేసల్పి
నిత్యానందపదవి - నెమ్మి యాశించుటకై॥ నీద.





27. ఆరభి రాగము - ఝంప తాళము.

పల్లవి

చావొందిన మానుష్యుండ్ రాజ్యాన నరక స్థలమునకే ।
(మానుకరే)

అనుపల్లవి

జీవాత్మల సమయంబున పరిశోధన జరుగును॥ చా.

చరణములు

1. తాఁజేసిన దుష్కృతముల ధాత్రిస్థితి గీయముల్లో ।
(సూ బహుముఖ్యే)
బోఁజాలవు కష్టతోడ బొందిదిలఁగా నుండుఁ జిక్కి॥ చా.

2. కనుదోయికి గనుపడకే సువిశాల నరకముంగు ।
మరకొంతయుఁ బ్రోత్సాహమునొసఁగఁ గాల్పుకు నాగు కీటకములు॥ చా.

3. ఘోరాంధకారంపుఁ జీకటిఁబడి గుండు మండు నహలము ।
తోరంబగు దీపములై త్రోవసరదగు నాబ్బవాస॥ చా.

272. కాంభోజి - ఛాపుతాళము.

ఓ నాథ నీ గుణ మొకయింత తెలిసిన - వానిజన్మ మెజన్మము
మనసుప్పొంగి - మేనుపులకరించి
యానందాశ్రువుఁ గాల్చ - నారంభమగు దేవా॥ ఓ నాథ.

జ్ఞానము కరుణయు - న్యాయము వర్ధిల్లఁబూను ధర్మవ్రతము
మానావమానముల్ - మదిని దలంపక
తాను నీయాజ్ఞకై - తన నెల్లనర్పించు॥ ఓ నాథ.


ఎన్ని కీడులుమూడి తన్ను బాధించిన - నన్ని విడువఁగల్గిన
నిన్నే దలఁచెంచి - నీయాజ్ఞ పాలించుఁ
దన్ను నిరతముఁగాచు - తండ్రి నీ వెయుంచు॥ ఓ నాథ.

సత్యమె నమ్ముచు సత్యమె పల్కుచు — సత్యమెయాచరించు
సత్యాంతభక్తితో - నన్నిటు వినుఁజూచి
నిత్యానందములోన - నిరతమోలలాడు॥ ఓ నాథ.

దీనులయాపదల్ దీర్పంగ నడుముకట్టి - నానాబాధలు పడుచు
ప్రాణమున్న వఱకుఁ - బరులకుఁదోడయి
తాను జీవయాత్ర - ధన్యముగా సల్పు॥ ఓ నాథ.

273. దేశీయతోడిరాగము - రూపకతాళము.

భక్తజీవనా! పరమపావనా! ముక్తిదాయకా! భువన నాయకా! భయవినాశనా! భక్తపోషణా! ప్రవిమలాత్మ! సర్వాఘశోషణా! ఎంత వేఁడుచు మనవిఁ జేసెదము చింతదీర్పుమీ సేవకులకును, పాపభీతి నీపాలఁ బడిన మా యాపదలను వేగ యడఁచి కావవే పరమదయాకరా! నిరుపమా! మముంగనుంగొని మా కలతఁ దీర్పుమా! మోదమానసా నీదయారసా స్వాదనంబుచే నేఁడు దీర్పవే. ఓదయానిధీ! యాదికారణా! నాథ నాథ! నమ్మ్మెదరింపవే భూమిలోన నీ ప్రేమశేక మేమే మనస్సువేగ కామితార్థదా! చిత్తగోచరా! చిన్మయాకరా! యుత్తమప్రభూ! యూరడింపుమా. నీవుకాక వేఱేవిభుండు మహిన్మావసుంధరం బ్రోవ నెవ్వఁడే. వందనమ్ములానందమూర్తి నీకిందొసంగవే మంగళమ్ముగా! శరణమంచు నీచరణపద్మముల్ చేరంగనింక మమ్మ్మరయ వేఁడెదా. పంతమేలరా! యింతవేడఁగాఁ జెంతఁజేర్చిమా వంతదీర్పవే. సచ్చిదాత్మకా! సర్వరక్షకా! మచ్చికన్మముఁ మెచ్చఁగావవే.





జన్మవర్ధంతి సమయ గీతములు.

274. ఆనందభైరవిరాగము - చాపుతాళము.

పల్లవి

పుట్టినదిన మొక - పుణ్యదినంబగు ।
నెట్టి జీవికినైన - నీశ్వర ! నీకృప॥ పు.

చరణములు

1. దినదినమును సూత్న - తేజోబలంబులు ।
తనగశిశువుఁ బెంచి - తనువృద్ధి నిడుదువు॥ పు.

2. వయసునవిద్దెల - వలచి గడనఁజేయు ।
నయగతుఁ బ్రాపుతా - నవశక్తు లిడుదువు॥ పు.

3. భక్తిజ్ఞానాదిసం - ప్రాప్తిని జీవాత్మ ।
ముక్తిత్రోవల నెఱిఁగి - ముదమొందఁ జేతువు॥ పు.

275. కల్యాణిరాగము - ఝంపతాళము.

పల్లవి

జననదినోత్సవాచరణంబు - జీవాత్మ నిరవధికాభివృద్ధికరణంబు

అనుపల్లవి

అనుదినార్జితపాప - సంచయ రాగరోగ్యముల
ఘనముగా నొసంగిన - కరుణాబ్ధి ప్రార్థన సేయగా॥ జన.

చరణములు

1. ఎల్లప్రాయము మాలిన్యమును - జాలిగొలిపే శోధమున మాన్ప
[పొంగిలి నమో॥ జన.

పలుకుచు నాటల - గొప్పగ విద్దెల
వలచిగ డించిన వరవిధస్మరణమా॥ జన.

2. సాకల్యముగ విద్యనేర్చి - సత్యాత్మకృపను సంసార సుఖముల
[గూర్చి

ప్రాకామ్య మొసలద్ధి - భావనానందముల
శ్రీకారుణ్యమయుని - చింతసేయుంటు గాదె॥ జన.

3. యుక్తవర్తనజేసి - గురుకృపజేసి ముక్తిత్రోవలనెంచి
రక్తితో మనుజులై - రాగాబ్ధి మున్గుచేము
శక్తినైతాఁజేయు - స్వాంతశోధన కాదె॥ జన.

276. బిలహరిరాగము - రూపకతాళము.

జనన హేతువౌ తండ్రి - సకల సంతోషసమయములకు
వినుతు తెలుపుఁ జేతుమిదిగో - విశ్వజనక కొనవె దయను॥

1. మనుజరూప జంతురాజ - మాన్యజన్మమాకునిచ్చి ।
ఘనముగాను మాకొరకయి - కరుణ నిడితి భూతకోటి॥

2. తల్లినిచ్చి తండ్రినిచ్చి - ధరణి నిసోదరులనిచ్చి ।
ఎల్లబంధు హితులనిచ్చి - యెంతో ప్రీతి బెంచువుడవు॥

3. వివిధప్రాణి సృజనఁజేసి - వింతవస్తు సృష్టిజేసి
తవిలి వానిజీవనా - ధారరచన చేసినావు॥

4. సుతులనిచ్చి సుతలనిచ్చి - శుభముగ వారిగొలువజేసి ।
సతతముమాకుఁ బ్రేమపార - వితతిఁ గఱపు గురువరుఁడవు॥

277. బేగడ - ఆదితాళము.

కనుఁగొంటిని - కనులపండువుగాఁ గనుగొంటిని
కనికరంపుగనివై - కాలుచుండు నిను॥ కను.

జనన మిచ్చి ప్రీతి - స్తన్యపాన మొసఁగి
మనిచినట్టి నాదు - మాతయందు నిన్ను॥ కను.

నరుభయమ్ములచే - నాహితమ్మెకోరి
దయను జూపినట్టి - తండ్రియందు నిన్ను॥ కను.

మఱవరానినీదు - మహిమ లెన్నో నాకుఁ
గరుణఁ దెల్పినట్టి - గురునియందు నిన్ను॥ కను.

మాయలేనితనము - మాకుఁ జూపుటకును
నీవొసంగినట్టి - సిసువులందు నిన్ను॥ కను.

చింత నున్న వేళఁ - జెంతఁ జేరినాకు
సంతసమ్ము నిడిన - సఖులయందు నిన్ను॥ కను.

278. సావేరి - ఆదితాళము.

నాజీవితము గొని - నన్నాశీర్వదింపుము
నాజన్మమున నిన్ను - అనిశముస్తుతించెదను
నాకరముల గొని - నన్ను నీ సేవనునిచి
నాచరణంబులతో - నీకై బరుగిడనిమ్ము॥ నాజీ.
నాకంఠమును నెత్తి - నినుగూర్చి పాడనిమ్ము
నా ప్రభువగు నట్టి - నీదు గానములను
నా పెదవుల తోడ - నినుగూర్చి ముచ్చటింప
నే నిచ్చగించుతును - నాజీవితేశ్వరా॥ నాజీ.
నా స్వర్ణాభరణముల - నొకటైన నుంచుకోక
నా సర్వసంపత్తియు - నీ కేసమర్పింతు
నా స్వంతబుద్ధిని - నీవు చేకొనుమను
నా సర్వశక్తుల - నీ కుపయోగించుము॥ నాజీ.
నా యిచ్ఛ నీవుగొని - నీ యిచ్ఛతో జేర్చుము
నా కిక దానితోడ - జోక్యము లేనటుల
నా హృదయముగొని - నీదాని జేయుము
నాథ నీ కిక మీద తగు - సింహాసనమదియే॥ నాజీ.
ప్రేమకు నిధియగు - చరణమూలము కడను
ప్రీతిని వర్షింతు - ప్రియమున చేకొనుము
ప్రేమతో నిచ్చెడి - ప్రియమైన నా జీవితము
ప్రతి దినమర్పింతు - సతతము నీ కిత్తు॥ నాజీ.

279. హిందూస్థానీ కాఫీరాగము - ఆదితాళము.

ప. వారిదె జన్మము - వారిదె బ్రతుకిల ।
కూరిమి నీ ఘన - గుణములఁ బాడెడు॥ వారిదె.

1. జ్ఞానులై నీదయఁ - గలుష రహితులయి ।
పూనిక సజ్జుల - బోధలు సలిపెడు॥ వారిదె.

2. సిరిఁగని నీదయఁ - జెలిమిని బేదల ।
దరిసి సుఖంబిడు - దానశీలురగు॥ వారిదె.

3. మానుగ నీదయ - మాన్య దేహులయి ।
దీన జనావన - దీక్షఁజరించెడు॥ వారిదె.

280. కాఫీ - ఝాపుతాళము.

వారెకృతార్థులు - వసుమతిలోస్వామి
కూరిమితో నిన్నుఁ - గొల్చుచునుండెడు॥ వారె.


దూరినదారుణ - దుఃఖములోదవిన
ధీరతనీయాజ్ఞ దీరిచిపాల్చెడు॥ వారె.

విబుధులఁజేరి - విద్దెలఁదేరి
శుభగుణవంతులై - శోభిలుచుండెడు॥ వారె.

ప్రబలబలాఢ్యులై - భక్తినిసమ్ములై
యబలులకెల్లను - నభయమొసంగెడు వారె.

అంతటునీవని - అన్నియునీదని
అంతయు నీకయి - యర్పణచేసెడు॥ వారె.





బ్రహ్మోత్సవ సమయ గీతములు.

మాఘోత్సవ, భద్రోత్సవలేక ఆయాచోట్ల
సమాజవార్షికోత్సవసమయమున పాడదగినవి

281. ధన్యాసి - రూపకము.

బ్రహ్మోత్సవ దినము నేడు - భక్తులార రండు మనము
బ్రహ్మసుధా రసము గ్రోల-భక్తవరుల గూడుద మిక॥ బ్రహ్మో.
విషయ వ్యాసంగమునను - వత్సరంబు గడచి పోయె
విషయ తృష్ణ మాన్ప గల్గు - విశ్వనాథు గూడుద మిక॥ బ్రహ్మో.
పాపములను గాల్చునతడు - తాపహరణ దేవుడతడు
తాపితజన బాంధవుండు - దయను జూపి మనల బ్రోచు॥ బ్ర.
ఆర్త జనుల గాచు నతడు - అర్థులకును నిచ్చునతడు
భక్తజనుల బాయ డతడు - ముక్తిప్రదుడు మన ప్రభుండు॥ బ్ర.
హృదయ పంకేరుహమున - సదయుడగుచు నాడుచుండు
హృదయనాథు గూడి మనము-మధుర రీతి మెలగుద మిక॥ బ్ర.

282. శంకరాభరణరాగము - ఆదితాళము.


పరమ మహోన్నత పావనమతయుత - బ్రహ్మోత్సవమిది
(భద్రోత్సవమిది) చూడుముగా.
కరమను రక్తిని గాఢపుభక్తిని - మనజనకునిమదిం
[బాడుముగా॥ ప.

1. అఖిల జగత్పిత యాహారియేయని - అనిశంబునుభా
[వింపుమురా॥ రా.
సుఖదుఃఖమ్ముల నెల్లజనులనీ - సోదరులనినే వింపుమురా॥ ప.
2. అంతట గలవిభు నన్నిటఁగనుచును - నానందంబునఁ
జొంగుము రా
స్వాంతము శ్రీహరి చెంతకుఁ జేర్చియు శమదమవృత్తిజె
[లంగుమురా॥ ప.
3. సర్వశక్తుఁడగు పరమేశుఁడే - సర్వసాక్షియని తలఫుము రా
గర్వమోహముల విడనాడియు స - త్కార్మపథంబుల
[నిలువుము రా॥ ప.

283. భైరవిరాగము - రూపక తాళము.

బ్రహ్మోత్సవ శుభసమయము ప్రతివత్సరా నందమయము।
బ్రహ్మోత్కర హృదయ క్షేత్ర పావనఫల సురభూజము॥ బ్ర.
1. ఏకదైవ జనకత్వము ఇహబహుజన సౌభ్రాత్రము।
ప్రాకటముగఁ బ్రజకుఁజాటఁ బటుతరమత డిండిమమగు॥ బ్ర.
[చాటింపుడప్పు॥
[సాధనము॥
2. నిష్కారణ కర్మరహిత నిర్విగ్రహ పూజనమౌ।
దుష్కర్మజ తాపత్రయ దుఃఖాంతము సౌఖ్యాంతము॥ బ్ర.
3. బహుదేశా దాగతప్రియ బంధుమిత్ర పరితోషము।
ఇహపరసుఖ పరిభావము ఈశ్వరకరు ణాశేషము॥ బ్ర.





సంవత్సరాది సమయ గీతములు.

284. జంఝూటిరాగము - ఆదితాళము.

త్రిభువనేశ్వరా - దేవదేవరా
శుభములలర నూత్నవత్సర - శోభఁగూర్పరా॥ త్రి.

1. నాడు నాటికిన్ - నాథనీదయన్
వీడి మాహాత్మ్యతమము జగతి - వెలుఁగు నొందఁగా॥ త్రి.

2. సర్వసౌఖ్యదా! - శాంతిదాంతిదా
సర్వజనులు - శ్రమములుడిగి శాంతిఁబొందఁగా॥ త్రి.

3. సకల జాతులున్ - సకలమతములున్
వికృతభేద భావముడిగి - వేడ్కఁ బ్రతుకఁగా॥ త్రి.

4. భూమిపాలురున్ - భూప్రజాళియున్
సౌమనస్య హృదయులౌచు - సతముఁ గ్రాలఁగా॥ త్రి.

285. నాథనామక్రియారాగము - రూపకతాళము.

ఒకసంవత్సర మిట్టిచనియె నోయీశ్వర మాకకటా!
వికృతపుమతి నీయనుమతి విరివిగఁ జరియింపలేక॥ ఒక.

1. వయసుపెరిగి యేటేటను వార్ధక్యము డాయుచుండ,
భయదపాప పథములుడిగి పడయక నీ పదశరణము॥ ఒక.

2. ఉర్విని నీ దయను సిరుల నున్నతపద బలములొంది,
గర్వితమతి దీనతతిఁ గాపాడుట లేకయకట!॥ ఒక.

3. "గతము నాస్తి" యనుచు మన నీ కరుణను క్షమియించుమమ్ము,
హితపథముల బట్టఁజేసి యికనైనను బ్రోవుమయ్య॥ ఒక.



286. హిందూస్థానీకాఫీ - రూపకము.

ఆనందలోకే మంగళాలోకే విరాజో సత్యసుందరా

1. మహిమాతవ యుద్భాసిత, మహాగగనమాఝే
విశ్వజగతమణి - భూమణవేష్టిత చరణే.

2. గ్రహతారక చంద్ర తపనవ్యాకులద్రుతవేగే
కరిఛేపాన, కరిఛేస్నాన, అక్షయకిరణే.

3. ధరణీ పరఝరనిర్ఝర మోహనమధుశోభా
ఫులపల్లవ గీతగంధ - సుందరవరణే.

4. వహేజీవన రజనీదిన - చిరనూతనధారా
కరుణాతవ అవిశ్రామ - జనమే మరణే.

౫. స్నేహప్రేమదయాభక్తి - కోమలకరేప్రాణ
కతసాన్త్వన, కరవర్షణ - సంతాపహరణే.

౬. జగతేతవ కిమహోత్సవ - వందనకరే విశ్వ
శ్రీసంపద భూమాస్పద నిర్భయశరణే.

287. నాథనామక్రియ రాగము - ఝంపతాళము.

పల్లవి

ఆ మహాదేవునకు మంగళం

అనుపల్లవి

ఏమహాత్ముఁగొల్వ నిహపర సుఖములఁ
గామితార్థములఁ గరుణ నొసంగునో.

చరణములు

1. వీరునకు పగ ధీరునకు ఘోర
ధారునకు సదా చారునకు నిల.

2. ధ్యేయునకు మహా పాయునకు పల
ధీయునకు జిత కాయునకు నిల.

3. సుందరునకు సదా నందునకు ము
కుందునకు బ్రహ్మ నందునకు నిల.

288. హిందూస్థాని కాపి - త్రిశ్రఝంపతాళము.

పల్లవి

ఇదిగో బ్రహ్మ నామ తరణి
ఎవరికిష్టమైన వారురండు (ఇష్టమున్న వారు రండు)

అనుపల్లవి

ఇది చాల కాల ముండి మనల
దరి జేర్చును ఈశ్వరు కృప॥ ఇది.

చరణములు

విశ్వ విజయ గీతము ల్పాడు - విహంగ బృందములను జూచి
విశ్వనాధు గూడి నేడు — విమలానంద మంద రంఠ॥ ఇది॰

బ్రహ్మ కృపను యాశించెదు
భక్త జనుల గూడి మీరు
బ్రహ్మ కృపాహి కేవల మని
పరమ భక్తి గొల్వ రండు॥ ఇది॰

ధనికులకును బీదలకును - తారతమ్య మిందు లేదు
జ్ఞానులకును పామరులకు జ్ఞానదాత ఈశుడొకడే॥ ఇది॰

జాతి విచార మిందు లేదు
జన్మభూమి నడుగబోరు (జన్మభూమితో బనియేలేదు)
జగతి నెల్ల నేలుప్రభుని
జయ గానముచేయ రండు॥ ఇది॰

సాధు సమాగమంబు చేత — సాధనసమ్మేళనంబు కుదురు
శాంతిదాత ఈశుడొకడె - సకలమతములందు జూడు॥ ఇది॰

289. హిందూస్థానీ బ్యేహాగ్ రాగము – ఆదితాళము.

జనగణమన అధినాయక జయహే భారతభాగ్యవిధాతా !
పంజాబ్ సింధు గుజరాట్ మరాఠా ద్రావిడ ఆంధ్రవంగ,
వింధ్యహిమాచల యమునాగంగా ఉచ్ఛలజలధి తరంగ ;
తవశుభ నామే జాగే తవశుభ ఆశిష మాగే,

గాహే తవజయగాథా !

జనగణ మంగళదాయక జయహే భారతభాగ్యవిధాతా !
జయహే, జయహే, జయహే, జయజయజయ జయహే॥
అహరహ తవ ఆహ్వాన్ ప్రచారిత శుని తవ ఉదారవాణీ ;
హిందు బౌద్ధ శిఖ జైనపారశీక ముసల్ మాన్ క్రిస్తానీ;
పూరవ పశ్చిమ ఆసే తవసింహాసన పాశే,

ప్రేమహారహాయగాథా !

జనగణఐక్యవిధాయకజయహే భారతభాగ్యవిధాతా ! ॥
పతన అభ్యుదయ బంధురపంథా యుగయుగ ధావితయాత్రీ
హే చిరసారథి తవరథచక్రే ముఖరితపథదినరాత్రీ !
దారుణ విప్లవమాఝే తవశంఖధ్వనిబాజే

సంకటి దుఃఖత్రాతా !

జనగణ పథపరిచాయకజయహే భారత భాగ్యవిధాతా॥
ఘోరతిమిరఘన నిబిడనిశీథే పీడితమూర్ఛితదేశే,
జాగ్రత ఛిలాతవ అవిచలమంగళ నతనయనే అనిమేషే,
దుస్వప్నే ఆతంకే రక్షాకరిలే అంకే,
స్నేహమయీతుమిమాతా.
జనగణ దుఃఖత్రాయకజయహే భారతభాగ్యవిధాతా॥
రాత్రిప్రభాతిలో ఉదిలరవిచ్ఛవిపూర్వ ఉదయగిరిభాలే!
గాహే విహంగమ పుణ్యసమీరణ నవజీవనరసఢాలే!
తవకరుణారాగే నిద్రితభారతజాగే,
తవచరణేనతమాతా.
జయజయజయ హేజయరాజేశ్వర భారత భాగ్యవిధాతా!
జయహే జయహే జయహే జయ్‌జయ్ జయ్‌జయహే॥

290. బేహాగ్ - ఝంపతాళము.

జయ జగ జీవన జగత - పాతహే,
జయ దీనశరణ శుభ - దాతాహే,
జయ విఘ్న నాశన వి - ధాతాహే,
జయదేవ జగత పితా - మాతాహే॥ జయజగ.
హృదయాధారహృది - జ్ఞాతాహే,
భయ తాప - హరణ భవత్రాతాహే,
దీనజన ద్వారే, డాకేతుమారే,
దేహిప్రసాద పరమాత్మాహే॥ జయజగ.

291. మిశ్ర - ఏకతాళము.

జయదేవ, జయదేవ, జయమంగళదాతా,
జయజయ మంగళదాతా,
సంకట భయదుఃఖత్రాతా, విశ్వ
భువన - పాతా, జయ.

1. అచింత్య అనంత అపార, నాహితవ ఉపమా,
ప్రభు నాహితవ ఉపమా,
విశ్వేశ్వరవ్యాపకవిభు, చిన్మయరూపమహాత్మా॥ జయ.

2. జయ జగవంద్యదయాళు, ప్రణమితవచరణే,
ప్రభు ప్రణమితవచరణే,
పరమ శరణతుమిహో, జీవన మరణే॥ జయ.

3. జగతతారణ దీనేశ, సుఖశాంతిదాతా,
ప్రభుసుఖ శాంతిదాతా;
శరణాగత వత్సలతుమి, పరమపితామాతా॥ జయ.

4. అపనా - ప్రతినిరఖినాదే ఖినిస్తార్,
ప్రభునాదేఖినిస్తార్;
ఏకమాత్ర భరసాహైశరణాతోమార్॥ జయ.

5. శత అపరాధీ అమరా, పాపతుమాక్షరహే
ప్రభు పాపతుమాకరహే;
తవ ప్రసాదలాభేప్రభు, పాపతాపనారహే॥ జయ.

6. మిలియే భక్తసమాజ, మాగివరాభయదాన్
ప్రభుమాగివరాభయదాన్;
కృపాకరహే కృపామయ, దా ఒచరణోస్థాన్॥ జయ.

7. కీఆర్ యాచిబ అమరా, కరిహే ఏమీానతి,
ప్రభుకరిహే ఏమీానతి,
ఏలోకే సుమతిదాఒ, పరలోకే సుగతి॥ జయ.

292. మిశ్రరాగము - ఏకతాళము.

జయదేవ జయదేవ జయత్రిభువనకర్తా । ప్రభు సబకే ఆశ్రయదాతా భయసంకటహార్తా.

1. బడచేతన సబజేతే మహిమాతవగావే । ప్రభు రాజాప్రజా సబహి తుజకో శరణావే.

2. అటులతుహారికరి కరుణవర్ణనహి జాయీా । మంగళ కీర్తితుమారీ గగనస్థగగనచ్ఛాయీా.

3. తుమచేతన పరమేశ్వర । శుమపూరణస్వామీ పుణ్యాపాపమమదేఖో ప్రభు అంతర్యామీ.

4. అటులజ్ఞానకీ చహుదిశజ్యోతి విస్తారీ । నిరఖునిరఖు హోచకితజగకే నరనారీ.

5. హాయ అనంత తవశక్తీ వర్ణనకి మకీజే । కరోగర్వ ప్రభుమారణ, నిజ ఆశ్రయదీజే.

6. భిక్షాయహి హాయ హామరీ హేమంగలదేవా । నిశిదినహో ఉత్సాహిత కరతేతేరీసేవా.

293. కాంభోజి - రూపకతాళము.

జయదేవా జయదేవా - జయ త్రిభువనకర్తా
జయ సర్వాశ్రయదా - భయసంకటహర్తా॥ జయ.
నీమహిమను కొనియాడను - నిఖిలపరాపరతతులు
నీయుండదటందలవంతురు - నిఖిలాశ్రితులు ప్రజలు॥ జయ.
వర్ణింపఁగఁ దరమే నినుఁ - బరమదయాకరమూర్తి
పూర్ణముగా వేఁడుకొందుము భువి - దివినీయధికీర్తి॥ జయ.
చేతనములచేతనమయి - చెలఁగుదు సంతతమున
ప్రీతిని బహిరంతరముల - నీకొంతువు సతతము॥ జయ.
నీజ్ఞానమె కలుగఁడలను - నిగనిగమని వెలుఁగ
సుజ్ఞానులు స్త్రీపురుషులు - చూతురు సుచోద్యముగ॥ జయ.
వర్ణింపఁగఁదరమే నీ - పరమాద్భుతశక్తి
చూర్ణము చేయుము గర్వము - సురుచిరసద్భక్తి॥ జయ.
అతిశయమగునుత్సాహం - బున బడుదు నీసేవ
భిక్షముగాఁగోరితి మిదు - ప్రేమస్వరూప దేవా॥ జయ.

294. భైరవి - రాగము.

జయజయ జగదీశ జగత్ప్రాణ స్వామీ
జాగిరయే ప్రకృతికరే తవగుణగాన స్వామీ ॥ జయ.
1. ఉదితతరుణభాను - ఉజ్జ్వలగగనస్వామీ
మహిమా - కిరణతవవిభాయిల భువనస్వామీ॥ జయ.

2. ప్రకృతిరమా ర్ఝూ హేరి తవ పేమానన్ హే ।
విమల ధ్యానందే నీరేభా సే ప్రాణమన్ హే॥ జయ॥

3. శతకంఠే పాఖీగణ్ గాయి ఛే కానసే హే ।
హీనకాతో ధాకి మోరా నీరబకేమ నే హే ? జయ॥

4. ప్రకృతిరస నే కరితవ నామగాన్ హే ।
ధాకిప్రాణనాథబోలి ఖులి మనప్రాణ హే॥ జయ॥

5. జయజయ ప్రాణాధార్ కరుణానిధాన హే ।
పాపతాప హారీతుమి అమృతసోపానీ హే॥ జయ॥

6 ప్రీతిరకుసు మగులితు తేభి జత నే హే ।
ఉపహారదిబో నాధ ప్రణమి చరణే హే॥ జయ॥

295. నాటు బేహాగ్ - ఝంపెతాళము.

1. జయ పరమశుభసదన - బ్రహ్మసనాతన,
కరుణాఒర సాగరకలుష నివారణ॥ జయ॥

2. జయవిశ్వపాతా - అనంతవిధాతా,
జయదేవ, దేవేశ, జీవేర జీవన॥ జయ॥

296. సురటిరాగము - ఝాపుతాళము.

జయజయ లోకేశ! జయజయ ప్రాణేశ!
జయజయ శీతల కరుణామృతధర!
జయజయ! యాచక చాతక జీవిత
దాహసంహార! తాపసంహార! మంగళం॥ జయ॥
నీల నీరదరథ నేమినిస్వనము వి
శాలగగనవీథిఁ దేలరావోయి!
గంభీర గర్జావిజయ శంఖధ్వానముఁ
హరిదంతాక్రాంతమై మొరయరావోయి! మంగళం॥ జయ॥
తరళసౌదామనీ కరదీపికాకాంతి
భువన భువనముల మెరయ రావోయి!
హరి విచిత్రమయూరీపింఛాళి వి
హరివీథుల నాట్యమాడ రావోయి! మంగళం॥ జయ॥
వాహినీభంగ సందోహ మాగధగీతా
కైవారములతోడ గదలి రావోయి!
సకల చరాచర సామంత పరివార
పరివేష్టితుండవై తరలి రావోయి! మంగళం॥ జయ॥
చిరవిరహానల పరితప్త మీముగ్ధ
సరసీహృదయము పొరల రావోయి!
సంతతామృతరాగా నంతగంభీర ప్ర
శాంత వారిధార ముంపరావోయి! మంగళం॥ జయ॥

297. నవరోజు. మిశ్రగతి. ✓

జయముజ్ఞానప్రభాకరా! జయము శాంతిసుధాకరా!

జయము మోహాతమోహరా! జయజయ కరుణాకరా!

శ్రితజనగణ మందారమ! సేవితముని హృద్భృంగమ!

పతితత్రాణకారణమా! ప్రవిమలానంద పూరను. జయము.

భాను చంద్రతారాగణ భాస్వదమల భూషణా!

సూనపల్లవ పత్త్రశోభిత సురభిళపూజిత చరణా! జయము.

శ్రావ్యరుత శకుంతగీత జయస్తోత్ర పరితోషణ!

నవ్యప్రకృతి రమణీయసు కావ్యమధుర పూరణా! జయము.

మానవభాగ్యవిధాతా! దీన సంఘ పరిత్రాతా!

ప్రాణిహృదయరాజ్యనేతా! బ్రాహ్మసుఖసంప్రదాతా! జయము.

పరమభక్త జీవిత మృదు ప్రసవమాలికా భరణా !
నిరుపమ మధురప్రణయా నంద సుధాశీతకిరణ !
జయ్ జయ్ జయ్ జయ రాజేశ్వరా, ప్రభూ !
శ్రితమునిగణచిత్తవికస్వరసుమ మధుకరమూర్తి !
శతసహస్ర భానుకోటి జిత తేజో దివ్యకీర్తి !
జయ్ జయ్ జయ్ జయ రాజేశ్వరా, ప్రభూ !
వికృతపాప భయదతాప ఘనజలదప్రభంజనా !
సకలప్రాణిహృదయ దుఃఖ సాంద్రవనీ హుతాశనా !
జయ్ జయ్ జయ్ జయ రాజేశ్వరా, ప్రభూ !
ప్రియభారత జనయిత్రీ నిత్యభాగ్య శుభవిధాత
ప్రియతమ నిర్మల విశాల బ్రాహ్మసుధర్మ ప్రదాత
జయ్ జయ్ జయ్ ! జయ రాజేశ్వరా, ప్రభూ !

300. సౌరాష్ట్రము - అటతాళము.

నీదివ్య తేజమునకు - నిత్యజయ మంగళం
నిఖిలోర్వి జనుల కెల్ల - నిత్యానంద మొసగు॥ నీ॥
సకలోర్వి మతములకును - సకల సాధు బృందములకు॥ నీ॥
పుణ్య ప్రతిష్ఠాపనలకు - పూజ్యమైన వారి కెల్ల॥ నీ॥
మహమ్మదాది ప్రవర్తకులకును - మహితయశోవంతులకును॥ నీ॥
సకల వేద శాస్త్రములకు - సత్యసంధులకును నెపుడు॥ నీ॥
శాంతిగోరు సజ్జనులకు - భ్రాంతిబాపు నీకు నెపుడు॥ నీ॥

301. ఝుంజూటి - ఏకతాళము.

ధన్య ధన్య ధన్య ఆజి దినయా సందకారీ
సబేమిళే శివసత్య ధర్మ భాగనే ప్రహారీ॥

1. హృదయే హృదయే తో మారి నాథాను - దిశిదిశి
[శివ పుణ్యనామ,
భక్తజన సమూహ ఆజిస్తుతికరే తో మారీ॥

2. నాహి చాహి ధన, జన, మాన, నాహినాహి
[అన్యకామ,
ప్రార్థనాకరేతో మూంరే - ఆకుల నగనారీ॥

3 శివపదే ప్రభు లయిను శరణ్, కిధయా విపదే
[కిధయా మరణ్,
అమృతే రఖుని పాయిను జఖన్, జయ
[జయ తో మారీ॥

302. కాంభోజి జంలా - సగాంటి.

ప్రభు మంగళశాంతి సుదాయక హో, శివ - సేతు
[సహోసహి మాలయ హో,
జయవిఘ్న వినాశన పావన హో; జయ
[పూర్ణ పవిత్ర కృపాఘన హో,
జయ పుణ్య నిధే గుణసాగర హో; ఆజి ఏకు
[బనే కరుణాకర హో॥

303. జంఝూటి రాగము - ఏకతాళము.

పాదప్రాంతే రాఖో సేవకే
శాంతిసదన సాధనధన దేవదేవహే॥

సర్వలోక పరమశరణ, సకలమోహ కలుషహారణ,
దుఃఖతాప విఘ్నతారణ, శోకశాంతస్నిగ్ధచరణ
సత్యరూప ప్రేమరూపహే
దేవ మనుజ వందితపద విశ్వభూపహే॥

హృదయానందపూర్ణ ఇందు, తుమి అపార ప్రేమసింధు,
యాచె తృషిత అమియబిందు, కరుణాలయ భక్తబంధు,
ప్రేమనేత్రే చాహో సేవకే,
వికసితదళచిత్తకమల హృదయ దేవహే॥

పుణ్యజ్యోతి పూర్ణగగన, మధురహేరి సకల భువన,
సుధాగంధ ముదితపవన, ధ్వనితగీత హృదయ భవన,
ఏషో ఏషో శూన్యజీవనే
మిటాఓ ఆశ, సబపియాస అమృతప్లావనే॥

దేహజ్ఞాన, ప్రేమదేహ, శుష్కచిత్తే వరిషో స్నేహ,
ధన్యహోక్ హృదయదేహ, పుణ్యహోక్ సకలగేహ॥
పాదప్రాంతే రాఖో సేవకే
శాంతిసదన సాధనధన దేవదేవహే॥

301. ఝుంజూటి - ఏకతాళము.

ధన్య ధన్య ధన్య ఆజి దినయా నందకారీ
సజేమిళే తవసత్య ధర్మ భారతే ప్రచారీ॥

1. హృదయే హృదయే తోమారినాథాను - దిశిదిశి [శివ పుణ్యనామ,
భక్తజన సమాజ ఆజిస్తుతికరే తోమారీ॥
2. నాహిం చాహిధన, జన, మాన, నాహించాహిం [అన్యకామ,
ప్రార్థనాకరేతోమారే — ఆకుల నరనారీ॥
3 తవపదే ప్రభు లయిను శరణ్, కిభయ విపదే [కిభయ మరణ్,
అమృతే రఖిని పాయిను జీవన్, జయ [జయ తో మారీ॥

302. కాంభోజి జంగ్లా - సగాంది.

ప్రభు మంగళశాంతి సుధాకర హే, భవ — సేతు [సంసారసహి మూలయ హే,
జయవిఘ్న వినాశన పావన హే; జయ [పూర్ణ పవిత్ర కృపాఘన హే,
జయ పుణ్య నిధే గుణసాగర హే; ఆజి ఏను [ప్రణతే కరుణాకర హే॥

303. జంఝూటి రాగము - ఏకతాళము.

పాదప్రాంతే రాఖో సేవకే
శాంతిసదన సాధనధన దేవదేవహే॥
సర్వలోక పరమశరణ, సకలమోహ కలుషహరణ,
దుఃఖతాప విఘ్నతారణ, శోకశాంతస్నిగ్ధచరణ
సత్యరూప ప్రేమరూపహే
దేవ మనుజ వందితపద విశ్వభూపహే॥
హృదయానందపూర్ణ ఇందు, తుమి అపార ప్రేమసింధు,
యాచె తృషిత అమియబిందు, కరుణాలయ భక్తబంధు,
ప్రేమనేత్రే చాహో సేవకే,
వికసితదళచిత్తకమల హృదయ దేవహే॥
పుణ్యజ్యోతి పూర్ణగగన, మధురహేరి సకల భువన,
సుధాగంధ ముదితపవన, ధ్వనితగీత హృదయ భవన,
ఏషో ఏషో శూన్యజీవనే
మిటావో ఆశ, సబపియాస అమృతప్లావనే॥
దేహజ్ఞాన, ప్రేమదేహ, శుష్కచిత్తే వరిషో స్నేహ,
ధన్యహోక్ హృదయదేహ, పుణ్యహోక్ సకలగేహ॥
పాదప్రాంతే రాఖో సేవకే
శాంతిసదన సాధనధన దేవదేవహే॥

304. సాధనామక్రియ రాగము - ఝాంపతాళము.

మంగళం మహిమాప్రసారా ! మంగళం
మంగళం సజ్జన మానసకమలపతంగ
కారుణ్యాంత రంగ నీకెప్పుడు.

1. శ్రీలలితాంచిత చిదచిదాత్మక జగ
దాలికి సాధుజనాలికి బహువిధ
కాలములకు నందుఁ గావించు క్రియలకు
మేలుగ వీనిని మెఱయించు నీకును.

2. మానిత బ్రాహ్మ సమాజములకు నెల్ల
వానిశాఖలకు సద్వానిపోషకులకు
జ్ఞానులై వారితో జతగూడి ఈశ్వర
ధ్యానకీర్తనములఁ దనరెడు వారికి.

3. భాగవతులకును బ్రహ్మోపాసకులకు
బాగై వెలయు వారి భక్తిశ్రద్ధలకును
రాగ ద్వేషాది రహితులకును నిజ
భోగాభోగ సమ బుద్ధి యుక్తులకును.

4. సత్యవాదులకును సన్మార్గ చరులకు
నత్యంత ధార్మికులగు నార్యవరులకు
ప్రత్యహమును శుభా భయములఁ గరుణించు
నిత్యానందుఁడవైన నీకు నీచరితకు.

305. సౌరాష్ట్రరాగము - ఆదితాళము.

సర్వాంతర్యామి నీకు - సదా జయమంగళం॥

ఉర్విని సర్వమును - నిర్విఘ్నముగ నేలు ॥ స॥

ఆత్మలకాత్మవై - ఆనంద మొసఁగుచుండు ॥ స॥

దీనులపాలిపెన్ని - ధానమై వెలయుచుండు ॥ స॥

సర్వభూతములకు - సమసౌఖ్య మొసఁగుచుండు ॥ స॥

కామాంధకారులకు - కనుమఱఁగియున్నట్టి ॥ స॥

మదినిలిపిచూచువారి - సునయనుఁదోఁచునట్టి ॥ స॥

భావపురీశుఁడవై - ప్రణతార్తిహారుఁడవైన ॥ స॥

306. జంఝూటి - తిశ్రచాపు.

వినతులొనర్తు విశ్వనాథ - వినుము మాదు ప్రార్థనల్

విఘ్నముల్బాపి, వివేకమిచ్చి - విమలానంద మొసగుమి ॥ విన॥

ఆపదలను జిక్కువేళ - అనాహారముగ నున్న వేళ

తాపములతో జిక్కువేళ - దయనుజూపి కావుమి ॥ విన॥

దారితప్పియున్న వేళ - దయను మరచియున్న వేళ

కరముగాసిలి యున్న వేళ - కనికరించి బ్రోవుమి। విన॥

ధర్మయుద్ధము సల్పువేళ - దానధర్మము జేయువేళ

ధీరభక్తుల జేరువేళ - ధైర్యమొసగి గావుమి॥ విన॥

ఆనంద గానము జేయువేళ - నమిత భక్తి జూపు వేళ

అనాథజనుల గాచువేళ - వినయమిచ్చి బ్రోవుమి॥ విన॥

307. జంఝూటిరాగము - ఆదితాళము.

పల్లవి

రండు మనజీవితముల గోరుచున్నది.

అనుపల్లవి

బ్రాహ్మధర్మము సకల ధర్మరాజము ॥
బ్రాహ్మధర్మము - మన బ్రాహ్మధర్మము ॥రండు॥

చరణములు

ప్రభుని ప్రాపుజేసి ధర్మశాస్త్రహేమమానము
రక్షకు డతడే, జీవనవల్లభు డతడే,
నాయకుడతడే, మనస్వామి యతడే ॥రండు॥

ముందుగ వెన్క లెన్ని యున్న గురియును ముందురే,
సందియమేలా, జాలు పొందనేలా,
ధైర్యము లేదా, విశ్వాసము లేదా ॥రండు॥

మహిత బ్రాహ్మధర్మ ప్రబోధకుల, కార్యశూరుల,
మాన్య చరితుల ఆజ్ఞ మఱచిపోయితే
మఱచిపోయిరే, మన బ్రాహ్మవీరుల ॥రండు॥


308. సురటి - ఛాపుతాళము.

మంగళం మంగళం మాప్రభునీకు మంగళం ॥మంగళం॥

శృంగారమగు సృష్టి చిత్రముగాఁ జేసి
నింగి నేల నిండి - పొంగి రంగారుచు
తుంగమహిమతో - వెలింగెదు దేవ ॥మంగళం॥

నీయాజ్ఞ పాలించు నీతివర్తనులకు
నీయానందమె యిచ్చి - నెటేఁ బ్రోచినీదు
న్యాయమె ప్రకటించు - మాయయ్యనీకు ॥మంగళం॥

సదమలమగునీదు - సద్గుణ పుంజము
ముదముతో నొదకించు - మదితోడ మాదౌ
హృదయాబ్జమందున - నుదయించు తండ్రీ ॥మంగళం॥



తృతీయ భాగము.

బ్రహ్మపద్యములు.

"సత్యాన్న ప్రమదితవ్యం ధర్మాన్న ప్రమాదితవ్యం కుశలాన్న ప్రమదితవ్యం సత్యంవద । సమూలోవా ఏష పరిశుష్యతి యోఽనృతమభివదతి. ధర్మంచర । ధర్మాత్ పరంనాస్తి । ధర్మఃసర్వేషాం భూతనాం మధు."

దీనరక్షక శతకము.



ఉ॥ శ్రీకర తావకాంఘ్రి సరసీజము లుత్పల మాలికాదిగం ।
ధాకలితప్రసూన నిచయంబుల చేతను బూజజేసెదం ।
జేకొని నాదుపాపములఁ జెండి దయామతితోఁడ బ్రోవవే ।
ప్రాకటమౌను నీమహిమ పండితకోటికి దీనరక్షకా॥ 1.

చ॥ ఎఱుఁగనుశబ్దసౌష్ఠవము లేమియెఱుంగను పాకశయ్యలే ।
నెఱుఁగనువృత్తిభావముల నెల్లనెఱుంగను రీతిజాతులే ।
నెఱుఁగనుదోషముల్ ధ్వనుల నేక్రియమత్కృతి నందెవోసుమీ ।
చెఱుకున వంకగల్గినను జేఁదగునా రుచి దీనరక్షకా॥ 2.

చ॥ ఉభయవిభూతి నాయకుఁడ వోరిదయామయ యప్రమేయమా ।
కభయమొసంగవేయనుచు నార్తులు నిన్వినుతింప వారికిన్ ।
విభవములిచ్చి యేలితని వేమఱుఁ దెల్పగవచ్చినాఁడనో ।
శుభకర యుష్మదీయ పదశోభఁగనుంగొన దీనరక్షకా॥ 3.

ఉ॥ ఈవనయంబు దోషముల నెల్లను బోవఁగఁ ద్రోసి నేఁచితా ।
సావళిఁ గాఁచు ప్రోడవని సారెకు నీపద సారసంబులన్ ।
భావనసేయుచుందు నిఁక బాములఁ దూఁగ నెంచన్ని కావవే ।
పావననామ భక్తజన బంధవిమోచక దీనరక్షకా॥ 4.

చ॥ కరుణను మానవాధములఁ గావఁగఁ గంకణమూని పుట్టి స ।
త్వరమతిఁ బెక్కులం బహువిధంబులఁ బ్రోచిన తీరువిన్న నా ।
కరుదుగ నాశపుట్టె నను నాకరిణిస్ గృప సేసి చిత్తమున్ ।
దిరముగ నిల్పి తాపములఁ దీర్చవవంచును దీనరక్షకా॥ 5.

చ॥ సవినయవాక్యపుంజములఁ జాలఁగ నీదు పవిత్రనామమున్ ।
దవిలి జపించు వారికి యథావిధి సద్గతి గాఁదెల్పియున్ ।
ప్రవిమల సాధనంబులు గృపామహనీతిన్ దయ జేసితక్కటా ।
యువమతినంచు నన్ను విడనాడకుమయ్య దీనరక్షకా॥ 6.

శా॥ లీలాకేళి విలాసవిభ్రమములన్ లీనంబుగా నున్న నే ।
న్నే లీలన్ భవదీయదాసుఁగ నీ చెంతంగ దా యుంచుమా ।
జాలిం గుందుచునున్న వాఁడను జూపి స్వామీ కటాక్షించి న ।
న్నేలాగైనను దేల్చి యేలుకొనరాదే దీనసంరక్షకా॥ 7.

మ॥ దురహంకారుఁడ దుస్స్వభావుఁడను నేనుష్టుండఁ గష్టుండ నే ।
వరపాదంబుల నాశ్రయించితిఁక దుర్వ్యాపారముల్మాన్పి దు ।
ర్భరతాపంబుల నెల్లఁ బోనడఁచి నీపాదాశ్రితుం జేసి నా ।
వెరపుందీర్పఁ గృపావిశేషమున రావే దీనసంరక్షకా॥ 8.

చ॥ అమితములైనపాపము లహర్నిశ మిట్లడలేక చేసి నే।
విమతుఁడనైతి మార్గమిక వేరెకనంబడదెందుఁ జూడనీ॥
సముచితసత్కృపారసముఁ జక్కఁగ నాపయిఁ జిల్కి మక్కువన్।
దమమునడంచి నీదుపదదాస్యమొసంగవె దీనరక్షకా॥ 9.

ఉ॥ నేరక నేనొనర్చిన యనేకదురాగతదుష్టచేష్టలే।
పేరిచి పెద్దపెట్టునను భీతిలఁజేయుచునున్న వయ్యెనా।
నేరములెల్లసైఁచి కడు నెయ్యమున న్గరుణించి కావవే।
తారకనామ దాసజనతాపనివారక దీనరక్షకా॥ 10.

చ॥ దుడుకులజేసినాఁడఁ గడుధూర్తులతోఁ జరించినాఁడనా।
గడెములు సల్పినాఁడఁ బలుగాకులఁగూడి మదించినాఁడ నీ।
యడుగుల జాడనేఁడు వడయం గడువేడుక వచ్చినాఁడనా।
విడఁగుతనంబుల న్మఱచి వేగమె ప్రోవవె దీనరక్షకా॥ 11.

చ॥ సతతమునీయుదాత్తపద సంస్మరణంబునఁ బాపులెల్ల స।
ద్గతికిరవైరటంచు వినఁగాఁ జవిప్రబ్బెను మీకథారసం।
బతులితభక్తిఁగ్రోల నదియబ్బునొ యబ్బదొ నాదుభాగ్యమే।
గతిఁగననున్న దోయఘుని కాయనివారక దీనరక్షకా॥ 12.

ఉ॥ దాసుఁడనంటి నీకృపకుఁ దద్దయుఁ బాత్రుఁడనంటి నేరముల్।
సేసితినంటి బంధములఁ జిక్కితి నంటివివేకశూన్యతన్।
గాసిలి యుంటి నన్ను దయఁ గైకొనిరక్షణ సేయుమంటి నే।
దోసిలిబట్టి యుంటినిఁక దోసములెన్నకు దీనరక్షకా॥ 13.

ఉ॥ వింటిని నీప్రభావముల వీనుల విందుగ భక్తకోటిచేఁ ।
గంటిని నీమహాత్మ్యమును గన్నులపండువుగాఁగ నెంగునీ ।
వంటిదయాపయోధి భువినెందున లేదనినమ్మియుంటి నీ ।
బంటులబంటునంటి నెడఁబాయకుమంటిని దీనరక్షకా॥ 14.

ఉ॥ నమ్మితి నీపదద్వయము నమ్మితి నీకరుణాంతరంగమున్ ।
నమ్మితి నీదృఢవ్రతము నమ్మితి నీదుసచ్చరిత్రమున్మదిన్ ।
నమ్మితినీవిలాసమును నమ్మితిదాసుల నేలుభవ్యగుణున్ ।
నమ్మితినన్నుఁ బ్రోవఁగల నాథుఁడవీవని దీనరక్షకా॥ 15.

ఉ॥ వీడను నీపదాబ్జముల వేసట నాకొకింతె దల్చెదన్ ।
వేడను వేఱ దైవముల నెవ్వరినైనను నిన్నుఁగాని నే ।
నాఁడనుమాటిమాటు భవదాజ్ఞకు నెన్నడు నాన్యలోపను ।
న్నాఁడ ననాథనాథుఁడవు నాకిఁకనీవని దీనరక్షకా॥ 16.

ఉ॥ నేరను స్తోత్రపాఠముల నేరను మంత్రవేదకర్మముల్ ।
నేరనుదైవదూషకులఁ జేరను నాస్తికవాదులన్ వృథా ।
కోరనుగొప్పమెప్పులను గోరను హానికింపుఁ దోఁచకన్ ।
దూరను నీదుభక్తులను దోషభయంబున దీనరక్షకా॥ 17.

చ॥ అతులిత బుద్ధిహీనులకు నబ్బునె నీచరితామృతంబుకు ।
స్థితమతులైనవారలకుఁ జేకుఱునే భవదంఘ్రిసేవయు ।
స్థితిఁబడిత్రుళ్ళుధూర్తులకుఁ జిక్కునె నీదుకథాసుధారసం ।
బతులమహావిభూతినిలయా సుగుణాత్మక దీనరక్షకా॥ 18.

చ॥ నయవినయాళితోఁడ శరణంచును నీదరి జేరువారికి ।
న్భయములఁబాపిఘోరతర పాతకకోట్లనడంచి వారలన్ ।
రయమునవాదరించి యనురాగమునం గరుణింపుచున్న నీ ।
దయకెనయేదియిమ్మహిని దాసవిలోలన దీనరక్షకా॥ 19.

మ॥ విమలంబై విశదంబునైవిపులమైవిస్తారమైవిర్వ్యయై ।
ప్రమదంబై పరిశుద్ధమై ప్రబలమై ప్రఖ్యాతమై భవ్యమై ।
సమమైసాత్వికమై సదాసులభమై సామ్రాజ్యమై స్థాయియై ।
రమణీయాకృతిఁ జెందెనీదయ యుదారా దీనసంరక్షకా॥ 20.

చ॥ తెలిసెఁగదాభవన్మహిమదివ్యముగా సచరాచరంబులన్ ।
వెలసెఁగదా భవత్కరుణ వెల్లడిగా నిజసేవకావళిన్ ।
నిలిచెఁగదాభవద్యశము నిత్యముగా జగతీతలంబునన్ ।
గలిగెఁగదాభవద్గుణము గానము సేయఁగ దీనరక్షకా ॥ 21.

ఉ॥ చిక్కెను నీకథామృతము చేరల జుఱ్ఱఁగ నాకు నేఁడహో ।
దక్కెనునీపదార్చన సదాముదమందఁకహస్తపాళికిన్ ।
మెక్కెనునీదునామరుచి మేలనినారసనంబుతృప్తిమై ।
స్రుక్కెను నాయఘంబులిఁక జూడఁగదేదయ దీనరక్షకా॥ 22.

ఉ॥ తల్లివి తండ్రివిన్ దొరవు దాతవుభ్రాతవు సత్ప్రభుండవున్ ।
జల్లనివాఁడవున్ బ్రియముఁజల్లెడివాఁడవు తోఁడునీడవున్ ।
సల్లలితప్రభావుఁడవు చక్కనిప్రోఢవు నామనంబురం ।
జిల్లగజేయువాఁడవని చేరితిఁగూరిమి దీనరక్షకా ॥ 23.

ఉ॥ ఏమనివిన్నవింతుఁ గుదకేమివరంబులు నిన్నుఁగోరుదున్ ।
నామదినున్న కోరిక లనంతము గావున వానిలోన నా ।
కేమియొసంగెదో యొసఁగు మేమియు మానిన మాను మెంతయున్ ।
నీమముతోడఁజిత్తమున నేగ్రహియించెద దీనరక్షకా ॥ 24.

చ॥ కరితురగాది వాహన నికాయములాయము లేమిలెక్కసుం ।
దరమగుమందిరంబులు సుధామయహార్మ్యము లెంతలేసినీ ।
చరణసరోజయుగ్మమెదఁ జారుతరంబుగఁ జేర్చువారికిన్ ।
వరశుభదాయకా సకలపాపనివారక దీనరక్షకా ॥ 25.

ఉ॥ తావక సత్కథామృతపు ధారలుగ్రోలెడి జిహ్వజిహ్వయీ ।
పావననామకీర్తనము భక్తిని బాడెడి నోరునోరయీ ।
సేవఁగరంబురక్తిగను జేసెడిచేతులు చేతులౌజగ ।
త్వావనమీయెడన్ సలుపు దాస్యమెదాస్యము దీనరక్షకా ॥ 26.

ఉ॥ దీనశరణ్యనీవె యిఁక దిక్కని యుంటినినమ్మి నన్ను నీ ।
వానిఁగ నేలుకొమ్మి యపవాదములంగడు వేగఁజిమ్మి నా ।
మానసముగావరమ్మి యభిమానమునం గరుణింప లెమ్మినీ ।
ధ్యానముమానసుమ్మి సదయా వరదాయక దీనరక్షకా ॥ 27.

చ॥ నినువిడనాడనయ్యయిఁక నేరములెన్న కుమయ్య దిక్కునా ।
కనిశము నీవెయయ్య భవదంఘ్రిలజూపగదయ్య దోసముల్ ।
పెనఁగొనియున్నవయ్య నెపమెన్నిననోరువ నేరనయ్య నా ।
మనవివినంగ దయ్యయనుమానము దీరఁగ దీనరక్షకా ॥ 28.

ఉ॥ పట్టితిమీపదద్వయముఁబట్టిన పట్టెది వీడఁగట్టిగాఁ ।
కట్టితి దాస్యకంకణము గాదుసడల్పఁగ దాని నేరికిన్ ।
నెట్టితికోపపంకిలము నెవ్వగఁదూలఁగ నీదయాఝరిన్ ।
బెట్టనికోటమాకెపుడు పెంపుగనీకృప దీనరక్షకా ॥ 29.

చ॥ నిరుపమ సత్కటాక్ష కరుణింపవె యార్తజనానురక్షకా ।
కరుదుగ మోక్షభిక్షమిడ నాదటఁ జేయసదర్ఘదీక్షనీ ।
బిరుదుకుఁగా దుపేక్షయము బ్రీతులఁజేయఁగ నానపేక్షనో ।
నరకవిపక్ష దక్ష నిరపాయకృపాకర దీనరక్షకా ॥ 30.

చ॥ అమితదయాలవాల సుజనావనశీల భయార్తలోలస ।
ద్విమలయశోవిశాల పృథివీజనపాల కృపావిలోల యో ।
సమధిక హేలభవ్యగుణజాల ననుం గరుణింపవేల నీ ।
సముఖముజేరిచాలనుతి సల్పెదనిట్టుల దీనరక్షకా ॥ 31.

చ॥ కొలిచిననిన్నెఁ గొల్వవలెఁ గోరికతీరఁగ నెల్లప్రొద్దుమున్ ।
దలఁచిన నిన్నెఁదల్పవలె దప్పక కిల్బిష మెల్లబాయఁగన్ ।
బిలిచిననిన్నెఁ బిల్వవలెఁ బ్రీతికరంబుగ నేవిధంబునన్ ।
నిలిచిన నీదుసన్నిధినె నిల్వవలెన్సుమి దీనరక్షకా ॥ 32.

చ॥ అధముని నన్ను నీవుకృపనారసి మాన్యునిజేసితౌభళీ ।
వృథయగునే భవత్కరుణ వేయితలంపు లిఁకేలనయ్యనీ ।
విధితెలియంగనెంతటి వివేకికినైన నసాధ్యమౌఁగదా ।
బుధజనసౌఖ్యదాయక ప్రబోధగుణాత్మక దీనరక్షకా ॥ 33.

ఉ॥ న్యాయముదప్పకుండ మఱి యాదకు లోపము గాకయుండఁగ ।
న్యాయముదొల్గకుండ భువి నందఱు సోదరసౌఖ్యులంచెదరే ।
బాయకయుండ నన్ను బరిపాలనఁ జేసెడి సత్ప్రభుండవీ ।
వేయని నమ్మినాఁడ నను శీఘ్రఁ గాఁచవొ దీనరక్షకా ॥ 34.

ఉ॥ ఆర్తులఁబ్రోచువాఁడవని యార్యులచే వినుచున్న నీవుకన్ ।
వార్తలె నిక్కమంచు ననివార్యమున న్మదినాటుకొనఁగా ।
ధూర్తులకుప్రయత్నములఁ దూఱఁగనీక నన్ను గాచితో ।
యార్తశరణ్య నీబిరుదు సార్థకమాగతి దీనరక్షకా ॥ 35.

చ॥ తులువలు నిర్నిమిత్తముగ దూఱుచుఁ గిన్కను లేనిపోనివా ।
దులను ఘటించియెంచి తమదోసములన్ని యొనర్చి వైచిని ।
ర్మల మతినున్నవారి కనుమానము నాపయిఁ దోఁపఁ జేయఁగాఁ ।
దలఁగక నీవు నన్ను విశదంబుగఁ గావవె దీనరక్షకా ॥ 36.

ఉ॥ ఇంతటి ప్రేమనాయెడల నెంచుటకున్ గనఁ గానిదేవ నీ ।
కెంతటివాఁడ నీదుదయకెట్టులఁ బాత్రుఁడనో యెఱుంగన ।
త్యంతదయామయుండవని యెంచుచు సేవకు లెంచ లేకదా ।
వింతగదయ్య నీమహిమ విన్నను గన్నను దీనరక్షకా ॥ 37.

ఉ॥ నాకులదైవమా ధనము, నాయిలువేల్పు మదీయ భాగ్యమా, ।
నాకనుదోయివిందు, కరుణన్నుఁ గాచిన కన్నతండ్రిఁ నా ।
ప్రాకటపుణ్యరాశిననుఁ బాయక యేలిన ధర్మమూర్తివీ ।
వేకదయంచు నీపదములే మది నమ్మితి దీనరక్షకా ॥ 38.

చ॥ తెలిసికొనంగలేక భవదీయమహాత్మ్య విశేషజాలముల్ ।
బలికితినింద్యవాక్యముల బట్టఁగరానిమదోద్ధతిన్ గదా ।
యలుగునె దంతిరాజు శునకార్భటికెయ్యెడనైన నోదయా ;
జలధిమదీయదోషముల సైపఁగదేయికఁ దీనరక్షకా॥ 39.

మ॥ సతతంబు న్భవదీయ పాదభజనాసక్తిం బ్రవర్తింపకీ ।
గతిఁ గామాంధుఁడనై చరింపఁగఁ గదా కంటిందుదిందత్ఫలం ।
బతిలోభాత్మునకెట్లుగల్గునిలలో నానందసందోహమీ ।
వెతలందీర్చి కృపామతిన్ మనుపరావే దీన సంరక్షకా ॥ 40.

ఉ॥ ప్రాజ్ఞతలేదు నాయెడలఁ బ్రాజ్ఞుఁడనేనను గర్వమెచ్చునా ।
యజ్ఞతకన్న మేర నహీ గ్యాశలు చూడ ననంతముల్ త్వదీ ।
యాజ్ఞల రీతిఁ గాంచిన భయంబునఁ జిత్తముదత్తరిల్లున ।
ప్రాజ్ఞుఁడనంచునన్ను నెడబాయక ప్రోవవె దీనరక్షకా ॥ 41.

చ॥ పతితుడనంచు మాటికిని బల్కఁగ నేటికి నింద్రియంబులే ।
గతినను బట్టియాడ్చినను గాదనజాలక వానివెంట న ।
మ్మతిజనుచుంటిఁగాని యదిమంచియొ చెడ్డయొ నేనెఱుంగనా ।
గతితుడకేమిచేసెదవొ కార్యవివేచక దీనరక్షకా ॥ 42.

ఉ॥ కామితవస్తుసిద్ధికి నొకానొక వేషమువేసి మానవుం ।
డీమహి నీదుభక్తి నటియించి యభీష్టములందుచుండగా ।
నీమముదప్ప కెప్పుడతినిర్మలభక్తిభజించువారలు ।
ద్దామ విభూతిసంపదను దాల్పగయుందురె దీనరక్షకా ॥ 43.

చ॥ పతితుడ నేను నీవమితపావనమూర్తివి సర్వదుర్గుణా ।
న్వితుడను నేను నీవతుల నిర్మలసద్గుణ సంయుతుండవే ।
నతికఠినుండ నీవతిదయాగుణశాలివి కానన న్నునే ।
గతిగ రయఁ బింతువో యరసి కన్గొనవే కృప దీనరక్షకా ॥ 44.

చ॥ చదువుల మర్మము న్దెలియఁ జాలనివారికి మోక్షమార్గమున్ ।
విదితము సేయ సృష్టి యొక వేదముగా రచియించి వారిక ।
య్యది సులభంబుగాఁ దెలియ నంతటి దెల్పె యొసంగితీవె గా ।
సదయుఁడ వీవటంచు నికఁ జాటఁగ నేటికి దీనరక్షకా ॥ 45.

ఉ॥ చీమలు దోమలుం బులులు సింహములు న్మదసామజంబులున్ ।
భూమియు నాకసంబును సముద్రములున్ నదులున్ వనంబులున్ ।
నీమహిమాదిశక్తుల ననేకముఖంబుల దెల్పు నేమునీ ।
ప్రేమను పన్యసించెదము పెక్కువిధంబుల దీనరక్షకా ॥ 46.

ఉ॥ పచ్చని యాకు జొంపములు పండెడిపండ్లు సుమప్రకాండముల్ ।
నిచ్చలు నీదుకీర్తిగడు నేర్పునగానము సేయుచుండగా ।
నచ్చపుభక్తివాని గన నబ్బక యుండును నెవ్వెక్కైనని ।
మచ్చిక లెల్లమాకు దరమాతలపోయగ దీనరక్షకా ॥ 47.

ఉ॥ శూరుల శౌర్యధైర్యములు సూరిజనంబుల వాగ్విలాసముల్ ।
పౌరుల నీతిమార్గములు పండితవర్యుల తర్కవాక్యముల్ ।
ధారుణి రాజ్యతంత్రములు తాపసముఖ్యుల ధర్మశాస్త్రముల్ ।
సారెకు దెల్పు నీను విలసచ్చరితంబుల దీనరక్షకా ॥ 48.

చ॥ సుగుణవిశాల నీమహిమ సొంపుగనీభువి సుప్రసిద్ధమై ।
నెగడగగొందరేమొనిను నిర్గుణుడందురు కొందరన్ననో ।
జగతియెమిథ్యయందు రివిసాధ్యముగాని పథంబులంచునీ ।
యగణితమైన పాదయుగమాత్మభజించెద దీనరక్షకా ॥ 49.

ఉ॥ కొందఱు నీవులోకమును గోరి సృజించుటశోధయంద్రుసే ।
నందును నీతనూజుల సుఖాతిశయంబుల కంచుగానిచో ।
మందులమైనమాకు నసమానపునీపరిశోధనేలనీ ।
యందుబ్రగాఢ మార్గమునసంతయునిల్వదె దీనరక్షకా ॥ 50.

చ॥ మతములు పెక్కుశాస్త్రముల మార్గములన్న బహుప్రకారముల్ ।
మతిదలపంగనన్నియు సమానములేతుద కెంచిచూడగా ।
నతులితచాకచక్యముల నర్థవిభేదము సేయువారుమా ।
మతమెప్రశస్తమందు రభిమానమునంగద దీనరక్షకా ॥ 51.

ఉ॥ ఆలయమెందు నీకుగలదా యఖిలాంతరవర్తివెందునీ ।
స్థూలశరీరమేమిగుల జొక్కుపుటాలయమందెయుండినీ ।
లీలలజూపుచుండగడు విలీనముగాజగమెల్లనీవయై ।
పాలనసేయుచుండెదవు భవ్యగుణాత్మక దీనరక్షకా ॥ 52.

ఉ॥ ఎక్కడగన్న నీమహిమలే నిశదంబగుచుండనొక్కచో ।
నక్కజమొందుడెందము ముదావహమౌమరియొక్కచోటనీ ।
మక్కువ యన్నిటందుది సామానముగాఁ బ్రసరింపనెంతయుం ।
జొక్కకయుందు నేమనసు చోద్యమటంచును దీనరక్షకా॥ 53.

చ॥ నినుఁగొనియాడ నెంతటిజనుండను నీకుఁ బ్రియుండని కానునిన్నదా ।
మననము జేయఁజేయ ననమాధిక శాంతి జనించు నందుచే ।
తనుసుఖమించు నాత్మపవిత్రతం జెడు భోగముగాదె యంతక ।
స్తనువరిముక్తి లేదనుచు నమ్మికనిచ్చెను దీనరక్షకా ॥ 54.

ఉ॥ నీవు నరావతారుఁడవని నిత్యసులోకము దెల్పుచుండఁగా ।
జీవుల పాపముల్ గొనఁగఁ జేయఁగనన్నది యెట్లు సత్యమౌ ।
కావఁగ మూని సంతతము కారుణికుండవు కొందమానవుల్ ।
కేవలపాపకర్మములఁ గీడులనొందరె దీనరక్షకా ॥ 55.

ఉ॥ నీపదపద్మయుగ్మములు నిత్యము భక్తిగ జేయువారికే ।
గోపదలంటునంచు బుధులాడెడుమాటలు సత్యమౌను సం ।
తాపముదీర్చి కారుణధారలఁ బట్టుచు బుద్ధినిండు నీ ।
ప్రాపునఁ జేరువారలకు భాగ్యములబ్బవె దీనరక్షకా ॥ 56.

ఉ॥ పుట్టకముందె జంతువుల పాట్లను మేలు జెట్టినట్టి నీ ।
యట్టిదయాపయోధికలనం సలుపంగ నశక్తులమే ।
మెట్టిమహాపరాధముల నెన్ని యొనర్చిన నైచి నిల్చుచే ।
పట్టియ నేకభంగులను బాలన సేతువె దీనరక్షకా ॥ 57.

చ॥ రమణి యొకర్తు చీరకొక రాజును దానమువిచ్చి యావెతో ।
క్రమమున వాదవాదులకు గందలబెట్టినఁ గొంచు నేఁగుచుం ।
దమున ద్వదీయదాసులకు దాసుఁడనై వెనువెంటఁ బోవునీస ।
మదిక సత్కృపామహిమ సన్నుతిఁ జేసెద దీనరక్షకా ॥ 58.

ఉ॥ పుట్టిననాటనుండి బహుభోగసుఖంబులనిచ్చితమ్మిచే ।
పట్టినదంతయున్మరచి బాధయొకింతలభింప మానవుల్
గట్టిడిదైవయంచు నినుగారులు ప్రేలుచునుందురయ్యయో ।
యిట్టిదిగాదెలోకవిధ మేమని తెల్పుదు దీనరక్షకా ॥ 59.

ఉ॥ కూరిమిముద్దుబిడ్డలకు గోరినయర్థము లిచ్చితండ్రులా ।
ఘోరును దీర్పజాచెదరు బుద్ధిదలంపరు కీడుమేళ్ళనీ ।
వారసిమేలెమాకొసగనయ్యది గానకగుందుచుందుమో ।
ఛారుతరప్రచార సువిచారమెరుంగక దీనరక్షకా ॥ 60.

చ॥ చెలగుచునీతివాక్యముల జెప్పెదమెంచిమహోపదేశముల్ ।
తలగక సేయసాగెదము తాలిమి యుట్టిపడంగనెవ్వరేన్ ।
దలపడితోడురగమ్మనగ దాగుడుమూతలవాడమాడుమా ।
తెలిపికిమేమెసంతసిల్ల దెప్పరెయన్యులు దీనరక్షకా ॥ 61.

చ॥ తగవులుదెల్పువారె తమధర్మముదప్పి దురాగ్రహంబుచే ।
జిగిబిగి పోరజొచ్చెదరు జేనెనుపాట్టకుమట్టిగడ్డకా ।
బిగిరొయొకయింతసళ్ళినను ప్రేమనెపంబున నీతివాక్యముల్ ।
తెగబడిపల్కుచుండెదరు తీయనిమాటల దీనరక్షకా ॥ 62.

ఉ॥ మాటలతేటజూపెదరు మర్మమువీడరు కొందరెంతొయా ।
ర్భాటము సేయుచుండెదరు పట్టుమటున్నను పైకిరారయా ।
చాటున నన్నికార్యములు జంకకచేతురదేమియన్ననీ ।
నాటికి యిట్టిబూటకము నాణెమెయందును దీనరక్షకా॥ 63.

చ॥ ఎలమినిసంఘసంస్కరణ మెంతయుజేసెద మంచుఁబల్కియే
మ్మెలుపచరించి యందరిని మెండుగ హేళనమాచరించినె ।
చ్చెలులను బంధువర్గమును చిన్నలపెద్దల నీసడించువా ।
రలఘువశంబెదాని సుకరంబుగజేయగ దీనరక్షకా ॥ 64.

ఉ॥ శాంతము సర్వసమ్మతము సత్యముభూతదయాసమన్విత ।
స్వాంతముగల్గువారలకు సంస్కరణంబొనరింప జెల్లువి ।
భ్రాంతిమనస్కులేడ నెగబొప్పక సంస్కరణంబు లేద న ।
త్యంతమునిన్ను వేడి సుఖమందగ గాదొకొ దీనరక్షకా ॥ 65.

చ॥ ఇనుడుదయింపకుండిన యథేచ్ఛను చంద్రుడు గాకమానినన్ ।
వననిధులింక జొచ్చినను వహ్నిస్వతేజము దక్కయుండినన్ ।
గనక ముకాంతిబాసినను కాలముకస్వము మారినన్ సనా ।
తనముగునీదుశాసనము దప్పదొకింతయు దీనరక్షకా ॥ 66.

ఉ॥ ఇచ్చకువచ్చినట్లు ప్రజలిచ్చకమాడిన నాడనిమ్ము తే ।
కిచ్చగమోసగాడనుచు నేర్పడబల్కిన బల్కనిమ్మహో ।
రచ్చలకీడిపించి పలురాపులుబెట్టిన బెట్టనిమ్మని ।
సచ్చరితంబులోకమున జాటకమానను దీనరక్షకా ॥ 67.

ఉ॥ ఒక్కరునిందజేసిన మరొక్కరుస్తోత్ర మొనర్పసాగినన్ ।
వెక్కసమంది యింకొకరు వెక్కిరపించిన ప్రీతితోడనా ।
క్కొక్కరుచేరదీసి సరసోక్తులదెల్పిన వారినందరిన్ ।
నిక్కపుప్రేమగొల్పగను నేర్పవెనాకిల దీనరక్షకా ॥ 68.

ఉ॥ ఆదినిలేనిభేదము లనంతముగా గలిగించినట్టి దు।
ర్వాదములంగలంచి బహువైరములంబ్రబలించి సంతతా।
హ్లాదముబోనడంచి సకలాగమవేత్తలమంచు మించిసం।
వాదములాడువారి యపవాదమడంపవె దీనరక్షకా॥ 69.

ఉ॥ పట్టెడుబువ్వబెట్టి యొకపాటిస్వతంత్రమునిచ్చి యెన్నియో।
కట్టడలంగలంచి యధికారమొకింత యొసంగినట్టి యీ।
పట్టపురాజులంగదసి పాయకగొల్చెద రెట్టులైనచే।
పట్టెడువానినిన్ను మదిభక్తిదలంపరు దీనరక్షకా॥ 70.

చ॥ అడుగకమున్నె సాధనములన్నియథేచ్ఛ నొసంగిమాకునీ।
పుడమినిధారవోసి సమబుద్ధిస్వతంత్రము లెల్లనిచ్చి మా।
దుడుకులకోర్చి యెల్లప్పుడు తోడును నీదయ నామనంబు నీ।
యడుగులజేరమన్న భయమందును చిత్తము దీనరక్షకా॥ 71.

చ॥ వరజపదానధర్మములు వైదికకర్మలు యోగమర్మముల్।
పరమతపఃప్రచారములు భాసురవేదవిచారము ల్మహా।
త్తరమగు మంత్రభేదములు తాపసలోక వరప్రసాదముల్।
తరములుగానివంచు భవదంఘ్రులజేరితి దీనరక్షకా॥ 72.

ఉ। కానలయందుగాని వరగౌతమి తీరమునందుగాని స।
మ్మానితమైనసౌధమయ మందిరసీమల యందుగాని యే।
కోనసలయందుగాని నినుగోరిభజించెడు వారికెప్పుడుం।
ధ్యాన నిధానమయ్యెద వుదారకృపామతి దీనరక్షకా॥ 73.

ఉ॥ నాగలుగట్టనేర విపినంబుల నొంటిజరింపనేర సం ।
సారముపీడనేర నిహసౌఖ్యములందృజియింపనేర నా ।
హారముమాననేర నడిగాసలుపీడులు సేయనేర సాం ।
పారెను నీపదాంబుజము లాశ్రయించెద దీనరక్షకా ॥ 74.

ఉ॥ కావులుగట్టినేర గిరిగహ్వరభూములనుండనేరను ।
భూవిభవంబులన్నిటిని బుట్టలుగట్టుక బట్టనేర నా ।
నావిధవేదభావలక్షణంబుల నాకుపృచ్ఛనేల నీ ।
సేవలుచేయుచుండెద వసజేయునివారలు దీనరక్షకా ॥ 75.

చ॥ కనబడు మందునందెటును గన్నులపాడునగా సమస్తము౯ ।
గనుగొనుచుండు వెల్లపుడు కానలకోనల కొంచుబోయిన౯ ।
విని విననట్టులుండెదవు వేడుకజూచెదు వానిభంగిని౯ ।
వినుతిగనొనర్ప నాతరమె విశ్వమయుండవు దీనరక్షకా॥ 76.

ఉ॥ సుందరరూప నీసొగసు చూడగ చూడగ నాకు డెందమా ।
నందరసాబ్ధిదేలి సుఖమాత్రైకభోగనైభవంబున౯ ।
గందళితంబుగాంచె పులకాంకుర పూరితమయ్యె మేను నీ ।
యందముచందము౯ గనిన నాత్మసుఖింపదె దీనరక్షకా ॥ 77.

ఉ॥ చక్కనినీలిపట్టున ఘనందగుచాందిని గట్టియుండుపై ।
జొక్కపుపైడిబిళ్ళలను సొంపుగ గూర్చి మొలావెనర్చినల్ ।
దిక్కుల పూలబాగులను దీరిచినిల్పి యమూల్యరత్నముల్ ।
చెక్కినతాజ్మహాలనగ జేసితె లోకము దీనరక్షకా ॥ 78.

చం॥ ఫలములువాల్చి మాకుఁగడుభక్తినివేదనలిచ్చు వృక్షముల్ ।
పొలువుగఁబూలుబూచి మముపూజలొనర్చు లతావితానముల్ ।
పలుమరుమీచరిత్రములు పాడుచునుండు శుకవ్రజంబులో ।
న్నెలకొక నూలుపోగనుచు నేభజియింతును దీనరక్షకా ॥ 79.

ఉ॥ ఎప్పుడుసేతు నీస్మరణ ఎప్పటికప్పుడె నిత్యకృత్యముల్ ।
తప్పవుచిత్తమున్ననొక తావున నిల్వదు రాత్రివేళనే ।
చొప్పనజేతుమన్నను సుషుప్తిజనించును గాన నింక మా ।
యప్పరొ మాకునీస్మరణ కామడదూరము దీనరక్షకా ॥ 80.

ఉ॥ ఒక్కెడ రాచకార్య మికనొక్కెడ బుత్రకళత్రసేవవే ।
రొక్కెడనర్థసంగ్రహణ మొక్కెడ భుక్తివిముక్తి తంతులిం ।
కొక్కెడనింటిపోరు మరియొక్కెడ నాపద లిట్టులుండ నే ।
మెక్కెడ నీదుస్మరణ మెక్కెడ జేయుట దీనరక్షకా ॥ 81.

చ॥ పొదుపుగ మేము మాయుదరపోషణకుం బడుపాటులెల్లనీ ।
మదితలపోయుమయ్య యవిమానుగ మీపరిచర్యలంచు నే ।
మదియిదియంచు నాడుకొనుమాటలె మీనుతులంచు నెంచి స
మ్ముదమున జేయుకార్యములు పూజలనెంచుము దీనరక్షకా ॥ 82.

చ॥ వినయములేనివిద్య సువివేకములేనివిమర్శసత్వముల్ ।
గనుగొనలేనిప్రాజ్ఞత వికాసములేని దయాదిశేషముల్ ।
మననము లేనిభక్తి తఃమాటలనిల్కడలేనియుక్తియే ।
పనికిని గానవండ్రు భవబంధవిమోచక దీనరక్షకా ॥ 83.

చ॥ మగటిమి లేని పేల్మి యసమానులతోడను మాల్మి యెన్నడున్ ।
పగచెడువానిబల్మి గుణవంతులకుండని తాల్మియీర్ష్యచే ।
బగగొనువానిచెల్మి నినుభక్తినిగొల్వనివానికల్మియీ ।
జగతినిరర్థకంబుగద సజ్జనపోషక దీనరక్షకా ॥ 84.

చ॥ సరసమృదూక్తి సజ్జనులు సంతసమందెడి యుక్తిసర్వదా ।
దరుగనిభక్తి భూతదయ దప్పనివ్యక్తి నిరంతరంబు నీ ।
చరణములందురక్తి మదిసారెకునిన్భజియించుశక్తియున్ ।
గరమనురక్తి నీగదవె కారణకర్తృక దీనరక్షకా ॥ 85.

చ॥ సకలచరాచరప్రకర సంఘటనంబొనరించి యంతటన్ ।
బ్రకటనజేసి నీమహిమ పాలనజేయుచు నెల్లలోకముల్ ।
నికటభవత్స్వరూప మవనింగనజేయ నిదేమిచిత్రమో ।
యకట నిజాశ్రితాళికి భయంపడ డాగితొ దీనరక్షకా ॥ 86.

చ॥ అనుపమలీలమమ్ము భువియందును బుట్టగజేసి యంతటా ।
పసులను జేయుజ్ఞాన మనపాయముగాఁ గలిగించి యంత్రసా ।
ధనకళలెల్లమాకు విశదంబొనరించి యపూర్వసృష్టిచే ।
యనునియమించితౌర మమునద్భుతవైఖరి దీనరక్షకా ॥ 87.

ఉ॥ నీరును వాయువగ్నియును నింగియు నుర్వియు మాకువశ్యమై ।
చేరియనేకభంగుల విచిత్రముగాఁబనిసేయ నెంచగాఁ ।
గూరిమినైకమత్య మెదఁగోరి మనుండిటులంచు మాకు నీ ।
వారసిదెల్పునీతియని యాత్మఁదలంతుము దీనరక్షకా ॥ 88.

ఉ॥ ఓయిమహానుభావ వినవోయి కృపారస వృష్టిఁజిల్కవే।
మోయి దయాపయోధివిగదోయి ననుం గరుణింప వేగరా।
వోయి యుపేక్షనీకు తగదోయి భవత్పద సేవకుండ నే।
నోయి పరాకుమానగదవోయి మహాత్మక దీనరక్షకా॥ 89.

శా॥ నీవాడన్ననుఁగావుచున్ననగవా నేరంబులన్ సైపగా।
రేవా దీనులతోడ నీకు తగవా లేముల్ వెసన్ బాపగా।
రావా కిల్బిషకోటులన్దునమవా రంజింపవాభక్తులన్।
దేవా నామొర యాలకింప గృపరాదే దీనసంరక్షకా॥ 90.

ఉ॥ జాలమిదేలరా హాటుము చాలుర నిన్నెద బాయలేర పా।
ల్మాలికలేలరా కినుకమానర నాయెడ నేరమేమిరా।
తాలిమి సేయరా యభయదానము లియ్యర చింతదీర్పరా।
పాలనసేయుమన్న నగుబాటుగరాభువి దీనరక్షకా॥ 91.

చ॥ తనయుఁడు తప్పుజేసి తనతండ్రికి మ్రొక్కి క్షమింపవేయనన్॥
మనముకరిఁగి పుత్రు నసమానప్రేమను గారవించునా।
జనకునిరీతి నస్మదపచారములెల్ల క్షమించి ప్రోతువీ।
వని నినునాశ్రయించితిని యార్తజనావన దీనరక్షకా॥ 92.

ఉ॥ కల్పనలేమి నావలన గావుగదయ్య యనల్పజల్పవా।
కల్పనశక్తినీకెతగుగాక మరెవ్వరికైన శక్యమా।
శిల్పికిచిత్రవిగ్రహము జేయుటసాధ్యముగాని ప్రాణసం।
కల్పముఁజేయశక్యమె జగంబుననీవలె దీనరక్షకా॥ 93.

ఉ॥ ఒప్పులో తప్పులో యెఱుఁగక కూరక నోటికివచ్చినట్లు నేఁ।
జెప్పితినంచు నామనవి చిత్తము జేర్తువొ లేదొ బిడ్డతే।
తప్పడుమాటలాడిన యథార్థమెఱుంగరె తల్లిదండ్రులా।
చొప్పున నావనోరథము జూచెకనందగు దీనరక్షకా॥ 94.

చ॥ అనిశము నీపదాబ్జయుగ మాత్మభజించిన పుణ్యమూర్తి స।
ద్వినయవివేక శౌర్యముల విశ్రుతిగాంచిన ధర్మవర్తిను।
మ్మనుగని ప్రేమబెంచిన సముజ్వలసన్నుతకీర్తియట్టి మా।
జనకుని భక్తితోడ మదిసన్నుతిజేసెద దీనరక్షకా॥ 95.

చ॥ పతిహితమాచరించి కడుభక్తిమెలంగిన ముద్దరాలుని।
శ్రుతమగునన్న దానమును సొంపుగసల్పినధన్యరాలు స।
మ్మతిమము నీతిమార్గముల మాన్యులజేసిన పూజ్యురాలు నా।
క్షితినుతిగన్న మజ్జనని చేతలనెన్నెద దీనరక్షకా॥ 96.

చ॥ మునుకొని నన్నపార్యకవిపుంగవుడెచ్చట భారతంబుదాఁ।
దెనుఁగొనరించె నేపురిని ధీరుడు రాజనరేంద్రుడేలె నెం।
దును కనువిందుసేయుచును దోచును గౌతమియట్టిమానికే।
తనమగు రాజమందిరము ధాత్రినుతింగను దీనరక్షకా॥ 97.

చ॥ సరసకవిత్వవాక్పటిమ సంపదచేఁదనరారి నీదుభా।
స్వరతరనామసత్కథలు వర్ణనజేసి కృతార్థులైనయా।
సురుచిరభక్తిసాంద్రుల యశోగుణచంద్రుల సత్కవీంద్రులన్।
గరమనురక్తినెన్నెదను కారణమీవని దీనరక్షకా॥ 98.

చ॥ పిల్లలఁగన్నతల్లి నిరుపేదల పాలిటి కల్పవల్లిమా ।
కెల్లసుఖంబులిచ్చి యెపుడేలినయట్టి దయామతల్లి యా ।
చల్లని చందమామ నునుజాఘలమించు యశంపువెల్లి నా ।
జెల్లినరాణిమావిజయ సేననుతించెద దీనరక్షకా ॥ 99.

ఉ॥ మంగళమయ్యనీకు శుభమంగళమా నిజభక్తకోటికిన్ ।
మంగళమెల్లవారికిని మంగళమా భవదీయ సృష్టికిన్ ।
మంగళమా ప్రసంతతికి మంగళమా మము నేలువారికిన్ ।
మంగళదాయకా యఖిల మంగళనాయక దీనరక్షకా ॥ 100.

ఉ॥ బయ్యపునేడి వంశజుఁడు పావనుఁడారయ వేంకనాథ్యుఁడా ।
యయ్యకుఁగూర్మినందనుఁడ నాప్రసఖుండను జోగయాఖ్యుఁడన్ ।
నెయ్యమునన్ రచించితిని నీకరుణన్ శతకంబుగాన మా ।
యయ్యగా చిత్తగింపుమని యంజలిజేసెద దీనరక్షకా ॥ 101.

సమాప్తము.



శ్రీజగచ్చక్రవర్తి స్తబకము.



సీసపద్యములు.

శ్రితకృపాజలధివై చిననాడె యువ్వాని భక్తిమార్గము దెల్పి ప్రబలజేసె
చెలిమిచే నెవ్వాని చెఱబాపి యుష్ణాన బెట్టించి ప్రణవంపు గుట్టువినిచె
కూరిమి నెవ్వాని కేగిదీపము చూపి జీవుడే గనునట్టి తావు జూపె
ఒక్కడై యెవ్వాని నెక్కు రూపుల తాను పరిణమించినయట్టి పట్టు జెప్పె

తే. గీ. నతడె జనకుండు గురుడు మహాత్మ బంధు
దతని కంజలి గావించి యాతని భక్తి
నఖిలలోకేశు మహిమల నభినుతింతు
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 1.

బ్రహ్మాండమనియెడు బలుకోటఁ గట్టించి నవరత్నకిరీటి కంచుకం బొనర్చి
మార్తాండు నేకమహామంత్రిగా నియమించి నసమానిగా చంద్రునుంచి
తారకాగణములన్ దలవర్ల నియమించి భువనమే మేలైన పురముజేసి
జంతుజాలము పురజనముగా గావించి మనుజునికే రాజమాన్యమొసగి

తే. గీ. రాజ్యమేలంగ నిచ్చిన ప్రాజ్ఞదేవ!
యట్టి సర్వనియంత నీవగుదు గాన
నీపదంబులె భజియింతు నిరతమెదను
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 2.

సంఘసంస్కరణంబు సాగనీరని సభాపతుల నాగరికులు బలసి తెగడ
వేదార్థములఁ జెప్ప వివరింపరని విప్రులను బ్రాహ్మణేతరుల్గినిసియాడ
చదువులు జెప్పించి సమముగా బురుషులు తముజూడరనుచు కాంతలు
[వదింప
నజ్ఞానమెడలించి యార్యులు దమలోన గలపరంచును పంచములు గలంగ

తే. గీ. యిట్టి భేదములనుబూని బెట్టిదములు
వలుకుచున్నట్టి వారల భావములను
దెలసి మోదంబుగూర్ప నీవలను గాద
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 3.

నీమహామహిమంబు నిరతంబు వారాశి గణుతించు నిజతరంగములచేత
నీదయారసము నిర్ణిద్రజలప్రవాహములచే దెల్పు నిత్యంబు నదులు
నీయాజ్ఞ దలదాల్చి నిమిష మేమరకుండ సంచరింతురు సూర్యచంద్రు
[లెపుడు
నీశాసన నిరూఢి నిర్ణయంబుగ కాలచక్రంబు దిరుగు నిర్వక్రగతిని

తే. గీ. తరు లతాదులు నెరపు నీదానగరిమ
పుష్పములు దెల్పు నీముద్దుమురిపెములను
జనులు వర్ణింప నేమి యాశ్చర్యమెంచ
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 4.

ఎందెందు జూచిన నందందెదోచు నీసృష్టి నిర్మాణవైచిత్ర్య మెలమి
ఎచ్చోటు దిలకింప నచ్చోటు గన్పట్టు దివ్యమైతగు నీదుతీర్పు బలిమి
ఏజాడజూచిన నాజాడ బొడగట్టు ప్రవిమలంబైన నీవలపు చెలిమి
ఏవంక గాంచిన నావంకగనుపించు వర్ణ్యమౌ నీమహాత్మ్యముల కలిమి

తే. గీ. తుదకు పరమాణువైనను దోపజేయు
గదర నీబుద్ధికుశలత సదయహృదయ
యన్నియు దనుంతబుట్టినవనుటు యెట్లు
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 5.

నీపాదభక్తిపై నిలువక చిత్తంబు పరధనాపేక్షచే బరువులెత్తు
నీనామకీర్తన నెమ్మిగ్రోలక జిహ్వ పరనిందలనొనర్చి ప్రబలజూచు
నీకథాసుధగ్రోలి వెగడకవీనులు గొండెంబులాలింప గోరునెపుడు
నీసేవసేయంగ నేరకకరములు కరముదుష్కార్య సంఘములొనర్చు.

తే. గీ. పుణ్యమదుగంటు పాపమే పొదలుచుండు
నేమొ యీవింత నేనేమియేర్పరింప
లేక శరణంటి రక్షించుమేములుడిపి
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 6.

నేసేవకుండను నీవు పాలకుఁడవు పాపసంగంబులు నే పొత్తు మనకు
నేనవంతుండను నీవనంతుఁడవు గాద సఖ్యమేరీతిన సాగు మనకు
నేనస్థిరుండను నీవస్థిరుండవు మనకెన్నఁటికెట్లు మనసు గలియు
ననుచు నీవొక వేళ ననుమాన మొందిన చెప్పెద హేతువు చిత్తగింపు

తే. గీ. జీవబంధుండవు నీవు జీవజనుఁడ
పూర్వబంధుత్వమున్నది పొసఁగు మనకు
బంధుసగణిని నన్ను గాపాడవలయు
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 7.

తారతమ్యము లెంచ దగదని బోధింప మేఘుఁడే మాకొక మేటిసాక్షి
కొద్దిగొప్పలు గాద గాఢదయను వచింప దినకరుండే మాకు దివ్యసాక్షి
యంతరాంతరము లావంతవల్లని చెప్ప మృత్యువే మాకెన్న నిత్యసాక్షి
రైకమత్యమె లెస్సదాని యుపదేశింప మున్నీరె మాకెల్ల మొదటిసాక్షి

తే. గీ. ప్రబల ప్రత్యక్షసాక్ష్యమిప్పగిది గలుగ
మనుజకల్పిత సాక్ష్యములాకికేల
స్వామి నీవొసగిన మనస్సాక్షియుండ
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 8.

ఇంద్రియంబుల నిగ్రహించి నీయాజ్ఞ నున్నించువాఁడె జయంబు గాంచువ
నిర్మలధర్మంబు నెఱపు ధర్మాత్ముఁడె పురుషుఁడంచు వచింప బోలువ
పరులకష్టము లెల్ల భావించి తనవని తొలగించువాఁడెపో దోర్బలి
తనయంత రాత్మ వద్దని జెప్పగా వినునాతఁడె పుడమిలోఁ జేతనుండ

తే. గీ. సహజధర్మంబు లిట్లుండ సరకుగొనక
మేము వెడమార్గములఁ ద్రొక్కి యీదివచ్చు
నాపదల కెల్ల మూలమీ వంచు నుకతిఁ
శమితవినతార్తి జగదేక చక్రవర్తి.

కాలదాయగ్నియోగాలు బెట్టినఁన్న ననలంబుదా దోషమందు
తడియుదా చేలంబు బడనేయ నీటియో నీటిదాఁ గూలిపు నిశ్చం
చలియుంపదా దీపకళిక గాలినిడంగ గాలిదాఁ గానింద క్రమము ద
వంటుదా కర్దమంబందున ద్రవ్వేలుంగ నడుసుదా యపరాధమట్టి

తే. గీ. ఎప్పుడో చాటుమాటున నేమునర్చు
దోషములు ఫలియింప నంపులకు నీవ
కారణంబని యుంచుము కపటవృత్తి
శమితవినతార్తి జగదేక చక్రవర్తి.

మధురకరం బెప్పుడు మకరందమునుగోరు మక్షికంబులుగోరు మలినరసము
జలచరంబులు నీట జరియింపగాగోరు బురద నే కుమ్మర పుర్వుగోరు
చిలుక లెందును తీయఫలముల నేగోరు కాకులుగోరు దుర్గంధములను
భక్తుండు భవదీయ పాదభక్తిని గోరు నవివేకిగోరు దుర్వ్యసనములను

తే. గీ. గోరునట్టివి తమకు చేకూరునపుడు
ఫలము వానికి దగినట్లె గలుగుగాని
యందులకు నీవకారణం బనగదగునె
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 11.

కుమ్మరివాడెన్నో కుండలు జేయగా నంతలో విచ్చిపోయెను గొన్ని
యంత్రకారకుడెన్నో యంత్రముల్సేయంగ దుదముట్టెనే యన్ని గొదువలేక
తోటవాడొకతరి నాటిన మొక్కలు గాచి పూచెనే యన్ని క్రమముగాను
నేతకాడొక సరివేసిన వస్త్రముల్మన్నెనే యొక్క రీతినన్ని యొకటి

తే. గీ. హానివృద్ధులు జనుల నిదానమునను
గలుగుగా వ్రాతయనుచు సంకల్పమీవె
జేసినట్టులదోచు నీసృజవజాడ
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 12.

నీవెంత నేనెంత నీవింత శోధింపఁజెల్లునా లోకైకవల్లభునకు
ఏప్రాపు గోరక నీప్రాపె జేరితి గాపాడరా నన్నుగన్నతండ్రి
ఈపాటి నాబోటి పాపాత్ములనుఁగావ నీసాటియెవరింక నిక్కువముగ
నీవాడ నేఁజూడ నేఁబోవనేరను నీనీడనుంచవే నిశ్చలముగ

తే. గీ. వెగ్గులాడిన నాకేమిసిగ్గులేదు
తిరిగిపొమ్మన్న నాకింకదిక్కులేదు
మంచితనమున మాటదక్కించుకొనుము
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 13.

ఆపదల్వచ్చిన నడలక నీయందె భారముంచినవాఁడు భక్తిపరుఁడు
సుఖదుఃఖములయందు సూనృతంబెప్పుడు విడువనివాఁడె వివేకధనుఁడు
స్వప్రయోజన పరత్వముమాని పరులకై పాటుబడెడివాఁడె బాంధవుండు
తనసహోదరులని తప్పక పరులను భావించు ధన్యుఁడె భాగవతుఁడు

తే. గీ. స్వార్థపరుఁడెన్న పుడమినిరర్థకుండు
ఆడితప్పినవాఁడె దురాత్మకుండు
నీతిలేనట్టివాఁడె దుర్నీతిపరుఁడు
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 14.

పరమాత్మ నీప్రతాపంబు గన్పడజేయ ననలుండు దీపించుచున్నికడల
జగదీశ నీపగు చల్లదనముజూప వెన్నెలల్దిక్కులవెల్లివిరియ
సర్వజ్ఞనీభూరి సత్వంబులనుదెల్ప వాయువు ల్వీచు నవ్యాహతముగ
దేవ తావక భేదభావంబు రూపింప స్త్రీపురుషాకృతి శ్రీలువెలయు

తే. గీ. దగిలియన్నియు నీమహత్వములుమాకు
నిట్టులుపదేశ మొనరింప నేమువాని
నణచిపుచ్చుట మాకుద్రోహంబుకాదె
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 15.

భూమ్యంతరిక్షముల్ భూరిపత్రములుగా సకలసృష్టియె వర్ణసమితిగాగ
జంతురావంబులు శాస్త్రిచర్చలుగాగ గ్రహమండలములె పురాణములుగ
ధర జరామరణముల్ ధర్మవిధులుగాగ ఖనిజముల్వ్యాఖ్యాన కర్తలుగను
జలరాశులేతత్వ సారంబుగాగను ప్రకృతియే యొక గొప్పగ్రంథమనగ

తే. గీ. రచనగావించి వేదముల్ ప్రమరపరచి
యిచ్చినా వెల్లరులకు యథేచ్ఛతోడ
సర్వసముడవుగాన నిసర్గబుద్ధి.
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 16.

పక్షపాతివటంచు బలుకుచుందుముగాని నిష్పక్షపాతివినిక్కువముగ
కలిమి లేములుగాంచి కష్టసుఖము లెంచి సదరదసయ్య యిప్పగిదినిన్ను
అందలంబులనెక్క నందరు దలపడ మోచువారన్యులో దోపదరయ
నెప్పుడా వెలుతురే తప్పకయుండిన వినుకదే ప్రాణంబు వెట్టికయిన

తే. గీ. వెలుగువలనను జీకటి విశదమగుచు
చీకటే వెల్తురును బ్రకాశింపజేయు
బరపితీవిట్టి సంబంధ బాంధవములు.
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 17.

ఏనుంగునకుమారు నేపాటిసింగారం బగుమారుసత్యసాటుభృతంబు
సింహాంబుతోజత సేయంగ నేమంత మాకగింబడె సుకృతి
బెబ్బులిజూచిన భీతిజెందరుమారు నల్చ్యాది సచ్చికయయ్యెగరము
గరళముల్ గ్రక్కెడు కారుపాములుమారు నాటసస్తువులుగా నమకరించె

తే. గీ. క్రూరజంతువులెల్ల మాకోర్కెమట్లు
మెలగజేసిన నీ నేర్పు మెచ్చదరము
యాశ్రితావనశీల దయాలవాల
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 18.

సదసద్వివేకంబు సంగ్రహింపగజాలు ననవద్యమౌ నంతరాత్మనిచ్చి
డుమేళ్ళను పరికింప తిర్యగ్జంతువుల కద్భుతంబగు బుద్ధినొసగి
యిచ్ఛవచ్చినరీతి నేవేళననుభవింపగ భోగభాగ్య సంపదలనిచ్చి
సర్వసాక్షివి యౌచు సతతంబునన్నియు జూచుచునుందువు చోద్య
[ముగను

తే. గీ. సకలలోకైక రక్షణ శక్తిగలిగి
యుంచుకంతయు నీమీద నుంచుకొనక
చేసికొన్నంత ఫలమును జెందుమనెడు
శమితవినతార్తి జగదేశ చక్రవర్తి. 19.

పసిబిడ్డలను దల్లి పాలిచ్చి పెంచిన విధమున నందరిని పెంచెదీవు
కనులను రెప్పలుగాచిన వైఖరి కాపాడెదవుమమ్ము కరుణతోడ
రేయెల్ల మేమెంతొ హాయిగానిదురింప కావలియుందువు కనికరమున
క్షుత్పిపాసలచేత స్రుక్కనీయక మమ్ము నన్నపానాదుల నరయుచుండు

తే. గీ. ఇట్టి నీయుపకారంబు లెల్లమరచి
దైవకృతమంచు నీపైని దప్పువేసి
యొగ్గులెంచెడి మమ్ము వహింతువార
శమితవినతార్తి జగదేశ చక్రవర్తి. 20.

పరువంబు గనిపెట్టి పక్షిజాతులు గూళ్ళు గట్టుకొనెడి బుద్ధికౌశలములు
గ్రుడ్డులందుల బెట్టి కుదురుగా గూర్చుండి పొదిగి పిల్లల జేయుటలు గువగలు
కంఠనాళములందు గదియించి మేతలు గొనితెచ్చి పిల్లల బెనుచు క్రియలు
ఆగూళ్ళదరి కవ్వరైన శ్రీగజ్జోన నర్యుడె గాంచు నాస్త్రయతము

తే. గీ. తెల్లదలపోయ గంజిల్లు నుల్లమొప్పు
నీవు గాన్పింపకీరీతి నెగడజేసి
చూపుచుండువు చిత్రంబు లీపుడమిని
శమితవినతార్తి జగదీశ చక్రవర్తి. 21.

నిల్వటుద్ధముబోలె నీరెండ రేయుంచ తళుకులు మాడికి తనివిగొలుప
సరసంజకెంబాయ మురిపెంపురేఖలు చంబుగా నేత్రపర్వంబొనర్ప
వనసొంపులను బెంపు నివసంబుల సుమాళి నివ్వాళులై నింగి నివ్వటిల్ల
పారిభాతకిరణాళి శోభాయితంబులై దిక్కులకు రాజముగ వికటిల్ల

తే. గీ. భువనమును పేరుగల దివ్యభవనమునను
నన్ను నిలిపిన యధిక సన్మానమెంచి
సంస్తుతించెదభక్తి నంజలి ఘటించి
శమితవినతార్తి జగదీశ చక్రవర్తి. 22.

దాతలుందురు గాని ధరణిలో నీవంటి ఖ్యాతిగాంచిన మహాదాత లెవరు
తాతలుందురు గాని ధాత్రి నీభాతి వినీతిసంపత్సమన్వితు లెవరు
నేతలుందురు గాని నీరీతిసృష్టికి హేతువై నట్టి నిర్నేత లెవరు
మాతలుందురు గాని మహిలోన నీసాటి భూతదయాకరసోపేత లెవరు

తే. గీ. దాతృవరుడవు నేతవు మాతవీవ
సర్వరక్షావిచక్షణ సార్వభౌమ
నీకు నీవేగదర సాటి నిర్వికార
శమితపినతార్తి జగదేశ చక్రవర్తి. 23.

సర్వసర్వంసహా చక్రరక్షణమును జేయుచు విడువవు చిరునయిన
అఘటనాఘటన సమార్థ్యుడవో మను మశకంబు నయినను మరువ వెప్డు
బ్రహ్మాండముల భూరిభార మెల్లవహించి యిసుకరేణువునైన నెరుకనీవు
నియమంబు దప్పని నిపుణతదగి జంగమాములచో టులు మారనీవు

తే. గీ. నీదెసుమి లోకమేలెను నేర్పుతీరు
వలదె యిట్లుండ నెందు భూవల్లభులకు
నెన్ని సంపదలుండిన నేమిఫలము
శమితపినతార్తి జగదేశ చక్రవర్తి. 24.

రంగమై సంతతోత్తుంగతరంగమై నింగిముట్టుచు జలనిధి వెలుంగ
సాంద్రమై నిర్జితచంద్రమై చంద్రిక నయనేంద్రియమున కానంద మొసగ
హృదయమై యనుభవ వేద్యమై కూడంగ చోద్యమై వనరాశిసాగసు. [గులుక.
నందమై హృన్మాలకందమై బుధజనానందమై నీభక్తి చందమలర

తే. గీ. భూనభోంతరములనెల్ల బోధపడగ
నీమహిమ జేసితివి గాదె నిరుపమముగ
నాస్తినీవనుమాటకే నాస్తిగలిగె
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 25.

తలపోయ నీభూత దయయెట్టిదో కాని పశువులు భక్షింప ఫలములిడుదు
గణుతింప నీగుణగ్రహణమెట్టిదో కాని తేనెటీగలకు బూదేనె లిడుదు.
వినుతింప నీ సువివేక మెట్టిదో కాని యల్లచీమలకు ధాన్యంబు లిడుదు
మదినెంచ నీదివ్య మహిమమెట్టిదో కాని రాతిలోకప్పకు మేత లిడుదు.

తే. గీ. పన్నిటికినన్ని తీరుల నన్నపాన
ములను దయచేసి పోషించు పుణ్యమూర్తి
వీవెగాక మరెవ్వరీవిశ్వమందు
[illegible]ర్తి జగదేక చక్రవర్తి. 26.

బహుతరైశ్వర్య సంపత్ప్రభావములిచ్చి ధరణీ తలాధి పత్యంబునిచ్చి
సకలేంద్రియంబుల నకలంక కృపనిచ్చి సతతంబువానికి శక్తులిచ్చి
పంచభూతములకు బనిసేయబలమిచ్చివానిచే బని గొన జ్ఞానమిచ్చి
కరచరణాద్యుప కరణౌఘములనిచ్చి వాసయోగ్యంబైన వసతినిచ్చి

తే. గీ. ఇన్ని మాన్యంబులీరీతి నిచ్చి నరుల
బ్రతుకుడని యానతిచ్చిన ప్రభుని మరచు
వారె సుమ్ము కృతఘ్నులు వసుధలోన
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 27.

ఈశ్వరుండేలేక యీసృష్టి జాలంబు తనకుదానే గల్గెననునొకండు
ఉండిననేమి లేకుండిననేమిపో తనకర్మఫలమని తలచునొకడు
ప్రార్థనవలన కృతార్థుల మగుదుమా సార్థకంబేమని యనునొకండు
సత్ప్రవర్తనమున్న జాలదా సకలకృత్యములందు మనుజులకనునొకండు

తే. గీ. పుడమిజనులకు నీవిచ్చు బుద్ధిబలము
లివ్విధంబున వేర్వేరు నివ్వటిల్లు
సద్గుణస్ఫూర్తి కరుణాప్రసన్నమూర్తి
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 28.

రంగారుబంగారు రత్నంబుల మెఱుంగు సింగారములునీదుసృష్టివలుకు
మించు మించుల గుభాళించు మేఘంబులసంచు నీశక్తి వర్ణించనెంచు
కలకలధ్వనులచే విలసిల్లు చిలుకల పలుకు దేనియలు నీపొలుపు దెలుపు
కమ్మవాసనలాను తుమ్మెదగానమ్ము లిమ్ముల నీకౌశలమ్ముజూపు

తే. గీ. వింతరవనల మమ్మలరింతు వౌర
యెంతధీమంతుడవొ మదినెంచ దరమె
చెలువముల గ్రోవు నీసృష్టి చిత్రమరయ
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 29.

సంసార మిలదుఃఖ సాగరంబెటులయ్యె ననోన్యప్రేమచేనలరుచుండ
తప్పొప్పులుదిద్దు తండ్రి దండధరుండె తనయులకును మార్గదర్శిగాక
శోధించి విద్యను బోధించు గురువులు బాధించువారె నేర్పరులుగాక
ధర్మనిర్ణయము యధావిధిగా జేయువారలు క్రూరులే వసుధలోన

తే. గీ. సుకృతములు దొల్తదోచును వికృతములుంగ
సత్యమెప్పుడు దోచు విచారణమున
నీదుసంకల్పమందేల నెరసులుండు
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 30.

నీకు సాష్టాంగంబు నిత్యంబుగావించు దేహమే దేహంబుదీనరక్ష
నీసత్కథాసుధ నితరంబు గ్రోలెడి నాలుకే నాలుక నతవిధేయ
నీదుసంకీర్తనల్ నిరతమాకర్ణించు వీనులే వీనులు విమలచరిత
నీసేవ లనిశంబు నిశ్చలంబుగ జేయు కరములే కరములు దురితహరణ

తే. గీ. నినుమనంబునఁ దలచిన దినమె దినము
తావకాశ్రితుడే విబుధాశ్రయుండు
నిన్ను నిందించువాడెపో నీచతముడు
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 31.

పరమాత్మపరమేశ పరమకృపాకర పరమపావన జగద్భరణనిపుణ
సర్వజ్ఞ సర్వేశ సర్వనిర్వాహక సర్వజగన్నుత సదయహృదయ
లోకరంజన వతశోక విభంజన శుద్ధనిరంజన సుగుణభావ
సకలలోకాధ్యక్ష యకలంక జనరక్ష కరుణాకటాక్ష సత్కార్యదక్ష

తే. గీ. శరణు శరణు మహాదేవ శరణు శరణు
పాతకుని నన్ను విడనాడ బాడిగాదు
పతితపావన బిరుదమిప్పటిదిగాదు
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 32.

వివరింపనీకన్న విభులెవ్వరులేరు నాకన్న విమతులునీకులేరు
దయసేయ నీకన్న దాతలెవ్వరులేరు నాకన్న నర్థులు నీకులేరు
సైరింప నీకన్న శాంతులెవ్వరులేరు నాకన్న కుమతులు నీకులేరు
రక్షింప నీకన్న దక్షులెవ్వరులేరు నాకన్న ననదలు నీకులేరు

తే. గీ. అందఱికి నీవు గతివి నేనగతికుఁడను
నాకు ప్రతివాదములుఁ సమానములు మనకు
గాన యింకేల శంక నన్గరుణ బ్రోవు
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 33.

పాపౌఘముల ద్రుంపఁబ్రతిన దినీకు పరమపాతకుఁడను బ్రథిత నాకు
శరణాగతులబ్రోవ శపథమున్నది నీకు శరణార్థి నన్న నిబ్బరము నాకు
ఆర్తావనుఁడవన్న ఖ్యాతియున్నది నీకు నాపన్న నాను విఖ్యాతి నాకు
దీనసంరక్షణ దీక్షయున్నది నీకు దీనాధముఁడనను దిటవు నాకు

తే. గీ. సేఁకువడసీతిమీరితి పృథివిలోన
తగవులేలను గావఁ దప్పదింక
వలదు పొమ్మన్న నపకీర్తి వచ్చు నీకు
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 34.

దండివాఁడవు నీవు మొండివాఁడను నేను దండింపనేల శిఖండినెపుడు
రక్షామణివి నీవు శిక్షార్హుఁడను నేను శిక్షింపనేల దుశ్శీలపరుని
దురితదూరుఁడవీవు దురితాత్మకుఁడ నేను హింసింపనేల నృశంసు నెప్డు
సుస్వభావుఁడవీవు దుస్స్వభావుండ నే వేలశాసింపఁగ హీనజనుని

తే. గీ. కీర్తియైనను నీదె దుష్కీర్తి నీదె
ధనము ప్రాణంబు మానంబు తనువు నీదె
గాన నన్నింటికిని నీవె కర్తవు గద
శమితవినతార్తి జగదేక చక్రవర్తి.

బుద్ధులు జెప్పఁగా వినవు తలిదండ్రులు దండింపఁ బితృద్వేషమునఁ బాయవు
విద్యలు నేర్పఁబో విద్యాలయంబుల బాధింతు రొజ్జలు బాల్యమందు
సదుద్యోగమని యెంచి యుద్యోగముల జేర ప్రభులు శాసింత్రు యౌవనము[నందు
బలహీనమున మూలబడఁగ బాంధవులెంతు దవిలి సాధింత్రు వృద్ధాప్యమందు

తే. గీ. యెప్పటికి దప్పవయ్యె నీముప్పుదిప్ప
లింక నీ వేమి నేరము లెంచగలవొ
తలచుకొన్నను గుండెలు తల్లడించు
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 36.

కామవికార దుష్కార్యంబులందేలి గడపితి గొన్నాళ్లు కావరమున
దంభంబుబూని విజృంభించి మదమున బొదలితి గొన్నాళ్లు పోతదమున
తాపత్రయంబుల దవిలిధర్మముదప్పి తిరిగితి గొన్నాళ్లు దీవసమున
కల్లలాడుచు పాపకర్మనగోడగట్టి మసలితి గొన్నాళ్ళు మత్సరమున

తే. గీ. ప్రాయమేగిరితి దుర్వృత్తి పాలుజేసి
చెలగినీసేవ జేయక చెడితినకట
ప్రమథులానందమూర్తి సంభకలితకీర్తి
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 37.

అజ్ఞానమనురాత్రి కంజనంబౌదవెను తొలదిగొనవె కంట్లె నలరి మనస
భవరోగభయమును బాపదవ్యౌషధంబమర సేవింపవే యార్తిమనస
మూఢభక్తి పిశాచములకెల్ల మారణమంత్ర మగ్రహించిననవె మనస
విపదంబురాశిని వెసనీదగలనావ చేరూర్ధైర్యంబు జెందు మనస

తే. గీ. యనుచు మనమును బుద్ధిగొల్పి యనుదినంబు
నీదు నామామృతముగ్రోలి నిఖిలదిశల
చాటుచుండెద నీమహాసత్వానుభవము
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 38.

కనులు నీసృష్టిశృంగారంబుదర్శింప వర్ణింపదగునట్టి వాసిగాంచు
వీనులు నీకథల్వీని సాక్షిసోలంగ విమలంబులై భువి వినుతికెక్కు
చేతులు ప్రీతినీసేవలు సలుపంగ వీతదుష్కృతములై ఖ్యాతిజెందు
మది ముదంబలర నీపదములదాల్చిన నది పవిత్రాలయం బగుచునెగడు

తే. గీ. రసన నీనామసుధగ్రోలి యశమునొందు
శిరము సాష్టాంగమెరగి ప్రసిద్ధివడయు
నేమి కావలె సంసారికింతకన్న
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 39

సతతంబు నీనామస్మరణ సేయని వాని చదువులు వేయేలజన్మమేల
భక్తితో నీపాద భజనసల్పనివాని జపతపోఘములేల యాగములేల
మాయలు మర్మములేమనక గావించు యోగధారణమేల యుక్తులేల
అనురాగమునను నిన్ననుసరింపనివాని భోగరాగములేల పూజలేల

తే. గీ. భ్రాతృభావంబులేనట్టి పదవియేల
భూతదయలేక విహరించుపుట్టువేల
ననిశమెదనిన్ను దలచని తనువులేల
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 40

ఆనందమునకు సంస్థానమై యొప్పు సుజ్ఞానసంపదకు నిదానమెవఁడు
జననమొందిన జంతుసంతానమునకు గమ్యస్థానమైనట్టి యనఘుఁడెవఁడు
స్వప్రకాశాత్ముఁడై సర్వదిఙ్మండలాంతర్వర్తియగు నత్రాణుఁడెవఁడు
నిరవధికాద్యమై నిశ్చలతత్వమై ధీమంతులకు స్వాధీనుఁడెవఁడు

తే. గీ. అట్టి భవదీయ చరణారుణారవింద
ములకు నానంద బాష్పాంబుపులనుపాద్య
మొసగెదను బ్రీతి గైకొమ్ము మిసిమి గదుర
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 45.

ప్రేమసాగరనీకు బ్రీతితో నాయంతరాత్మ నర్పింతు సింహాసనముగ
జీవనాధార నాజీవధనంబులే నిత్య నైవేద్యంబు నీకొనర్తు
పావనచరిత నీపాదంబులను బూజగావింతు నామనః కంజమొసగి
సత్యస్వరూప నాసంకల్పచయమంత్రపుష్పంబువిడుచు సంపూర్ణమతిని

తే. గీ. జ్ఞానదీపంబు నర్పింతు కలితభక్తి
సారరూపంబునిచ్చెద సారమైతి
భూరిసంసారదక్షిణ జారవిడుదు
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 46.

గగనమేయొక మహాకనక పాత్రంబయ్యె సూర్యచంద్రులె గొప్పజోతులైరి ✓
మలయానిలంబె సాంబ్రాణిధూపంబయ్యెపవనముల్ చామరల్పగిదిబరగ
తారకల్ నక్షత్ర హారతులై మించె నంబుధుల్ తాండవమాడసాగ
కలకంఠ రవము మంగళగీతమైయొప్పె ఘనగర్జనములు శేగంటలయ్యె

తే. గీ. భూమి సింహాసనంబయి పొలుపుగాంచె
మేఘములె వెలిగొడుగులై మిసిమిజెందె
నీకు నీరాజనంబు నేనెరపువేళ
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 47.

ఆనందమునబుట్టి నానందమున వృద్ధిజెందు నీపుడమిలో జీవకోటి
ఆనందమును నిఖిలాగమంబులు దెల్పు నానందమును బుధులాశ్రయింత్రు
ఆనందమెపుడు మోక్షాధిపత్యంబిచ్చు నానందమతుల సన్న్యాసమొసగు
నానందమున వ్రతులడవుల వసియింతు రడవులే పల్లెలౌ నందువలన

తే. గీ. సలిపితివిభువి నాటకశాలగాన
వేషమునుబూని నీకథవిన్నవింతు
జెలగి నాయభినయమెల్లచిత్తగింపు
శమితవినతార్తి జగదేక చక్రవర్తి. 48.

నినుగూడి యానందమున నోలలాడ నాకృతికన్య నిన్నువరించిమించె శుభలగ్నమున దాని యభిమతంబీడేర్ప బరిణయోత్సవమున బడసిపిదప నన్యోన్య పరిరంభణాది సౌఖ్యంబుల నంతరంగ మెరింగి మంతనమున నేలికొనుము దాని నెన్నడు బాయక యది పతివ్రత సుగుణౌఘశీల.

తే. గీ. మురిపెములు చేతగావతిముగ్ధగాన
తీరుపులుదీర్చి తిన్నగా దిద్దుకొనుము
చేతజేయిడి యప్పగించితిని నీకు
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 49

మంగళప్రద సర్వమంగాళాకర శుభమంగళాలయాలసన్మంగళాంగ పరమకృపాపాంగ నిరుపమగుణ సంగభవసముద్భవ పాపభయవిభంగ శ్రీలసద్గుణ సమాశ్రితనతవ్యాసంగ సజ్జనహృదయాంబుజాలి భృంగ దుష్టజనవ్రాత తోయజమాతంగ నమితకృపాసమేతాంతరంగ

తే. గీ. భద్రమగు గాత నీకు శుభప్రసంగ
విజయమగు గాత నీకెపుడు విబుధసంగ
యని నుతించెద నిన్ను మదాత్మపాంగ
శమితవినతార్తి జగదేకచక్రవర్తి. 50.

సంపూర్ణము.

———:o:———

బ్రాహ్మపద్యకల్పకము.



వృత్తశాఖ.

సాధారణవృత్తమంజరి.



ఉత్పలమాలా వృత్తములు.

శ్రీలు నిరంతరంబు నివసింపజగంబుల నేలువాని జే ।
జేయునికొల్తుమంతయును జిత్రవిచిత్రముగా సృజించుచుం ।
బాలనసేయుచుంబరమ భక్తహృదంబుజహంసమైతగన్ ।
లీలలొనర్చుచుండు మహనీయునిసంతతముం బ్రియంబుతోన్ ॥ 1.

చల్లనివానిఁ బ్రేమ వెదచల్లెడు వానిఁ గృపారసంబు జొ ।
ప్పిల్లెడువానినంతటను బిక్కటిలందగువాని నెల్లరం ।
జిల్లఁగఁ జేయువాని మనచింతలఁ బాపెడువానిఁ బ్రీతితో ।
నుల్లముపల్లవింప మదినుంచి నుతించి సుఖింతుమెప్పుడున్ ॥ 2.

భవ్యగుణాబ్ధి యీశుఁడు కృపానిధి సేవకరక్షకుండు సం।
స్తవ్యుఁడు విశ్వసద్గురుఁడు సర్వజగత్ప్రభుఁడీశ్వరుండు స్మ।
ర్తవ్యుఁడు వాని పుణ్యచరితామృతకీర్తన సేవనంబు క।
ర్తవ్యము గానఁ జేయఁదగుఁ దప్పక నిచ్చలు నందఱుం దగన్॥ 3.

చిత్తము నందలం పుదము చిన్మయు నీశ్వరు నాదిదేవునిన్।
మత్తిలి లోకవృత్తముల మానక యుండఁగ నేల యెప్పుడో।
మిత్తియుఁ గాచియున్నది నిమేషము నే నెడసేయకుండవే।
ముక్తికిమార్గము న్వెదకఁ బోలును గావున నిప్పుడెల్లరున్॥ 4.

నీతులకేమి నూఱయిన నేరువవచ్చును జెప్పవచ్చు నీ।
భూతలమందు నొండొరులకు బోధనముం దగఁ జేయవచ్చు వి।
ఖ్యాతిగ నొండ్లు చెప్పవినఁగా నగుఁగాక ప్రవర్తనంబు నా।
రీతిని నుండకున్న నగరే జనులయ్యది దోసమౌఁగదా॥ 5.

భాపురె యిట్లు పేతుఁ దగవానిని వేఁడఁగ వేయుమార్లు మా।
యాపదలెల్లఁ బాపినఁగదా నినుఁ గొల్తురు తక్కువారు మా।
ప్రాపెపుడీవె యుంచు నినుఁ బ్రార్థనఁ జేయుచుంటి నీ వెలుంగవో।
కాపురముండు నిల్లనుచు గారవముంచుమి యోపరాత్పరా॥ 6.

అక్కటయాసనాఁ బరఁగునట్టి పిశాచము మమ్ముఁబట్టి వే।
పెక్కగుబాధలం బఱప వెఱ్ఱులమై యిటులిన్నినాళ్లు నే।
దిక్కును గానకే యిపుడు దిక్కని నిన్ను నెఱింగికొల్చుచు।
మ్మక్కఱతోడఁ బ్రోవఁగదె మోక్షగుణాకర యార్తపోషకా॥ 7.

నిత్యము నిర్మలంబును దినేశకృశానుముఖ ప్రకాశకం ।
బత్యయనామరూప గుణమాదిమ మార్యసు పూజితంబునై
సత్యముగా నెదందలఁచు సంగవివర్జితులైనవారికా
న్నత్యమొసంగఁజాలిన ఘనంబగు బ్రహ్మముఁగొల్తు మెప్పుడున్ ॥ 8.

ఎల్లప్రపంచమున్దయస్సృజించి చరాచర భూతకోటి వ
ర్థిలఁగఁజేసి తత్తదుచితేద్ధప్రవర్తనలం బ్రవర్తిలం
గొల్లలుగాఁగ వేడుకలఁగూరిచివాని నడంపఁగోరుచా
నెల్లనుమాయఁజేయు జగదీశుని బ్రహ్మము నెంతు మెప్పుడున్ ॥ 9.

రక్షకుఁడెల్ల ప్రాణులకు రక్షకుఁడెల్ల ప్రపంచపాళికిన్
రక్షకుఁడెల్ల గోళముల రాజిలు దీప్తివిశేషకోట్లకున్
రక్షకుఁడంతరాత్మలకు రక్షకుఁడెవ్వఁడు వస్తుకోటికా
యక్షయు నవ్యయున్నరిని నార్తశరణ్యు భజింతు మెప్పుడున్ ॥ 10.

చంపకమాలా వృత్తములు.

అనవరతంబు నెవ్వనిసమాశ్రయ మొందినఁ బాపజాలముం
దునిమిపవిత్రులై సకలదుఃఖములం దెగటార్చి సొంపునిం
పెనయసుఖింతు మెవ్విభునిఁ జేర్మిఁదలంచిన మోక్షసంపదం
గనుఁగొన నేర్తు మాపరమకారుణికున్ భజియింతు మెప్పుడున్ ॥ 11.

పరమకృపాసముద్రుని నపారధరాతలవర్తి సజ్జనా
దరణగృహీతదీక్షుని నతావనశీలుని భాగ్యపోషణుం
నిరతము నప్రమాదుఁడయి నేరిమిమాఱి జగంబుఁ బ్రోచు నీ
శ్వరు శరణంబు వేఁడెదము సంతతమున్మముఁ గాచుచుండఁగన్॥ 12.

పరులధనంబు లోష్టముగ స్వాంతమునం దలపోసి కోరకే
పరు లుగ్రహించునట్టి యొకభామినిఁ దల్లియకాఁ దలంచుచుం
బరులసుఖంబు దుఃఖమును భావమునందనకైన యట్లుగాఁ
గరము ముదంబు ఖేదమును గాంచెడి బుద్ధినొసంగు మీశ్వరా॥ 13.

తనయది కాని వస్తువు హృదంతరమందు నపేక్ష సేయకే
తనయది కాని సుందరినిఁ దల్లియకాఁగఁ దలంచి కోరకే
జనుల సుఖంబు దుఃఖమునుఁ జయ్యనఁ జూచుడు బుద్ధిలోపలం
దనయది కాఁగ నెంచుచు ముదంబును ఖేదము నొందఁ జేయుమీ ॥॥ 14.

అరయఁగ నాదిమధ్యవిలయంబులు లేని మహాత్ముఁ డెవ్వఁడో
ధరఁగలయెల్ల జంతువులఁ దప్పక ప్రోచు దయాళుఁ డెవ్వఁడో
పరమవిభూతిఁ బుణ్యజనపాళికి నిచ్చెడిదాత యెవ్వఁడో
నిరతము నమ్మహాత్ము మది నేము నుతింతుము భక్తియుక్తితోన్॥ 15.

మత్తేభవిక్రీడిత వృత్తములు.

ధరఁగామాములచేఁ గృశించి మిగులందప్తుండనై దుఃఖసా
గరమందీఁదఁగలేక నీపదయుగ్మంబాశ్రితుండం గృపా
తరణింజేర్పవె తండ్రియంచును భవత్సాన్నిధ్యముం గోరుమా
మొరయాలించి సుఖింపఁ జేయఁగదవే మోదంబు సంధిల్లఁగన్॥ 16.

వినుమా చంచల మానసభ్రమల్విదారగింపంగ నే
పునభాసిల్లుచునుండు నీదుచరణాంభోజంబులే మందిరం
బని డాయం జనుదెంచెడిం గనుక నిగంకైనం గృపాంభోధి మో
హానిబద్ధాత్మకులైనదాసుల సుఖంబారం గటాక్షింపవే॥ 17.

అనిశంబున్భజియింపు మాహృదయ నెయ్యంబార నెవ్వానిపే
మనములన్సద్గతిఁ ప్రేరితంబులగు నీమర్త్యాదిలోకంబులె
వ్వనియాజ్ఞన్ జనియించి వృద్ధివిలయంబొందుచుండు నెవ్వానిఁబొం
దినమోక్షంబగు నట్టిభర్గు సవితున్ దివ్యస్వరూపుం దగన్॥ 18.

పరమానందము నొందరాదె హృదయా భక్తాఘముంజేరియో
వరకల్యాణ గుణాలయుండ త్రిజగత్పాలుండ దివ్యప్రభా
కరతేజుండ యచింత్యవిస్మయ శుభాకారుండ నన్నేలుమా
శరణత్రాణపరాయణుండ యనుచుం జర్చించు నెల్లప్పుడున్॥ 19.

మమురక్షించు కృపాపయోధియుఁబర బ్రహ్మంబునీవంచు మో
దముమీఱంగ నుతించువారి సుఖమందం బ్రోవకేయున్న మా
నమురాజీవశరణ్యుఁడీవగుట నిందక్కంగ మేమన్యుఁగా
నముగాయేటికి పంతమాశ్రితతతి న్నాథా కటాక్షింపరా॥ 20

సిరిచెల్వొందఁగ లోకజాలములకున్సేమంబు గావించునో
పరమశ్రేష్ఠుఁడనాయమేయగుణ సంపన్నుఁడవో దేవనో
కరుణాంభోనిధి యోసమస్తశుభ సంకల్పైక చిత్తుండవో
వరదా యేము త్వదీయదాస్యములనే వాంఛింతు మశ్రాంతమున్॥ 21

భువినాపన్నులమై యనన్యగతులై భోగేచ్ఛసంతప్తులై
భవబాధంకృశులై యధఃపతితులై భగ్నప్రయత్నంబులోఁ
గవియున్నిగృపఁగాంతుమంచు నెడఁదం గాంక్షించియున్నమ్మున్
భవదుఃఖాదులనుండి బాపి కరుణాపాలింపుమీయీశ్వరా॥ 22

అకటానిన్ననాథులుంబలె నిటుల్హా నాథ హా దేవరా
యకలంకుండ దయాకరుండ దయార్ద్రా వేగం గటాక్షింపుమా
సకలాఘౌఘములన్ క్షమింపుమి మమున్నాగేల రక్షింపగా
శోకమాకైనను బల్కకిట్లు నీకిదాయుక్తంబసంజెల్లునే॥ 23

క్షణకాలంబున వచ్చు నాపద లెఱుంగ న్లేక నానావిధ
క్షణపాత్రంబుల వేడుకల్గని సుఖేచ్ఛంగాలముంబుచ్చునా
క్కనిచందంబునమీఁదు గానకయు వేడ్కంగాలముంబుచ్చినా
రనిమమ్ముప్పరికించి చూడకన్ దయ రక్షింపు లోకేశ్వరా॥ 24

శార్దూలవిక్రీడితవృత్తము.

ఆశాపాశములందుఁజిక్కితిమి మాయజ్ఞానమూలంబుచే
వేషంబుల్ధరియించినార మిటులీ విశ్వప్రవృత్త్యర్థమై
యీశుండంచును నమ్మికొల్చితిమయో యిన్నాళ్లుపల్యస్థులన్
నాశంబందఁ దదీయపాపములు నిన్నర్థింతు మీశ్వరా॥ 25.

విశేషవృత్తమంజరి.

తోటకవృత్తములు.

వరదా భగవంత శివా సుగుణా। కర దీనజనావన కామితదా।
పరమేశ్వర నీపదభక్తులకున్। నిరతంబును మాకిడు నీవుసుఖాల్. 26.

నినునమ్మినమమ్మను నీవువినా। ఘను లెవ్వరు బ్రోవను గారుణికా।
అనుమానమునీకది యాత్పరా। యణనామము సార్థకమా యెటులో. 27.

భవదీయ పదాంబుజభక్తియునా। ర్జవమున్సుఖము న్నరసత్వమునున్।
భవసంగతిఁ బాయుట బంధుహితో। త్సవముం గరుణింపుమి
సాదరతన్. 28.

పంచచామరము.

పరాత్పరున్ సమస్తభక్త బంధమోచనున్ హరిం
జరాచరాద్యనంతభూత సంఘస్రష్టనీశు
సత్స్వరూపుని జ్జగత్ప్రభుం బ్రసాదరక్షి తార్యునిం
గరంబుభక్తియుక్తి మేము గ్రచ్ఛ అన్నభజించుటో. 29.

శార్దూలవిక్రీడితవృత్తము.

ఆశాపాశములందుఁజిక్కితిమి మాయజ్ఞానమూలంబుచే
వేషంబుల్ధరియించినార మిటులీ విశ్వప్రవృత్త్యర్థమై
యీశుండంచును నమ్మికొల్చితిమయో యిన్నాళ్లుపల్యస్తులన్
నాశంబందఁ దదీయపాపములు నిన్నర్థింతు మీశ్వరా॥ 25.

విశేషవృత్తమంజరి.

తోటకవృత్తములు.

వరదా భగవంత శివా సుగుణా । కర దీనజనావన కామితదా ।
పరమేశ్వర నీపదభక్తులకున్ । నిరతంబును మాకిదు నీవుసుఖాల్. 26.
నినునమ్మినమమ్మను నీవువినా । ఘను లెవ్వరు బ్రోవను గారుణికా ।
అనుమానమునీకది యాత్తపరా। యణనామము సార్థకమా యెటులో. 27.
భవదీయ పదాంబుజభక్తియు నా । ర్జవమున్సుఖము న్నరసత్వమునున్ ।
భవసంగతిఁ బాయుటు బంధుహితో । త్సవముం గరుణింపుమి
సాదరతన్. 28.

పంచచామరము.

పరాత్పరున్ సమస్తభక్తబంధమోచనున్ హరిం
జరాచరాద్యనంతభూతసంఘస్రష్టనీశు
సత్స్వరూపుని న్జగత్ప్రభుం బ్రసాదరక్షితార్యనిం
గరంబుభక్తియుక్తి మేము గ్రచ్చఱన్భజించుటో. 29.

సంగంధి.

సర్వలోకనాథునీశు సర్వశక్తియుక్తునిన్
సర్వభూతజన్మహేతు శాశ్వతున్ని రాముయున్
సర్వసద్గుణాలయుం బ్రశాంతునిత్యు నిర్మలున్
సర్వదా భజింపఁ గల్గు సర్వవాంఛితార్థముల్. 34.

వనమయూరము.

శ్రీమహిత సర్వగుణసేవిత మహాత్మా। కామముఖరారిగణగర్వసువిధారా
మామక మనఃకమల మధ్యమనివాసా। ప్రేమముఁ బ్రోవునను వేఁ
[డెదముభక్తిన్. 35.

సేవితజగన్ని వహ శిష్టజనసేవ్యా। పావనమనోనిలయ భద్రగుణభూషా
భావములని స్నిపుడుఁ బ్రస్తుతియొనర్పన్। మావలనుఁ జూడుమఘ
[మర్దనహ్పాదీశా. 36.

భుజంగప్రయాతము.

అనంతున్మహాదేవు నార్యున్మహేశున్। వినాశస్థితిసృష్టి విస్పష్టవిఘ్నున్
మనంబందు సద్భక్తి మానొంద నారా యణున్దేవ దేవున్హరిం గొల్తు
[మెప్పున్. 37.

హరీశంకరా సచ్చిదానందయీశా। నిరాకార సర్వజ్ఞ నిత్యప్రకాశా।
పరంధామనీపాదపద్మంబులేశ్రీ। కరాకొల్చి సేవింపఁగాఁజేయుతండ్రీ.38.

మత్తకోకిల.

సర్వలోకశరణ్య శంకరసాధు సన్నుతదేవతా
సార్వభౌమ పురాణ పూరుష సన్నుతాఖిలనిష్టసా
యూర్వరాధిప నీవుదక్క నొండు లేదు శరణ్యమి
యూర్విఁగావున నమ్ముఁగావుమి నెమ్మోదయామయ సర్వదా. 39.

మాలిని.

అకలుష గుణగణ్యుం డానిశూన్యంబరేశుఁడ
సకలజగదధీశున్ శాశ్వతున్ స్వర్గ్యవిశ్వా
త్మకును భువనజనాళిత్రాత నాద్యంతశూన్యం
బ్రకటిత సదయాధ్యున్ భక్తి నే మెంతు మెప్డు. 40.

కమలవిలసితము.

జగదధిపతివని సతతము నిన్నే యగతికులగు జనులతిశయభక్తిం బొగడఁ
గఁ నెడఁద నుబోడమిన శ్రద్ధం దగ నినుఁగొలుతుము దయఁగనవయ్యా. 41.

అలసగతి.

సకలజగదావళిని సంతతముదక్షా । వికలగతి నక్కఱఁబ్రవీణతనుఁబ్రోవం
బ్రకటముగదీశుఁగొని క్రాలెదుజగన్నా । యకుని వదిలేము కొనియాడు
[మనుభక్తిన్. 42.

చంచరీకావళి.

నిర్వాణైకాధీశా నిత్యముక్తిప్రదాతా । సర్వాంతర్యామీ విశ్వాత్మకా విశ్వనాథా। సర్వాతీతానిత్యా శాశ్వతాదీనరక్షా। శర్వా వేమాసంరక్షుం [బ్రవర్తిల్లవయ్యా. 43.

ప్రహరణకలితము.

నినుఁదలఁచినవానికి శుభమగునం । చని తొలిబలుకుల్సతతము బలుకన్ వినినినుమదిలోవిడువకతలఁపం । గనుమమదయతోఁ గనుమిదఘహరా 44.

వసంతతిలకము.

నీనామసంస్మరణ నిష్ఠలనేలమమ్మ
న్నీనావనాదయను నిచ్చలు ప్రోవ కెట్టుల్
నానావిధంబులనొనర్చెదు శోధనంబుల్
వేనిత్యసౌఖ్యములఁ బ్రేమనొసంగవయ్యా. 45.

దోదకము.

మాతయుఁదండ్రియు మాసఖుఁడున్న । భ్రాతయునేతయుఁ దాతయు ముఖ్య । త్రాతయుమిత్రుఁడు ధాతయుఁబీనం చాతనిఁగొల్తు మనంతుని [విష్ణున్ ॥ 46.

కవిరాజవిరాజితము.

అజ యఖిలాండశరణ్యసమస్త నియంతమహావిభవాతిశయా
సుజనహితా దురితౌఘవినాశన శోభనరూప యతీంద్రియ నీ
భజనను కింత సుఖింపఁ దలంచి యపారకృపారసదుగ్ధనిధీ
నిజహృదయంబుల నిల్పితి మెప్పుడు నేరము లెన్నక బ్రోవఁగదే॥ 47.

అలయక యెన్ని మహాపదలైనను హానినొకప్పుడుఁ బొందక యే
వెలయును మానుట మెల్లెడ నంచును చేయి తెలుంగులఁ జాటెదు మా
పలుకుల నమ్మక మెప్పుడు నుంచుచు భావములన్ దిటవొప్పఁగ మీ
రలరుచు సత్యమహింసయు నాగు నావని చేకొని యుండుఁడికన్॥ 48.

రుక్మవతి.

మానుము మేలౌ మానకయోగం । బేకొని కావన్ శ్రీనొసంగంగన్
శ్రీకరునిన్నుం జేరితి భాగ్యా । నీకరుణాబ్ధీ యూఁతనిమ్మా॥ 49.

రథోద్ధతము.

శ్రీకరా సుజనశేఖరావనా । ప్రాకృతాళి నెడఁ బాయకుంటచే
మాకుఁ జిత్తముల మాటిమాటికిం । జీఁకటింతొలఁచి సేమమీయవే. 50.

శిఖండివిరుతము.

జనాళి నెప్పుడున్ సంరక్షసేయు । ఘనంబుగను వీథుం గొన్న దేవున్
ఘృణాజలనిధి న్నిత్యాగరిష్ఠున్ । వినమ్రులయి సేవింపంగనొప్పున్॥ 51.



జా తి శా ఖ.

కందమంజరి.

శ్రీ మెలఁగ భువనములకు । న్నేమంబునొనర్చి భక్తచిత్తాబ్జములం । దేమర కొలగముండెడు । నామహనీయాత్ముఁ గొలుతు మత్రాంతంబున్॥ 52.

ఎవ్వాఁడు పూరుషోత్తముఁ । డెవాఁడు దయాసముద్రుఁ డెవ్వని వలనన్ నివ్వటిలు జగములన్నియు । నవ్విభు ధ్యానంబు నేతుమన వరతంబున్॥ 53.

సర్వేశుఁడు సర్వజ్ఞుఁడు । సర్వోత్తముఁ డఖిలలోక సంశ్రయుఁ డెందుం బర్వి వెలుంగు నతీంద్రియుఁ । డుర్విన్మముఁ బ్రోచి సద్గుణోన్నతు లిడుతన్॥ 54.

అన్నిటిఁ దెలిసినయాతం । డన్నిటఁ దేజరిలు నాతఁడందఱఁబ్రోవు ల్చెన్నుగ మఱపఁడెవండా । మన్నిం దలఁతు పేము సుదినవయంబున్॥ [55.

హరిచేత ముఖ్యభక్తని । కరదుష్కృతహరునిచేతఁ గామక్రోధా ద్యరిషడ్వర్గజితులకు । న్నిరతంబుం బ్రోపుగలుగు నిక్కముసుండీ॥ 56.

ఈశునకును హరికిఁ బ్రాప్తి । కేతునకు న్విష్ణుమూర్తికిని భక్తాంహో నాశకునకు మచ్చిత్తని । వాసునకుం గేలుదోయి భక్తినొత్తున్॥ 57.

ఏమహనీయుని యాజ్ఞను । భూమిప్రభృతులగు నట్టి భూతంబులు నం దాము స్వవృత్తుల నెప్పుడు । నేమరక చరించు నట్టి యీశుఁ గొలుచుటే॥ 58.

(జనకపంచకము)

పరభీతిసడ్డ సేయక । యరిషడ్వర్గంబు గెలిచి యనుచితకర్మం
బురవడిఁ బరిత్యజించుచు । వరుని నినున్భజనచేయ వలతుముతండ్రీ॥ 59.

ఎన్నికకణఁగని యూయ । త్యున్నతపురుషునివమే యుయ సుత్తముగుణు నా
పన్నత్రాణప రాయణు । నెన్నఁడుభజింతునిన్ను నేమోతండ్రీ॥ 60.

దురితములుపాఱు శుభములు । వరుసంబెంపారు సకలవాంఛిత ఫలముల్
సరకునఁజేకుఱు భవసం । హరుశుభకరునిన్నుఁ గొల్వనబ్బినఁదండ్రీ॥ 61.

పుడమిఁ బలుపాపకృత్యము । లడరునఁగావించి యింద్రియంబులత్రోవం
బడిబడలి శోకవారిధిఁ । బడిదరిగానంగలేని వారముతండ్రీ॥ 62.

నీవేతల్లివి తండ్రివి । నీవేచెలికాఁడు తోడునీడయునీవే
కావున నీపదభక్తులఁ । గావఁగవలె వేఱుగతిని గానమిదండ్రీ॥ 63.

వందనము బ్రహ్మమునకును । వందనము తదీయభక్త వరులకునుసదా
వందనము సజ్జనాళికి । వందనమగు ధర్మకర్మ వాంఛితులకునున్॥ 64.

సంపద యస్థిరమనుచుఁ బ్ర । కంపన సంచలితదీప కళికగతి విచా
రింపఁగ నాయువటంచుఁద । లంపునడివిష్ణుఁ గొలువ లగ్గగుజుండీ॥ 65.

అకలంకుఁ బరమపురుషుం । బ్రకృతికన్య నిర్గుణుంబరబ్రహ్మంబున్
వికృతివిదూరు జగన్నా । యకుశంకరు మదిఁదలంతు మనయముభక్తిన్॥66.

తలఁప నహింసయు భూతం।బులయందు దయామతియును బొరిని క్ష్మం
పుం।బలుకును బశ్చాత్తాపము।వలయు వరములయ్యమాకు వరదశివహరీ॥67.

కొలుతును సర్వేశ్వరునిం। దలఁతుముపరమాత్మ చరిత ధర్మంబందే
నిలుతుము దైన్యస్థితియం। దలసిన భాగవతగోష్ఠి నలరుదు మెపుడున్॥68.

నిరతంబు నుపాసింతుము। వరకరుణాలయుని భక్తవరదాయకునిం
బరముఁబురుషోత్తమునిస। ద్గురునిన్సత్సఖుని సత్వగుణపాలకునిన్॥ 69.

సకలపదార్థములందును। బ్రకటితమగునీదు శుభతర ప్రభఁగనియా
స్తికమతముంగొని యెల్లరు। నకలంకస్థితిని శాంతి నందుదురు హరీ॥ 70.

కామము తిరమని తలఁపక। న్యాయపథంబులను దప్పనడవక శ్రీనా
రాయణ నీకగుదాస్యము।పాయక యొనరించుచుండ వలతుముతండ్రీ॥ 71.

మృగపక్షి ముఖరజాతుల। నగణితముగ భేదమిడిన యమలుండామ
ర్త్యగణంబునందు జాతియు। నెగడంగోరినను భేదనియతినినిడవే॥ 72.

తరువోజాది పద్యమంజరి.

త రు వో జ.

ఉండె బ్రహ్మంబు దానొక్కఁడే మొదట నొండెద్దియును లేకయుండెను
వస్తు। వుండినయా బ్రహ్మ ముదయింపఁజేసె నొక్కట నన్నింటినొనరంగఁ
గొల్వ। నొండెనుపాసింపనొండె సర్వైహికోదయాముష్మిక కాలాభ
ఫుదఁగల్గు। చుండు బ్రహ్మము నెడనొదుగు ప్రీతినిడి యొప్పసత్కార్యము
[లొనరింపమేలు.

ఉత్సాహ.

ఎవనియానఁ బలను దాల్చి యినుఁడు పగటి వెలుఁగునో
యెవని యాజ్ఞచేత రాత్రి హిమకరుండు వెలుఁగునో
యెవనియానతిన్ఘనుండు నిలను వాన గురియునో
యెవనిగొల్వదగునొ వాని నేము గొల్తు మెప్పుడున్. 74.

ద్విపద.

సర్వదా స్తుతింపఁ దగినది

పురుషోత్తమ మహాపురుషుండ వైన
కారుణ్యఘనునిన్నుఁ గనియంతమేము
సృష్టిలోపలవాని సేవించునట్టి
కష్టంపుమతి యెప్డు కలుగకుండగను
సత్యమౌమార్గంబు చనునట్లుగాను
నిత్యంబుమాకది నెగడింపవయ్య
సంకేతితంబైన సకలకర్మముల
సంకటంబులవీడి సకలంబునకును
నొక్కప్రభుండవై యొప్పెడునిన్నె
యొక్కనిశ్శరణము నొందితిమయ్య
దాసులఁబాపంబు తగులగనీక
భాసురకృపతోడఁ బాలింపవయ్య. ఓంతత్సత్. 75.

ఉదయ వందనము.

పంచేంద్రియంబులు పనులనువిడిచి
మించెడుకరణముల్ మెఱఁగుకయణఁగి
నిద్దురపోవంగ నిశిలోన మేము
పెద్దయాకరుణతోఁ బేదలౌమమ్ము
నాపదలంటక యరసినదేవ
వ్యాపారములచేత వాడినవాక్కు
చర్మంబు మొదలగు సకలేంద్రియముల
నిర్మించిసుఖియింప నిద్రనుమాని
మాపెల్లఁగీడేది మలుగంగనీక
కాపాడిప్రొద్దునఁ గందక పడక
నుండి లేవంగమమ్ము నరించినట్టి
మండితకరుణాబ్ధి మనసారమాదు
దేహంబుపులకింప దేవరవారి
మహిమంపుటడుగుల మస్తకంబొప్ప
వాలిచినారము వందనం బిదిగో
బాలిశులను మముఁబాలింపవయ్య. ఓంతత్సత్. 76.

సాయంకాల వందనము.

కాఱుమేఘంబులు కడఁగివర్షించు
తెఱఁగున దాసులౌ దీనులపయిని
గరుణాప్రవాహంబు కలయంగఁబఱపు
పరమదైవమయీశ బ్రహ్మంబ మేము
జీవించునాళ్లలో చెల్లఁగనొకఁడు
దినసంబుసంధ్యయై తిరుగంగ రాత్రి
సమకూఱె నానంద సమయంబుకొలువఁ
దనుపాదపద్మముల్ దాసులు నేఁడు
చెందినసౌఖ్యముల్ చేసినపట్టి
పొందిక కార్యముల్ పొలుపొప్పఁదమకు
కారుణ్యమునఁ గాదె కలిగెనుదీని
ధారణిమేమున్న తఱిమఱవకయ
కొనియాడదయజేసి కొమరొప్పఁజెనఁటి
పనులనుమావానిఁ బాఁగమన్నించి
నిర్మలచిత్తత నిన్నె సేవించి
ధర్మంబునను బుద్ధిఁ దగిలింపఁజేయుము
మానిద్రనుండి మేమిఁక లేచుమని
మానాత్మకార్యముల్ మదినొప్పనీక
సప్పతి నొనరింప మటుగాక యిదియె

తెప్పునమాయంత్య దినమయ్యోనేని
చెడనియాపదవిలో సేవకులకును
నెడమిచ్చి కావుమీయెట్లైన మమ్ము ఓంతత్సత్. 77.

మధ్యాక్కర.

భానుశీతాంశులమాకుఁ బరఁగఁగ వెలుఁగులీనఁగ
మానుగా సృజియించినావు మహానీయమహిమతో నీవు
ఫలాని వృక్షాలమాకుఁ బొసఁగఁగ నుపయోగమునకు
నానాధసృష్టించినావు యుక్తమే మమ్ముపేక్షింప. 78.

మధురగతిరగడ.

కరుణాజలనిధి కావువిధాతా - పరమాత్మయో భక్తత్రాతా.
మానేరంబుల మన్నింపఁగదే - పూనికనిన్నే పొగడెదముగదే.
శరణంటిమినిను సంరక్షింపుమి - శరణాగతరక్షాదయఁజూడుమి. 79.

హాదాప్రచార రగడ.

అవ్యయుండ యక్షయాపర - భవ్యభూత భావనహర.
కోరినట్టి కోర్కెలెల్లఁ - గూరిమి నిడుగొనుమునెల్ల.
దిక్కులేని దీనులమను - నక్కఱఁగన నగును యశము.
నీమహిమల నెన్నఁదరమె ? మా మొఱవినుము యిపుడరమె ? 80.

—•• ఉ ప జా తి శా ఖ. ••—

గీతి మంజరి.

తేట గీతిపద్యములు.

(బ్రహ్మ ధ్యానాష్టకము.)

ఎవఁడు మింటను మంటను నితర సకల। వస్తువులయందు ననయంబు వ్యాప్తిఁజెంది। వానివృద్ధిక్షయంబులఁ దానుబొరయఁ। డట్టిబ్రహ్మముఁ [దలఁపుదు మాత్మయందు. 81.

ఎవని నాఁకలిదప్పియు నెడరునీరు।వట్టు నుమ్మలికము నెవ్వులవ్వనటయాస యుబ్బునలఁ దవలోనుగా నొందఁడఁడు। నట్టి బ్రహ్మముఁ దలఁపుదు [మాత్మయందు. 82.

ఎవనిచేతను భూగోళమిన సుధాంశు। ముఖర గ్రహగోళములు బుతుములు మొదలుగ। నెల్లగోళంబులును సృజియింపఁబడెనో।యట్టిబ్రహ్మముఁ [దలఁపుదు మాత్మయందు. 83.

ఎవనికొఱకు జనులు మసిక్రియలొనర్చి। పాపకంటకపూరితపథమునందుఁ। బోకకరుణించి మముదయఁ బ్రోవుమందు। రట్టిబ్రహ్మముఁద [లఁపుదు మాత్మయందు. 84.

ఎవనివలన దురాచరణేంధనాభి। వర్ధితంబగు పాతకవహ్నిఁ బడక కావఁబడుదుమొ బత్తితో దేవదేవు॥ నట్టి బ్రహ్మముఁ దలఁపుదు మాత్మ [యందు. 85.

ఎవని కెల్ల దేశంబుల నృపతులాస్తి। కులము మొదలుగాఁగ నెల్ల జనులును
భక్తి। వందనంబు లొనర్తు రానందమయుని।నట్టి బ్రహ్మముఁ దలఁపుదు
[మాత్మయందు. 86.

ఎవనియందుఁ గారుణ్యంబు నెల్ల సద్గుణంబు లైశ్వర్యములు వద్గుణములు
కదల। కున్న వంచును బనులచే నెన్నఁబడునో। యట్టి బ్రహ్మముఁ దలఁ
పుదు మాత్మయందు. 87.

లోకముల నెల్లఁ బుట్టించి వీకఁ బ్రోచి। తుదిని నంతంబుఁ బొందించు
దోషదూర।యచ్యుత యనామయ యనంత యందు మెవని।నట్టి బ్రహ్మముఁ
[దలఁపుదు మాత్మయందు. 88.

సకల కల్యాణ గుణజాలు సర్వలోక। పాలుఁ గరుణా విశాలు సద్భక్త
లోలు। సచ్చిదానంద సల్లీలు సత్యశీలు। హృదయమున నిలుపుదము
[మేము ముదమెసంగ. 89.

చేతనంబుల లోపలఁ జేతనముల। వెలుపల చేతనంబుల వెలయనిండి
యుల్లవానిని గామము నెల్లవిషయ। ములను దెలిసెడి ముఖ్యునిఁ
[గొలుతు మేము. 90.

నిస్పృహత్వోన్న పదవితో నొప్పు నెవఁడు। తపముసోబత్తి మనసిచ్చు
ద[illegible]। ఒప్పున సకలకళ్యాణుఁడో నాదముఁ డెవఁడు। వ్రంతఁ
[బోఁగొట్టుఁ గొలుతుము వాని మేము. 91.

ఇందుఁగలఁడందు లేఁడని యెంచఁగఁబడఁడు । వంట మీఁటను నిండిన
మహాదరూపి । శిపసుఁడునుగాఁడు పూర్ణుఁడై వెలయు నెవఁడు
[విభుతఁగల పాత్రివాని సేవించు మెపుడు. 92.

ధనధనంబుల మత్తచిత్తులుగాక । దీనదశలైన హీనవృత్తికినిబోక
యుల్లసిరులబ్బ వైనఁ గల్లలాడక । యుండు సద్బుద్ధిఁగరుణించు
[మంచుతండ్రి. 93.

ఆటవెలది పద్యములు.

మాకొకింత తెలివినీయ ప్రమేయమ । పాపపంకము తొలఁగునట్టి
దగును యోగ్యకోటి తెలివారి యిందుకయొంక కే । సంతసింపకున్న
[జగదుపోల్లు. 94.

అజ్ఞులైనమమ్ము నాదరింపుమేము । చేసినట్టి తప్పుఁజేఁత లెన్న
కాగ్యతప్పు లెన్న నలకదయొసప్పించు । నేఁగమాకు సత్యగుణ నిధాన. 95.

దేవదీనగతుకు తేటిమమ్ముఁగను । మాబడా హేయ మమ్ము నాదరింపు
మీశభూత నాథయిమ్ము సద్బుద్ధిని । పగలు సంతమాకు భక్తినిడుము. 96.

తప్పుత్రోవఁబోక తలగింపుమమ్మును । బుద్ధిలొక్క తెలివిఁ బొదలఁజేయు
దాఁటఁజేయుమాపదం బుధమమునో । దేవనీవుకాక దిక్కుఁగలదె. 97.

మమ్ము పేరుపేరు మర్యాదయేనీకు । తండ్రి బిడ్డలయెడ దయాతలఁపఁడె
తలఁపఁబన్నఁ గరుణగలవాఁడటందురే । యాడికేల నీకు నార్తపోష. 98.

సీసపద్యమంజరి.

సీసపద్యములు:

పుట్టించిరక్షించి పాలియించు కర్మంబు లెవ్వని యాసక్తి మెఱుఁగఁజేయు। దేహావయవముల తెఱఁగున వర్తించు నిఖిల లోకములేని నిలయమగును। జంత్రంబు నాడించు చక్కని కీల్బొమ్మలి సకలంబు నడపించు శక్తియెవఁడు మానసాదుల నెల్లమహిఁగర్మములు సేయ సాగించు మహిమంపు సవిత యెవ్వఁ డిట్టి దట్టిదనుచు నెఱుఁగఁగరాని దౌ దివ్యతేజ మెవఁడు దినదినంబు। వానిఁ బరునిభక్తవరదునిఁగారుణ్య ఘనుని మనసధ్యాన కలనఁ గొలువు. 99.

ఎవని సత్వగుణంబు నిలలోన హరియని వర్ణింపుదురు బుధవర్యులెపుడు। ఎవని రాజసగుణంబిలలోన బ్రహ్మయటందురు బహుపురాణార్థవిదులు। ఎవని తామసగుణంబిలలో నరుద్రుండటంచుఁ జెప్పుదురు వేదాంతవిదులు। ఎవనిఁగల్యాణ గుణేశ్వరుఁడంచును భావింపుదురు పరబ్రహ్మవిదులు। ఎవనిఁ దేజస్స్వరూపుఁడం చెన్నుచుందు। రెవనికెల్ల లోకంబులనీడుఁగలుఁగ। దట్టిశ్రీ బ్రాహ్మసామాజికాధికారి। నిత్యనిర్మలుఁడెపుడు మానేతయగుత. 100.

ఎవ్వఁడీలోకంబు లెల్లను సృజియించె సచరాచరంబు సంస్మరణమాత్ర। నెవ్వఁడీ జనులకు నెల్ల వస్తువులను గల్గించె నుపయోగ కలనకొఱకు। నెవ్వఁడీ భూతాళికెడరువాటిల్లక కాపాడు సతతంబు

కరుణ మెఱయు । నెవ్వఁడీ ప్రాణులకెల్లఁ దత్తత్కృత పాపపుణ్యంబుల
ఫలము లొసఁగు । నెవ్వఁడఖిలాంతరాత్ముఁడై యెసఁగుచుండు నెవ్వఁడు
త్పత్తిస్థితిలయవృత్తి నుండు । నట్టి శ్రీబ్రాహ్మసమాజికాధికారి । నిత్యనిర్మలుఁ
డెపుడు మా నేతయగుత. 101.

ఏ మహాత్ముని జగదీశ్వరుండని సకలామ్నాయములు చెప్పు ననవ
రతము । నే మహామహుని మహామహిమల నెన్న విబుధసమూహంబు వే
డ్కనొందు । వేదవానిధికృప నెల్లలోకంబులు నతులశుభావాప్తి నల
రుచుండు । నే యనంతుని యాజ్ఞ నెల్లలోకప్రవర్తనములు జరగు నుదరత
రంబ । యెవని నాద్యంతరహితుఁడం చెన్నుచుండు । రెవని నామంబులఁ
దలంప భువి నిదగునో । యట్టి శ్రీబ్రాహ్మసమాజికాధికారి । నిత్యనిర్మలుఁ
డెపుడు మా నేతయగుత. 102.

ఎవఁడంతరాత్ముఁడై యెల్ల భూతములందు నొక్కఁడై వసియిం
చు నొప్పుతోడ । నెవ్వాఁడు విరచించు నేకరూపంబునే పెక్కురూ
పంబులఁ జిన్మగుల । నెవ్వాని నాత్మస్థుఁ డెఱుఁగంగ ధీరులు నిత్యంబు
సుఖులయి నెగడుచుండు । రెవ్వాని నెఱుఁగ మిగిలలోన బలునష్టమెవ్వాని
నెఱుఁగుట ఘనవరశుభము । లెవనిఁ ద్రికరణ నన్యుని నెందుగాన ।
మెవనిఁ గొలిచిన సద్బుద్ధులెల్ల నొనరు । నట్టి శ్రీబ్రాహ్మసమాజికాధికారి
నిత్యనిర్మలుఁ డెపుడు మా నేతయగుత. 103.

నిప్పున వేఁడిమి నీటఁ జల్లదనంబుఁ బూవునఁ దావిని బోనివాని । మా
ణికంబున డాలు మాడ్కి మావున మానెఁ బోలె నెసను బర్వి పొదలువాని

బత్తులగమికెని బ్రాపయి యక్కటికపువానఁ గురియంగఁగలుగువానిఁ జాలనెన్నంచగు సేలి గొనంబులకునికిపట్టగుచుఁ బెల్వొందువాని। నె దనునుడిఁజేఁతవదలక పదిలపతిచి। యెవనిపెన్ను నినవయంబు నేము కొలుతు। యట్టి శ్రీ బ్రాహ్మసామాజికాధికారి। నిత్యనిర్మలుఁ డేపుడు మా నేలయగుత. 104.

ఎక్కడుదోసంపుటీరంపు టుడనిని నీపేరు గుద్దలిమాపఁగలదు విష్పచ్చగంబను నెఱకాటుకంబు నీ యక్కటికపు జడియడఁపఁగలదు తెలివిఁడిమను మొగుల్తెప్పిరిలంగ నీతెలివి పెన్గాలివీ తేరఁగలదు। చల మను బలుతిప్ప చిలుపలైపోవ నీబత్తియన్విసుగువైఁ బడఁగఁగలఁడు। అనుచుఁదొలు మినుకుల కొనల్వినుపఁజక్కఁ। జూచిపరికించి కొలు తుమ వోద్య గాని నట్టిశ్రీ బ్రాహ్మసమాజికాధికారి నిత్యనిర్మలుఁ డేవుడుమా నేలయగుత. 105.

[illegible] ఘూ[illegible] టువీ ఘూమి నరవరవా స్తవ్యనగరముగు నో। [illegible] ప్రాసాదభవనాళి నొప్పుగొప్పపురియ గునో। [illegible] ంబును రూపే సుపలుపఁగూడని యణు [illegible] నో। [illegible] వయినను బలుబర్వతముభాతిఁ జాడ్కి [illegible] నో। [illegible] కరుణాతిశయమున నెవనిదయను [illegible] నెవనియి [illegible]। నట్టిశ్రీబ్రాహ్మసామాజికాధికారి [illegible] మా నేల యగుత. 106.

భువనజాలంబును బుట్టించునెవ్వాఁడు ప్రాణిజీవంబులఁ బ్రోచు
నెవ్వఁ । డెలమిఁ జంద్రజ్యోత్స్న వెలయించునెవ్వాఁడు బిసరుహాప్తుని తే
జమొసఁగునెవ్వఁ । డిలవృష్టిచే తేఁకుమొనయించునెవ్వాఁడు సెంచిజం
తులఁజరింపించు నెవ్వఁ । డౌషధాదిశీలలోనికప్పఁ బ్రోచునెవండు గర్భ
మందలి శిశుఁగాచునెవఁ । డచ్చెగపుమీఁటు ధాతువులానలకును । వృ
త్తులనుయుక్తముగనుగల్పించు నెవ్వఁ । డట్టిశ్రీబ్రాహ్మసామాజికాధికా
రి । నిత్యనిర్మలుఁడెపుడు మానేతయగుత. 107.

చిత్తంబునందేవిహార్తించి కడుబత్తిఁగొలిచిన మిత్తినికోలఁగఁ జే
సి । ముక్తిబుత్తులరెండు గుత్తగాఁగరుణించుఁ గరుణార్ద్రహృదయుఁ
డా కారణమున । నేమహాత్మునిభక్తిఁ గామలోభక్రోధమోహమత్సర
మదములననొప్పు । నరివర్గషట్కంబు గరువంబుఁదక్కియుఁ జేరరా
కుండు నేశిష్టసేవఁ । జెడ్డగుణములుతలచూపి । చేగవెఱచు మంచిగొన
వలుగలుగునే మాన్యగోలుప । నట్టిశ్రీబ్రాహ్మసామాజికాధికారి । నిత్య
నిర్మలుఁడెపుడు మానేతయగుత. 108.

పుట్టువుఁజావును బొరయనియేవాఁడు । పుట్టించిపాలియించుభూ
తకోటి । నాఁకటడప్పిని నలయనియేవాఁడు భూతతృష్ణుత్తుల్ఁబొలియ
జేయుఁ । వ్యాధ్యాధిబాధలఁ బ్రొందనియేవాఁడు వ్యాధ్యాధిబాధలయుడుగ
నుడుపు । హానివృద్ధులులేకయులరెడునేవాఁడు హానివృద్ధులనుజనాళికి
చ్చు । నెవఁడుచిత్రచరిత్రుఁడై యొసక మొసఁగు । నెవ్వఁడఘుటనాఘుట

నసమిద్ధచరితుఁ । డట్టి శ్రీబ్రాహ్మసామాజికాధికారి । నిత్యనిర్మలుఁ
డేవుడు మా నేతయగుత. 109.

సర్వశక్తుండయి సర్వజ్ఞుఁడయి నిర్మలాకారుఁడై యొప్పు నా
తఁడేవఁడో । కరుణానిధానుఁడై కల్యాణగుణుఁడై యనంతుఁడై వెల
సెడియాతఁ డేవఁడో । యమలుఁడై యాదిమధ్యాంతరహితుఁడై య
నంతస్వరూపుఁడౌ నాతఁడేవఁడో । యరయ స్వయంభువునై యనిర్వా
చ్యుఁడై యగుణుఁడై యొప్పెడు నాతఁడేవఁడో । యెవనివిడిచిన జను
లకు నెగ్గుగలదో । యెంను భూతంబులుండున ట్లెఱుఁగబడునో । యట్టి
శ్రీబ్రాహ్మసామాజికాధికారి । నిత్యనిర్మలుడేవుడుమా నేతయగుత. 110.

మా మనంబులఁబర్వి మలయుచీకటిఁబాపు మస్మన్మనోంబుజాతా
లయుండ । లోకదుర్వృత్తులలోన మున్గఁగనీకు మెల్లెడలను నిండి యెస
గువాఁడ । పాపసర్పంబులబారిపోఁజేయుమా భవనరేంద్రుండయి పర
గువాఁడ । యమృతంబుమాకిచ్చి యలరఁగఁజేయుమీ నిత్యామృత ప్రదా
నైద్ధచరిత।భక్తులము మేము కావున్నఁ బతుకుమించి । కావుమనికొల్తు మె
వ్వానిఁ గారుణికుని । నట్టిశ్రీబ్రాహ్మసామాజికారి । నిత్యనిర్మలుఁడేవుడు
మా నేతయగుత.

పాదాలబట్టుక ప్రార్థింతుమంటిమా పరిమితాకృతియని పలుకు
టెట్లు । పండ్లను బూలనప్పనయిత్తుమంటిమా క్రొత్తవిగల్పింపఁగూడ
దెట్లు । వేడుకల్గాన్పించిగూడెద మంటిమా యవి మేము చేయఁగనగుట
యెట్లు । ఇన్చకంబుల నాడిచ్చింతుమంటిమా కొంచకనిన్ను వచించుటె

ట్లు। కాననచ్చుపుబత్తిని బూనిన్నుఁ।గొలుచుటేయూఱువంచును దలఁతు మెవని।నట్టి శ్రీబ్రాహ్మసామాజి కాధికారి। నిత్యనిర్మలుఁ డెపుడుమానే తయగుత. 112.

నిత్యంబులౌవస్తునిచయంబు లెవ్వానినిత్యతప్రాభవ మెగడుచుండుఁ। జేతనవస్తుపుల్చెలు వొప్పనెవ్వాని చాతుర్యమునఁజేసి సాగుచుండుఁ। బెక్కురూపంబులఁ బెంపొంగు వానిలో నేకమైయొప్పారు నెవ్వఁడరయ।మనము కామించెడు మహితంపుఁగోరిక లెవ్వఁడు కరుణచే నిచ్చుచుండు। నాత్మనిలయుని నెవ్వనినరసికనెడు। ధీరులకె శాంతిని త్యమై తేతిమెఱయు। నట్టి శ్రీబ్రాహ్మసామాజికాధి కారి। నిత్య నిర్మలు డెపుడు మానేతయగుత. 113.

అంతటు నిండిన యఖిలేశుఁ డుండంగనధిపతి నొక్కనినరయ నేల। నప్రమేయుండగు నాదిదేవుండుండ శరణమొక్కనికడఁజొరఁగనేల। నిత్యభుక్తిదుఁడగు నేతయుండంగను బంచలుపట్టుక ప్రాఁకనేల।యభయప్రదుండగు నధిపతి యుండంగ నొరులకు భయపడి యుండనేల।యను చు నూహించి మదినెంచి యచలభక్తి। వదల కెప్పుడుఁ గొల్తుమేవరము నిత్య నట్టి। శ్రీబ్రాహ్మసామాజికాధికారి।నిత్యనిర్మలుఁ డెపుడు మానే తయగుత. 114.

తండ్రిని గొనిగూడఁ దలచిన తనయుండు తండ్రిదగ్గ్యలఁబోవఁద గునాగాక। తండ్రిచేఁ దకుమాఱు తాఁజేయుచుండినఁ బ్రీతియొకింతని బ్రి యులదైన। సకలంబు తటినిచ్చి చాపమునుండెను పరమపితను గొల్వఁబ

రవుహీన । మార్గమందేగియు మగిడి యొక్కింత నారసి వచ్చి సత్య మార్గమునఁ జనఁగ । నెవఁడు పాపములవలన నెసఁగమనలఁ । గాచుఁగా రుణ్యఘనుఁడాట గరముప్రీతి । నట్టి శ్రీబ్రాహ్మ సామాజికాధికారి । ని త్యనిర్మలుఁ డెపుడు మా నేతయగుత. 115.

శ్రీకరయాయేఁడు చిత్రిమాసము మొదల్పంగుని మాసమువఱకు మాకు । సత్యవర్తనమును సాధుసంగంబును నారోగ్యవృద్ధిన క్రూరబుద్ధి భూతసంఘములందుఁ బ్రీతినిసద్బుద్ధి నుపకారసంస్కృతి నోరిమియును సతతపశ్చాత్తాప సత్ప్రవర్తనములు నేఁ జేఁట నొసఁగునట్టిచ్చి నిమ్న భక్తిఁగొలువఁగఁజేయుమీ పరమపురుష।సత్యసంకల్పయంచు నే స్వామి దలఁతు । మట్టిశ్రీబ్రాహ్మసామాజికాధికారి । నిత్య నిర్మలుఁ డెపుడు మా నేతయగుత. 116.

సీసమాలిక.

(గోష్ఠ్యుద్ఘుష్యప్రార్థన.)

సత్స్వరూపుండును జిత్స్వరూపుండును జగదాశ్రయుండునౌ స్వామికినతి । ముక్తిప్రదుండును మూలతత్వము జగత్కారణుండును నైన ఘనునికినతి । యద్వైతతత్వమ్ము వ్యాపియు శాశ్వతుఁడును నౌపర బ్రహ్మమునకు వినతి । సర్వజగత్సృష్టి సర్వజగద్రక్ష సలిపెడి సర్వనాశకునకు నతి । నీవేశరణ్యుండ నీవేవరణ్యుండ నీవేజగత్పాల కేశ్వరుఁడవు । స్వప్రకాశుఁడవు నిశ్చలుఁడవు పరుఁడవు నిర్వికల్పుఁడవు నానిన్ను గొల్తు

మీ వైభవంబులకెల్ల భయంకరుఁడవు భీషణంబుల కవుదుభీష । జా
కారుఁడవు ప్రాణిలోకంబునకుగతి పావనంబులకంటె పావనుఁడవు
సకలోచ్చ పదవుల సర్వోన్నతంబవు పరమవస్తువులలోఁ బరముఁడ
వును । రక్షణంబులలోన రక్షణరూపివియగు నిన్ను స్మరియింతు నధిక
భక్తి । నేమునిన్ను భజింతు మొఱఁగి మ్రొక్కుదు ముజ్జగత్సాక్షి రూపు
నొక్కరునినిన్ను । వాదికారణుని నిశ్చలుంబు నీశు భవాంభోధి పోతమున
నుసరింతు । సన్మార్గమునకు మమ్ముఁ జనఁజల్లుచేయుము మనస్సాగ్రమునను డించి సగ
గదేవ । కరుణఁ జ్ఞానాంధకారంబువదలించి భాతినిఁ జ్ఞాన జ్యోతినిమ్ము
మాయానిత్యస్థితిఁ బలిగించి శాశ్వతపదవిని చూకిమ్ము స్వప్రకాశ । మాసమీ
పమునఁ బ్రకాశింపుమో రుద్రగుణానుష్ఠాపకుఁ గావవమ్ము । యనుదు
నివృత్తుపాతులు సకలమతులు । నీదెల్లగోపాస్తినిరతులు నెవనిఁగొల్తు
రట్టిశ్రీబ్రాహ్మసామాజికాధికారి । నిత్యనిర్మలుఁడే ప్రభుఁడు సేతయగుత 117.

——* మాలికా వృత్తశాఖ. *——

దండక మంజరి.

దండకము.

శ్రీమంత మాద్యంబు వ్యాద్యాంతశూన్య ప్రభావాత్త విద్యాప్రదం
బచ్యుతం బప్రమేయం బకం బప్రతర్క్యం బదే యందు నెంచంగ నం
చత్ప్రపంచ జంతుజాలంబు నక్షత్రజాలంబు రూపంబులోఁ గాలి సో
లంగనీ కెల్ల కాలంబు నేఁడొందఁగాఁ జేయఁగాఁజాలు బ్రహ్మంబు మా

పాల నేపారు కారుణ్యమునుం జూపి యేప్రొద్దు సద్బుద్ధి సద్వృత్తి సత్యా
నులాపంబులున్ నా గుణంబుల్మముం జెందఁగాఁ జేసి దోసంపుఁబల్కుల్ ననూ
యానృతద్యూత ముఖ్యాతిదూష్య ప్రసక్తుల్గడుం దవ్వు గానెప్పుడున్నొ
ప్పి దప్పుల్దొలంగద లంబౌసుఖంబబ్బి యుబ్బం గరంబబ్బురంబొప్పగా
జేయుఁగాతన్ సునిష్ఠన్ గరిష్ఠాత్ములై యేము సద్భక్తి నేదేవునిం గొల్వ
గాఁ గోరుచున్నార మా దేవుఁ డేనాడు నేకీడునుం గోడునున్మూడ గా
నీక తామమ్ము గాపాడెడుం గాత యంచెప్పు డున్నిన్ను మామాన సాం
భోజపీఠంబులం జేర్చి సేవింతు మో దేవదేవా దయాంభోనిధీ సర్వరక్షాధు
రాత్మైక శిక్షా విశుద్ధా విబుద్ధా మహేశా పరేశా దయానీతిముద్రా
సదాచిత్సముద్రా పరంధామ సువ్యక్తనామా నమస్తే పునస్తే నమః.
118.

శ్రీమన్మహాదేవ మీపాదపద్మంబుల స్మన్మనః పీఠమందుంచి
భావించి సేవించి కీర్తించి పూజింపగా సన్నిధిన్ జేరితింగాన నాకుం
బ్రసన్నుండవై యెంతయున్ భక్తియున్ శక్తియున్ రక్తియున్
బ్రేమతో నిచ్చి నావిన్నపం బాలకించంగదే తండ్రి యే నెప్పుడున్
జేయుకృత్యంబులెల్లన్ భవత్ప్రీతిపాత్రంబులై సజ్జనామోద సంజాత
క్షేత్రంబులై న్యాయమార్గానుసంధానమాత్రంబులై యుండురీతిన్
గటాక్షింపవే యందుమూలంబుగా నేరికే హాని రాకుండ గాపాడవే నేను
సంసారయాత్రార్థమై జేయు కార్యంబులందెల్ల మీయాజ్ఞ మన్నించు చం
దంబునన్ నాకుబుద్ధిన్ బ్రసాదించి నా బంధు మిత్రాళికిన్ క్షేమమా

రోగ్యమానందముల్ సర్వకాలంబు లందున్ సమగ్రంబుగ నిచ్చి పోషింపవే మమ్ముం బాలించు భూపాలురం సర్వసమ్యక్ప్రపాశీలురం జేసి రంజించి మా దేశముం క్షామరోగాది దుష్పీడలం బాలుగా నీక రక్షింపవే పాపులం ద్రోహులం రోగులం సర్వసంతాపముల్ బాపి సౌఖ్యంబులం దేర్చి లాలింపవే సర్వదా నీ మహారాజ్య సామ్రాజ్యముల్ శాశ్వతైశ్వర్య కీర్తిప్రభావంబులున్ వర్ధిలుం గాతయాం చెప్పుచున్ గోరి నే నిన్ను బ్రార్థించి సాష్టాంగదండప్రణామంబు లర్పింతు నైరోగదామోదసంధాయకా దీనసంరక్షకా శ్రీజగన్నాయకా దేవదేవా నమస్తే నమస్తే నమస్తే నమః.

సమాప్తము.



బాల బాలికా ప్రార్థనలు.



ద్విపద

ఉదయపు ప్రార్థన.


—•• ••—

శ్రితజన సంరక్ష
పతితపావనలోక
బడలి నేను ఖనిద్ర
గడచిన రేయినన్
కడుభక్తి నేనను
దడయక గైకొని
ఏకేశు నాయెడ
ప్రాకటంబు గను గా
ప్రియముగా నావంటి
దయతోడ గాపాడె

సేవకపక్షు
పాలనదక్షు
బడసియున్నపుడు
గాచిన మేటి
సాకారము శ్రేతు
దయజూడుమయ్యా
కెపుడు రాకుండ
పాడ వేతండ్రి
బిడ్డలనెల్ల
దాతవీవనుచు

ప్రేమింతునిన్నెప్పుడు ప్రీతిసర్వేశ
సామమున నేలవే సకలలోకేశ
ధర్మమావంత నే దలగకయుండ
నిర్మలమతినిమ్ము సతతంబు నాకు
తలిదండ్రులానతి దప్పకెల్లపుడు
మెలగెడుబుద్ధియు మెళుకువనిమ్ము
పరమాత్మనావిన్న పము నాలకించి
కరుణ నా బంధువ ర్గముగావుమయ్య

సాయంకాలపు ప్రార్థన.



కడచెనుదినమది క్రమముగా నేను
బడిబడి నేనిప్డు ప్రార్థింతు దేవ
నీసముజ్వలకృపా నియతినిగాదె
నాసౌఖ్యమే వేళ ననలెత్తుచుండు
హా యెట్లునాకాల మరిగెవ్యర్థముగ
బాయక నాదోష పటలంబు బ్రబలె
సదయుడవైనన్ను క్షమియింపుమయ్య

బాల బాలికా ప్రార్థనలు.

పదపడిబుద్ధియు
శయ్యజేర్చెదమేను
ఇయ్యెడసుఖనిద్ర
నేసేడ గానీక
గాపాడ వేజగ
ముకుళింతుకందోయి
డకలంక రూపనీ
యరుణోదయంబున
స్మరియింప మేల్కాను

బలము నాకీవె
శయనింపదండ్రి
నిచ్చి వాదరికి
యీకేయిమొల్ల
త్కార్గణవిభుని
మదమునవిష్ణు
యందము కేరి
నలుదమునిన్న
శక్తిశాక్తియు

గోష్ఠి ప్రార్థన.

—:o:—

పరమాత్మ గాంచవె
నిరతంబుస్వర్గమున
చెలువొందునీదివ్య
వెలయుచుందువుగావె
నీనామసత్కీర్తి
ఆనందవిస్తీర్ణ

ప్రణతిఁ జేసెదము
నివసించి భువిని
సృష్టి [illegible]
[illegible]
[illegible]
[illegible]

నిత్యోత్సవంబయి నీ రాజ్యమంత
సత్యముగవర్ధిల్లు సర్వకాలంబు
అంతరంగములునీ కర్పణజేసి
సంతసంబుననిన్నె సంస్తుతించెదము
జివి నెట్లుచెల్లునీ దివ్యమౌ నాజ్ఞ
భువియందు నాకీతి బొందింపుమింక
జననమొందకమున్నె జంతుసంతతికి
కనికరంబునచేత గల్పించురీతి
సుప్రసన్నుడవయి సురుచిరప్రేమ
మాప్రసాదంబెప్డు మాకిమ్ముతండ్రి
పాపపంకిలమున బడినట్టిమమ్ము
గాపాడితు మియింప కర్తవునీవె
ఇతరుల మేముతు మించువిధాన
హితమతిమముతుమి యింపుమోయప్ప
నీదయాదృష్టిలా నించిదుర్భ్రిమలు
మాదరి రాకుండ మాన్పింపుమన్న
దుర్మార్గములనుండి తొలగించిమాకు
నిర్మలమతినీవె నీకుమ్రొక్కెదము

నీదె ప్రభుత్వంబు నీదె రాజ్యంబు
నీదె మాహాత్మ్యంబు నీదె లోకంబు
నీదె యోగసంపద నీదె సర్వమ్ము
నీదె యుమ్మాకటికి నిత్యవైభవము

— : —

భోజనకాలమందలి ప్రార్థన.

పరమాత్మ నీసత్కృ పావిలసనమున
నిరతి మాహారంబు నేభుజియింతు
నిగోజా నేభుజి యించునదెల్ల
నారోగ్య మొసగున ట్లాశీర్వదింపు.

— —

నిత్యప్రార్థనలు.

ఉ. ఎవ్వనిచే జనించుజగ - మెవ్వనిలోపలనుండు లీనమై
యెవ్వనియందుఁడిందుఁ - బరమేశ్వరుఁడెవ్వఁడు మూలకారణం
డెవ్వఁడనాది మధ్యలయుఁ - డెవ్వఁడు సర్వము దానయైనవా
డెవ్వఁడు వాని నాత్మభవు - నీశ్వరునే శరణంబు వేడెదన్

— : —

కం. నీవే తల్లివి తండ్రివి
నీవే ఘనబాంధవుఁడవు - నీవేగురుఁడౌ
నీవే ప్రియుఁడవు హితుఁడవు
నీవే సర్వంబుమాకు నిఖిలేశహరీ.

కం. తలపింపుము నీమహిమలఁ
గొలిపింపుము నిన్ను భక్తి - గుణములు మెఱయన్
పలికింపుము నీనామముఁ
గలకాలము మమ్మునీవు - కరుణను దండ్రీ.

కం. అనదల వ్యథుల దీనులఁ
గనికారముతోడ నెపుడుఁ - గాపాడంగన్
ఘనమానస ధనబలముల
నెనరున మాకీయవలయు - నిరతముఁ దండ్రీ.

కం. అపకృతిఁ జేసినవారలఁ
కపకృతిఁ దలపక యవారి - యపరాధములన్
కృపమఱచియు మేలొనరుచు
సుపథను జనరీతినాకుఁ - జూపవె తండ్రీ.

కం. పరనిందల నాత్మస్తుతిఁ
బరుషంబుల ద్వ్యర్థిభావ - భాషోక్తులనున్
ధరసన్నృతంబులు పలుకక
నిరతము వాజ్శుద్ధియతి బ్రతుక - నేర్పవె తండ్రీ.

— —

ముగింపు ప్రార్థన.

ఓ పరమపితా నీకు మావందనములు. నీవు మమ్మి జగత్తులో పుట్టింపకముందే వలయు సదుపాయముల నన్నిటినిఁ గూర్చియు న్నాడవు. అందులకు నే మెల్లపుడును కృతజ్ఞులమై యుండు నటు లాశీర్వదింపుము. మమ్మజ్ఞానాంధకారమునఁ బడునటులఁ జేయకుము. తుమ్మెద పువ్వునుండి తేనెను గ్రహించుటకెట్లు పోవునో అటులనే మామనములు నిన్ను జేరునటులఁ జేయుము. కూరలో ఉప్పులేక యుండిన నెంత అరుచిని గల్గించునో అట్లే నీయందు భక్తి లేనిచో మాప్రార్థనలు నిష్ఫలములు. కాన నీభక్తిని మాకొసగుము. ధైర్యమును, బలమును యిచ్చి కాపాడి మాజీవితముల ధన్యత గావింపుము.

ఓం! ఏకమేవా ద్వితీయం,
సత్యమేవ జయతే
బ్రహ్మకృపా హి కేవలం
శాంతి శ్శాంతి శ్శాంతిః.

సంపూర్ణము.

